సంపుటము
నెం. 2

2 సెప్టెంబరు, 1993.
బుధవారము
(శక సం. 1914,
భాద్రపదము-11)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజీ నెం.
1.	ప్రశ్నలు – వాటికి సమాధానములు.	.. 103
2.	సభా కార్యక్రమము.	.. 129
3.	వివరణ నిమిత్తం కోరిన అంశం: – బూర్గంపహాడ్ అంగనవాడి కార్యకర్తపై దౌర్జన్యం గురించి.	.. 130
4.	సభా కార్యక్రమము.	.. 145
5.	ముఖ్యమంత్రి తరఫున సహకారశాఖామంత్రి ప్రకటన: – ఎరువుల ధరపై సవరింపబడిన కేంద్రవిధానము.	.. 152
6.	హోంశాఖామంత్రి ప్రకటన: – దర్శవరములో శ్రీ వెంకటేశుమృతి, తరువాత సంఘటనల గురించి.	.. 162

(తరువాయి 3వ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయం కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రింపబడినది.

1993.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(ఏడవ సమావేశము : రెండవ రోజు)

బుధవారము, సెప్టెంబరు 2, 1987

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)
(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

ఖాయిలాపడిన పరిశ్రమలను బి.ఐ. అండ్ యఫ్.ఆర్.కు
అభిప్రాయ నిమిత్తం పంపుట

71–

*6589– సర్వశ్రీ యన్. చంద్రబాబునాయుడు (కుప్పం), జి. ముద్దుకృష్ణమ నాయుడు (పుత్తూరు), కె. విద్యాధరరావు (చింతలపూడి), కె. కళావెంకటరావు (ఉణుకూరు):– భారీపరిశ్రమల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియజేస్తారా:

(అ) పునరుద్ధరణకొరకు, రాష్ట్రంలోని ఖాయిలాపడిన పెద్ద పారిశ్రామిక విభాగాలను ప్రభుత్వం గుర్తించి, పారిశ్రామిక ఆర్థిక పునర్నిర్మాణ బ్యూరో వారి అభిప్రాయనిమిత్తం పంపారా;

(ఆ) అయినచో, వారియొక్క సిఫారసులేవి;

(ఇ) ప్రస్తుతము వాటి పునరుద్ధరణ ఏ దశలో ఉన్నది?

భారీ పరిశ్రమల శాఖమంత్రి (శ్రీ పి. రామచంద్రారెడ్డి):– (అ) పారిశ్రామిక, ఆర్థిక పునర్నిర్మాణ మండలి ఇంతవరకు ఆంధ్రప్రదేశ్‌లోని 129 మధ్యతరహా, భారీతరహా పరిశ్రమల యూనిట్లను ఖాయిలాపడిన యూనిట్లుగా రిజిష్టరు చేసింది.

(ఆ) పారిశ్రామిక, ఆర్థిక పునర్నిర్మాణ మండలి 28 యూనిట్లకు పునరుద్ధరణ పథకాలను, 12 యూనిట్లకు స్వయం ప్రతిపదికపై సమ్మేళన/పునరుద్ధరణ పథకాలను మంజూరు చేసింది. 21 యూనిట్ల మూసివేతకు ఉత్తరువులిచ్చి, పరిసమాప్తికోసం ఈ కేసులను హైకోర్టుకు పంపింది. మూసివేత ఉత్తరువులు పొందిన లేదా మండలి ఉత్తరువులతో సంతృప్తి చెందని 8 యూనిట్లు పారిశ్రామిక, ఆర్థిక పునర్నిర్మాణ అప్పిలేటు అధికారవర్గానికి (ఎ.ఎ.ఐ.ఎఫ్.ఆర్) అపీలును దాఖలు చేసుకొన్నాయి. సదరు అప్పిలేటు అధికారవర్గం పారిశ్రామిక, ఆర్థిక పునర్నిర్మాణమండలి ఉత్తరువులను సమర్థిస్తూ ఒక అపీలును పరిష్కరించింది. 60 యూనిట్ల కేసులు మండలి పరిశీలనలో వున్నాయి.

* An asterisk before the name indicates confirmation by the Member.

ఇవ్వడంలో ఐ·డి·బి·ఐ·, ఇతర సంస్థలు చాలా ముందుకు వచ్చాయి· పబ్లిక్ సెక్టారులో సిక్ అయిన యూనిట్స్‌ను కూడా బి·ఐ·ఎఫ్·ఆర్·కు పంపితే ఈ విధంగా రీషెడ్యూల్ పేమెంట్ మొదలైన బెనిఫిట్స్ పొందవచ్చు· క్రొత్తగా పబ్లిక్ సెక్టారులో ఇండస్ట్రీలు కూడా బి·ఐ·ఎఫ్·ఆర్· పరిధిలోకి వచ్చాయి· మోడెడ్స్ ఇండియా గురించి అడిగారు· దాని గురించి గౌరవ సభ్యులకు తెలియచేస్తాను· నావద్ద ప్రస్తుతం సమాచారం లేదు· నాకు తెలిసినంత వరకూ మెడ్‌క్రాస్‌లో కెనరా బ్యాంక్ కావచ్చు – వారు మెడ్‌క్రాస్ కోర్టు నుంచి ఎటాచ్‌మెంట్ తీసుకున్నారని విన్నాను· అది బి·ఐ·ఎఫ్·ఆర్· కేసు అవునో కాదో తెలుసుకుని వారికి చెబుతాను·

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:– డి·బి·ఆర్· మిల్స్ గురించి చెప్పలేదు· టికినెస్ మెషిన్ టూల్స్ ఇండియా లిమిటెడ్, తిరుపతి గురించి చెప్పలేదు·

శ్రీ పి· రామచంద్రారెడ్డి:– డి·బి·ఆర్· మిల్స్‌ను తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్నప్పుడే ప్రయివేటు యాజమాన్యానికి ఇచ్చేందుకు కార్మికులను ఒప్పించి, ఒప్పందం చేసుకున్నారు· రాజుగారు అనే ఆయన తీసుకున్నారు· రివైవ్‌చేసే ప్రయత్నంలో ఉన్నారు· ఇంకా ట్రిబుల్స్ నుంచి బయటకు రాలేదు· గత ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని మేము గౌరవించి, అమలు చేస్తున్నాము· ఇంకా కార్మికులు తృప్తిపడలేదు· ప్రతి నెలా నా వద్దకు వస్తున్నారు· మా లేబర్ మినిష్టర్ మార్గం చెప్పారు· అమలు చేసే ప్రయత్నం చేస్తున్నాము· గవర్నమెంటులో వారి కోరిక ఒకటి పెండింగు ఉంది· ఒకటి, రెండు రోజులలో తీర్పు అవుతుంది·

శ్రీ కె· విద్యాధరరావు:– మంత్రిగారు చెబుతూ ఎలక్ట్రిసిటీ ఛార్జెస్ విషయంలో డిఫర్డ్ పేమెంట్ క్రింద ఇన్‌స్టాల్‌మెంట్స్ ఇస్తామన్నారు· ఎలక్ట్రిసిటీ మినిమం ఛార్జెస్ అని ప్రతి ఇండస్ట్రీస్ యూనిట్ చెల్లించాలి· లే ఆఫ్ డేస్‌లో కానీ ప్రొడక్షన్‌కు రాకముందు కానీ మినిమం ఛార్జెస్ బేసిస్‌మీద ఫెయిల్‌అఫ్ అయితే పీనల్ ఇంట్రస్ట్ వేస్తూ, ఇండస్ట్రీలను చాలావరకూ ఇబ్బంది పెడుతున్నారు· ప్రొడక్షన్ ఉంటే ఆ సమస్యే రాదు· లేఆఫ్ డేస్‌కు, ప్రొడక్షన్‌కు రాకముందు ఈ విధంగా ఛార్జ్ చెయ్యడాన్ని ఎగ్జెంప్ట్ చేస్తారా?

శ్రీ పి· రామచంద్రారెడ్డి:– క్లోజింగ్ పీరియడ్ కోసం జనరల్‌గా ప్రభుత్వం కానీ బోర్డు కానీ ఒప్పుకుంటున్నది· క్లోజింగ్ పీరియడ్‌కు రెటాఫ్ చేసినా, కన్సూమ్ చేసిన పీరియడ్‌కు బిల్ కట్టాలి· అదే డిఫర్డ్ పేమెంట్ క్రింద నాలుగయిదు వాయిదాలలో కట్టడానికి జనరల్‌గా ఒప్పుకుంటున్నాము· వేవ్ అంటే ఎవరికీ చెయ్యడంలేదు· వారుకున్నంత వరకూ కట్టాలి· ఇంతవరకూ వేవ్ చెయ్యలేదు· సిక్ యూనిట్స్ విషయంలో క్లోజ్ అయిన పీరియడ్ కోసం కట్టాలనే దానిని మాత్రం కొన్ని కేసులలో బి·ఐ·ఎఫ్·ఆర్· ఆర్డర్ ఇస్తే పాటిస్తాము· మా అంతట మేము వేవ్ చెయ్యడానికిలేదు· వారు డైరెక్షన్ ఇస్తే తప్పకుండా కన్సిడర్ చేస్తాము·

శ్రీ కె· విద్యాధరరావు:– నేను అడిగింది అది కాదు· ప్రొడక్షన్‌కు వెళ్ళకముందు మినిమం కరెంట్ ఛార్జెస్‌మీద పీనల్ ఇంట్రస్ట్ కలెక్ట్ చేస్తున్నారు· లే ఆఫ్ డేస్‌లో ఎలక్ట్రిసిటీ బోర్డు వేవ్ చేయడానికి ఒప్పుకుంటున్నది అన్నారు· ఆ విధంగా ఒప్పుకోని సందర్భాలు ఉన్నాయి· ఒప్పుకోకపోగా పీనల్ ఇంట్రస్ట్ కూడా వేస్తున్నారు· దాని విషయంలో డిఫర్డ్ పేమెంట్ క్రింద ఇన్‌స్టాల్‌మెంట్స్ ఇస్తున్నామని అన్నారు· కానీ వేవ్

చెయ్యడంలేదు. కన్సూమ్ చేసుకున్న పిరీయడ్‌కు వేవ్ చెయ్యమని మేము అడగడంలేదు. అసలు కన్సూమ్ చేసుకోకుండా, వాడని పవర్‌కు ఛార్జిచేసి, దానిపై పీనల్ ఇంట్రెస్ట్‌కూడా వేస్తున్నారు. దానిని వేవ్ చెయ్యడంకోసం అడుగుతున్నాము. వేవ్ చేసేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందా? రివైవల్‌కు సహాయం చేస్తారా? I am not asking to waive for the consumed power. Those units which have not gone into production without consuming power wherein you have charged minimum power charges and penal interest, for such unconsumed power you are charging again the charges plus penal interest. Does the Government considering to waive it to help revival of these units?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, ముద్దుకృష్ణమనాయుడుగారు ఏమో సిక్ బేబీ విషయం అడిగారు. విద్యాధరరావుగారు ఏమో హెల్త్ బేబీ విషయం అడుగుతున్నారు. కాబట్టి ప్రశ్న వేరే అడిగితే హెల్త్ బేబీ జవాబు వస్తుంది.

శ్రీ కె. విద్యాధరరావు:– సిక్ ఇండస్ట్రీస్ విషయం గురించే అడుగుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ఇండస్ట్రీస్ ప్రారంభంలో ఆలస్యం అవడంవలన మినిమమ్ గ్యారంటీ కలెక్ట్ చేస్తున్నారు, పీనల్ ఇంటరెస్ట్ వేస్తున్నారని అన్నారు. ఇండివిడ్యూవల్ కేసు మాకు రిఫర్ చేసినట్టయితే beyond the capacity or scope of the enterpreneurs. ఒక ఇంపోర్ట్ మిషన్ వచ్చే దానిలో ఆలస్యం అయిన దనుకుంటే అలాంటిది కన్సిడర్ చేయవచ్చు. ఏదయినా స్పెసిఫిక్ కేసు వుంటే నా దృష్టికి తీసుకువస్తే ఏ ఇండస్ట్రీకి ఎంత సహాయం చేయగలుగుతుందో అంత చేయడానికి సిద్ధంగా వున్నాము. సిక్ యూనిట్‌ను రివైవ్ చేయడానికి సెక్రటేరియట్‌లో ఒక డిపార్ట్‌మెంట్‌ను తెరిచాము. ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు నెలకు ఒకసారి దీనిని రివ్యూ చేస్తారు. దీనికి చాలా ఇంపార్టెన్స్ ఇవ్వబడింది. అందరి సహకారంవుంటే సిక్ యూనిట్స్ రివైవ్ అయి బాధలోవున్న కార్మికులు బాగుపడతారు. టాక్స్ పెరుగుతుంది. పరిశ్రమలు అభివృద్ధి అవుతాయి.

(ఇంటరప్షన్స్)

మిష్టర్ స్పీకర్:– నేను ఒకసారి అయినా వెనుక బెంచెస్‌వారికి అవకాశం ఇస్తే బాగుంటుందని అనుకుంటున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):– మేము ఇమ్మంటే ఇచ్చే దశలోవారు లేరు, వీరు లేరు. మాకు అర్థం అయిపోయింది. రాష్ట్ర ప్రజలకు అర్థం అయిపోయింది.

శ్రీ పి. పురుషోత్తమరావు (సిరిపూరు):– అధ్యక్షా, సిరిపూర్, కాగజ్‌నగర్‌లోని ఫ్యాక్టరీకి ఆర్థిక సహాయం విషయంలో కోటి రూపాయలు రిలీజ్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రామిస్ చేసింది. నిజాం ట్రస్ట్‌వాళ్ళ షేర్స్ మనం కొనలేకపోతున్నాం కాబట్టి రీ ఓపన్‌కు కొద్దిగా ఆలస్యం అవుతుందని అనుకొంటున్నాను. ఈ కోటి రూపాయలు మంత్రివర్యులు ఎప్పుడు రిలీజ్ చేస్తారు? ఆ కార్మికులు నివశించే కాలనీకి విద్యుత్, మంచి నీటి సౌకర్యంలో ఆటంకం కలుగుతున్నది. దాని కొరకు ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకుంటుంది?

శ్రీ పి· రామచంద్రారెడ్డి:– ఐనొలేటెడ్‌గా కోటి రూపాయలు మేము పంచి పెట్టే దానికి వీలు లేదు· ఐ·డి·బి·ఐ· వాళ్లు స్కీము ప్రిపేర్ చేశారు· ఆ స్కీము ప్రకారం ఒక కోటి రూపాయలు వర్కర్స్‌కు కమిట్‌మెంట్ వున్నదో దానిని తప్పకుండా ఇస్తాము· అందుకు మేము రడీగా వున్నాము· ఐ·డి·బి·ఐ· వాళ్లను ఇంకా తృప్తిపరచలేదు· బ్రేడ్ యూనియన్ లీడర్స్‌తో మాట్లాడడం జరిగింది· కానీ నా విన్నపం ఏమిటంటే కార్మికనాయకులు అందరు కలిసి సహకరిస్తే బాగుంటుంది· మేము పిలిచినప్పుడల్లా ఒక్క క్రొత్త కార్మిక అధ్యక్షులు వస్తున్నారు· అలా గాకుండా పూర్తి అయ్యే ధరకు ఒక్కరే వుంటే బాగుంటుంది·

శ్రీ బి· జనార్ధన్ (చెన్నూర్):– అధ్యక్షా, మంత్రిగారు జవాబు చెబుతూ వర్కర్స్‌కే యివ్వాలని డిస్టెండ్ చేసుకున్నాం అని చెప్పడం జరిగింది· చాలా సంతోషం· వర్కర్స్‌కు యివ్వాలని గవర్నమెంట్ ఆలోచించినప్పుడు ఆ వర్కర్స్ నాయకులతో మీటింగ్‌పెట్టి చర్చ వేయాలి· అప్పుడు ఆ కార్మిక నాయకులు వారి అభిప్రాయాలను వెలిబుచ్చుతారు· కర్మాగారాన్ని రీ ఓపన్ చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదా?

శ్రీ పి· రామచంద్రారెడ్డి:– వారి సహకారం వున్నది కానీ మనుషులు మారుతున్నారు· గవర్నమెంట్ చాలా సిన్సియర్‌గా ఐ·డి·బి·ఐ·మీద ఒత్తిడి తెస్తున్నది· వాళ్లను భయపెడుతున్నది· ఐ·డి·బి·ఐ· వాళ్లు ఫీజిబిలిటీ ఉన్నదని ఒప్పుకున్నారంటే, దానికి మరిచి మార్గం వున్నది· అది రివ్యూ కాగలుగుతుంది· ఆల్కహాల్ బేస్ యూనిట్‌గా దానిని కన్వర్ట్ చేసే అవకాశం వున్నది· సంపూర్ణంగా, సిన్సియర్‌గా ప్రయత్నం చేస్తున్నాం· ఐ·డి·బి·ఐ· వాళ్లను ఎన్నో పాయింట్స్‌మీద కన్‌విన్స్ చేయవలసి వున్నది· వాళ్లు ఆ ప్యాకేజ్ డీలింగ్‌కు ఒప్పుకున్నట్లయితే ఒక కోటి రూపాయలు ఇవ్వడానికి ప్రభుత్వం రడీగా వున్నది·

శ్రీ బి· వెంకటేశ్వరరావు (మధిర):– అధ్యక్షా, భారీ పరిశ్రమల శాఖా మంత్రి గౌరవనీయ రామచంద్రారెడ్డిగారు కార్మికులు సిక్ యూనిట్స్ నడపడానికి ముందుకు వస్తే మేము ఇస్తామని అన్నారు· చాలా సంతోషం· గత రెండు సంవత్సరాల నుంచి నడుస్తున్నది· ఎ·పి· కార్పెబ్డ్స్ కార్మికులు ధరఖాస్తులు పెట్టుకున్నారు· బి·ఐ·ఎఫ్·ఆర్·కు వెళ్లిన తరువాత కూడా గవర్నమెంట్‌ను రిక్వెస్ట్ చేశారు· ఇప్పుడు వాళ్ల రిక్వెస్ట్‌ను కన్సిడరేషన్‌కు తీసుకుంటారా? భజరంగ్ జూట్ మిల్లు మూతపడి మూడు సంవత్సరాలకు పైచీలుకు అయింది· దానిని తిరిగి తెరిపిస్తారా? ముఖ్యంగా ఎ·పి· కార్పెబ్డ్స్ విషయం ఏమి ఆలోచన చేస్తున్నారు? కార్మికులు సిక్ యూనిట్స్‌ను నడపడానికి ముందుకు వస్తే వారికి కొన్ని కన్‌సెషన్స్ ప్రభుత్వం యివ్వవలసిన అవసరం వున్నది· మరి ఎ·పి· కార్పెబ్డ్స్‌ను కూడా కార్మికులకు ఇస్తారా?

శ్రీ పి· రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, ఎ·పి· కార్పెబ్డ్స్ విషయం బి·ఐ·ఎఫ్·ఆర్· ముందు వున్నది· అయినా కానీ ప్రభుత్వం తరఫు నుంచి కొన్ని కంపెనీలను ప్రోత్సహించి తీసుకునే ప్రయత్నంచేస్తే కార్మికులు ముందుకు రాలేదు· అక్కడ కార్మిక నాయకులు సి·పి·ఎం· పార్టీకి సంబంధించిన వారు మాతో వచ్చి కన్‌విన్స్ చేశారు· వాళ్లను మేము పార్టీగా ఎంపిక చేయడంతో వాళ్లు ఇప్పుడు బి·ఐ·ఎఫ్·ఆర్· ముందుపార్టీ అయ్యారు· వాళ్ల విషయాలు విని ఐ·డి·బి·ఐ· వాళ్లు, కార్మికులు అందరు ఒప్పుకుంటే ప్రభుత్వం తరఫు నుంచి వారికి యివ్వడంలో ఏమీ అభ్యంతరంలేదు· మేము దానికి కమిట్ అయ్యాము· బ్రేడ్ యూనియన్‌కు సంబంధించిన మిత్రులు టచ్‌లో వున్నారు· మేము ఏ కార్మికులు ముందుకువస్తే వారికి యివ్వడంలో ఏ మాత్రం ముందుకు పోము అది ప్రభుత్వ పాలసీ·

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– మంత్రిగారు చాలా వివరంగా చెప్పారు. కానీ ఆల్విన్ గురించి రిఫర్ చేసినా, సిరిపూర్ కాగజ్‌నగర్ మిల్లు గురించి రిఫర్‌చేసినా అవి ఎంత మాత్రం పరిష్కారం కాలేదు. యూనియూన్ లీడర్స్ మారుతారు మంత్రులు, ముఖ్యమంత్రులు మారవద్దని అందరు కోరుకుంటే మంచిదే సర్. ఇప్పుడు సమస్య ఏమిటంటే పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో జె.కె.రెడ్డిగారి అధ్యక్షతన రాష్ట్రంలోవున్న ఇండస్ట్రీస్, ప్రారంభం కావలసివున్నవి, ప్రారంభం అయినవి, సిక్ కాబోతున్నవి, సిక్ అయినవి ఇవన్నీ చూస్తే కేవలం 20 శాతం ఇండస్ట్రీస్ మాత్రమే నడుస్తున్నట్లు కమిటీలో వెల్లడయింది. బేసికల్‌గా సిక్ అనేది ఆర్థిఫిషియల్‌గా, డెలబరేట్‌గా సిక్ అంటున్నారు కానీ వాటి ప్రక్కన అదే వ్యక్తి మరల హోల్డ్ ఇండస్ట్రీస్ నడుపుతున్నారు. బి.ఐ.ఎఫ్.ఆర్.కు రిఫర్ అయిన వాటిలో కూడా సిక్ ఇండస్ట్రీస్ అయ్యాయి. అక్కడ పరిష్కారం అయినప్పటికి క్రొత్తపేరుతో కోట్లాది రూపాయలతో మరల మొదలుపెడుతున్నారు కాబట్టి ఆ జాబితాను సభ ముందు వుంచుతారా? ఆల్విన్ సంస్థ గురించి ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ సమయంలో ఒక విషయం చెప్పారు. ఆల్విన్ సంస్థను ప్రయివేటీకరణ చేస్తున్నాం అన్నారు. దాని గురించి ఏ క్షణంలో ఏమి జరుగుతుందో అని ఉద్యోగస్తులు భయపడుతున్నారు. దాని గురించి మంత్రిగారు ఏమయినా అస్యూరెన్స్ ఇస్తారా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ఇండస్ట్రీస్ డిమాండ్ చర్చ సందర్భంలో డీటెయిల్డ్ స్టేట్‌మెంట్ ఇస్తాను. ఏ కంపెనీ ఏ స్టేజ్‌లో బి.ఐ.ఎఫ్.ఆర్. ముందు వున్నది; ఏమి చేస్తే రివైవ్ అవుతాయనేది డిమాండ్ అప్పుడు చెబుతాను. ఆల్విన్ సంస్థకు సంబంధించి కూడా అప్పుడే చెబుతారు.

బలహీనవర్గాల గృహాలను స్వాధీనం చేసుకొనకుండుట

72–

*6769– శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):– కార్మిక, ఉపాధి, గృహనిర్మాణ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో బలహీనవర్గాల గృహనిర్మాణ పథకం క్రింద నిర్మించిన రూ. 100 కోట్ల విలువైన ఒక లక్ష గృహాలు స్వాధీనం చేసుకొనకుండా పడియున్న విషయం వాస్తవమేనా;

(ఆ) లోపభూయిష్టమైన నిర్మాణం, అయుక్తమైన భూమి ఎంపిక అందుకు కారణమున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, లోపభూయిష్టమైన నిర్మాణానికి బాధ్యులైన వ్యక్తులను కనుగొనడానికి, వారిపై తగిన చర్య గైక్కొనడానికి విచారణ ఏమైనా జరిపారా?

గృహనిర్మాణ శాఖమంత్రి (శ్రీ పి. జనార్ధనరెడ్డి):– (అ) (ఆ) ఖాళీగా ఉన్న ఇండ్లను స్వాధీనం చేసుకునేటట్లు, మూడటం కోసం చేసిన కృషి ఫలితంగా స్వాధీనపరచుకోకుండావున్న ఇండ్ల సంఖ్య 18,859 కి తగ్గింది. వాటిలో లోపభూయిష్టమైన నిర్మాణం కారణంగా ప్రస్తుతం 2,293 ఇండ్లు, అనువుగా లేని స్థలాల ఎంపిక కారణంగా 245 ఇండ్లు స్వాధీనం చేసుకొనకుండా ఉన్నాయి.

(ఇ) ఇండ్లు పెద్ద సంఖ్యలో స్వాధీనం చేసుకొనకుండా ఉండటానికిగల కారణాలమీద, లోపభూయిష్టమైన నిర్మాణానికి బాధ్యులైన వ్యక్తులమీద విచారణ జరిపేందుకు ప్రభుత్వం ఉత్తరువు చేసింది· లోపభూయిష్టమైన నిర్మాణానికి, ఇండ్లను స్వాధీనం చేసుకొనక పోవడానికి బాధ్యులయినవారిగా ఇప్పటివరకు 24 మంది అధికారులను గుర్తించడమయింది· నియమాల ప్రకారం, వారిపై చర్య తీసుకోవడమవుతున్నది·

శ్రీ ఎం· ఓంకార్:– లక్ష ఇళ్లలో స్వాధీనం చేసుకున్నవి ఎక్కడెక్కడ తీసుకున్నారు? వివరాలు సభలో పెడతారా? రెండవది: స్వాధీనం చేసుకున్నవాటిని పడావ్ పెట్టారా? వేదలకు ఇచ్చారా? సద్వినియోగం చేశారా? 18,859 స్వాధీనం చేసుకోకుండా ఉన్న వాటిలో 2,293 ఇళ్లు లోపభూయిష్టంగా నిర్మించడంవల్ల, అనువుగాలేని స్థలాల ఎంపిక కారణంగా 245 ఇళ్లు స్వాధీనం చేసుకోలేదన్నారు· వాటి విషయం ఏమిటి? వాటిని స్వాధీనం చేసుకునే వీలు ఉంటుందా, లేదా? మూడవ ప్రశ్న: ఈ ఇళ్లు ఎప్పుడు, ఏ కాలంలో కట్టారు? స్వాధీనం చేసుకోకుండా నిరుపయోగంగా ఉన్న వాటికి సంబంధించి, లోపభూయిష్ట నిర్మాణానికి బాధ్యులయిన అధికారులమీద చర్యకు ఎప్పుడు ఆదేశాలు ఇచ్చారు? అందుకు సంబంధించిన పత్రాలు సభలో పెడతారా?

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– గౌరవ సభ్యులు చెప్పినట్లుగా కొన్ని ఇళ్లను పూర్తి అయినా, స్వాధీనం చేసుకోలేని పరిస్థితి ఉంది· ఊరికి దూరంగా కట్టబడి, సివిక్ ఎమినిటీస్ లేని వాటి విషయంలో బెనిఫీషియరీస్ స్వాధీనం చేసుకోవడానికి ఇబ్బందిగా ఉన్నాయి· అటువంటివి సరిచేసిన ఫలితంగా ఈ సంఖ్య 18,859కి తగ్గింది· 2,293 ఇళ్లు లోపభూయిష్ట నిర్మాణంకావడంవల్ల, సరిచేసేందుకుగాను సుమారు రూ· 72 లక్షలు ఖర్చవుతుందని అంచనా· దీనిగురించి మేము ఆదేశాలు ఇచ్చాము· బాధ్యులయిన అధికారులమీద చర్యకు సంబంధించి 24 మందిని గుర్తించడం జరిగింది, వారికి ఛార్జి మెమో ఇచ్చాము· ఫైనల్ ఎంక్వయిరీ తరువాత చెబుతాను·

శ్రీ ఎం· ఓంకార్:– మూడు ప్రశ్నలలో ఒక్కదానికీ సమాధానం సరిగ్గా రాలేదు· లక్ష ఇళ్లలో 81,141 ఇళ్లు స్వాధీనం చేసుకున్నారు· స్వాధీనం చేసుకున్నవి ఎక్కడెక్కడ అనే వివరాలు పెడతారా అన్నాను· 18,859 ఇళ్ల గురించి చెబుతూ వాటిలో 21·93 లోపభూయిష్ట నిర్మాణం అన్నారు· వాటి సంగతేమిటి? అవికాక, 245 ఇళ్లు అనువుగాలేని స్థలాల ఎంపిక అన్నారు· మిగతా 15,321 ఇళ్ల సంగతేమిటి? వాటిని స్వాధీనం చేసుకోగలరా? వాటి పరిస్థితి ఏమిటి? ఏ కాలంలో ఈ నిర్మాణం జరిగింది? లోపభూయిష్ట నిర్మాణానికి బాధ్యులయిన వారిపై చర్య ఏమిటి అంటే 24 మందిని గుర్తించినట్లు చెప్పారు· వారి పేరు చెబుతారా? లేక సభలోనయినా పెడతారా? ఇప్పుడు ఏ స్టేజీలో ఉంది? వారిపై తీసుకున్న చర్యలేమిటి?

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– మేము ఇంతకు ముందే రెవ్యూ చేశాము· అప్పుడు స్వాధీనం చేసుకోకుండా ఉన్న ఇళ్లను స్వాధీనం చేసుకోవాలని డి·ఎం·లకు ఆదేశాలిచ్చాము· ఆ ప్రకారంగా 31 డిసెంబరు, 1989కు స్వాధీనం చేసుకోని ఇళ్ల సంఖ్య 18,859కు వచ్చింది· అవి దూర ప్రాంతాలలో ఉండడంవలనో, సరిగ్గా బెనిఫీషియరీస్ సెలెక్ట్ చెయ్యకపోవడంవలనో స్వాధీనం కాలేదు· 15 వేల ఇళ్లగురించి అడిగారు· రోడ్లు, మంచినీరు వంటి సివిక్ ఎమినిటీస్ కల్పించి వాటిని కూడా స్వాధీనం చేసుకునేట్లు చేస్తాము·

2,293 ఇళ్లు పూర్తిగా పడిపోయి ఉన్నాయి· అవి 31 డిసెంబరు, 89కి ముందు కట్టినవి· కూలిపోయినా కూడా పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని వాటిని కూడా తిరిగి రిపేర్ చేయించాలనే ఉద్దేశంతో ఉన్నాము· ఫేజ్డ్ మేనర్‌లో చేస్తాము· అధికారులమీద డిపార్ట్‌మెంటల్ యాక్షన్ తీసుకుంటున్నాము·

శ్రీ ఎ· మాధవరెడ్డి (భోన్గిర్):– వీకర్ సెక్షన్స్ హవుసింగ్ కాలనీస్ కట్టారు· అవి నివాసయోగ్యంగా లేవు· గ్రామాలకు దూరంగా కట్టడం, కన్‌స్ట్రక్షన్ సరిగ్గా లేక పోవడం వల్ల స్వాధీనం చేసుకోవడం లేదు· కన్‌స్ట్రక్షన్ కాస్ట్ కూడా బాగా పెరిగింది· స్టీలు, సిమెంటు, ఇటుక ధరలు పెరిగాయి· ప్రభుత్వం రూ· 8 వేలు ఇచ్చింది· అదనంగా బెనిఫిషియరీస్ పెట్టుకుంటే ఇళ్లు పూర్తవుతాయి· కానీ వారు అదనంగా భరించలేని స్థితిలో ఉన్నారు· దానివల్ల పూర్తికాక అసంపూర్తిగా ఉన్నాయి· ప్రభుత్వం రూ· 8 వేలను రూ· 15 వేలకు పెంచితే బాగుంటుంది· అందుకు ప్రతిపాదన ఉందా?

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– ఈ ఇళ్ల విషయంలో మాధవరెడ్డిగారు చెప్పింది వాస్తవం· అది ఆలోచించే, ప్రజాప్రతినిధులు ప్రపోజ్ చేసేట్లయితే, ప్రజలకు అనువుగా ఉండేట్లుగా ప్రపోజల్స్ ఇస్తారనే ఉద్దేశంతో, ఈసారి మేము 50 శాతం కోటా ఎం·ఎల్·ఎ·లకు, 30 శాతం ఇన్‌ఛార్జి కలెక్టరుకు· మిగతాది ముఖ్యమంత్రిగారి కోటా క్రింద పెట్టాము·

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ· మాధవరెడ్డి:– చాలా గట్టిగా చెబుతున్నారు····

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– గత ప్రభుత్వంలో జరిగింది చెప్పాను· రేటును పెంచుతారా అన్నారు· ఈ విషయం ముఖ్యమంత్రిగారితో మాట్లాడి కేబినెట్‌లో మాట్లాడి పరిశీలిస్తాము·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, మీరు చెప్పండి· రూ· 8 వేలతో ఇల్లు వస్తుందా? కట్టి వీలుంటుందా? మీ నియోజకవర్గంలో ఈ సమస్య లేదా?

మిష్టర్ స్పీకర్:– అందరికీ ఉంది· కానీ అందరూ అడగాలంటే ఎట్లా? ప్రశ్న ఓంకార్‌గారిది· ప్రక్క వారికి ఫీడ్ వేయండి· మీరే అన్నీ అడగాలంటే ఎట్లా?

శ్రీ బి· జనార్ధన్:– అధ్యక్షా·····

మిష్టర్ స్పీకర్:– ఇది మంచిది కాదు కూర్చోండి·

శ్రీ వై· రామకృష్ణుడు (తుని):– మాధవరెడ్డిగారు అడిగినట్లు రూ· 8 వేలను రూ· 15 వేలకు పెంచవలసిన అవసరం ఉంది· రూ· 8 వేలు చాలవు· చేస్తారా లేదా? 1992–93లో ప్రభుత్వం ఎన్ని ఇళ్లు శాంక్షన్ చేసింది? నియోజకవర్గ ఫండ్ క్రింద 15 శాతం సబ్సిడీకి అదేశాలిచ్చారు· దానినైనా దుర్వినియోగం చేస్తారా?

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– సార్, 1992–93 బడ్జెట్ గురించి మాట్లాడుతున్నారు·

మిష్టర్ స్పీకర్:– బడ్జెట్‌లో పెంచుతారా లేదా చెప్పండి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– పెంచుతాము అధ్యక్షా·

శ్రీ డి· రెడ్యానాయక్ (డోర్నకల్):– అధ్యక్షా, ప్రభుత్వపరంగా మనం బలహీన వర్గాల గృహ నిర్మాణ కార్యక్రమాలను చాల పెద్ద ఎత్తున కోట్లాది రూపాయలతో చేపట్టుతున్నాం· 1983వ సంవత్సరం నుండి ఈ రూరల్ పర్మనెంట్ హౌజింగ్ కార్యక్రమం మొదలు పెట్టాము· మనం ఇండ్లు అయితే కట్టి ఇస్తున్నాం కానీ, ఆ కాలనీలకు కావలసి నటువంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదుపాయాలు, రోడ్లు, విద్యుద్గీకరణ మరియు డ్రైనేజీ మొదల్నైన సదుపాయాలు మనం ఏ మాత్రం చేపట్టడం లేదు· దానికి ఎటువంటి నిధులు ఇవ్వడం లేదు కాబట్టి ప్రభుత్వపరంగా ఈ యొక్క కాలనీలలో విద్యుదీకరణ కొరకు, రోడ్లు వేయడానికి ఏదైనా నిధులు ఇవ్వడానికి ప్రభుత్వ ఆలోచన ఏమైనా ఉందా? రెండవది అధ్యక్షా, 1989 సంవత్సరంలో వచ్చిన వరదల వల్ల ఇండ్లు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి· అటువంటి బాధితులకు మరియు అదే విధంగా అగ్నికి ఆహుతి అయి ఇండ్లు కోల్పోయిన వారికి ఏమైనా మనం ప్రభుత్వపరంగా ఇండ్లు కట్టించి ఇవ్వడానికి ఏమైనా ఆలోచన ఉందా అని మీ ద్వారా అడుగుతున్నాను·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, వారు రోడ్లు గురించి చెప్పడం జరిగింది· 1991–92లో 2,50,000/–లు పంచాయితీరాజ్ డిపార్ట్‌మెంట్ నుండి ఈ హరిజన కాలనీకి కేటాయించడం జరిగింది· అదే సమానంగా జిల్లా పరిషత్ వారికి కూడ 2·5 కోట్ల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది· 5 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఇటువంటి కాలనీలలో ఈ కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతున్నది కారిపోయిన ఇండ్ల గురించి మా దృష్టికి తీసుకుని వస్తే, మేము పరీక్షిస్తాము·

శ్రీ డి శివరామరాజు (అశ్వారావుపేట):– అధ్యక్షా, ఇప్పుడు 8 వేల ఇండ్లు కట్టడము అంటే అసలు ఈ పథకం యొక్క రూపురేఖలు మారిపోతున్నాయి· పశ్చిమగోదావరి జిల్లాలో ఎవరికైతే ఇండ్లు ఇస్తామో వారి చేత 3 వేల రూ·లు కట్టించుకొని, అది బ్యాంక్‌లో డిపాజిట్ చేస్తేనే ఆ ఇండ్లు మొదలుపెట్టడం జరుగుతుంది అని అక్కడి అధికారులు ఒక నిర్ణయం తీసుకొన్నారు· లేకపోతే, ఇంటర్నల్ లెవల్‌లోనో, బేస్‌మెంట్ లెవల్‌లోనే ఆగిపోతున్నాయి· ఆ ప్రకారం ఎవరు అయితే 3 వేల రూపాయలు కట్టుకొనే స్థోమతు ఉందో, వారే ఈ ఇండ్లు కట్టుకోవడానికి అవకాశం ఉంది· కాబట్టి 11 వేల రూపాయలకు తక్కువ అయితే ఇసుక, ఇసుక, గుమ్మం రేట్లు పెరిగాయి కాబట్టి, మీరు ఈ స్కీమ్ కొనసాగించదలిస్తే, ఖచ్చితంగా 11 వేల రూపాయలు పడితేనే ఇండ్లు నిర్మాణం పూర్తి అవుతుంది· లేకపోతే, 3 లేక 4 వేలు పెట్టుకొనే స్థోమతు కలిగిన వారికి మాత్రమే ఈ ఇండ్లు కట్టుకోగల్గుతారు· కాబట్టి మీరు వెంటనే ఏదో ఒక నిర్ణయం తీసుకొని, సర్వేన పద్ధతిలో ఇండ్లు లేనివారికి ఇండ్లు కట్టుకొనే పద్ధతిని మీరు అనుసరించడానికి చర్యలు తీసుకొంటారా?

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, నేను రోడ్ల విషయము మీకు చెప్పాను· ఈ ప్రభుత్వానికి హరిజనులకు, బలహీనవర్గాలకు గృహాలను నిర్మించాలనే ఉద్దేశ్యం ఉంది జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత 1991–92లో సుమారు 2,03,000/– ఇండ్లు పూర్తి చేయడం జరిగిందని నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను·

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి, ఇతర ప్రతిపక్షాల నుండి అభ్యంతరం)

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– సార్· మంత్రిగారు సమాధానం చాల క్లియర్‌గా చెప్పారు· "చాల నియోజకవర్గాల్లో మాన్యుమెంట్స్ మాదిరిగా ఇండ్లు పడిపోయి ఉన్నాయి· వాటిని పూర్తి చేయకపోవడానికి కొంత మంది కారణం అయ్యారు· ఎవరు అయ్యారో వారి మీద చర్య తీసుకొంటామన్నారు·" చర్య తీసుకోవడం – ఒక పార్టు· ఒక టెమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకొని వీటిని త్వరగా పూర్తి చేయించాలి· ఎందుకంటే మేము ఏ గ్రామానికి వెళ్లినా, అక్కడి ప్రజలు మాకు కూలిపోయిన ఇండ్లు చూపిస్తున్నారు· ఈ సమస్య అందరి ఎమ్·ఎల్·ఏ·లకు ఉంది· పాత ఇండ్లు అన్నీ ఒక టెమ్ బౌండ్ ప్రోగ్రామ్ క్రింద పూర్తి చేస్తారా?

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– నేను మొదటే చెప్పాను అధ్యక్ష, ఏ ప్రభుత్వం అయినా, ఏ నిర్ణయం తీసుకొన్నా, మరి వారు నిర్మించిన ఇండ్లు గాని, మేము నిర్మించిన ఇండ్లు గాని, బాధ్యత ఇప్పుడు ఉన్న ప్రభుత్వానిదే· మేము అవి అన్నీ కూడ ఫేజ్‌డ్ మ్యానర్‌లో చేస్తాము· ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది· హరిజనులకు, గిరిజనులకు, బలహీనవర్గాలకు గృహాలు నిర్మించాలనే ఉద్దేశంతోనే మేము ఈ కార్యక్రమం చేపట్టుతున్నాం· అధ్యక్ష, అది ఫేజ్‌డ్ మ్యానర్‌లో జరుగుతుందని మీ ద్వారా నేను చెబుతున్నాను·

శ్రీ సిహెచ్· పితల్‌రెడ్డి (నర్సాపూర్):– అధ్యక్ష, 18,859 ఇండ్లు లోప భూయిష్టంగా, అవినీతితో కూడుకున్న గృహ నిర్మాణాల లిస్ట్, వివరాలు సభా సమక్షంలో పెడతారా ఒకటి· రెండవది, జిన్నారం మండలంలోని అన్నారంలో 100 ఇండ్లు ఎక్స్ సర్వీస్‌మెన్‌కు ఇచ్చామన్నారు· గృహ నిర్మాణం చేయకుండానే డబ్బులు తీసుకోవడం జరిగింది· కాబట్టి విచారణ చేసి, డబ్బు ఇచ్చిన అధికారుల మీద ఏమి చర్య తీసుకొంటున్నారు?

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– అధ్యక్ష, అవి అవినీతితో కూడుకున్న ఇండ్లు కావు· అసల్లైన బెనిఫిషరీనే ఇండ్లు కట్టుకోవడం జరుగుతున్నది· అటువంటి సంఘటనలు మా దృష్టికి తీసుకొనివస్తే, మేము పరిశీలిస్తాము·

శ్రీ సహాయనిధికి యిచ్చే విరాళానికి ఆదాయపు పన్ను నుండి మినహాయింపు

*3228– సర్వశ్రీ పి· శంకరరావు (షాద్‌నగర్)., జి· జీవన్‌రెడ్డి (జగిత్యాల), జి· రామారావు (బోత్), బి· పురుషోత్తమరావు (వరంగల్లు), కె· శాయిరెడ్డి (హుజూరాబాద్), సిహెచ్· విద్యాసాగరరావు, ఆర్· రవీందర్‌నాథ్‌రెడ్డి (ఆలంపూర్), బి· బాల్‌రెడ్డి (కార్వాన్):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ముఖ్యమంత్రి సహాయనిధికి యిచ్చే విరాళానికి ఆదాయపు పన్ను చట్టంలోని 80–జి సెక్షనుకి మినహాయింపునీయని విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ప్రధానమంత్రి సహాయనిధి పద్ధతిలో 100 శాతం మినహాయింపు పొందడానికై ప్రభుత్వం భారత ప్రభుత్వాన్ని కోరదలచిందా;

(ఇ) ఆంధ్రప్రదేశ్‌లో తుఫాను సహాయం కోసం ఉద్దేశించిన మొత్తం ఏడ్నెనా, ప్రధాన మంత్రి సహాయనిధి నుండి ముఖ్యమంత్రి సహాయనిధికి బదిలీ చేయబడిందా;

(ఈ) అయినచో, దానికి సంబంధించిన వివరాలెవ్వి?

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్· జనార్ధనరెడ్డి):–

(అ) ముఖ్యమంత్రి సహాయనిధికి పంపిన అన్ని విరాళాలకు 1961 ఆదాయపు పన్ను చట్టంలోని 80–జీ విభాగం క్రింద 50 శాతం వరకు మినహాయింపు పొందే అర్హత ఉంటుంది·

(ఆ) ఆదాయపు పన్ను నుండి నూటికి నూరుశాతం మినహాయింపు పొందే నిమిత్తం కేంద్ర ప్రభుత్వాన్ని ఇదిరకే కోరడమయింది· కేంద్ర ప్రభుత్వంతో ఈ విషయం గురించి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి·

(ఇ) అవునండీ·

(ఈ) 1990–91 సంవత్సరంలో రూ· 2·50 కోట్లు, 1991–92లో రూ· 31 లక్షల 74 వేల మొత్తాన్ని ప్రధాన మంత్రి సహాయనిధి నుండి అందింది· దానిని ముఖ్య మంత్రి సహాయనిధికి జమకట్టడమయింది·

శ్రీ పి· శంకరరావు:– అధ్యక్షా, 100 పర్సెంట్ మినహాయింపు కోసం వ్రాసామని ముఖ్యమంత్రిగారు చెప్పారు· అది ఎప్పుడు వ్రాసారు, అది ఇప్పుడు ఏ స్టేజ్‌లో ఉంది, దానిని గురించి పర్స్యూ చేస్తున్నారా ఒకటి· రెండవది For what purpose the Chief Minister's Relief Fund is being used? మూడవది 1991–92 సంవత్సరంలో ఎంత డబ్బు సి·యం· రిలీఫ్ ఫండ్ క్రింద ఇచ్చారు· దాంట్లో మెడికల్ ఎయిడ్ క్రింద ఎంత ఇచ్చారు తెలుపవలసిందిగా మీ ద్వారా అడుగుతున్నాను అధ్యక్షా·

శ్రీ ఎన్· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, కేంద్రప్రభుత్వానికి ఎగ్జమ్షన్ ఇవ్వమని 1990లో వ్రాయడం జరిగింది· ఆ తరువాత 1990లో ఆనాటి ఆర్థిక మంత్రి, మధు దండావతేగారు ఇక్కడకు ఒక లెటర్ వ్రాస్తూ, 80–జి సెక్షన్ క్రింద 50 శాతం మాత్రమే రాష్ట్రానికి ఇచ్చామన్నారు· ప్రధానమంత్రి రిలీఫ్ ఫండుకు నూటికి నూరు శాతం మినహాయింపు ఉంది· కాబట్టి చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండుకు నూటికి నూరు శాతం మినహాయింపు కావాలంటే ప్రధానమంత్రి ఫండ్‌కు జమచేసి, దాని ద్వారా చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండుకు తెప్పుకోవాలన్నారు· అది కష్టంతో కూడిన పని కాబట్టి, తిరిగి మరల లెటర్ వ్రాయడం జరిగింది· దానికి వారు ఐ·టి· చట్టానికి ఫైనాన్స్ బిల్లు అమెండ్‌మెంట్ తేవాలని అన్నారు· అది తెచ్చి అయినా సరే ముఖ్యమంత్రి సహాయనిధికి అటువంటి అవకాశం ఇవ్వమని అడగడం జరిగింది· ఇకపోతే··· 1990–91 సంవత్సరంలో ముఖ్యమంత్రి సహాయనిధికి ఎంత జమ 9·1(కట్టడం జరిగిందని అన్నారు· 1–4–91 తేదీ నుంచి 31–3–92 వరకు 3 కోట్ల 76 లక్షల ఇ· 26 వేల 645 రూపాయలు జమ కట్టడం జరిగింది· వారడిగింది మెడికల్ ఎయిడ్‌కి ఎంత పెట్టారని· 1990 జూలై నుంచి 92 జూలై వరకు మెడికల్ ఖర్చు క్రింద 54 లక్షల 75 వేల 324 రూపాయలు ఖర్చు చేయడం జరిగింది·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– కేంద్రం నుంచి ఈ ఎగ్జంప్షన్ యివ్వడంలో ఆలస్యం అయితే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడం అనేది ఉంది? రెండవది, ప్రభుత్వం ఎం·ఎల్·ఏ·లకు కానిస్టిట్యూషన్ వెండ్ 50 లక్షల రూపాయలు యిచ్చారు· అదే విధంగా ఈ ఉన్న 2 కోట్ల 50 లక్షలూ తర్వాత 31 లక్షల 74 వేల రూపాయలూ డివెండ్ చేస్తే శాసనసభ్యులకు దాదాపు ఒక్కొక్కరికి లక్ష చొప్పున వస్తుంది· ఎం·ఎల్·ఏ·లకు రిలీఫ్ ఫండ్ యిచ్చే అవకాశం ఉందా?

శ్రీ ఎన్· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, ఎం·ఎల్·ఏ·లు ఒక్కొక్కరూ లక్ష చొప్పున ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండుకు యిస్తే నేను కృతజ్ఞత తెలియజేస్తాను· నిన్ననే లక్ష రూపాయలు యిస్తామంటే మా వల్ల కాదన్న వారు యిప్పుడు ఈ 50 లక్షలు యిస్తే చాలా యిబ్బందులు వస్తాయి అధ్యక్షా· ప్రత్యామ్నాయ మార్గం ఏదైనా ఆలోచిస్తున్నారా అంటే కేంద్రప్రభుత్వమే సూచించింది· ప్రత్యామ్నాయంగా మేరు ప్రధానికి కట్టి అక్కడ నుంచి సి·ఎం· రిలీఫ్ ఫండు నుంచి నూటికి నూరు శాతం యిస్తామని అన్నారు· లేదా ఇన్కంటాక్సు యాక్టుకు [illegible] బిల్లు ద్వారా సవరించవలసివుంటుందన్నారు· అది సవరించినా కూడా మేము ఇవ్వం అని రాయడం జరిగింది· ఈ విషయం కేంద్రప్రభుత్వంలో సంప్రదించవలసివుంటుంది·

శ్రీ కె· అప్పలనాయుడు (ఉత్తరపల్లి):– బలహీనవర్గాల గృహ నిర్మాణం ప్రత్యేకంగా జిల్లాల వారీగా పంపకాలు జరుగుతున్నాయి· ఈ పంపకాల్లో ముఖ్యంగా ఉత్తరాంధ్రకు సంబంధించినటువంటి విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం, తూర్పు గోదావరి జిల్లాలలో బి·సి· జనాభా ఎక్కువగా ఉంది కాబట్టి ఈ కోటాలో గిరిజనులకు, హరిజనులకు 50 శాతం, బి·సి· వర్గాలకు 50 శాతం యివ్వడం జరుగుతోంది· ముఖ్యంగా ఆ జిల్లాలలో ఉన్న బి·సి· జనాభా లెక్కవేస్తే నూటికి 75 శాతం ఉంది కాబట్టి తెలుగుదేశం ప్రభుత్వ హయాములో బి·సి·లకు ప్రత్యేకంగా యిళ్ళు నిర్మాణం చేయడం జరిగింది· అందుచేత గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ బి·సి· కోటా ఎక్కువ చేయడానికి ప్రయత్నం చేస్తారా అని మనవిచేస్తున్నాను·

రాష్ట్ర మహిళాకమీషన్ను నెలకొల్పుట

74–

*3297– సర్వశ్రీ బి· పురుషోత్తమరావు, జి· నాగిరెడ్డి (ధర్మవరం):– మహిళ, శిశు సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) జాతీయ మహిళాకమీషన్ మాదిరిగా, చట్టబద్ధమైన అధికారాలతో రాష్ట్ర మహిళా కమీషన్ను నెలకొల్పుటకు ప్రతిపాదన యేదేని కలదా;

(ఆ) అయినచో, అది ఎప్పటికి నెలకొల్పు అవకాశమున్నది?

మహిళ, శిశుసంక్షేమశాఖమంత్రి డా· జి· కుతూహలమ్మ:– (అ) లేదండీ·

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదండి·

శ్రీ టి· పురుషోత్తమరావు:– అధ్యక్షా, మంత్రిగారు మొదటి ప్రశ్నకు సమాధానం 'లేదండీ' అన్నారు· ఈ జాతీయ స్థాయి కమీషనులు ఎక్కడ అవసరం? అందులో సభ్యులెవరు? మన రాష్ట్రానికి ఆ సభ్యులు వచ్చారా? ఏ ఏ జిల్లాలు తిరిగారు? వివరాలు ఏమిటి? రెండవ ప్రశ్న, ఇతర రాష్ట్రాలలో యిటువంటి కమీషన్లు ఉన్నాయా? ఇటువంటి కమీషను ఏర్పాటు చేయడం అవసరమని గుర్తిస్తున్నారా? గుర్తిస్తే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెస్తారా?

డా· జి· కుతూహలమ్మ:– అధ్యక్షా, ఈ మహిళా కమీషను, 31-1-92 నాడు ఏర్పాడింది· ఇది దేశవ్యాప్త కమిటీ· ఈ కమిటీలో సభ్యులు ఒక చెయిర్‌పర్సన్ ఉంటారు· 5 గురు సభ్యులుంటారు· ఒక మెంబర్ సెక్రటరీ ఉంటారు· ఇక రాష్ట్ర వ్యాప్తకమిటీలు దేశం మొత్తం మీద ఎక్కడా కూడ సెపరేటు కమిటీలుగా లేవు· ఈ దేశవ్యాప్త కమిటీకి మనం రికమండేషన్లు గాని ఏవైనా వెల్ఫేర్ మెజర్సు గాని, సేఫ్‌గార్డ్ మెథడ్స్ గాని, సలహాలు గాని రాష్ట్రాల నుంచి పంపవచ్చును·

పురపాలక సంఘాల స్థాయిని పెంచుట

75–

*1691–(టి)–శ్రీమతి కె·జయమ్మ(చిలకలురిపేట):–పురపాలకశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా·

(అ) రాష్ట్రంలోని పురపాలక సంఘాలను ఎ–గ్రేడు, స్పెషల్ గ్రేడు స్థాయికి పెంచడానికి యేదేని ప్రతిపాదన కలదా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలేవి?

పురపాలకశాఖామంత్రి (శ్రీ ఎం· నరసింహారెడ్డి):– (అ) లేదండీ·

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు·

శ్రీ టి· సత్యనారాయణమూర్తి (పరవడ):– రాష్ట్రంలో కొన్ని మునిసిపాలిటీల స్థాయి పెంచడం కోసం కొన్ని పంచాయితీలను విలీనం చేయాలని ప్రతిపాదించారు· పంచాయితీలు కొన్ని కోర్టుకు వెళ్ళాయి· అలా కోర్టుకు వెళ్ళిన పంచాయితీలను తిరిగి పంచాయితీలుగానే ఉంచుతారా? లేకపోతే మునిసిపాలిటీలలో విలీనం చేస్తారా? చెప్పవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ ఎం· నరసింహారెడ్డి:– కొన్ని పంచాయితీలను మునిసిపాలిటీలుగా అప్‌గ్రేడు చేశారు· అప్పుడు ప్రజలు గాని, ప్రజా ప్రతినిధులుగాని కోరుకుంటే తిరిగి వాటిని రివర్టు చేయడం జరుగుతుంది· వేటపాలెం కేసులో ఒంగోలు జిల్లాలో ఒక చట్టం తీసుకువచ్చాము· దాని ప్రకారంగా వారు మునిసిపాలిటీగా కంటిన్యూ కావాలని కోరుకోకపోతే ··· కొన్ని వివరాలు చెప్పాలనుకుంటున్నాను అధ్యక్షా· 3వ గ్రేడు మునిసిపాలిటీ 25 వేల జనాభా కన్న ఎక్కువ ఉన్నపుడే, 15 లక్షల ఆదాయానికి ఎక్కువ ఉన్నపుడే ··· మీకు వివరాలు కావాలంటే ····

శ్రీ సి· రామచంద్రరావు (తాళ్లరేవు):– అధ్యక్షా, రాష్ట్రంలో పురపాలక సంఘాలను స్పెషల్‌గ్రేడు స్థాయికి పెంచడానికి ప్రతిపాదన ఏదైనా వుందా అంటే మంత్రిగారు లేదని సమాధానం చెప్పారు· అధ్యక్షా, రాజమండ్రి పట్టణాన్ని ఇదివరకు స్పెషల్‌గ్రేడు మునిసిపాలిటీగా తయారు చేస్తానున్నది వాస్తవమేనా? రాజమండ్రి పట్టణాన్ని స్పెషల్‌గ్రేడుగా చేసే ఉద్దేశం ఏమైనా వుందా? రెండవది, ఇంకా విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాదు కాకుండా ప్రత్యేకంగా ఏమైనా కార్పొరేషన్లుగా చేసే ఉద్దేశం ఉన్నదా?

శ్రీ ఎం· నరసింహారెడ్డి:– అప్‌గ్రేడేషను కొరకు 35 ప్రపోజల్స్ వున్నాయి అధ్యక్షా, సెంకడ్ గ్రేడు నుంచి ఫస్టు గ్రేడుకు, ఫస్టు గ్రేడు నుంచి స్పెషల్ గ్రేడుకు, కార్పొరేషన్లు విషయకంగా వరంగల్లు, గుంటూరు ప్రతిపాదనలు వున్నాయి· అవి ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి·

శ్రీ టి· రాజేశ్వరరావు (వర్ధన్నపేట):– వరంగల్లు, గుంటూరు మునిసిపాలిటీలను కార్పొరేషన్లుగా చేసే ప్రతిపాదన ఏదైనా వుందా?

శ్రీ ఎం· నరసింహారెడ్డి:– ప్రతిపాదన ఉంది అధ్యక్షా, కార్పొరేషన్లు చేయడానికి ఆర్థిక వనరులు, పెంచుకోవాలి· Devolution of finances, grants, etc. మునిసిపాలిటీలను ఫైనాన్షియల్‌గా వయబుల్ చేయడానికి ప్రయత్నం జరుగుతోంది అధ్యక్షా·

శ్రీ కె· ప్రభాకరరావు (అమలాపురం):– అధ్యక్షా, 35 మునిసిపాలిటీల అప్ గ్రేడేషనుకు ప్రపోజల్సు ఉన్నాయంటున్నారు· బహుశా అవి 2 సంవత్సరాలకు పైగా వున్నాయనుకుంటాను· వీటిని ఫైనలైజ్ చేసి గ్రేడు 1, స్పెషల్ గ్రేడులుగా ఎప్పటికి చేస్తారు? డైమ్ బౌండు పోగ్రాం వుందా? ముఖ్యంగా, కొన్ని పంచాయితీలు మునిసిపాలిటీలకు కాపిటింగుగా వుంటూ ····· They are enjoying all the facilities of the Municipality but they are reluctant to join hands with the Municipality. ఉదాహరణకి తూర్పుగోదావరి జిల్లా అమలాపురం మూడవ గ్రేడు మునిసిపాలిటీగా ఉన్నప్పుడు ప్రక్కనున్న పంచాయతీలను కలుపుకునే ప్రపోజల్ వస్తే వాళ్లు కోర్టుకు వెళ్లడం అది ఆగడం జరిగింది· ఈవేళ ఆ మునిసిపాలిటీ ఫస్టు గ్రేడు అయ్యే పరిస్థితి వుంటే ఈ రోజు వరకు పంచాయితీలు కలపలేదు· కాబట్టి వెంటనే సత్వర చర్య తీసుకుని వాటిని మునిసిపాలిటీలో కలిపే ప్రయత్నం చేస్తారా?

Sri M. Narasimha Reddy:– As I have already stated, there are proposals for upgradation of 35 Municipalities. But, upgradation of a municipality should not be a mere exercise for benefitting the employees or enjoying the staff of the municipality. కొన్ని నియమాలున్నాయి· 3వ గ్రేడు మునిసిపాలిటీలకు 15 లక్షల ఆదాయం ఉండాలి· 2వ గ్రేడుకు 15 లక్షల నుంచి 35 లక్షల ఆదాయం, ఫస్టు గ్రేడుకు 35 లక్షల నుంచి 50 లక్షల ఆదాయం, స్పెషల్‌గ్రేడుకి 50 లక్షల నుంచి 80 లక్షల ఆదాయం, సెలక్షన్ గ్రేడుకి 80 లక్షల పైన ఉండాలి· అయినా ఈ డబ్బు ప్రస్తుత పరిస్థితులలో సరిపోవడం లేదని, కొంత పెంచవలసిన అవసరం ఏర్పడిందనీ, అందువల్ల

ప్రస్తుత లిమిట్స్‌ని పెంచుతూ, ఈవేళ 2వ గ్రేడు మునిసిపాలిటీ కావాలంటే 45 లక్షల నుంచి 75 లక్షలకు, ఫస్టు గ్రేడుకు 75 లక్షల నుంచి కోటి, స్పెషల్ గ్రేడు మునిసిపాలిటీకి కోటి 25 లక్షల నుంచి 4 కోట్లకు పెంచుతున్నాం· రూ· 4 కోట్లు పైబడి ఆదాయం ఉన్నవాటిని స్పెషల్ మునిసిపాలిటీగా చేయదలచాము· ఎందువలన అంటే ప్రభుత్వం చేస్తున్న 9·20
ఎక్సర్‌సైజ్ అంటే డివిజన్ ఆఫ్ ప్యాపర్టీ, రెవెన్యూ ట్యాక్సెస్ వాటి ఆదాయాన్ని పరిగణనలోకి ఉ·—
తీసుకొని అప్‌గ్రేడేషన్ చేయడం జరుగుతుంది· కెన్‌క్యూడింగ్ గ్రామపంచాయతీల నుండి ఎక్సేంజి చేయడం జరుగుతుంది·

శ్రీ డి· ముద్దుకృష్ణమనాయుడు:– గౌరవనీయులైన మంత్రి శ్రీ పేర్ని కృష్ణమూర్తి గారు, 1989 సంవత్సరంవరకు గవర్నమెంట్ రూ· 150 కోట్లు మునిసిపాలిటీలకు బకాయి ఉన్నది అన్నారు· ఇప్పుడు ఎంత బకాయి ఉన్నారు· రాష్ట్ర ప్రభుత్వం మునిసిపాలిటీలకు బకాయి చెల్లించిందా లేదా? మునిసిపాలిటీలు ఈ రోజు వర్కర్లకు జీతాలు చెల్లించలేని పరిస్థితిలో మునిసిపాలిటీలు ఉన్నాయి· గ్రేడు పెంచకపోతే లాభం లేదు· ప్రస్తుతం జీతాలు యివ్వలేని పరిస్థితిలో ఉండడమే కాకుండా వీధిదీపాలు వెయలేని పరిస్థితిలో ఉంది· 89లో రూ· 150 కోట్లు బకాయి ఉన్నారని మంత్రిగారు మీటింగులో చెప్పారు· అయితే ఇప్పటివరకు ఎంత బాకీ ఉంది· ఎంత చెల్లించారు·

శ్రీ ఎం· నరసింహారెడ్డి:– మునిసిపాలిటీల బాకీలకు సమాధానం ఈ ప్రశ్నలో యివ్వడానికి అవకాశంలేదు· అందుకొరకు సెపరేట్‌గా ప్రశ్నవేస్తే తప్పకుండా సమాధానం చెబుతాను·

శ్రీ డి· ముద్దుకృష్ణమనాయుడు:– ఆ రోజు మంత్రిగారు అన్నారు· ఆ రోజు ఎవరయితే చెప్పారో, ఈ రోజు పేర్ని కృష్ణమూర్తిగారు అప్పుడు 150 కోట్ల రూపాయలు బాకీ అన్నారు· ఈ రోజు మంత్రిగా జాయిన్ అయ్యారు· ఇది వాస్తవం కాదా?

అనంతపురం జిల్లాలో దుక్కఇనుము కర్మాగారం

76–

*6516–శ్రీ వి· శివరామకృష్ణారావు (బద్వేలు):– భారీ పరిశ్రమల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అనంతపురం జిల్లాలో శాతవాహన ఇస్పాత్ లిమిటెడ్ వారిచే 54 కోట్ల రూపాయల ఖర్చుతో కొత్త దుక్క ఇనుము కర్మాగారాన్ని ప్రారంభించుటకు ప్రతిపాదన యేదేని కలదా;

(ఆ) పై సంస్థకు అనుమతి యిచ్చినారా;

(ఇ) అయినచో, దానిని ఎప్పుడు ప్రారంభించెదరు; సదరు ప్యాకెక్టును పూర్తి చేయడానికి ఎంతకాలం పడుతుంది?

(శ్రీ పి· రామచంద్రారెడ్డి):– (అ) ఉందండీ·

(ఆ) దుక్క ఇనుమును తయారుచేసే నిమిత్తం రిడిస్ట్రిక్షను ధ్రువపత్రాన్ని జారీ చేయడానికి ఉక్కు, గనులు మంత్రాంగశాఖకు చెందిన ఇనుము, ఉక్కు అభివృద్ధిశాఖ కమీషనరు సూత్రప్రాయంగా అంగీకరించడం జరిగింది·

శ్రీ ఎం· జానకిరాం:– ఇప్పుడు వర్కర్లు 400 మంది ఉన్నారు· వాళ్లు జాయింట్ వెంచర్‌లో నష్టం జరుగుతుందని స్ట్రైక్‌లో వెళ్లారు· వాళ్లను కన్వీన్స్ చేయడానికి ప్రయత్నం చేసినా, వారు కన్వీన్స్ కాలేదు కాబట్టి అది వర్కర్స్ ఇంటరెస్ట్, అందువలన దీనిని మేము పరిశీలించదలచుకోలేదు·

పామర్రు మండలం భూమిశిస్తు దుర్వినియోగము

78–

*6951– సర్వశ్రీ బి· వెంకటేశ్వరరావు, ఎన్· రాఘవరెడ్డి (నక్కికల్), పి·రామయ్య (నిడుమోలు), కె· రాములు (ఇబ్రహీంపట్నం):– రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కృష్ణాజిల్లా, పామర్రు మండలంలో 1991–92లో వసూళ్లు చేసిన భూమిశిస్తు దుర్వినియోగమైనదా;

(ఆ) రైతుల ప్రయోజనాలను కాపాడటానికి భూమిశిస్తును వసూలు చేయటానికి ఏదైనా ప్రత్యామ్నాయ విధానాన్ని ప్రభుత్వం రూపొందిస్తున్నదా?

రెవిన్యూశాఖమంత్రి (శ్రీ డి·ఎల్· రవీంద్రారెడ్డి):– (అ) లేదండీ,

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– పామర్రు మండలంలో 1991–92లో వసూలుచేసిన శిస్తు దుర్వినియోగం అయిందా అన్న ప్రశ్నకు లేదండీ అన్నారు· దుర్వినియోగం అయినట్లు ఏ రకమయిన దరకాస్తులయినా వచ్చాయా? రెండవది వసూలుచేసిన శిస్తుకు రక్షణ కలిగించే విధంగా – రూ· 200 వసూలు చేస్తూ రూ· 100 మాత్రమే వసూలు చేసినట్లు రసీదు యిచ్చినట్లు మాకున్న కంప్లెయింట్· అలాంటిది ఏమయినా జరిగిందా? అలాంటి కంప్లెయింట్ మీ నోటీసుకు వచ్చిందా? వసూలుచేసిన శిస్తుకు రైతులకు సర్వసాధారణంగా ఉండే పద్ధతిలో రసీదు యిస్తారా? నా ప్రశ్న యిది· దీనికి మీరు ఆన్సర్ చేయండి; ప్రత్యేకంగా మీ నోటీసుకు వచ్చిందా?

9·30 ఉ· శ్రీ డి·యల్· రవీంద్రారెడ్డి:– 1991–92లో నా దృష్టికి ఏమీ రాలేదు·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– 1990–91లో ఏమయినా వచ్చిందా?

శ్రీ డి·యల్· రవీంద్రారెడ్డి:– కొన్ని కంప్లెయింట్స్ ఉన్నాయి·

బీడీ కార్మికులకు కనీస వేతనముల నిర్ధారణ

79–

*6620–(క్యూ)– శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (కోవూరు):– కార్మిక, ఉపాధి, గృహనిర్మాణ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) బీడీ కార్మికులు, నేతపనివారు, వ్యవసాయ కూలీలు, పారిశ్రామిక కార్మికులు మున్నగువారికి రాష్ట్రప్రభుత్వం నిర్ధారించి సవరించిన కనీసవేతనములేవి;

(అ) సవరించిన కనీస వేతనములు ఎప్పటినుండి అమలులోకి వస్తాయి?

కార్మిక, ఉపాధికల్పన, గృహనిర్మాణశాఖమంత్రి (శ్రీ పి· జనార్ధనరెడ్డి):– (అ) వివరణను సభాసమక్షంలో ఉంచడమయింది·

(ఆ) కనీస వేతనాల రేట్లు ఈ దిగువ వివరించిన రీతిగా ఆంధ్రప్రదేశ్ గెజెట్టులో ప్రకటన ప్రచురితమయిన తేదీనుండి అమలులోకి వచ్చాయి:–

	ఆంధ్రప్రదేశ్ గెజెట్టులో ప్రచురించిన తేదీ·
(1) బీడి తయారీతో సహా పొగాకు పరిశ్రమ (5–2–1992 తేదీగల ఎం·ఎస్·నెం· 22 జి·ఓ· ప్రకారం)	30–3–1992·
(2) చేనేత సంస్థలు (14–8–89 తేదీగల ఎం·ఎస్·నెం· 82 జి·ఓ· ప్రకారం)	2–9–1989·
(3) వ్యవసాయ కార్మికులు (6–3–91 తేదీ గల ఎం·ఎస్·నెం· 32 జి·ఓ· ప్రకారం)	8–4–1991·

కనీస వేతనాల రేట్ల గురించి ప్రశ్న నెం· 6620 (క్యూ) (ఎ)కు సమాధానంగా శాసనసభలో ఉంచే వివరణ:

(1) పొగాకు (బీడి తయారీతోసహా) 5–2–92 తేదీగల ఎం·ఎస్·నెం· 22 జి·ఓ·

వరుస సంఖ్య	ఉద్యోగి వర్గం	మూల వేతనం		జీవనవ్యయ భత్యం
ఘర్కాటతో సహా బీడి తయారీ పరిశ్రమ		జోను–I	జోను–II	ఈ దిగువ నిర్దిష్ట పరచిన రీతిగా
1·	1,000 బీడీలు లేదా పెద్ద సైజు జాడి బీడీలు చుట్టటానికి	18–65	17–85	
2·	1,000 మీడియం సైజు బీడీలు చుట్టటానికి	17–85	17–10	
3·	1,000 సాదా బీడీలు చుట్టటానికి	17–15	16–70	

బీడీ తయారీ పరిశ్రమలో ప్యాకర్లకు, ఇతర వర్గాల కార్మికులకు వేతనాలు:

వరుస సంఖ్య	ఉద్యోగి వర్గం	మూలవేతనం	జీవనవ్యయ భత్యం
		రూ·	దిగువ నిర్దిష్ట పరచినట్లుగా
1·	పొగాకు పంపిణీ/ బీడీ సార్టరు మున్నగువారు	755·00	
2·	ఫర్నేస్ మ్యాన్ లేదా భట్టివాలా	810·00	
3·	ప్యాకరు	700·00	
4·	వాచ్‌మ్యాన్	700·00	
5·	టైఫిల్టర్	700·00	
6·	గంపవాలా	700·00	
7·	గుమాస్తాలు	925·00	
8·	అకౌంటెంటు	1160·00	
9·	మేనేజరు, టోను–I	1950·00	
10·	మేనేజరు, టోను–II	1460·00	
11·	టైపిస్టు	1175·00	
12·	క్యాషియరు	1175·00	

బీడి పరిశ్రమలో లక్ష బీడీల నిమిత్తం ప్యాకర్లకు శాల్తీరేటు వేతనాలు:

వరుస సంఖ్య	కట్టలకు బీడీల సంఖ్య	ప్యాకింగు రకం		లక్ష బీడీల ప్యాకింగుకు మూలవేతనం	జీవన వ్యయ భత్యం
(1)	(2)	(3)		(4)	(5)
				రూ·	
1·	25	ఒక రేపరు		29·35	దిగువ నిర్దిష్ట పరచినట్లుగా
2·	25	ఒక రేపరు	ఒక లేబిలు	31·75	
3·	25	ఒక రేపరు	ఒక లేబిలు	44·55	
3·ఎ·	25	ఒక రేపరు	రెండు లేబిల్లు	35·80	
4·	20	ఒక రేపరు		35·80	
5·	20	ఒక రేపరు	ఒక లేబిలు	33·80	

(1)	(2)	(3)		(4)	(5)
5·ఎ·	20	ఒక రేపరు	ఒక లేబిల్లు	42·10	
6·	20	ఒక రేపరు	రెండు లేబిల్లు	42·10	
7·	15	ఒక రేపరు		44·20	
8·	15	ఒక రేపరు	ఒక లేబిలు	50·50	
9·	15	ఒక రేపరు	రెండు లేబిల్లు	55·90	
10·	10	ఒక రేపరు		63·65	
11·	10	ఒక రేపరు	ఒక లేబిలు	69·85	
12·	10	ఒక రేపరు	రెండు లేబిల్లు	74·50	
13·		రింగు లేబిలు	వర్కరు–లక్ష బీడీలు	163·00	

చేనేత సంస్థలు (14–8–89 తేదీగల డబ్ల్యు·డి·సి·డబ్ల్యు·ఎల్· శాఖ, ఎం·ఎస్· నెం· 82 జీ·ఓ·)

వరుస సంఖ్య	పని వర్గం	కనీస వేతనాల రేట్లతో సహా అన్ని కలిపి కౌంటు, కాటన్ మార్కు గ్రూపులు				
		26 ఎస్, 27 ఎస్ వరకు	40 ఎస్, 41 ఎస్ వరకు	60 ఎస్, 61 ఎస్ వరకు	80 వరకు	81 ఎస్‌కు, పైబడి
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
చేనేలకు సంబంధించిన ప్రక్రియలు						
1·	8,400 గజాలు లేదా 7,677·6 మీటర్ల నాట్ ఒక్కింటికి బాబింగుకు సంబంధించి డ్రెంబింగు, సింగింగు లేదా పిన్ వైండింగు	0·30	0·30	0·30	0·33	0·33
2·	8,400 గజాలు లేదా 7,677·6 మీటర్ల నాట్ ఒక్కింటికి వార్పింగ్ లేదా హారిజాంటల్ లేదా వర్టికల్ సెక్షనల్ వార్పింగ్ మెషిను	0·33	0·33	0·33	0·36	0·36

(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
3·	8,400 గజాలు లేదా 7,677·6 మీటర్ల నాట్ ఒక్కింటికి స్టార్చ్ వ్యయంత సహా స్కోర్ట్ స్నెజింగు లేదా హెడ్డు స్నెజింగు	1·20	1·20	1·32	1·45	1·65
4·	120 ఎండ్ల వీసింగు (పంక్టగమ్)	0·24	0·24	0·24	0·26	0·26
5·	యార్న్ ఒక్కింటికి లేదా 0·914 మీటర్ల వార్ప్ పొడవుకు డ్రెస్సింగు, టీమింగ్	0·18	0·18	0·18	0·19	0·19
6·	8,400 గజాలు లేదా 7,677·6 మీటర్ల వాట్ ఒక్కింటికి ప్రత్యేకంగా వెఫ్ట్ వీవింగ్	6·12	6·44	6·78	8·05	8·38

3· చేనేత (పట్టుచేత సంస్థలు) (24–6–91) తేదీగల ఎ·ఎస్·నె·. 108 జి·ఓ·)

వరుస సంఖ్య	ఉద్యోగి వారీ	కనీస వేతనాల రేట్లతో సహా అన్నీ కలిపి
		రూ· పై
(ఎ)	వార్ప్ ప్రాసెసింగు :	
	100 ఎండ్స్ ఒక్కింటికి వీసింగ్	0·35
	(2) వార్ప్ డ్రెస్సింగ్	నెలకు 675·00
(బి)	వెఫ్ట్ ప్రాసెసింగు :	
	(1) బాబిన్ వైండింగ్	15 గ్రాములు పట్టుదారానికి 0·55
	(2) పిర్న్ వైండింగ్	15 గ్రాముల పట్టుదారానికి 0·55
	(3) వెఫ్ట్ డబ్లింగ్	3 గ్రాముల పట్టుదారానికి 0·70
(సి)	నేత:	
	(1) సాదా నేత :	

వరుస సంఖ్య	రీల్ కౌంటు	వెఫ్ట్ త్రెడ్స్	అన్ని కలిపి కనీస వేతనాల రేట్లు
			మీటరు ఒక్కింటికి
			రూ· పై
1·	81 నుండి 100 వరకు	బట్ట వెడల్పుతో సంబంధం లేకుండా 44" నుండి 54" వరకు	12·20
			12·20
2·	81 నుండి 100 వరకు	బట్ట వెడల్పుతో సంబంధం లేకుండా 44" నుండి 54" వరకు మూడు దారాలు	13·10
3·	101 నుండి 120 వరకు	44" నుండి 54" వరకు బట్ట వెడల్పుతో సంబంధం లేకుండా రెండు దారాలు	14·00
4·	101 నుండి 120 వరకు	44" నుండి 54" వరకు బట్ట వెడల్పుతో సంబంధం లేకుండా మూడు వారాలు	14·85

11· అంచులతో నేయడం :

వరుస సంఖ్య	ఉద్యోగి వర్గం	అన్ని కలిపి కనీస వేతనాల రేట్లు
		రూ· పై
1·	మీటరు బట్ట ఒక్కింటికి మొదటి 24 కొలుకులుకు · బొర్డరులో డిజైను·	2·55
2·	ప్రతి పది అదనపు కొలుకులుకు (లేదా మీటరు ఒక్కింటికి బొర్డరులో డిజైనులో 24 కొలుకులపై భాగం	0·25 మొదటి 24 కొలుకలపై అదనం·

గమనిక :

(సి) వర్గంలోని 2వ అంశంలో పేర్కొన్నట్టి బార్డర్లతోవేసే వారికి నిర్ణయించిన వేతనాలు (సి) వర్గంలోని 1వ అంశంలో పేర్కొన్నట్టి పైయిన్ నేతపనివారికి నిర్ణయించిన ఆయా వేతనాలకు అదనంగా వుండాలి·

3· అటాచ్‌డ్ బార్డర్లు లేదా సాలిడ్ బార్డర్లు :

1· ఒక స్నెడు బార్డరు	..	32·25
2· డబుల్ స్నెడు బార్డరు	..	34·85

(సి) టర్బన్స్ (లాసెట్‌క్సర్) :

1· 0·7000 మీటర్లు 1 మీటరు (30" 1·09) యార్డులు	..	7·85
2· 1·100 మీటర్లు 1 మీటరు 40" 1·09 యార్డులు	..	8·80
3· 2,650 మీటర్లు 1మీటరు 1·05" 1·09 యార్డులు	..	12·20

వ్యవసాయ కార్మికులు (6–3–1991 తేదీగల డబ్ల్యు·డి·సి·డబ్ల్యు·ఎల్· శాఖ, ఎం·ఎస్·నెం· 32 జి·ఓ·)

వరుస సంఖ్య	ఉద్యోగ వర్గం	అన్ని కలిపి కనీస వేతనాల రేట్లు		
		జోను–I	జోను–II	జోను–III
			ఏడాదికి	
		రూ·	రూ·	రూ·
(1)	(2)	(3)	(4)	(5)
1·	క్షేత్ర సేవకులు లేదా అనుభందిత కార్మికులు :			
1·	వయోజన క్షేత్ర సేవకుడు	5,040·00	4,200·00	3,360·00
II·	క్యాజువల్ లేబర్ (అనియత కూలీ)	రోజు ఒక్కింటికి		
1·	దున్నడం	23·40	21·00	16·80
2·	నూర్పుడు	26·25	22·00	17·85
3·	వితడం			
4·	నాటడం	21·00	19·00	16·80
5·	కోయడం			
6·	కలుపు తీయడం			
7·	నైపుణ్యం లేదా ప్రిమాదం కూడు కొన్నిట్టిది కాకుండా ఏదైనా తేలికపాటి పని	19·25	16·80	15·00

(1)	(2)	(3)	(4)	(5)
8·	తవ్వడం	25·20	18·90	15·75
9·	వాములు లేదా కుప్పలు వేయడం	25·20	18·90	15·75
10·	కత్తిరించడం			
11·	సూపర్‌వైజర్	31·50	25·20	19·90
12·	హెడ్‌మాలి	31·50	22·00	18·90
13·	మాలీ	25·20	18·90	15·75
14·	ట్రాక్టరు డ్రైవరు	1,100·00	945·00 (నెలకు)	785·00
15·	వాచ్‌మెన్	31·50	22·00 (రోజుకు)	19·25
16·	పురుగుమందులను పిచికారి చేయడం	37·80	30·45	24·85
17·	పొగాకు తుంచేవారు	31·50	31·50	28·35
18·	పొగాకు శుద్ధిచేసే కార్యకలాపాలు	36·75	36·75	36·75
19·	ప్రత్తికోసే కార్యకలాపాలు	31·50	31·50	28·35
20·	చెరకు నాటడం, ఒలచడం	31·50	31·50	28·35
21·	ఎక్కడా వర్గీకరించకుండా వున్న క్షేత్రాల్లోని మొక్కలు నాటే ఇతర కార్యకలాపాలు	31·50	31·50	28·35
22·	లోడింగు, అన్‌లోడింగు కార్యకలాపాలు	31·50	22·00	18·90

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– మీరు ఈ జోన్‌లలో వ్యవసాయ కార్మికులకు ఒక జోన్‌కు యింకో జోన్‌కు తేడా ఉంది· ఈ తేడా లేకుండా అందరూ చేసే శరీర కష్టం ఒక్కటే కాబట్టి, దానిని సమన్వయం చేసేదానికి ప్రయత్నిస్తారా? ఇది అమలులో జరిపేటటు వంటి వ్యవస్థ ఏది? ఇంప్లిమెంట్ చేయడం జరుగుతుందా? ఈ జి·వో·స్· ఇంప్లిమెంట్ అవుతున్నాయా? లేదా? అన్నది చూసేదానికి ఏ వ్యవస్థ చూస్తున్నది· ఖచ్చితంగా అమలు జరిగేదానికి ఈ కనీస వేతనాలు అమలుచేసేదానికి ఎట్లా ప్రయత్నం చేస్తున్నారు? ఫర్‌దర్ రివిజన్ ఆఫ్ వేజెస్ ఉంది· హాండ్లూమ్ వీవర్స్‌కి 14–8–89 చేసారు· మళ్లీ రివ్వెజ్ చేయలేదు· అంటే అగ్రికల్చర్ లేబర్‌కు 16–9–91· చేసారు· మళ్లీ రివ్వెజ్ చేయలేదు· ఇకపోతే, క్లర్క్స్, అకౌంటెంట్స్, మానేజర్స్, టైపిస్ట్స్, క్యాషియర్స్‌కు గవర్నమెంట్ శాఖలో ఈ సమస్యలు లేదా?

శ్రీ పి· జనార్దనరెడ్డి:– అధ్యక్షా, ఇప్పుడు జోన్ అన్నది అక్కడి ప్లాంటాన్ని బట్టి ఉంటుంది· వెనకబడ్డ ప్లాంటానికి జోన్ 2, జోన్ 3 పెట్టడం జరిగింది· మరి ఈ మినిమం వేజెస్ ఇంప్లిమెంటేషన్ గురించి ఏ విధంగా చర్యలు తీసుకొన్నామో చెబుతాను· అక్కడ ఉన్న లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులు ఆ మినిమం వేజెస్ ఇంప్లిమెంట్ అవుతున్నాయా? లేదా అనేది చూస్తున్నారు· అదేకాకుండా, ఈ మధ్యనే ఒక జి·వో· తీయడం జరిగింది· జాయింట్ కలెక్టరును మానిటోరీ కమిటీలకు వేసే వారిని ఛేర్‌మెన్‌లుగాపెట్టి మరి

కార్మిక నాయకులను, యజమానులనుపెట్టి ఉండే కమిటీలో మరి మినిమంవేజెస్ సరిగ్గా ఇంప్లిమెంట్ అయ్యేటట్లు, అయ్యిందా లేదా అనేది చూడడం అవుతున్నది· వ్యవసాయ కార్మికులు దీ· 8–4–91 నాడు జీ·ఓ· లోంది ప్రతి రెండు సంవత్సరాలకు ఈ జీ·ఓ· మినిమంవేజెస్ రివైజ్‌చేస్తూ ఉంటాము· మరి చేనేత కార్మికుల క్రింద 2–9–89 నాడు వచ్చింది చేయడం జరిగింది· మళ్లీ ఈ మినిమం వేజెస్ రివైజ్ చేయాలన్న ఉద్దేశ్యంతోనే చేనేత కార్మికులంది 24–6–92న డ్రాప్ట్ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది· అబ్జెక్షన్స్ తీసుకోవడం జరుగుతున్నది· మరి తీసుకున్న తరువాత మినమం వేజెస్ కమిటీ బోర్డ్ ఎదురుగా అంతా వచ్చిన తర్వాత పంపడం జరుగుతుంది· అది వచ్చిన తరువాత ఫైనల్ నోటిఫికేషన్ తీయడం జరుగుతుంది·

మీర్‌ఆలమ్ చెరువు ప్రక్కన ఉన్న ప్రభుత్వ భూముల ఆక్రమణ

80–

*6690–సర్వశ్రీ బద్దం బాల్‌రెడ్డి, సిహెచ్· విద్యాసాగర్‌రావు, ఆర్· రవీంద్రనాథ్ రెడ్డి:– రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయటానికి ప్రత్యేకించిన మీర్‌ఆలమ్ చెరువు ప్రక్కన ఉన్న ప్రభుత్వ భూమిని, భూ ఆక్రమణదారులు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేసిన విషయము వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆక్రమణదారులను తొలగించుటకు ప్రభుత్వము తీసికొన్న చర్యయేమి?

రెవెన్యూశాఖ మంత్రి (డా·డి·ఎల్· రవీంద్రారెడ్డి):– (అ) లేదండీ·

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు·

డాక్టర్ ఆర్· రవీంద్రనాథ్‌రెడ్డి:– సమాధానం చాలా అన్యాయంగా ఉంది· అసలు నేషనల్ హైవే నం· ఏడు, బెంగళూరు వెళ్లే రాస్తాలో చూస్తే, మీరాలం టాంక్ దగ్గరకు వస్తే మీకు కిన్నరర్‌గా దృష్టికి వస్తుంది మల్టీస్టోరిడ్ బిల్డింగ్స్ కడుతున్నారు· తరువాత టాంక్‌బండ్ ఎంక్రోచ్‌మెంట్ అవుతుంది· ఆ తరువాత అక్కడ ఎన్నె ఇల్లీగల్‌గా కంస్ట్రక్షన్స్ వచ్చాయి· అక్కడ ప్లాట్స్ అని సేల్ అని ప్రతిచోట కనబడుతుంది, మనకు బయట అడిగితే వాళ్లను మీరాలంటాంకు అమ్మడానికి వాళ్లు సిద్ధంగా ఉన్నారు· మీరు ఇప్పుడిక సగం టాంకును పూడ్చేసి ఇల్లీగల్ కంస్ట్రక్షన్స్ అయినాయి· అసలు మీరాలంటాంకు పాత ఫైల్స్‌లోకి పోతే మీకు పూర్తి వివరాలు తెలుస్తాయి· 1804లో ఇది ట్విన్‌సిటీస్‌కి నీటి కొరకు ఉద్దేశించబడింది; నిర్మాణం అయితే తరువాత ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ వచ్చిన తరువాత దీన్ని అబాన్‌డన్‌చేసి పర్యాటక క్షేత్రంగా మార్చాలని ప్రభుత్వం 1977లో 213 ఎకరాలు దీని కొరకు కేటాయించడం జరిగింది· 213 ఎకరాలలో గవర్నమెంట్ లాండ్ ఉంది· ఇందులో వక్ఫ్ బోర్డ్ లాండ్ ఉంది· ఈ 213 ఎకరాలు డెవలప్ చేయాలనే బాధ్యత ప్రభుత్వ నిర్ణయం తీసుకొని కొంత డబ్బు కేటాయించి నిర్మాణ చేపిన్నందువల్ల ఈనాడు ఎంక్రోచ్‌మెంట్ స్టార్ట్ అయ్యింది· ఇపుడు 4 కాలనీలు వెలిశాయి· ఈ 213 ఎకరాల మీద 4 కాలనీలు వెలిశాయి· అదీకాకుండా టాంక్‌బండ్ కూడా ఆక్యుపై చేయడం జరిగింది· అదీ కాకుండా 1990 ప్లడ్స్ వచ్చినపుడు టాంక్ నిండిపోయి ఈ కాలనీస్ మునిగిపోయినపుడు

ఈ తూములు అన్నీ పగలగొట్టడం జరిగింది· అవి అన్నీ జూలాజికల్ పార్క్‌లో సరస్సులు ఏవయితే ఉన్నాయో అవన్నీ కాలుష్యానికి గురి అయ్యాయి· అపుడు జంతువులు, పక్షులు చనిపోవడం జరిగింది· ఇవన్నీ మీకు క్లియర్‌గా తెలుసు· ఇల్లీగల్ కంస్ట్రక్షన్స్ ఉందా? లేదా? చెప్పండి? ఇపుడు మీరు సాదృశ్యంగా చూస్తున్నారు· దీనిపైన మునిసిపాలిటీ చర్యలు తీసుకోవాలా? అధికారులు తీసుకోవాలా; అధికారుల చేతులతో, అధికారుల కన్నెయన్స్‌తో ఇది అంతా ఇల్లీగల్ కంస్ట్రక్షన్ జరుగుతున్నాయి· అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు ముడుతున్నాయి కనుక ఈ కంస్ట్రక్షన్ జరుగుతున్నది· దీనిని డిస్‌మాంటిల్‌చేసే····

(అంతరాయం)

అధికారులు కుమ్మకయిపోయి అక్కడ ఇల్లీగల్ కంస్ట్రక్షన్ అయిపోతున్నాయి భవిష్యత్తులో ఇంకొక పది సంవత్సరాల్లో మీరాలం ట్యాంక్ ఉండదు· అక్కడ మీరాలం ట్యాంకు నామమాత్రంగా పురావస్తుశాఖలో ఉన్నట్లు మాత్రమే ట్యాంక్‌బండ్ కనబడుతుంది· అక్కడక్కడ పాచెస్ కనుక, దానిని ఆపడానికి దానిని ఎంక్రోచ్‌మెంట్ ఆపడానికి ఎటువంటి చర్యలు చేపడుతున్నారు, ఇమీడియట్‌గా ఏవయితే ఇల్లీగల్ కంస్ట్రక్షన్ అయ్యిందో, ఆ కంస్ట్రక్షన్ డిమాలిష్ చేస్తారా?

డాక్టర్ డి·యల్· రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, మీరాలంట్యాంక్ ఎంక్రోచ్ కాలేదు· గౌరవసభ్యులు నేషనల్ హైవే నంబరు ఏడుమీద వచ్చినపుడు ఎంక్రోచ్‌మెంటు అయ్యింది అంటున్నారు, కానీ ఎంక్రోచ్‌కాలేదు· అయితే ఆ ప్రశ్నకు సమాధానం లేదు, కానీ the Department of Tourism has acquired private land to an extent of Ac. 6.24 gts., covered by Sy.Nos. 301,302 and 305 of Athapur Village through land acquisition by paying land compensation of Rs. 3 lakhs and possession of the land was taken over by the Department on 14-2-1975. దీనిలో ఎన్‌క్రోచ్‌మెంట్ అయ్యింది· దీనికి సంబంధించి మునిసిపల్ కార్పొరేషన్, డిస్ట్రిక్ కలెక్టర్‌ని అడిగింది· 9-2-89న ఫర్ వెకేటింగ్‌ది కేస్ బిఫోర్ ది సబ్ కోర్ట్·

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ఐయామ్ గోయింగ్ టు 304·

శ్రీ సివాచ్· విద్యాసాగర్‌రావు:– ఇది పోస్ట్‌పోన్ చేయండి·

డాక్టర్ డి·యల్· రవీంద్రారెడ్డి:– ఇది పోస్ట్‌పోన్ చేయండి, ఏమీ లేదు, జవాబు కావాలంటే చెబుతాను·

మిస్టర్ స్పీకర్:– తరువాత·

సభా కార్యక్రమము

శ్రీ కె· రామచంద్రరాజు (ఉండి):– అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రపంచబ్యాంకు ఋణ సహాయంతో ఈ సంవత్సరము రెండవపంట మూసివేసి మురుగు కాల్వలు తవ్వడం జరిగింది· వెనుకటి తవ్వడంవల్ల కొంది భాగము తవ్వకపోవడంవల్ల

వేలాది ఎకరాలు మునిగిపోయాయి. తుఫానులు వచ్చి పంటలు పోయాయి. అధ్యక్షా, ఈ మురుగు కాల్వల క్రింద రైతులు మళ్ళీ రెండవ పంట కూడా వేయకుండా మానేయడం జరిగింది. ప్రథమంగా పై నుండి త్రవ్వడంవల్ల పంట మునిగిపోవడం జరిగింది. తరువాత ప్రపంచబ్యాంకు ఋణ సహాయంతో 9 కోట్ల రూపాయలు సాంక్షన్ చేయడం జరిగింది. కొల్లేరు బేసిన్ ప్రారంభించినప్పుడు త్రవ్వుతామని చెప్పి సాంక్షన్ చేయడం జరిగింది. అధ్యక్షా దీనికి ఏ విధమైన టెండర్లు పిలవనందు వల్ల ఈనాడు మురుగు కాల్వల క్రింద భాగము త్రవ్వనందు వల్ల నర్సాపురము డివిజనులో పూర్తిగా గండ్లు పడినవి అధ్యక్షా. రైతులు చాలా దీనావస్థలో వున్నారు, రైతులు మురుగు కాల్వ త్రవ్వడానికి రెండు మూడు కోట్ల రూపాయలు త్యాగము చేస్తారు అధ్యక్షా మెయిన్‌టేనెన్స్ గ్రాంటు ఎకరానికి 30 రూపాయలు 40 రూపాయలు యిస్తే మెయిన్‌టేనెన్స్ గ్రాండు ఎకరానికి 30 రూపాయలు 30 రూపాయలు 40 రూపాయలు యిస్తే మెయిన్‌టేనెన్స్ గ్రాండు ప్రతి సంవత్సరము ఇస్తారు – కాని ఈ గ్రాంటు ఈ సంవత్సరము ఇవ్వడం లేదు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఇచ్చారు. ఇవ్వడానికి వీలు లేదు అంటున్నారు. ప్రపంచ బ్యాంకు ఋణ సహాయంతో పంట కాలువల త్రవ్వకానికి గవర్నమెంటు ఒక జి.ఓ. ఇస్యూ చేసింది అధ్యక్షా దీనికి పూర్వం నూట ఏభై సంవత్సరముల క్రితము కాటన్ దొర కట్టినటువంటి బ్రిడ్జి, మరమ్మత్తులకు, పూడ్పులకు ఈ గ్రాంట్ను ఉపయోగిస్తారా అధ్యక్షా, గ్రాంట్ను ఇవ్వనందు వల్ల అధికారులు ఏమీ చేశారంటే కాలువ గట్లు వీక్‌గా ఉన్నాయి కాబట్టి పశ్చిమ గోదావరి జిల్లాలో ఊడ్పులు పూర్తి కాని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ప్రభుత్వము ఈ జి.ఓ ఉప సంహరించుకొని ఆ కాలువ గట్లు కట్టడానికి ప్రభుత్వం వెంటనే చర్య తీసుకొంటుందా? ఓల్డ్ గొలుసులు బాగుచేయటకు టెండర్లు పిలిచి మూడు సంవత్సరాలు ఐపోయింది అధ్యక్షా, ప్రపంచ బ్యాంకు గ్రాంటు వచ్చే జూన్నెతో అయిపోతుంది కాబట్టి ప్రత్యేకమైన చర్య తీసుకొని ఉప్పుటేరు ఓల్డ్ గొలుసులను లూజ్ చేయడానికి చర్య తీసుకొంటారా?

మిస్టర్ స్పీకర్:– నోట్ దిస్ పాయింట్.

శ్రీ ఎ. రఘుమారెడ్డి:– రోశయ్యగారు హౌస్‌లో ఉన్నారు, చెప్పమనండి అధ్యక్షా.

శ్రీ కె. బిక్షం:– మంత్రిగారు హౌస్‌లో ఉన్నారు దయచేసి చెప్పమనండి, మౌన వ్రతం పట్టారా రోశయ్యగారు.

శ్రీ రోశయ్య:– మౌనవ్రతము పట్టలేదు కాని నేను నోటు చేసుకొన్నాను.

వివరణ నిమిత్తం కోరిన అంశం:

బూర్గం పహాడ్ అంగనవాడి కార్యకర్తపై దౌర్జన్యం గురించి.

శ్రీ కె. బిక్షం:– అధ్యక్షా 1–9–1992 మంగళవారము నాడు రాత్రి ఖమ్మము జిల్లా బూర్గంపాడు యస్.ఐ.గారు తదితర సిబ్బంది మా యొక్క ఇంటికి వెళ్ళి నా భార్యని మా యొక్క కార్యకర్త (సిపిఐ) ని అరస్టు చేయడం ఇంటిలోకి వెళ్ళి భయానక పరిస్థితి సృష్టించి నన్ను రాజకీయముగా దెబ్బతీయడానికి అనేక పథకాలు స్థానికులతో కుట్రపన్ని

చేస్తున్నారు. అధ్యక్షా అసలు దీనికి కారణము ఖమ్మం జిల్లాలోని బూర్గంపాడు అంగనవాడీ ప్రోగ్రామ్ ఆఫీసరు, ఆయన కొంత మంది నాయకులతో కలిసి చేశారు. దీనికి కారణము అంగన్‌వాడీ కార్యకర్తలకు 225 రూపాయలు జీతము నెలకు అందులో నుంచి 50 రూపాయలు మినహాయించి ఇస్తున్నందుకు వారిని అడిగిన నా భార్య, నా భార్య కూడా అంగనవాడీ కార్యకర్త, అందుకు మీరంతా పెద్ద వాళ్ళైపోయారు మీకు ఇంత గర్వమా మా పైన నాయకులు ఉన్నారని పూనంచెందుగారిని అడిగితే, పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే యస్ఐగారు మేము మిమ్ములను ఎన్‌కౌంటర్ చేసే ఒక లక్ష రూపాయలు ఇస్తామని కృష్ణకుమారిగారు అన్నారని యస్ఐగారు దూషించారు. అదే సమయంలో ఆ గ్రామ సర్పంచ్‌గారు ఒక టీచరు కూడా అక్కడే ఉన్నారు. ఈ అంగన్‌వాడీ కార్యకర్తల వద్ద నుండి 50 రూపాయలు వసూలు చేస్తున్నారు అదీకాక జీతము మూడు నాలుగు నెలలకు ఒకసారి ఇస్తున్నారు. అధ్యక్షా ఒక హరిజన శాసన సభ్యుడ్నైన నన్ను ఈ విధంగా ఇబ్బంది పెడుతున్నారు. అదే పోలీసు స్టేషనులో నిన్న ఒక ధనిక రైతు అక్రమంగా భూమి కాజేస్తే ఆ విషయము నేను అనేక సార్లు నా లెటర్ పాడ్ మీద వ్రాసి ఇస్తే ఈ ముద్ర వున్న కాగితాలు చెల్లవు నోట్లు కావాలని ఆ యస్.ఐ. అంటున్నారు. అధ్యక్షా ఇది ఏమి న్యాయం! ఒక పేద రైతు హరిజన రైతుని భూమి మీదకు వెళ్లకుండా చేశారు. లంచాలు తీసుకొని భయంకర పరిస్థితులు ఏర్పాటు చేశారు. నాకు న్యాయం చేయాలని ఈ సభ ముఖంగా కోరుకుంటున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా! ఇది ఆయన నోరు తెరిచి అడిగారు. ఒక 9.50
ఎం.ఎల్.ఎ భార్య, అంగనవాడీ కార్యకర్త. అంగనవాడీ కార్యకర్త తనకు కూడా జీతం ఉ.
తక్కువ యిచ్చారని ఆఫీసరును అడిగినందున ఆఫీసరు పోయి పోలీసు స్టేషన్‌లో కంప్లెయింటు చేస్తే ఎస్.ఐ.గారు వచ్చి ఈయన భార్య మీద యింకా ప్రక్కన కార్యకర్తల పైన దౌర్జన్యం చేయడం ఇది చాలా బాధకరమైన విషయం. తాను చెప్పలేకపోతున్నారు; ఒక ఎం.ఎల్.ఎ, భార్యమీద ఒక పోలీసు ఆఫీసరు రాత్రి పూట వచ్చి దౌర్జన్యం చేస్తే ఏమిటిది – ఈ ప్రభుత్వం రియాక్ట్ అవుతున్నదా? ఎంత ధైర్యం ఈ పోలీసులకు! ఎం.ఎల్.ఎ. భార్య మీద ఇది చేయడానికి చెప్పండి. మీ రక్షణ క్రింద ఉంటున్నాము, మా కుటుంబాలకు మీరు రక్షణ కల్పించాలి. లేకపోతే సొంత ఏర్పాట్లు చేసుకోమంటారా చెప్పండి.

మిస్టర్ స్పీకర్:– తీవ్రమైన యాక్షన్ తీసుకొంటారు, కావమ్మ, మీరు సమాధానం వినండి – నేను ఏమీ చేయాలి? మీకు రక్షణ లేదని అన్నవారికి రక్షణ లేకుండా కనబడటం కాని యిప్పుడైనా కూర్చోండి హోమ్ మినిష్టరుగారు సమాధానం చెబుతారు.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా, ప్రతిరోజు క్వశ్చన్‌వేసి సమాధానం చెప్పండి అంటే కనీసం అర్ధగంట అయినా టైము యిప్పించగల్గితే నాకు సంతోషం. లేకపోతే ఈ మాదిరిగా అన్నీ నన్ను అడిగితే చాలా యిబ్బందికరం చాలా విషయాలు లేవనెత్తారు. నియమనిబంధనలు ప్రకారం ఏదో ఒక విషయం లేవనెత్తాలి. భూమి తగాదా ఇంకా రకరకాల సమస్యలన్నిటిని విచారిస్తాను .....

మిస్టర్ స్పీకర్:– హోమ్ మినిష్టరుగారూ ·····

(ఇంటరప్షన్)

డా· ఎం·వి· మైసూరారెడ్డి:– అధ్యక్షా, వారు కొట్టాడుతారు నాకు ఏమి అర్థం కావడం లేదు· వారు కూడ గత 7 సంవత్సరాలు ప్రభుత్వాన్ని పాలించారు· ప్రతి విషయానికి మంత్రి సమాధానం చెప్పినారా ఒక మారు ఆత్మ విమర్శ చేసుకోమనండి·

మిస్టర్ స్పీకర్:– హోమ్ మినిష్టరుగారు శ్రీ రోశయ్యగారిని అడిగినప్పుడు నోటు చేసుకొన్నామన్నారు·

డా· ఎం·వి· మైసూరారెడ్డి:– అధ్యక్షా, నేను 'పిచారిస్తాను' అన్నాను ఏమి చెప్ప మంటారు· నేను ఆవేశపడడంలేదు, తొందర పడడంలేదు· సమస్య నా దృష్టికి తీసుకొచ్చారు· దాన్ని పిచారిస్తాను· లేదా ముందు నోటీసు యిస్తే దానికి తప్పకుండా సమాధానం చెబుతాను·

మిస్టర్ స్పీకర్:– శ్రీ రోశయ్యగారిని అడిగాను నేను మీకు చెబుతున్నాను ఏది అయితే ఆ విధంగా నోటు చేసుకొన్నారో ·····

డా· ఎం·వి· మైసూరారెడ్డి:– అధ్యక్షా, వాళ్ళు ఎప్పుడు లేవనెత్తుతారో అటోమాటిక్‌గా నోటుచేసుకొంటాము· మరల లేచి చెప్పవలసిన అవసరం లేదు·

మిస్టర్ స్పీకర్:– స్పెషల్‌గా కాకుండా ఎందుకంటే మళ్ళీ యిబ్బంది ····

డా· ఎం·వి మైసూరారెడ్డి:– అధ్యక్షా! ముందు నోటీసు లేకుండా సమాధానం ఎట్లా చెప్పాలండీ· మీకు నా పిన్నపం మాకు నోటీసు లేకుండా మమ్మలను సమాధానం చెప్పమనడం భావ్యం కాదు·

మిస్టర్ స్పీకర్:– నేను మిమ్మలను సమాధానం చెప్పమనలేదు· వారు తీవ్రంగా యాక్షన్ అంటే – చేయవలసి వచ్చింది·

డా· ఎం·వి· మైసూరారెడ్డి:– అధ్యక్షా! యాక్షన్ తీసుకోమంటే నేను ఎట్లా చెప్పగలను· నేను నోటు చేసుకొన్నాను పిచారించగలను·

మిస్టర్ స్పీకర్:– మీరు నోటు చేసుకోండి, తీవ్రమైన సమస్య అని ఆయన అన్నారు·

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా! ఒక గిరిజన ఎం·ఎల్·ఎ· తనకు జరిగినటువంటి బాధ, తన భార్యకు జరిగినటువంటి అగౌరవాన్ని ·····

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా! నిన్ననే కులాల ప్రస్తావన తేవద్దు అన్నారు ఈ సభలో –

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా! గిరిజనుడు అంటే ఏమిటి అంటే గిరిజన, హరిజన – పొగ్గుడున లేస్తే మీరు భజన చేస్తారు కదా!

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా! వారు అంత ఆవేశంగా మాట్లాడవలసిన అవసరం లేదు. నిన్న అన్నారు కులాల ప్రసక్తి ఈ సభలో తేవద్దు –

శ్రీ పి. నాగేశ్వరరావు:– XXX జరిగితే తెలుస్తుంది. ఒక ఎం.ఎల్.ఎ. భార్యకు జరిగింది –

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా! వాళ్ళు ఏమి అంటున్నారో చూడండి XXX XXX అంటున్నారు. పరిహాసంగా మాట్లాడుతున్నారు. మీరు ఎవరితో మాట్లాడుతున్నారో XXX.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మీకు నాకు జరిగితే తెలుస్తుంది. చాలా జాగ్రత్తగా మాట్లాడుతున్నాను.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– మీరు XXX ఉండండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– XXX

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– ఇష్టం వచ్చినట్లు మాట్లాడడానికి ఈ సభ ఉండేది.

శ్రీ పి. నాగేశ్వరరావు:– XXX ఉంటే ఒకసారి చూసుకోండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, నేను ఆవేదనతో చెప్పాను. 10.0 గం.

డాక్టర్ ఎం.వి మైసూరారెడ్డి:– ఆయనకు ఆవేదన వస్తే అందరికీ ఆవేదన వస్తుంది, ఆవేదన ఎందుకు రాకుండా ఉంటుంది? ప్రతిఒక్కరికీ ఆవేదన వస్తుంది? ఒక్కరికే ఆవేదన వస్తుందా?

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, మీరు రికార్డు వెరిఫై చేయండి. ఆటోమాటిక్‌గా నోటు చేసుకున్నట్లే అంటే – ఒక ఎం.ఎల్.ఏ తనకు జరిగినటువంటి బాధను ఈ హౌసులో మీకు విన్నవిస్తూ వుంటే ఆటోమాటిక్‌గా రికార్డు చేసుకున్నట్లే అని చెబుతారా? మాకు తెలుసు మీరు ఎట్లాగ సమాధానం ఇస్తూ ఉంటారో! పైపెచ్చు మీ ఆడవాళ్లకు కాని అని మిమ్ములను అనలేదు.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– మీరు రికార్డులో చూడండి.

XXX Expunged as ordered by the Chair.

శ్రీ పి· నాగేశ్వరరావు:– చూడండి, మాకేమీ అభ్యంతరం లేదు· మీ ఆడవాళ్లకు కాని మా ఆడవాళ్లకు కాని జరిగితే ఆవేదన ఎట్లాగ ఉంటుందని· XXX ఆడవాళ్లు అంటే మీ ఆడవాళ్లు అని కాదు·

డా· ఎం·వి· మైసూరారెడ్డి:– ఎవరి ప్రసక్తి ఇక్కడ అవసరం ఉంటుందో అది వర్తించండి· మీరు రికార్డు చూసుకోండి, మీరు ఏమీ మాట్లాడారో చూసుకోండి·

శ్రీ పి· నాగేశ్వరరావు:– ఒకవేళ ఇండివిడ్యువల్‌గా బాధ కలిగితే ·····

డాక్టర్ ఎమ్·వి· మైసూరారెడ్డి:– మీరు రికార్డు చూసుకోండి· మీరు ఒకసారి ఏమి మాట్లాడారో ఆలోచన చేయండి·

శ్రీ పి· నాగేశ్వరరావు:– నేను ఏమీ మాట్లాడలేదు· మీరు ఆవేశం చెందారు·

డా· ఎం·వి· మైసూరారెడ్డి:– నేను ఆవేశం చెందలేదు· మీరే ఆవేశం చెందుతున్నారు· నేను కాదు ఆవేశం చెందింది, మీరే·

(ఇంటర్‌ప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– నేను ఎవరికీ పర్మిషను ఇవ్వను· even Home Minister or anybody ····· మీరు లేచి ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడడానికి, మీకు కాని ఎవరికీ కాని అధికారం లేదు· నేను మిమ్ములను (శ్రీ పి· నాగేశ్వరరావును) అడిగాను· మీరు ఆవేశంగా మాట్లాడుతున్నారు· అది జరిగిన మాట వాస్తవం కనుక మీరు ఆవేశంగా మాట్లాడారు·

శ్రీ పి· నాగేశ్వరరావు:– ఆటోమాటిక్‌గా నోటు చేసుకోవడం జరుగుతుందనే మాట అనవచ్చా ఒక బాధ్యత కలిగిన ఎమ్ఎల్ఏ అంటే·

మిస్టర్ స్పీకర్:– హోం మినిష్టరుగారికి కూడా బాధ అవుతుంది అదే· హోం మినిష్టరుగారు యాక్షను తీసుకుంటాను అంటే పది మంది ఒకేసారి లేచారు, లేవకూడదు·

(ఇంటరప్షన్స్)

శ్రీ పి· నాగేశ్వరరావు:– ఏమి యాక్షను, ఏమి యాక్షను·

(ఇంటర్‌ప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– మీకు కావలసింది చెప్పండి· What do you need. నన్ను మాట్లాడనీయండి·

(ఇంటర్‌ప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఆటోమాటిక్‌గా రియాక్షను అట. నేను అడిగాను. ఒక గిరిజన ఎమ్ఎల్ఏ విషయం. మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. పెపైచ్చు నేను హోం మినిస్టరును అంటే హోమ్ మినిష్టరు ఏమి చేస్తారు మమ్మల్ను.

డాక్టర్ ఎం.వి మైసూరారెడ్డి:– నేను ఆ మాట అనలేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఈ హోం మినిస్టర్స్‌ను చాలామందిని చూసాము.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– మీలాంటి వాళ్ళను కూడా చాలామందిని చూసి ఉంటాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– చీఫ్ మినిస్టర్స్‌ను కూడా చూసాము.

మిస్టర్ స్పీకర్:– ఎవరినీ మాట్లాడనీయకుండా మీరే మాట్లాడుతున్నారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– వారికి బాధ కలిగితే నేను విత్‌డ్రా చేసుకొంటున్నాను. కాని వారు చెప్పింది ఏమిటి? ఆటోమాటిక్‌గా రియాక్షనా? ఆటోమాటిక్‌గా నోటు చేసుకుంటారా?

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– అనడం వారి వంతు, మళ్ళీ వెనుకకు తీసుకోవడం వారి వంతా?

(ఇంటరప్షన్స్)

(శ్రీ సర్వశ్రీ కె. బిక్షం, కె. బొడ్డు, జి. యాదగిరిరెడ్డి, యం.బి. చౌహాన్ పోడియంకు వచ్చి కూర్చున్నారు.)

మిస్టర్ స్పీకర్:– మీరు సీట్లలోకి పోతే నేను అడుగుతాను. నేను సమాధానం చెప్పిస్తాను. ఇక్కడ (పోడియం) కూర్చుంటే ఎలాగ? శ్రీ నాగేశ్వరరావుగారూ – నేను సమాధానం చెప్పిస్తాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఈ 2 1/2 సంవత్సరాలలో ఎప్పుడూ మిమ్ములను మేము ధిక్కరించి చేయలేదు, ఇప్పుడు కూడా ధిక్కరించము. కాని మేము ఎవరమో తెలుసా అంటే ఏమిటి? ఎవరు? ఏమి చేస్తారు? వారు ఎవరో మాకు బాగా తెలుసు.

మిస్టర్ స్పీకర్:– మీరు వినాలి. మీరు కూర్చోవాలి. నేను సమాధానం చెప్పిస్తాను అన్న తరువాత ఒప్పుకోవాలి.

(ఇంటర్‌ప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:– సస్పెండు చేయండి.

మిస్టర్ స్పీకర్:- మీరు దానిని పెంచుతున్నారు. సమాధానం చెప్పిస్తాను అన్న తరువాత వారు సీట్లుకు పోవాలి. Let them go to their seats, I will ask him.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా .....

మిస్టర్ స్పీకర్:- నేను సమాధానం చెప్పిస్తాను అన్న తరువాత మీ పట్టు పనికి రాదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అసెంబ్లీని ఎట్లాగ నడుపుతున్నారో మాకు అర్థం అవుతున్నది. More than that we have learnt a lesson.

మిస్టర్ స్పీకర్:- నేను ఏమీ రికార్డులోకి పోదు అన్నాను. నేను సమాధానం చెప్పిస్తాను. Please resume your seats.

Sri P. Nageswara Rao:- Point by point we understood.

Mr. Speaker:- If you go to the seats I shall get the reply definitely.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, హేబెడ్ ఎక్స్ఛేంజెస్ జరిగాయి.

మిస్టర్ స్పీకర్:- అది జరగకూడదని అందరికీ ఉండాలి కాని నేను ఏమి చేయాలి. ఎవరికి చెప్పినా ఏమి లాభం? కొంచెము టెంజరీ బెంచెస్‌కు ఓపిక ఉండాలి.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- పర్సనల్‌గా అంటూ ఉంటే ఎట్లాగ? వారు ఏమి మాట్లాడారో మీరు రికార్డు తెప్పించి పరిశీలించండి. వారు మాట్లాడిన తరువాత కూడా నాదే తప్పు అంటే ఎలాగ?

మిస్టర్ స్పీకర్:- తప్పు అని అనలేదు. ఓపిక అందరికీ ఉండాలి, టెంజరీ బెంచెస్‌కు ఇంకా ఉండాలి అన్నాను.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- నా కుటుంబం గురించి మాట్లాడితే ఎట్లాగ? మా ఇంటిలోని ఆడవారి గురించి మాట్లాడతారా? రాజకీయంగా మాట్లాడమనండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఇప్పుడు ఏమైనా సొల్యూషను తీసుకొని వచ్చి సభ నడిచే విధంగా చేద్దాము. ఏమైనా పరిష్కారం చేసి సభను నడుపు కోవాలి కాని ఎక్స్ఛేంజెస్‌తో ఈ విధంగా కూర్చొవడం వల్ల మీరు సభను ఎడ్జర్న్ చేసుకొని పోతే మా గతి ఏమి కావాలి? ప్రజల సమస్యలు అసలు ఇక్కడ చర్చించేది ఉందా, లేదా? అని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- అది అర్థం చేసుకోవాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీకు మనవి చేసేది ఒకటే.

Mr. Speaker:- I am going to get a reply.

Sri Ch. Vidyasagara Rao:- I am appealing to my colleague .....

మిస్టర్ స్పీకర్:- వారికి ఎప్పీల్ చేస్తున్నాను, మీకూ ఎప్పీల్ చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, సభ్యుడు చెప్పిన అంశాన్ని పరిశీలించి తగు చర్య తీసుకుంటాను అని చెబితే సరిపోయేది. మంత్రిగారు ఏమీ అనుకోవద్దు. ఒక సమస్య వస్తే వెంటనే సమాధానం ఇచ్చే అవకాశం వారికి కూడా లేదు. ఆ వాస్తవాన్ని మేము ఒప్పుకుంటాము. కాని మంత్రిగారు, ప్రభుత్వపరంగా ఉన్నవారు. మేము ఏమ్మెనా వారి దృష్టికి, అదీ ఒక ఎమ్ఎల్ఏ వ్హెఫ్ గురించి .....

(ఇంటర్రప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మీకు ఓపిక లేదు.

(ఇంటర్రప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఎమ్ఎల్ఏ కు కాని ఎమ్ఎల్ఏ భార్యకు కాని ఎటువంటి హక్కులు ఉంటాయో సామాన్య మానవులకు అందరికీ ఆ హక్కులు ఉంటాయి. కాని శాసనసభలో ఒక సభ్యుడు తన భార్యమీద ఈ విధంగా ఒక కానిస్టేబులు అన్యాయం చేసాడు, తెర్రిటన్ చేసాడు, ఎన్కౌంటరు చేసి చంపితే ఒక లక్ష రూపాయలు ఇస్తాను అని అన్నారు అని రికార్డులోకి పోయినప్పుడు మంత్రిగారు దీనిని గురించి ఎటెన్షను ఇచ్చి దీనిని పరిశీలించడమే కాకుండా తప్పకుండా తగు చర్య తీసుకుంటామనో లేకపోతే ఈనాడు సభ ముగిసేలోగా ఒక స్టేట్మెంటు ఇస్తాననో, కన్సరండు ఎస్.పి.కి వైర్లెస్ మెసేజి ద్వారా ఈ విషయాన్నంతా తెలుసుకొని సభాధ్యక్షుల దృష్టికి తీసుకొని వస్తాననో సామరస్యంగా చెబితే పరవాలేదు. వారికి డిఫికల్టీ ఉంది, నేను కాదనడం లేదు. కాని మేము పోలీసుస్టేషనుకు పోయి దరఖాస్తు ఇస్తే ఏ విధంగా పోలీసువారుకస్సుబుస్సు అంటారో అదే విధంగా శాసనసభలో మేము రెయిజు చేస్తే అంటే మా గతేమిటని మనవి చేస్తున్నాను. విత్ ఆల్ డిఫికల్టీస్ వారు కొంచెము సామరస్యంగా సమాధానం ఇవ్వాలి. మీరు సమాధానం ఇప్పిస్తానని అన్నారు. కనుక నేను గౌరవనీయుల్నెన పువ్వాడ నాగేశ్వర రావుగారికి, తోటి శాసనసభ్యులకు మనవిచేస్తున్నాను. దయచేసి సీట్లలో కూర్చోండి. స్పీకరుగారికి కూడా మనం అవకాశం ఇవ్వవలసిన అవసరం ఉంది. మనం హెల్ప్లెస్గా ఉండటానికి వీలులేదు. కనుక మీరు మీమీ సీట్లులో కూర్చోవాలని మనవిచేస్తున్నాను. స్పీకరుగారు దాని తరువాత మనకు ఒక ఎస్యూరెన్సు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, జీరో హవర్లో ప్రధానంగా అనాడు తీవ్రంగా 10-10
ఉన్నటువంటి సమస్యను ఏడ్నెనా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వచ్చినప్పుడు దానికి నిముషాల ఉ.

మీద అన్నారు వస్తుందని మేము అనుకోవడం లేదు. అంత అమాయకులం కాము మేము. కాని ప్రభుత్వం వైపు నుంచి వచ్చే సమాధానం మాత్రం రెచ్చగొట్టేదిగా మాత్రము ఉండకూడదు. దయచేసి చాలా సీరియస్ సమస్య మీద – అందునా ఒక యంయల్ఏ గారి భార్య మీద – ఆమె అంగన్‌వాడీలో పనిచేస్తున్నటువంటి ఆమె మీద రాత్రిపూట ఒక కాన్సేంబుల్ పోయి ఎన్‌కౌంటర్ చేస్తాను అని అంటే – దానికి మంత్రిగారు స్పందించి తీరుతారు అనుకుంటే వారు వెంటనే ఒక నిముషంలో తెప్పిస్తానా? అని మంత్రిగారు అంటే ఏమనుకోవాలి. వెంటనే వారు స్పందించి యిది చాలా సీరియస్ విషయం విచారిస్తాను. రుజువు అయిన తరువాత పాజిటివ్ చర్యలు తీసుకుంటాను అని వారి అన్నారు ఉండాలి. గిరిజనుల పేరుతో – నేను కులము పేరు ఎత్తితే సెంటిమెంట్ అని అనుకోవచ్చు. హరిజనులు, గిరిజనులను అని చెబుతూ ఉంటామో – మీ పార్టీ వారు చెబుతూ ఉంటారు, మా పార్టీ వారు చెబుతూ ఉంటారు. మనం ఈ రోజున వారికి యిస్తున్న రక్షణ ఏమిటని నేను అడుగుతున్నాను. మంత్రిగారు నేను ఎవరినో తెలుసా, నిముషాల మీద అన్నారు తెప్పిస్తానా అనే మాటలు చూస్తే – ఎంత నిరిచ్ఛత్వ వైఖరో అర్థము అవుతున్నది. సరియైనది కాదు. మేము మనవిచేసేది ఏమిటంటే మంత్రిగారు సమాధానం చెప్పే పద్ధతిలో సమాధానం చెప్పకుండా రెచ్చగొట్టే వైఖరి తీసుకోవడం సరియైనది కాదు. మంత్రిగారి చేత సరియైన అన్నారు చెప్పించాలని కోరుతున్నాను. గౌరవ శాసనసభ్యులకు తగిలిన గాయం చాలా తీవ్రమైనది. శాసనసభ్యులు అని వారికి తెలిసి కూడా అట్లాంటి సమాధానం చెప్పడం సరియైనది కాదు. వారి చేత సరియైన సమాధానం చెప్పించాలని, అక్కడ కూర్చున్న శాసనసభ్యులు లేచి వచ్చి యిక్కడ కూర్చుని సహకరించాలని కోరుతున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (వినుకొండ):– అధ్యక్షా, ...

మిస్టర్ స్పీకర్:– మీరూ మాట్లాడతారా?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:– అడవారిని మమ్మల్ని మాట్లాడనివ్వండి. సామరస్యం చేస్తాము.

Mr. Speaker:- No, No, I am not giving any chance to any Opposition party. మీరు ఏమి సామరస్యం చేస్తారు. This is not the way. మొన్న దగ్గర ఉన్నప్పుడు అందరూ మాట్లాడుతారు. ఈ సమస్య తీసుకోవాలా? ఆ సమస్య తీసుకోవాలా?

శ్రీ కె. విద్యాధరరావు:– టీరో అవర్‌లో ఏదైనా విషయం మెన్షన్ చేసినప్పుడు ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలని పట్టుపట్టాలనే ఆలోచన మాకు లేదు. మాకు రూల్స్ ఏమీ తెలియనివి కావు. మంత్రిగారు వెంటనే స్పందించాలి. సమస్యను బట్టి విషయాన్నిబట్టి వెంటనే ప్రభుత్వం స్పందించాలి, ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి. తోటి శాసనసభ్యుల వారికుటుంబ సభ్యులకు, అందులకు వారి భార్యమీద దౌర్జన్యం జరిగినప్పుడు

శాసనసభ్యుడే స్వయంగా సభదృష్టికి ఈనాడు తీసుకుని వచ్చినప్పుడు శాసనసభ్యులకు రక్షణ లేనప్పుడు ప్రభుత్వం యిక ఎవరికిరక్షణ కల్పించగలుగుతుందో నాకేమీ అర్థముకావడం లేదు· యిక సామాన్య ప్రజానీకం పరిస్థితి ఏమిటి? యిటువంటి పరిస్థితులు మీ దృష్టికి వచ్చినప్పుడు నోట్ చేసుకున్నామని చెప్పకుండా వెంటనే దీనిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని, ఆ విధముగా సమాధానం చెప్పవలసిన బాధ్యత మంత్రిగారి పైన ఉంది· ఆ విధముగా ఉంటే పరిస్థితులు జటిలం అవుతాయి· యికనైనా భవిష్యత్తులో అట్లాంటి సమాధానాలు చెప్పకుండా ఉండే విధానం ఉండాలి· అటువంటి సమాధానాలు భవిష్యత్తులో చెప్పకూడదు· ఈనాడు మంత్రి సభ్యులను బెదిరించే ధోరణి ఏదైతే ఉందో అది మంచి పద్ధతి కాదు· పట్టుదలకు పోకుండా వారు వాడిన పదాలను ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను· వారిచేత సమాధానం చెప్పించాలి· పువ్వాడ నాగేశ్వరరావుగారు సభ్యులను వెనుకకు రప్పించాలని కోరుతున్నాను· ఈనాడు మంత్రిగారు సరియైన సమాధానం చెప్పించి ఈ సభ ముగిసే లోపల మంత్రిగారు వైర్‌లెస్ మెసెజ్ తెప్పించుకుని అన్ని విషయాలు తెలియ చేయాలన్, ఏమి చర్యలు తీసుకుంటున్నారో తెలియచేయాలని కోరుతున్నాను·

శ్రీ సి· నర్సిరెడ్డి (ముఖ్తల్):– నాగేశ్వరరావుగారు మాట్లాడినది కొద్దిగా మిస్ అండర్‌స్టాండింగ్‌కు కారణమైంది· వాస్తవంగా యిందులో దురభిప్రాయం లేదు అని నేను కనుగొన్నాను· అర్థము చేసుకోలేదు· మంత్రిగారు బహుశా మిస్‌అండర్‌స్టాండింగు చేసుకున్నారని అనుకుంటున్నాను· దానికి ఈ పరిస్థితి ఏర్పడింది· దాని కారణంగానే అని నేను అనుకుంటూన్నాను· యిది తీవ్రమైన సమస్య· శాసనసభ్యునికి సంబంధించిన విషయం· అతని భార్యకు సంబంధించిన విషయం· ఈ సభ్యులు చెప్పినప్పుడు – గవర్నమెంటు కొద్దిగా బాధ్యతాయుతంగా వ్యవహరించి సభ్యునకు సంతృప్తికరమైన జవాబు చెప్పవలసిన అవసరం ఎంతైనా వుంది· మీరు సమాధానం చెప్పిస్తామంటున్నారు, వారు కూడా చెబుతామంటున్నారు, కాని యిందులో మిస్‌అండర్‌స్టాండింగు అవడంవలన గొడవలు అయినవి· సమాధానం చెప్పించండి· ముందు సభ అర్థరులో ఉండవలసిన అవసరం ఉంది· కార్యక్రమాలు ముందుకు సాగడానికి ఈ పరిస్థితులు ఏర్పడినవి· సభ్యులు తమ స్థానాలకు వచ్చి కూర్చోవలసిందిగా కోరుతున్నాను·

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:– స్పీకర్ సార్ ··· నేను ఒకరిని నిందించాలని కాదు· సబ్జెక్టు ఏమిటంటే – గిరిజన స్త్రీ అని కాదు· జరిగినది చాలా అవమానకరమైన, బాధాకరమైన విషయం· కానిస్టేబుల్ కనుక అట్లాగ వ్యవహరించి ఉంటే మంత్రిగారు శిక్షించవలసిందే· దానికి ఎంతమాత్రం అనుమానం లేదు· సస్పెండు చేయాలని వారం మినిస్టరుగారిని మేము కూడా డిమాండు చేస్తాము· ఈ సందర్భంలో నేను ఇందాకటి నుంచి పరిశీలించింది ఏమిటంటే – గిరిజన స్త్రీయే కాదు, ఏ స్త్రీకి అయినా అవమానం జరిగినట్లయితే ఎవరూ సహించనక్కరలేదు· అటువంటి దాని మీద ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా నేను స్త్రీగా కోరుతున్నాను· ఏ సభ్యులు అయినా మంత్రికి సంబంధించి గాని, యంయల్‌ఏలకు సంబంధించి వారి బంధువులు గురించి గాని, వారి కుటుంబ సభ్యులు గురించి గాని ఈ సభలోనికి తీసుకుని రావద్దు· మీ యింట్లో ఆడవారికి జరిగినదనే పదము వాడిన మాట నేను కూడా విన్నాను· తరువాత సవరించుకున్నారు· పువ్వాడగారు మీ యింట్లో అయినా, మా యింట్లో అయినా అవి సవరించుకున్నారు·

మీ యింట్లో అయినా, మా యింట్లో అయినా అని సవరించుకున్నారు· అటువంటి ప్రస్తావన తేవద్దు· స్త్రీలను బజారున పడే విధంగా పత్రికలకు వచ్చే విధంగా ఎవరూ కూడా యిటు నుంచి గాని అటునుంచి గాని చేయవద్దు· అవమానం జరిగినప్పుడు, అన్యాయం జరిగినప్పుడు వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను· తొందరపడి కుటుంబ సభ్యుల ప్రస్తావన తేవడానికి వీలు లేదని యింకొకసారి మనవిచేస్తున్నాను·

(ఇంటరప్షన్స్)

శ్రీ కె· విద్యాధరరావు:– మీరు ఆ విధముగా హెల్ప్‌లెస్‌గా ఉండడానికి వీలు లేదు· ప్రభుత్వము ముందుకు రావాలి·

మిస్టర్ స్పీకర్:– నాగేశ్వరరావుగారితోను, మీతోను అందరితోను అపీల్ చేశాను· అందరూ మాట్లాడుతున్నారు· కొంచెము ఓపిక ఉండాలి· మేము అన్నదే సాధించాలి అని అంటే ఎట్లాగు?

శ్రీ పి· నాగేశ్వరరావు:– నేను రైజ్ చేయకముందు మీ దృష్టికి తీసుకుని వచ్చాను· చాలా ఆవేదనతో మీ దృష్టికి తీసుకుని వచ్చాను·

(ఇంటరప్షన్స్)

వారు అంతా చెప్పారు· మీరు కూడా చెప్పారు· నాకేమీ బాధ లేదు· మీ, నా అన్న మాట వాస్తవము· దాని అర్థము – ఆయనను ఉద్దేశించి అనలేదు· నాకు ఎందుకు బాధ కలిగింది అంటే – తోటి శాసనసభ్యులు – అది కూడా మా పార్టీకి చెందిన శాసనసభ్యులు· గిరిజన యంయల్ఏ – అదే సెంటిమెంట్‌గా రియాక్ట్ అయితే – వారు సమాధానం చెప్పకుండా ఆటోమాటిక్‌గా నోట్ చేసుకుంటామని చెప్పడం జరిగింది· ఆటోమాటిక్‌గా అని వారు అన్నప్పుడు రీయాక్ట్ అయినాను· యంయల్ఏ భార్యకు అన్యాయం జరిగింది· నేను మామూలుగా అన్నాను· ఒకవేళ కుటుంబం అని వస్తే – వారు ఏమన్నారు అంటే నేను ఎవరో తెలుసా అన్నారు· మీరూ ఉన్నారు, చెప్పండి· లేకపోతే అంత కోపం రాదు· గిరిజన యంయల్ఏ భార్యకు అన్యాయం జరిగితే – యంయల్ఏగారు చెబుతూ ఉంటే మంత్రిగారు సమాధానం చెప్పకుండా ఆటోమాటిక్‌గా నోట్ అవుతుంది అని వారి సమాధానం చెబితే ఎట్లాగు? సరియైన చర్యలు తీసుకుంటామని వారు చెప్పాలి· అంతేగాని What does it mean? Are you going to protect us? Is this the way? మంత్రిగారు సమాధానం ఆషామాషీగా చెప్పే పరిస్థితిలో కాకుండా మీరు వారిచేత సరియైన పద్ధతిలో సమాధానం చెప్పిస్తే – వారు సీట్లోకి వెళ్తారండి·

(ఈ సమయంలో పోడియంలో కూర్చున్న నలుగురు గౌరవసభ్యులు సర్వశ్రీ కె· దీక్షం, కె· బొడ్డు, జి· యాదగిరిరెడ్డి, యం·బి· చౌహాన్ తమ తమ స్థానాలకు వెళ్ళి కూర్చున్నారు·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- హోం మినిష్టరుగారూ, సరే, మిస్‌అండర్‌స్టాండింగ్ ఏదో 10-2
జరిగిపోయింది. జరిగిన దానికి సమాధానము కాస్సేపట్లో తెవింది ఇవ్వగలరా? మీగతా ఉ:
విషయాలల్లో .....

డా.ఎం.వి. మైసూరారెడ్డి:- నాకెవరిమీదో పర్సనల్‌గా దురుద్దేశము లేదు. నేను చాలా సమస్యలకు - జీరో అవర్‌లో కూడా ప్రతి విషయంలో కూడా నేను స్టేట్‌మెంట్ ఇస్తూనే వున్నాను. కానీ నాకు అర్ధ గంట ముందు నోటీసు ఇస్తే, ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకొని చెప్పేదానికి వీలుండేది. ఏ సభ్యుడు ఏ విషయాన్ని లేవదీసినా నేను వాటిని నోటు చేసుకుంటున్నాను. 'ఆటోమాటిక్‌గా' అని అంటే ఎవరు ఏమీ చెప్పినా ఆటోమాటిక్‌గా అవి నోట్ చేసుకోవడం జరుగుతుందని అర్థం. సమాధానము కావాలంటే నాకు సమయం కావాలని అన్నాను. మీరు చెప్పకపోయినా నేను నోట్ చేసుకొంటున్నాను. నియమనిబంధన లకు విరుద్ధంగా వున్నా, నేను చెబుతున్నాను. ఒక్కొక్క సభ్యుడు ఒక్కొక్క అంశం లేవనెత్తడానికి బదులుగా, 2-3 అంశాలు లేవనెత్తినారు. రెండు మూడు అంశాలకు సమాధానము కావాలంటే సమయం కావలెనని అన్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఒక ఎస్.ఐ. గురించి - అధ్యక్షా, మీరు వినాలి, వారూ వినాలి. ఇదే ఎస్.ఐ. గతములో ఒక ల్యాండు డిస్‌ప్యూట్ విషయంలో నన్ను కూడా ఇట్లాగే బెదరించారు అని చెప్పాను. ఆ బూర్గంపాడు ఎస్.ఐ. గురించి చెప్పాడుతప్ప, 2-3 విషయాల గురించి కాదు. ఆయనను గురించి వర్మిస్తూ చెప్పాను. అనేక విషయాలలో ఇట్లా చేశారని చెప్పాను.

డాక్టర్ ఎం. మైసూరారెడ్డి:- ఈ విషయం గురించి నాకు డి.ఓ. లెటరు ద్వారా కూడా తెలుపవమ్మ. నేను యాక్షన్ తీసుకొంటానని అన్నాను. అర్ధగంట ముందు అయినా సరే, నాకు చెబితే, నేను ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకొని వుండే వాడిని. ఈ విషయం గురించి నేను నోట్ చేసుకొన్నానని అన్నాను. చెప్పిన తరువాత, కూడా, నాగేశ్వరరావుగారు, - వారు పెద్దలు, వారంటే నాకు కూడా గౌరవముంది. కాదని అనడం లేదు. వారు ఆవేశంగానే మాట్లాడారు. ఇంట్లో వారిని గురించి కూడా మాట్లాడారు. మమ్ములను విమర్శించండి. ఏమి విమర్శించినా నేను కాదని అనడం లేదు. రాజకీయంగా మాట్లాడమనండి. నాకేమీ...

Sri P. Nageswara Rao:- This is too much. Again I am repeating.

మిస్టర్ స్పీకర్:- నర్సిరెడ్డిగారు చెప్పినట్లు మిస్‌అండర్‌స్టాండింగ్ జరిగింది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- నేను మీ ఇంట్లో వారిని గురించి కాదని చెప్పిన తరువాత కూడా, 'నేను ఎవరినో తెలుసునా? అని అంటే It is too much. ఆయన హోం మినిస్టరు కావమ్మ. మీకు మర్యాద తెలియదా? మాకు కూడా మర్యాద వుంది. He has to withdraw. He cannot threaten like that.

డా·ఎం·వి· మైసూరారెడ్డి:– నా యింటి వారిని గురించి విమర్శించడానికి ఎవరికీ హక్కులేదు· నేను మంత్రి పదవికి అయినా రాజీనామా ఇవ్వడానికి సిద్ధమే· కానీ నా ఇంటి వారిని గురించి మాట్లాడితే నేను సహించను ····

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– ఏదో పొరపాటు జరిగిందని ఒప్పుకున్నారు కదా! మరి ఎందుకు! కూర్చోండి·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– నాగేశ్వరరావుగారు కూడా వారిని ఉద్దేశించి అనలేదని అన్నారు· అన్న తరువాత కూడా ఇదంతా ఎందుకు? ఒకవేళ అనివుంటే నేను విత్‌డ్రా చేసుకొంటానని అన్నారు·

డా·ఎం·వి· మైసూరారెడ్డి:– వారు విత్‌డ్రా చేసుకుంటే నాకేమీ అభ్యంతరం లేదు· నేను ఈ ఇస్యూ గురించి ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకుంటాను· Necessary instructions will be issued. నాకొక రోజు టైం ఇవ్వండి· రేపటి లోపల తెప్పించుకొని, చెబుతాను·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– నాగేశ్వరరావుగారు అడిగిన దానికి సమాధానము కావాలని మీకెవరికీ ఇష్టం లేనట్లుంది· దీని మీద స్టేట్‌మెంట్ తెప్పించుకొని వారు చెబుతానని అంటున్నారు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– ఆ సమస్య అయిపోయింది· ఆ ఇంటి వారిని గురించి, ఈ ఇంటి వారిని గురించి అన్న మాటలను రికార్డు నుండి తొలగించండి·

మిస్టర్ స్పీకర్:– నేను అప్పుడే చెప్పాను· స్టేట్‌మెంట్ తెప్పించుకొంటాను, యాక్షన్ తీసుకొంటానని అన్నారు·

శ్రీ కె· విద్యాధరరావు:– బెదరించడం మంచి పద్ధతి కాదు· Let him withdraw those words.

మిస్టర్ స్పీకర్:– అది అయిపోయిందది· Nothing will go into the records. I have already said. నాగేశ్వరరావుగారూ మీరు అడిగిన దానికి ఒక రోజు సమయం ఇస్తే తెప్పించుకొని, యాక్షన్ కూడా తీసుకుంటానని అన్నారు· సరిపోయింది కదా?

శ్రీ పి· నాగేశ్వరరావు:– మీకు మా చర్చల్లో అర్థం అయింది అదేనానండీ?

మిస్టర్ స్పీకర్:– కాదు. చాలా తీవ్రంగా అర్థం చేసుకోవడం జరిగింది. వారు సమాధానం ఇస్తారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– నేను ఎప్పుడయినా ఈ విధంగా మాట్లాడానండీ?

మిస్టర్ స్పీకర్:– లేదు. ఆయన కూడా కోపానికి రాలేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మీకిది చాలా స్పష్టంగా అర్థమవుతున్నది. How you are conducting the House. మేము మీకు పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాము. మీరు మా ప్రొటెక్షన్‌కు రాలేదు.

మిస్టర్ స్పీకర్:– నేను మీ ప్రొటెక్షన్‌కు రాలేదని అంటే బాగా లేదు. మీకు సమాధానము తెప్పిస్తానని అన్నాను. The matter os over.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అంటే, నేను ఎవరినో తెలుసా అని అంటే మీరు ఒప్పుకుంటారా అండీ? ఏమీ చేస్తారండి? ఏమీ చేయలేరు. I know that is going to happen in the near future.. They cannot threaten me. నేను చెప్పే పద్ధతిలో చెప్పాను.

మిస్టర్ స్పీకర్:– నాగేశ్వరరావుగారు అంటే నాకు గౌరము వుందని అన్నారు. ఇప్పుడే చెప్పారు కదండీ? ఉద్దేశపూర్వకంగా అనలేదని కూడా అన్నారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మా మీద గౌరవము ఏమి? మాకు గౌరవము ఏమీ అవసరం లేదు.

డా.ఎం.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా, నేను అన్నది, మీరు ఒక్కసారి రికార్డు పరిశీలన చేయండి. ఆ తరువాత తీర్పు చెప్పండి. నాకేమీ అభ్యంతరం లేదు. నాకు ఒక రోజు టైం ఇవ్వండి జవాబు చెప్పడానికి అని అన్నాను. నాగేశ్వరరావుగారి మీద గౌరవముందని అన్నాను. ఒకసారి పరిశీలన చేయండి. నాది తప్పయితే శిక్షించండి. అభ్యంతరం ఏమీ లేదు. I am ready to quit even.

(ఇంటరప్షన్స్)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– 'నేను ఎవరినో తెలుసా' అనేమాట వారన్నారు. అది కూడా నాగేశ్వరరావుగారు అన్న తరువాత అన్నారు. నాగేశ్వరరావుగారు ఏమన్నారంటే 'నేను మంత్రిగారిని ఉద్దేశించి అనలేదు, ఒకవేళ అని వుంటే విత్‌డ్రా చేసుకొంటానని స్పష్టంగా చెప్పారు. దానికి మంత్రిగారు కూడా చెప్పాలి కదా? ఆ మాట చెప్పమనండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– రికార్డులు ఒకసారి చూడండి. మీరు ఎవరితో మాట్లాడుతున్నారో ఆలోచన చేసుకొని మాట్లాడండి అని అన్నారు. ఇది లేకపోతే నేను రాజీనామా ఇస్తాను. వుంటే Let hem resign. I will also resign. What is this? ఇదేమీ సరదా కాదు.

డా·ఎం·వి· మైసూరారెడ్డి:– వారు పిత్తాశ్రి చేసుకొన్నప్పుడు నాది సమస్య ఏముంది అధ్యక్షా· నాదేమీ లేదు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– ఎవరూ చేసుకోవలసిన అవసరం లేదు· టీరో అవర్‌కు పోవడానికి ముందు రికార్డులోకి వచ్చింది· మైసూరారెడ్డిగారు అన్నది వాస్తవమే· నాగేశ్వరరావుగారు అన్నది దురుద్దేశము కాకపోయినా, 'మీ ఇంట్లో వస్తే మీకు తెలిసి వుండేది అని అన్నారు· దానికి కొందరు హ్యాపోక్ అయ్యారు· కొందరు కాలేదు· దానికి వారు క్లారిఫై చేశారు· ఈ రెండు అంశాలను రికార్డుల నుండి తొలగించండి· వారన్నది, వీరన్నదీ రెండూ తొలగించండి· కేవలం శాసనసభ్యుని భార్యకు సంబంధించిన అంశాన్ని వుంచండి·

మిస్టర్ స్పీకర్:– రికార్డుల నుండి తొలగించమని ముందుగానే అన్నాను· ఈ రెండునే తొలగించమని అన్నాను· పోతే, నాగేశ్వరరావుగారు ఈ రోజే చెప్పాలని అన్నారు· కాదని వారన్నారు· ఒకరోజు టైం కావలెనని అన్నారు·

10·30 ఉ· మిస్టర్ స్పీకర్:– మీరు అంటారు కాబట్టి విద్యాసాగరరావుగారూ therefore, I said before giving the ruling you must know what the ruling is. Everybody also. నవీనివారు నవ్యనివారు అందరికీ తెలుసు·

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా, భీక్షంగారి భార్యకి జరిగినటువంటి అగౌరవాన్ని ఆ సభ్యుడు ఈ సభలో తెచ్చిన తరువాత గవర్నమెంటు రేపిక్టు అయినటువంటి పద్ధతి మేము పదే పదే విజ్ఞప్తి చేసిన తరువాత కూడ రేపిక్టు అయిన పద్ధతి గాని even after my speaking before you, Sir..... నేను ఒకవేళ తొందరపడ్డ వారిని ఉద్దేశించి అన్న తరువాత కూడ వారు ఇచ్చే సమాధానాన్ని బట్టి గాని ఇది రేపటివరకు పోస్టుపోన్ చేసే పద్ధతికాదు, ఈవేళ ఇప్పిస్తే ఇప్పించండి; లేకపోతే చెప్పించండి, మేము వాక్‌ఔట్ చేస్తాము·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– మధ్యాహ్నం ఎట్లా తెప్పిస్తారు?

శ్రీ పి· నాగేశ్వరరావు:– తెప్పించవచ్చు· వారికి అవసరమైతే ఈ హౌసులో గంటలో అరగంటలో తెప్పించిన ఘటనలు ఉన్నాయి·

మిస్టర్ స్పీకర్:– ఇంకా టీరో అవరు ఉంది, 304 లు ఉన్నాయి, అవి అన్ని రావద్దా?

శ్రీ పి· నాగేశ్వరరావు:– అవి నేననలేదు, నేను అననిదానిని నాకు ఆపాదించకండి·

మిస్టర్ స్పీకర్:– సరే ఎసంబ్లీ అయ్యే లోపల చెప్పించేదానికి ప్రయత్నం చేస్తాను: The matter is over.

డా.డి. కుతూహలమ్మ:– అధ్యక్షా, అంగనవాడి వర్కరు అంటే నా శాఖకు చెందిన కార్యకర్త కాబట్టి జరిగిన దానికి నేను కూడ ఖండిస్తున్నాను. కాని గౌరవ సభ్యులు చెబుతూ 225 రూపాయలు ఇచ్చే దాంట్లో 50 రూపాయలు తగ్గిస్తూ సి.డి.పి.ఓ గారు ఇస్తున్నారు అన్నారు. ఆ పద్ధతి లేదు. అది నేనెతే విచారించి ఆ సి.డి.పి.ఓ. మీద తప్పకుండా ఏక్షను తీసుకుంటాను. మూడు నెలలకు ఒకసారి, ఆరు నెలలకు ఒకసారి బీతాలు ఇస్తున్నారు అని ఒక అభియోగం చేశారు. అది భావ్యము కాదు. అసలు అది బీతము కాదు. అనరోరియమ్ అది బడ్జెట్ ఇచ్చేప్పుడు ఒక నెల అయితే ఆలస్యము అవుతుంది మార్చి ఏప్రిల్ మాసాలలో. అంతకు తప్ప ప్రతి నెల రెగ్యులర్‌గా వారికి గౌరవ వేతనం అందిస్తున్నామని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:– మీరు ఇమీడియట్‌గా ఏక్షన్ తీసుకున్నందుకు ధన్యవాదాలు.

శ్రీ మహమ్మద్ రజబాలి:– అసలు సమస్య పరిష్కారం లేకుండా పోయింది –

Mr. Speaker:– He is going to get it today.. అన్న తరువాత కూడ మీరు చెబితే ఎట్లా? I cannot understand.

శ్రీ మహమ్మద్ రజబాలి:– మీరు అనే మాటలే, ఏక్షను తీసుకుంటాము అంటున్నారు ఫరవాలేదు, మెహరారెడ్డిగారిని ఇంకా సిందించాలని వారిని నొప్పించాలనేది కాదు. మొదలే నేను విచారిస్తాను అనే మాట చెబితే చర్యలు తీసుకుంటాను అని చెబితే బాగుండేది. వారు ఏక్షనుకి ఉపక్రమించడంలేదు. దీంట్లో మీరు మెత్తబడిపోతున్నారు. ఆ రకంగా ఉంటే సమస్య జటిలమే గాని పరిష్కారం కాదు.

మిస్టర్ స్పీకర్:– మధ్యాహ్నానికి సమాధానం తెప్పిస్తాను అని చెప్పాను. మీరు కూర్చోండి. Now, Zero HOur.

సభా కార్యక్రమము

శ్రీ కుంజా బొజ్జి (భద్రాచలం):– అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో భద్రాచలం నా నియోజకవర్గం. చింతూరు ఒక మండలం. ఆ చింతూరు పోలీసు స్టేషనులో ఫిబ్రవరి 19వ తారీకునాడు సినిమాలో గొడవ జరిగింది, సినిమాహాలు పోలీసు స్టేషను ప్రక్కనే ఉంది. ఆ సినిమాలో తెల్లకల్లు పోయాలని గిరిజన లేడీస్ తీసుకుపోయారు. పోలీసువారు గొడవ చేసి విచ్చలవిడిగా కాల్పులు చేశారు. అరెపు రామారావు అనే అబ్బాయి అక్కడికక్కడే మరణించాడు. కురుసం రామారావు కాలు తెగిపోయింది. ఎనిమిది నెలల నుండి హాస్పిటలులో ఉన్నాడు. అతనికి తండ్రిలేడు. చెల్లెలు ఉంది. కుటుంబానికి ఆయన తప్పదిక్కు లేదు. అతను వ్యవసాయానికి గాని కూలీ పనికి గాని దేనికి పనికి రాడు అని డాక్టరు చెప్పాడు. అతని కుటుంబానికి 50 వేల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఈ సభలో ప్రకటించకపోతే ఆ కుటుంబం నాశనము అయిపోతుంది. సినిమాలో కాల్పులు జరిగితే ఎటు ఉరకాలో తెలియక పోలీసు స్టేషనుకి ఉరికారు. అక్కడ కాల్పులు జరిగాయి. దానికి ఎస్.పి. వెళ్ళాడు, డి.ఎస్.పి. వెళ్ళాడు, అందరు చూశారు. ఆయనికి మాత్రము కలెక్టరుగారు వెయ్యి రూపాయలు ఇచ్చారు. మూడు రోజులలో అయిపోయాయి.

హాస్పిటలులో ఉన్నాడు. మందులు లేవు. ఈ సభలో హోం మంత్రిగారు ఎక్స్‌గ్రేషియా 50 వేలు ప్రకటించాలి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి అని మీ ద్వారా నేను కోరుతున్నాను.

Mr. Speaker:- Note the point.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, విచారిస్తాను అని కూడ చెప్పరా మంత్రిగారు? వెంటనే కరెక్టు అన్నారు రావాలి అని నేను అనడంలేదు. విచారిస్తాను అని చెప్పాల్సిన పని కూడ లేదా?

మిస్టర్ స్పీకర్:- నేను వారిని నోట్ చేసుకోమని చెప్పాను. దానిపైన పని చేస్తారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- వారు నోట్ చేసుకోలేదు.

మిస్టర్ స్పీకర్:- నేను చెప్పాను. ఏక్షను తీసుకోమని హోం మినిష్టరుగారికి చెప్పుతున్నాను.

శ్రీ కుంజా బొజ్జి:- నేను ఒప్పుకోను మంత్రిగారు చెప్పాలి.

మిస్టర్ స్పీకర్:- అది మంచిది కాదు. కూర్చోండి.

శ్రీ వి. జెపాల్ (పర్మాల్):- అధ్యక్షా, ఇది పంచాయతీరాజ్ మినిస్టర్‌గారికి సంబంధించినది. మా అసెంబ్లీ కాన్‌స్టిట్యుయన్సీలోని మూడు రివెన్యూ డివిజనులలో వంద ఎకరాలకు తక్కువ ఉన్న ఆయకట్టుదార్లకు మరమత్తు పనులు పూర్తి చేసి ఐదు, ఆరు మాసాలు దాటినా బిల్లు ఈనాటివరకు పేమెంటు కాలేదు. ఆఫీసు చుట్టూ తిరిగితే సి.ఇ.గారికి వ్యాసినాము డబ్బు వారు ఇచ్చిన వెంటనే ఇస్తాము అని అన్నారు. ఈ విషయంలో మంత్రిగారు దౌర్యము కలుగ జేసుకుని తక్షణమే బిల్లు పేమెంటు చేయడానికి చర్యలు గ్మొకొనాలని కోరుకుంటున్నాను. మోలుగు, పరకాల, షంపేట మూడు అసెంబ్లీ నియోజక వర్గాలలోని రివిన్యూ డివిజన్సులో పేమెంటు జరగలేదు. వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా, రెండు రోజుల క్రితం
10.40 శ్రీకాకుళం జిల్లాలోని టెక్కలి డివిజన్‌లో 13 సెంటీమీటర్ల వర్షం ఒక్క రెండు గంటలలో
ఉ. పడింది. దాని వల్ల 5 మండలాలలో పూర్తిగా చెరువులన్నిటికి గండ్లుపడి ఇప్పుడు రైతులకు చాలా ఇబ్బందిగా ఉంది. కాబట్టి, మీ ద్వారా మైనర్ ఇరిగేషన్ మినిస్టర్‌గారిని కోరేది ఏమిటంటే జిల్లా కలక్టర్‌తో మాట్లాడి ఎలాగు ప్రభుత్వం డబ్బులు మంజూరు చేసింది కాబట్టి యుద్ధ ప్రాతిపదిక మీద పనులు చేపట్టి ఆ గండ్లు పూడ్చమని కలక్టర్‌గారికి మెసేజ్ ఇవ్వాలని మీ ద్వారా మైనర్ ఇరిగేషన్ మినిష్టర్‌గారిని కోరుతున్నాను.

Mr. Speaker:- Minor Irrigation Minister noted it.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఈ గవర్నమెంటు మేము అడిగిన ప్రశ్నలకు ఏమీ సమాధానం ఇవ్వడం లేదు కాబట్టి వారిని అడగను. నేను మిమ్ములను అడుగుతున్నాను. మీకు

సంబంధించినది అడగాలని నిర్ణయించుకున్నాను ఈ రోజు అది ఏమిటంటే మనకు అసెంబ్లీలో ఒక చీఫ్ విప్, ముగ్గురు గవర్నమెంటు విప్‌లు ఉన్నారు· వారి విధులు, వారి కర్తవ్యం ఏమిటో, వారు ఎవరికి ఉపయోగపడతారో మాకు ఏమీ అర్థం కావడం లేదు· అది మీరు ఏమైనా వ్రాతమూలకంగా ఎక్కడయినా ఉంటే చదివి చెపుతారా, అది కనుక్కోవాలని నా కోరిక· ఇది జీరో అవర్, సద్వినియోగం చేయదలచుకుంటున్నాను· మాకు ఉపయోగపడే విధంగా చెపుతారా అని తమరిని అడుగుతున్నాను···· తమరు కూడా చెప్పరా?

మిస్టర్ స్పీకర్:– చీఫ్ విప్ అని నన్ను చెప్పమంటున్నారు·

శ్రీ సి· నర్సిరెడ్డి:– అసెంబ్లీలో ఒక చీఫ్ విప్, ముగ్గురు విప్‌లు ఉన్నారు, వారి విధులు ఏమిటో ·····

మిస్టర్ స్పీకర్:– మీరు కూర్చోండి· వారి విధులు, మీ నిధులు వారి నిధులు అన్నీ తెలుసు·

శ్రీ సి· నర్సిరెడ్డి:– నిధులు కాదు నేను అడిగేది విధులు· విధులకు నిధులకు చాలా తేడా·

మిస్టర్ స్పీకర్:– నిధి అంటే సేలరీ–అక్కడ అన్నది ఆనరోరియమ్····

శ్రీ సి· నర్సిరెడ్డి:– డ్యూటీస్ ఏమిటి అధ్యక్షా· మాకు వారు ఏ విధంగా ఉప యోగపడతారు, మాకు అర్థం కావడం లేదు·

మిస్టర్ స్పీకర్:– దీనిని కూడా ఈవేళ పరిశీలించి చెపుతాను·

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:– స్పీకర్ సార్ ·····

Mr. Speaker:- I have not given you..... అవసరం లేదు· అదివక అనవాయితీ అవుతుంది· మిగతా మంత్రులు కూడా చెప్పవలసి వస్తుంది·

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:– ఎందుకు అడుగుతున్నారు, ఎందుకు అనుమానం వచ్చిందో తెలుసుకోవలసిన బాధ్యత మాకు కూడా ఉంది కదా·

Mr. Speaker:- I have not allowed. మిమ్ములను ఎలా చేస్తే మిగతా మంత్రులు కూడా సమాధానం చెప్పవలసి వస్తుంది· Therefore, you need not...

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:– చెప్పనివ్వండి·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– నిధులు అన్నా ఏమి తెలుస్తుంది· విధి అన్నది వేరే·

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:- రాజకుమారిగారిని మాట్లాడ నివ్వండి. ఆమె చెపుతూ ఉన్నారు. బడ్జెట్ వర్చ లేకుండా అయిపోయిన తరువాత శాసనసభ గురించి, అందరి గురించి అనుమానాలు వస్తున్నాయి. విధులు ఏమిటో మన కథలు ఏమిటో .....

మిస్టర్ స్పీకర్:- నోట్ చేసుకున్నది చెపుతుంది. లేకపోతే మీగతా వారికి అదే ఇబ్బంది.

Sri Mohd. Virasat Rasool Khan (Charminar):- I hope the House is in order, Sir. I want to bring to your kind notice a very special and important matter. Mr. Speaker Sir, the condition of mortuary of Osmania University is very bad. The airconditioner there is not working. The dead bodies are thrown in the verandahs, and most important problem is that 10 to 15 bodies will be always lying in the verandahs in the Osmania General Hospital. The air-condition unit is not working and the doctors will not be available after 2.00 P.M. If the doctor is available M.R.O. is not available and if the M.R.O. is available, Police Department Officials are not available. There is no co-ordination at all. The relatives of the persons who have died, come from the districts and they have to stay for days together to collect the bodies. Only the influential persons can get the bodies, but the poor people have to suffer. There is no coordination at all between the doctor, M.R.O. and the Police Department. I request the Health Minister to give orders in respect of air-condition unit. I request the Revenue Minister and Home Minister also to give necessary orders to M.R.Os. and Police Department officials, so that people will not suffer. One cannot cross the road near Osmania Hospital. Bad smell is coming. Kindly give instructions.

Mr. Speaker:- He has already noted...

శ్రీ కె. రోశయ్య:- వారు చెప్పినది నోట్ చేసుకుంటున్నాను. నేను తగినటువంటి ఉత్తరువులు ఇస్తాను.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య (సిరిసిల్ల):- నేను తీసుకువచ్చేది మైనర్ ఇరిగేషన్‌కి సంబంధించినది. కరీంనగర్ జిల్లాలో సిరిసిల్ల నియోజకవర్గంలోని ఏరియాలో మైనర్ ఇరిగేషన్‌లో పనిచేసినటువంటి కంట్రాక్టర్స్ 1987లో పనులు పూర్తి చేసినప్పటికి కూడా ఇప్పటివరకు బిల్లులు ఇవ్వలేదు- ఇది పదేపదే నేను, మరి కొంతమంది ఎమ్.ఎల్.ఏలు మైనర్ ఇరిగేషన్ మంత్రిగారికి పదే పదే అనేక పర్యాయాలు వారికి బిల్స్ పే చేయమని

అడిగాము· అయితే పే చేయలేదు· ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకుపోవడం జరిగింది· అయితే ఎంతో కొంత ఆ మెనార్ ఇరిగేషన్‌కి సంబంధించినంతవరకు ఫ్లడ్ డేమేజ్ రిలీఫ్ అది· ఆ కంట్రాక్టర్స్ రెండు రూపాయల వడ్డీకి తీసుకొని ఇంతవరకు ఖర్చు పెట్టారు· 1987 మొదలుకొని కరీంనగర్‌లో ఈ ఫ్లడ్ డేమేజ్ రిలీఫ్ క్రింద వారు పనిచేసినటు వంటి చెరువులకు, కుంటలకు, వీటి అన్నిటికి రు· 20 లక్షలు, రు· 25 లక్షలు ఉంటుంది· అది ఇవ్వడం లేదు· అనేక పర్యాయాలు మెనార్ ఇరిగేషన్ మినిస్టర్ రామచంద్రారెడ్డిగారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది· ముఖ్యమంత్రిగారికి చెప్పుకోవడం జరిగింది· అనేక మంది ఎమ్·ఎల్·ఏలు చెప్పడం జరిగింది· ఎందుకు వివక్షత చూపిస్తున్నారో అర్థం కావడం లేదు· వాస్తవంగా పని చేశారా, లేదా, ఒకవేళ పనిచేయక టెక్నికల్ మిస్టేక్స్ ఉంటే వాటిని రద్దు చేయండి· లేకపోతే 1987 నుంచి ఇవ్వవలసిన డబ్బు ఉంది· ఇది ఒక కరీంనగర్ జిల్లాలోనేనా, మిగిలిన జిల్లాలలో కూడా జరుగుతోందా? వారికి 1987 నుంచి దీనికి వడ్డీలు అయ్యాయి· అందువల్ల వారు కట్టుకోలేకుండా ఉన్నారు· మెనార్ ఇరిగేషన్ మినిస్టర్‌గారిని వెంటనే పే చేసేలా ఈ హౌస్‌కి హామీ ఇవ్వాలని కోరుతున్నాను·

(శ్రీ కె· ఎర్రన్నాయుడు అధ్యక్ష స్థానములో ఉన్నారు)

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్ (డోర్నకల్):– ఇది ఎలక్ట్రిసిటీకి సంబంధించిన విషయం· చాలా ముఖ్యమైన విషయం· వరంగల్లు జిల్లాలో వ్యవసాయదారులకు పంప్‌సెట్స్‌కు సింగిల్ ఫేజ్ కనక్షన్ ఇవ్వడం జరిగింది· ఆ సింగిల్ ఫేజ్ కనక్షన్స్ మంజివి అనే ఉద్దేశముతోటి అక్కడ వేలాది 'సి' ఫారమ్‌లు పెండింగులో ఉండడం మూలంగా మేము ప్రజాప్రతినిధులం సింగిల్ ఫేజ్ కనక్షన్స్ ఇవ్వాలని కోరడం జరిగింది· మరి ఇంకా వ్యవసాయదారులవి సింగిల్ ఫేజ్ కనక్షన్స్ మంజూరు చేసి ఉన్నాయి· ఏ విధంగా అయితే ట్రాన్స్‌ఫారమర్స్ కాలిపోతున్నాయో అదే విధంగా సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతున్నాయి· కాని బోర్డు వారి దగ్గర సింగిల్ ఫేజ్ పర్చేజ్ చేసినవి కొన్నవి అయిపోవడం వల్ల అవి ఎవ్వెలబుల్‌గా లేవు· అందుకోసం కాలిపోయిన సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్స్‌ను రిప్లేస్ చేసే పరిస్థితి లేదు· అందువల్ల ఏదైనా ఒక్కో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే దాని క్రింద ఉండే మూడు బావులకు కరెంటు లేక వ్యవసాయదారుల పంటలు ఎండిపోతున్నాయి· మేము బోర్డు వారి దృష్టికి తీసుకువస్తే అవి ఎవ్వెలబుల్‌గా లేవు కొనాలనే ఆలోచనలో వారు ఉన్నారు· కాని వారు ఎప్పుడు కొంటారో, ఎన్ని నెలలు పడుతుందో తెలియదు, సింగిల్ ఫేజ్ కనక్షన్స్ క్రింద ఎంతో మంది రైతులకు మెటీరియల్ ఇవ్వడం జరిగింది· హరిజనులు, గిరిజనులకు బావులు మంజూరు అయి ఉన్నాయి· సింగిల్ ఫేజ్ కనక్షన్ లేకపోవడం వల్ల ముఖ్యంగా నా నియోజకవర్గంలో 200, 300 పోల్స్ ఇచ్చినవి, కాలిపోయినవి 100 బావులు ఉన్నాయి· దాదాపు 200 ట్రాన్స్‌ఫార్మర్స్ నా నియోజకవర్గంలో కావలసిన అవసరం ఉంది· అందుకోసం ప్రభుత్వానికి మనవిచేస్తున్నాము· వెంటనే సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్స్ పర్చేజ్ చేసి కాలిపోయిన వాటిని రీప్లేస్ చేయండి· మంజూరు అయిన వాటికి సప్లయి చేయండి· సింగిల్ ఫేజ్ మెటీరియల్ ఇచ్చిన రైతులకు వెంటనే ట్రాన్స్‌ఫార్మర్స్ సప్లయి చేయవలసిన అవసరం ఉంది· వర్షాకాలంపోతుప్పనీ రేపు 10·5 పంట నష్టం అయ్యే అవకాశం వున్నది· వెంటనే బోర్డుపై ప్రభుత్వం ద్వారా ఒత్తిడి తెచ్చి వెంటనే కొనాలని ప్రభుత్వం ఆదేశాలు యివ్వాలని కోరుతున్నాను·

శ్రీ బి· వేదవ్యాస్ (మల్లేశ్వరం):– మహారాష్ట్ర అసెంబ్లీలో సెషన్ జరిగే ముందు వందేమాతరం, జనగనమన ఏ విధంగా ఆలాపిస్తున్నారో, అదేవిధంగా మన అసెంబ్లీలో కూడా వందేమాతరం, జనగనమన ప్రవేశపెట్టి, మన జాతీయతను చాటిచెప్పే విషయం పరిశీలనలో వుందామని ప్రభుత్వాన్ని మీ ద్వారా అడుగుచున్నాను·

శ్రీ కె· విద్యాధరరావు:– శ్రీ పి· శివారెడ్డిగారి విషయంలో స్పీకర్‌గారి పర్మిషన్ అడిగాము – పర్మిషన్ యిచ్చారు·

శ్రీ పి· శివారెడ్డి (జమ్మలమడుగు):– గత సమావేశం ఆగష్టు మాసంలో శాసనసభ సమావేశాలు జరుగుతున్న సమయంలో నాకు రక్షణ కల్పించవలసిందిగా శాసనసభాపతిగారిని అభ్యర్థించడం, అభ్యర్థన మేరకు మరియు గౌరవ ప్రతిపక్షనాయకులు, సోదరి, సోదర శాసనసభ్యుల సూచనలు, సలహాల మేరకు రక్షణ వసతి కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని ఆదేశించడంజరిగింది· ఆ ఆదేశాల మేరకు రక్షణ కల్పించబడింది· ఇప్పుడు అర్ధంతరంగా తొలగించడం జరిగింది· యిప్పుడు యీ విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను· శాసనసభాపతి యొక్క ఆదేశాలు ఉల్లంఘించిన పరిస్థితి ఏర్పడింది· యీ రకంగా శాసనసభాపతి యొక్క ఆదేశాలు ఉల్లంఘించి, ఒక పథకం ప్రకారం హతమార్చడానికి ప్రభుత్వపరంగా ఆలోచిస్తున్నారు· తమరు మా రెస్క్యూకు వచ్చి, తక్షణమే యీ రక్షణను పునరుద్ధరించ వలసిందిగా ప్రభుత్వాన్ని ఆదేశించవలసిందిగా మరీ మరీ అర్థిస్తున్నాను· వున్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఎన్నో సందర్భాలలో యీ విషయాన్ని మనవిచేశాను· గతంలో నా పై హత్యా ప్రయత్నం జరిగినప్పుడు, నేను కూడా శాసనసభ్యుడిగా ఫిర్యాదుయిస్తే దీనిపై సిబిసిఐడి ఎంక్వయిరీ వేసి – ఒక ఎంక్వయిరీ ద్వారా ఒక ముద్దాయిని తొలగించాలంటే సరైన ఎలిబీ కావాలి· తప్పుడు సాక్ష్యాన్ని సృష్టించి ముద్దాయిని తొలగించిన పరిస్థితులు వున్నాయి· అదేవిధంగా, ఆనాడు హత్యాప్రయత్నం నుంచి తప్పుకుని ప్రజా ఎన్నికల్లో పెళ్ళినప్పుడు మరొకసారి హత్యాప్రయత్నం జరిగింది· నేను ఫిర్యాదు యిస్తే ఏ రకమైన చర్య తీసుకోలేదు· వారి వారితో ఫిర్యాదు తీసుకుని పథకం ప్రకారం చర్య తీసుకుని దానిలో నన్ను ఇరికించడం జరిగింది· యీ రకంగా జరుగుచున్నది· దయచేసి మా రెస్క్యూకు వచ్చి రక్షణ పునరుద్ధరించాలని మరీ మరీ అర్థిస్తున్నాను·

ఛైర్మన్:– ఛైర్ అర్డర్స్ ఇచ్చింది తప్పకుండా ప్రభుత్వం పాటించాలని, నేను కూడా అదే చెప్పుతున్నాను·

శ్రీ పి· శివారెడ్డి:– పాటించలేదు; శాసనసభాపతి యొక్క ఆదేశాలు ఉల్లంఘించ బడ్డాయి·

ఛైర్మన్:– శివారెడ్డిగారూ ఉల్లంఘించడం జరగదు· సభ్యుల తాలూకు రక్షణ గురించి తప్పకుండా నేను హోం మినిష్టరుగారికి చెప్పుతున్నాను· ఏడ్నెతే ఛైర్ ఆదేశాలు యిచ్చిందో ప్రభుత్వం తప్పకుండా పాటించాలని సభ్యులకు తగిన రక్షణ కల్పించాలని నేను వెంటనే హోం మినిష్టరుగారికి తెలియచేస్తున్నాను·

శ్రీ కె. విద్యాధరరావు:– సంతోషమే – హోం మినిష్టరుగారికి ఆదేశాలు ఇస్తున్నారు సంతోషమే. యిదే సభలో రెండు పర్యాయాలు ఒక వారం రోజుల గడువులో ఆదేశాలు యిచ్చారు. అమలు చేయకపోతే – మళ్ళీ రేయిజ్ చేస్తే, ఛాంబర్‌లో పిలిచి వెంటనే సెక్యూరిటీ ప్రొవైడ్ చేశారు. అది యీనాడు పిత్‌డ్రా చేశారు. శాసనసభలో స్పీకర్‌గారు ఆదేశాలు యిచ్చారు. వాటిని అమలు చేయాలని చెప్పుతామన్నారు మీరు. ఎందుకు పిత్‌డ్రా చేశారు? వెంటనే యీ హౌసు ఎడ్జర్న్ చేసే ముందు ఆ సెక్యూరిటీ ప్రొవైడ్ చేయాలని తమరిని కోరుతున్నాను. తమరి ఆదేశాలు ఉల్లంఘించి పిత్‌డ్రా చేయడం జరిగింది. మళ్ళీ ఇవ్వాలని చెప్పుచున్నారు – సంతోషమే. ఈ హౌసు ముగిసే లోపల వెంటనే సెక్యూరిటీ ప్రొవైడ్ చేయాలని ఆదేశాలు యివ్వండి?

డా.ఎం.వి. మైసూరారెడ్డి:– మీరు స్పీకరుగారితో మాట్లాడి ఆదేశాలు యివ్వండి సార్.....

శ్రీ కె. విద్యాధరరావు:– మీరు ఛైర్‌లో వుండగా స్పీకరుగారితో మాట్లాడాలి అంటే.. You are not treated as a Speaker.

శ్రీ వి. శివారెడ్డి:– పాయింటు ఆఫ్ క్లారిఫికేషన్ అధ్యక్షా ... స్పీకరుగారితో మాట్లాడి సూచనలు యివ్వాలంటే తమరిని శాసనసభ గౌరవ సభాపతిగా గుర్తించలేదాయని అడుగుతున్నాను. పాయింటు ఆఫ్ క్లారిఫికేషన్ అధ్యక్షా – స్పీకర్‌గారితో సంప్రదించి ఆదేశాలు యివ్వాలని స్పష్టంగా మంత్రిగారు సభాముఖంగా తెలిపారు. దాన్ని బట్టి స్పష్టంగా తెలుస్తున్నది ఏమిటంటే, తమరు కుర్చీలో వున్నప్పుడు తమరిని స్పీకరుగా గుర్తించడం లేదనే భావన కలుగుతున్నది. It is nothing but insulting the Chair. The Chair has been insulted. దానిపై రూలింగు యివ్వాలని కోరుతున్నాను.

ఛైర్మన్:– మీరు కూర్చోండి – నా హక్కుల గురించి సహాయం చేయనక్కర లేదు. ఛైర్ ఆదేశాలు యివ్వడం జరిగింది. పూర్తిగా తప్పుకుండా ప్రభుత్వం చర్యలు తీసుకొవడం జరుగుతుంది. మీరు ఎటువంటి దురభిప్రాయం పడనక్కరలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:– చాలా సంతోషం రక్షణ యివ్వడం జరుగుతుంది అన్నారు. ఈ హౌసు ఎడ్జర్న్ 1.30 గం.లకు అవుతుంది అప్పటిలోగా సెక్యూరిటీ ప్రొవైడ్ చేయాలని యివ్వండి.

ఛైర్మన్:– యిస్తున్నాను అండి ... స్టేట్‌మెంటు చేస్తాను అన్నారు మినిష్టరుగారు.

శ్రీ వి. శివారెడ్డి:– పరిస్థితి ఏమిటంటే, మీరు స్పీకరుగారితో సంప్రదించండని అంటున్నారు. మీరు ఏమన్నారు – నా సహాయానికి ఎవరూ రానక్కరలేదు. వ్యక్తిగతంగా కాదు, ఛైర్ సహాయం ..... It is for the rescue of the Chair. మీరు

అందోళనతో చెప్పారు· రూలింగు యివ్వమన్నారు· ఇస్తామన్నారు· ఆదేశాలు యిస్తే లెట్ యిట్ గో అన్ రికార్డు·

ఛైర్మన్:- ఆదేశాలు యిచ్చారు· యిప్పుడే కావాలంటే ఎలా? నేను చెప్పింది ఏమిటంటే, సభ్యులకు ప్రభుత్వం ద్వారా పూర్తి రక్షణ తప్పకుండా జరుగుతుంది· నేను యిదే ఆదేశాలు యిస్తున్నానని మనవిచేస్తున్నాను·

Sri K. Vidyadhara Rao:- Please try to understand Sir. It is the duty of every legislator to come to the rescue of your seat. We are not trying to disturb you.

ఛైర్మన్:- ఈ అసెంబ్లీ అయిపోదు· రేపు రేయిజ్ చేయండి; చెపుతున్నాను కదా· వై అన్ సెసెసరీ?

ముఖ్యమంత్రి తరఫున సహకారశాఖామంత్రి ప్రకటన:

ఎరువుల ధరల్ని సవరింపబడిన కేంద్ర విధానము·

11·00 ఉ· Sri V. Rambhupal Chowdary:- Through a telephonic message received from the Minister of Agriculture, on the afternoon of 26.8.'92, the Government of India, subsequently confirmed through a telec message received in the same evening, informed the State Government that it was decided to revise the retail price of fertilizers with immediate effect. While the prices of straight Nitrogenous fertilizers like Urea, have been reduced by 10%, and Ammonium Sulphate, Calcium Ammonium Nitrate and Ammonium Chloride are brought back under control, the phosphatic and potassic fertilizers including complexes were decontrolled. The Government of India also ordered that all stocks of decontrolled fertilizers acquired by the wholesale and retail dealers other than manufacturers and pool handling agents whether in Government, private or co. operative sectors including Agro Industries Corporation, APEX Co.operative Marketing Federations and other institutional agencies shall be sold by them at prices not exceeding the maximum price prevailing on 25.8.'92. All the old stock of cosntrolled fertilizers would be sold at the revised prices.

Immediately on receipt of the telephonic message, all the Collectors were informed through a Telex/NICNET message the orders of the Government of India. They were requested to arrange cent percent verification of all categories of stocks of fertilizers available with the dealers by forming enough number of teams of officers with required number of vehicles and ensure that by 26.8.'92 evening itself, the stock position of fertilizers with all the dealers was verified and endorsed in the stock register and report compliance. They were also requested to communicate categorywise stock position of all varieties of fertilizers in the district. They were further informed that instructions regarding the

modalities of distribution of fertilizers would be communicated separately. Wide publicity was also given through different media.

The Collectors could complete the verification of stock only by the night of 27.8.'92. The districtwise particulars could be obtained from the districts only by 28.8.'92 forenoon. On 29.8.'92, detailed instructions were issued to the Collectors regarding the modality of distribution of the stocks of different categories of fertilizers. According to the reports received from the Collectors, the total stock of straight nitrogenous fertilizers in the State was 80,288 M.Tons and the phosphatic and potassic fertilizers 97,248 MTs, totalling to 1,77,536 MTs. Communicating the revised reduced prices of nitrogenous fertilizers, the Collectors were instructed by the Government that the entire stock should be released immediately for sale at the revised reduced prices, duly ensuring that no dealer charges more than the prescribed price.

As far as the phosphatic and potassic fertilizers which stood decontrolled, the Collectors were requested to ensure that the entire stock was sold at the prices prevailing on 25.8.'92. They were clearly informed that in view of the peak transplantation season and as the new prices of the decontrolled fertilizers were likely to be substantially higher, to ensure that the farmers get the benefit of the old controlled prices, the distribution of the available stock should be done through foolproof and strict supervison of the Agriculture and other Departments. The Collectors were requested to ensure that the stock available with the wholesale and retail dealers and institutional agencies like Agros, MARKFED, HACA and other co.operative institutions be sold at the original prices prevailing on 25.8.'92. They were requested to workout the modalities of distribution depending upon the availability of stock of each variety of fertilizer, the areas where they were immediately needed and the extent of land cultivated by each farmer as new stocks could be sent

for sale after the old stocks were exhausted. The Collectors were requested to ensure that latest by 1st September, the entire old stock of both the categories of fertilizers were sold at the prices prescribed. In case of some categories of complex fertilizers, like Muriate of Potash, which might not be readily required, should be verified and kept separately after due certification by authorised officers. On completion of the sale of old stock, the dealers were permitted to receive and sell the new stock after getting due certification that the old stocks have been exhausted. This was done to ensure that different categories of fertilizers at different prices were not sold simultaneously which could be misused by the dealers for extracting higher prices. It was reiterated that severe action should be taken against those who indulge in hoarding or blackmarketing and against officers who do not effectively check malpractices. In addition, Collectors were also requested to make random inspections through agencies like Vigilence and Enforcement, ACB., etc., to ascertain whether the orders were scrupulously implemented.

From the time of receipt of the instructions, the Government and the Office of the Commissioner & Director of Agriculture were working all through monitoring the implementation of the revised fertilizer price policy of the Government of India.

As far as the availability of fertilizers at the revised prices, abundant stocks are at various stages of movement from the manufacturers to the dealers. The Commissioner of Agriculture is in touch with all the manufacturers on whom the allotments are made to the State to ensure that at the quickest possible time, sufficient stocks are rushed to all parts of the State. A quantity of about 2.5 lakh Mts of urea stands allotted for immediate distribution. As far as phosphatic and potassic fertilizers are concerned, a quantity of 1.38 lakh MTs has been allotted for distribution in September, 1992 but due to the decontrolling of all categories of fertilizers, the allotments stand cancelled. However, the

Department is taking all steps to ensure that the manufacturers are persuaded to rush sufficiant required quantities of fertilizers to all parts of the State, particularly areas where the paddy transplantation is in progress. Government is taking all possible steps to ensure that sufficient quantities of all categories of fertilizers are made available to the farmers.

Detailed instructions have been issued to all Collectors regarding the modality of distribution of the fertilizer stock as on 25th August, '92 found during the verification undertaken by the Department. According to the verification, a total quantity of 1,77,536 tons were found out of which the straight nitrogenous fertilizers stand at 80,288 MTs and complex, potassic and phosphatic fertilizers stand at 97,248 MTs. The Collectors have been requested to ensure that this entire quantity is sold to the farmers latest by 1.9.'92, so that new stocks at the revised prices could be rushed to all parts of the State.

All the Collectors were given free hand as far as the distribution is concerned. అక్కడ వున్న పరిస్థితులను బట్టి కలెక్టర్స్, కోఆపరేటివ్ యిన్స్టిట్యూషన్స్ ద్వారా అయితేనేమి, అంతేకాకుండా ఎక్కడ ట్రాన్స్ప్లాంటేషన్ జరుగుతూ వుందో అక్కడ అవసరాన్ని బట్టి కలెక్టర్లకు నిర్ణయాధికారాలు యివ్వడం జరిగింది· ముఖ్యంగా రిమ్టెడ్ పర్చిక్యులర్స్తో క్రొత్త వాణిజ్య సంస్థలు, మ్యానుఫ్యాక్చరర్స్ రేట్స్ నిర్ణయించవలసిన అవసరం ఉంది· రేట్లను నిర్ణయించి 5 వ తారీకు లోపల మాన్యఫ్యాక్చరర్స్ – సహకియంట్ స్టాక్స్ ప్రతి జిల్లా గోడౌన్ లోను వున్నాయి – ఫెర్టిలైజర్ డీలర్స్కు రివైజ్డ్ రేట్స్ ప్రకారం ఫెర్టిలైజర్స్ వచ్చే ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నది·

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, మేము అడిగింది ఏమిటి? ఈ స్టేట్మెంట్ ఏమిటి? ఈ విధంగా ఫుల్డౌన్ చేయాలంటే చేయలేదు· రైతుల సంగతి మీకు పట్టినట్లు లేదు· స్టేట్మెంట్ కాంట్రడిక్టరీగా వుంది· అమ్మకాలు ఆపివేశారని మేము చెప్పాము· స్టేట్మెంట్ అసలు మీకు అర్థం అయిందా అధ్యక్షా·

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, వాకు అవకాశం యివ్వండి· అధ్యక్షా, 1·9·92 నాటికల్లా పాత స్టాక్స్ అమ్మవలసిందిగా ఆర్డర్స్ యిచ్చామని అన్నారు·

(Interruptions)

Chairman:- Let one person speak. No interruptions please.

(Interruptions)

శ్రీ కె. విద్యాధరరావు:- అసలు మీ ఉద్దేశం ఏమిటండీ?

ఛైర్మన్:- దయచేసి నాతో సహకరించండి. నేను చెప్పిన తరువాత మీరు మాట్లాడండి. విద్యాధరరావుగారూ, కూర్చోండి. మీకు తరువాత అవకాశం యిస్తాను.

ఛైర్మన్:- నాగేశ్వరరావుగారూ అండర్ రూల్ 298 మినిస్టర్‌గారు స్టేటుమెంట్ చేసారు. దానిపైన ఇప్పుడు ఈ విధంగా స్టేట్‌మెంట్ మీద డిస్కషన్ చేసుకుందామంటే - నేను అడిగేది ఏమంటే - ఐ వాంట్ వన్ క్లారిఫికేషన్ ఫ్రం ఆల్ అపోజిషన్ లీడర్స్ - ఇది క్లారిటీ లేదంటే ఇంకో నోటీసు క్రింద డిస్కస్ చేద్దాం. మనకు ఒక ప్రిసిడెంట్, ఒక హౌస్‌జర్ ఈ హౌసులో ఉంది. స్టేట్‌మెంట్ చేసిన తరువాత ఇంకా వివరాలు కావాలంటే ఏదో ఒక ఫార్ములాలో నోటీసు ఇస్తే ఇంకా ఎమర్జన్సీగా ఉంటే అడ్మిట్ చేయడం, డిస్కస్ చేయడం ఉంటుంది. స్టేటుమెంట్ మీద డిస్కషన్ అంటే - వాటీజ్ ది సాంక్టిటీ ఆఫ్ ది స్టేట్‌మెంట్ అని అడుగుతున్నాను.

శ్రీ జె.కె. రెడ్డి (నెల్లూరు):- ఈ హౌసులో ఇంతకంటే ఇంపార్టెంట్ విషయం ఇంకోటి ఏముంది?

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఛైర్‌ను అంగీకరిస్తున్నాము సర్ కానీ ఇంపార్టెన్స్ ఉంది కాబట్టి అడుగుతున్నాము.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, రూల్ 298 క్రింద స్టేట్‌మెంట్ చేసారు. దాని పైన డిస్కషన్ చేసే అవకాశం, ఉందా లేదా అని అడుగుతున్నారు. ఈనాడు రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను బట్టి అనుగుణంగా చర్చించవలసిన అవసరంఉంది. ఈనాడు రాష్ట్రం అంతా తగులబడి పోతోంది. మీరు తరువాత నోటీసు ఇవ్వండి చర్చించుదాము అంటున్నారు. ఎన్నో రోజుల నుంచీ మీకు చెబుతున్నాము. అంతే కాదు 1-9-1992 నాటికల్లా పాత స్టాక్స్ అమ్మేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. అసలు అమ్మకూడదని కలక్టర్సు ఆదేశాలు ఇచ్చారని సిన్న మేము చెప్పాము. దాని గురించి ఏమయినా చెప్పారా? ఏ యే జిల్లాలలో ఎంత స్టాక్‌ఉంది? రాష్ట్ర వ్యాప్తంగా ఎంత స్టాక్ ఉందో చెప్పారు. జిల్లావారీగా చెప్పారా? ఏ యే జిల్లాల్లో ఎంత అవసరం అన్నది చెప్పలేదు. మేము ఒకటి విజ్ఞప్తి చేసాము. కేంద్ర ప్రభుత్వానికి రిజల్యూషన్ పెట్టండి. జాయింట్ పార్లమెంట్ కమిటీ ఈ రాష్ట్రానికి కావాలిని దెబ్బ కొట్టింది. ఇండో గాంజెటిక్ ప్లేన్స్‌లో స్టేట్ ఫెర్టిలైజర్స్ వాడతారు. అందుకని స్టేటు ఫెర్టిలైజర్స్‌కు తగ్గించుకున్నారు. ఈనాడు కాంప్లెక్స ఫెర్టిలైజర్స్‌కు రేట్లు పెంచారు. ఈ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగింది. ఈ రాష్ట్రం యొక్క అవసరాలను దయచేసి కాపాడండి అని విజ్ఞప్తి చేస్తే దానిని గురించి ఒక మాట చెప్పలేదు.

అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను· ముఖ్యమయిన విషయం ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలో కాంప్లెక్స్ మెన్యూర్స్ ఎక్కువగా వాడతాం· పాస్ఫరిక్ పొటాష్ ఎక్కువ వాడతాం· ఆ ఫెర్టిలైజర్స్ ఇండో గాంజెటిక్ ప్లేన్స్‌లో ఎక్కువగా వాడరని సభ్యులు చెప్పారు· చెప్పిన దాని మంత్రి గారు ఏమీ స్పందించ లేదు·

ఛైర్మన్:– మీతో నేను కూడ ఏకీభవిస్తున్నాను· రాష్ట్రంలో అందోళన ఉంది· ఇంత సమస్య ఉంది· నిన్న మీరు డిస్కస్ చేసారు· జస్ట్ వినండి·

శ్రీ కె· విద్యాధరరావు:– రూల్సు అక్కర లేదు· You have residuary powers. You have power to allow discussion. ఇంతకన్నా ముఖ్యమయిన విషయం ఏమిటి?

ఛైర్మన్:– చెప్పేది వినండి· నిన్న డిస్కస్ చేసి మినిస్టరుగారు స్టేట్‌మెంట్ ఇవ్వాలని మీరందరూ చెప్పారు· మంత్రిగారిని ఆదేశింపగా వారు స్టేట్‌మెంట్ ఇచ్చారు· మీరు వివరాలు అడుగుతున్నారు· ఏ జిల్లాలో ఎంత అని అడుగుతున్నారు· దీని పైన వసవరీ డిస్కషన్ పెడతాము· అప్పుడు మీరు అన్ని అడగండి·

శ్రీ పి· నాగేశ్వరరావు:– స్టేట్‌మెంటు ఇచ్చిన తరువాత డిస్కషన్ అవసరం అయితే ప్రత్యేకంగా నోటీసు ఇవ్వమన్నారు· ఇస్తాము· ఇన్ వ్యూ ఆఫ్ ది ఇంపార్టెన్స్ క్లారిఫికేషన్స్ అడిగే అవకాశం ఎప్పుడూ ఉంది· మేము మొదటి రోజె ఒక తీర్మానం పెడతామని అన్నాము· అసెంబ్లీ మొత్తం – ముఖ్యమంత్రిగారు పెడితే అందరమూ కలసి పాస్ చేసి సెంట్రల్ గవర్నమెంటుకు పంపుదాము అన్నాము· స్టాక్స్ బ్లాక్ మార్కెట్లో చాలా చోట్ల పట్టుకుంటున్నారు· రైతులు కూడా పట్టు కుంటున్నారు· అందుకని ఏ యే జిల్లాల్లో ఎంత స్టాక్ ఉందని అడిగాము· మొన్న కూడా మంత్రిగారిని అడిగాము· చెబుతాము అన్నారు· చెప్పలేదు· డి·సి·ఎం·ఎస్ కానీ,, మార్కెఫెడ్ కానీ అడ్వాన్స్ పేమెంట్ చేసారు· టు గెట్ ది ఫెర్టిలైజర్స్· ఇటువంటి చోటయినా సరే పాత స్టాక్ పాత రేట్లకు ఇస్తున్నారా లేదా అని అడిగాము· దానికేమీ సమాధానం లేదు· నేను ఒక సెంటిన్స్ చదవుతాను· However, the department is taking all steps to ensure that the manufacturers are persuaded to rush sufficient required quantities of fertilisers to all parts of the State. గవర్నమెంటుకు ఉన్న పరిస్థితి ఏమిటన్నది అర్థమవుతోంది· ఒప్పించడానికి ప్రయత్నం చేస్తున్నారు· 97వేల మెట్రిక్‌టన్స్ పొటాష్ 1-9-92 నాటికి అమ్మాలి· నిన్నటికే అమ్మేయమన్నారు· ఇవ్వాళ రెండవ తారీఖు· అసలు రిలీజ్ చేయలేదు· మంత్రిగారంటే మాకు గౌరవం ఉంది· వారు రైతే· మీరు రైతే· బాధ పడుతున్నారు· మేము అడిగేది క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇవ్వాలి· ఇన్ వ్యూ ఆఫ్ ది ఇంపార్టెన్స్· అంధ్రప్రదేశ్‌లో రైతులందరూ చాలా బాధపడుతున్నారు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– స్పష్టమయిన అభియోగం మీ ద్వారా ప్రభుత్వం మీద వేయబోతున్నాను· దానికి వారు సమాధానం చెప్పాలి· ఈ కొత్త విధానం వల్ల రాదాపు

రూ· 4 వేల కోట్లు ఆదా కావాలనే ఆలోచనతో ఈ కార్యక్రమం తీసుకుంది· రు· 4 వేల కోట్లలో మన రాష్ట్రానిది పెద్ద వాటా· ఎక్కువ కన్సూమర్స్ మన దగ్గర ఉన్న మాట వాస్తవం· ఈ ప్రభుత్వం ఇది వచ్చిన తరువాత కూడా సరయిన విధానాన్ని జిల్లాల వారీగా రూపొందించని కారణాన ఈనాడు ఏ జిల్లాలో కూడా ఎరువులు అమ్మే పరిస్థితి లేదు· ఈనాడు బ్లాక్‌మార్కెట్‌తో ప్రభుత్వం బాహాటంగా కుమ్మక్కైపోయింది· దీనిలో కోట్లాది రూపాయలు లావాదేవీలున్నాయి·నేను రుజువు చేయడానికి సిద్ధంగా ఉన్నాను· Karimnagar District Collector is so ignorant of these things. In a Press conference he has clearly stated ...

(Interruptions)

దీని మీద వివరమయిన చర్చ కావాలి· వయార్ ప్రిపేర్డ్ టు డిస్‌కస్· మా హంబుల్ సబ్మిషన్· దీని మీద చర్చ కావాలి· జిల్లాల వారీగా ఎంత స్టాక్ ఉందీ? జిల్లాల వారిగా ఆల్ పార్టీ కమిటీస్ పెట్టండి· మండల్ వారీగా కూడా పెట్టవచ్చు· ఆల్ పార్టీ కమిటీస్ పెట్టి రైతులకు పాత ధరలకు ఎరువులు లభ్యమయ్యే విధంగా చూడవలసిన బాధ్యత ఉంది· అది రూపొందించడానికి చర్చ అవసరం· ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది· ఒక పాలసీ అనేది లేకపోతే కోట్లాది రూపాయలు దుర్వినియోగం అయ్యే అవకాశం ఉంది·

ఛైర్మన్:– నోటీసు ఇస్తే వనవర్ డిస్కషన్ పెట్టుకుందాము· మీరు అడిగిన ఇన్‌ఫర్మేషన్‌తో మినిష్టరుగారు చెప్పారు·

శ్రీ సివాచ్· విద్యాసాగరరావు:– ఇన్ఫర్మేషన్ లేదు· జిల్లాల వారీగా స్టాక్ ఎంత ఉంది? ఇప్పుడు యూరియా 10 శాతం తగ్గించామన్నారు· 30 శాతం నుంచీ 10 శాతం తగ్గించడం అంటే ఏమీ లేదు· అంతే కాదు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వనందువల్ల పాత ధరలకే కొనవలసిన ఫెర్టిలైజర్స్ పెంచిన ధరలకు కొనడం వల్ల రు· 2, 3 వందల కోట్ల వరకూ ఇదివరకే రాష్ట్రం మీద భారం పడింది·

ఛైర్మన్:– నేను ఒకటి చేస్తాను· నేను మినిష్టర్‌గారికి చెప్పి లేటెస్ట్‌గా నిన్నటి నుంచీ·····

(అంతరాయం)

Sri Ch. Vidyasagara Rao:- This is not a correct method. సరయిన విధానం కాదు· కుమ్మక్కయి కోట్లాది రూపాయల కుంభకోణం జరగబోతున్నది· దానిని ప్రివెంట్ చేయాలి· క్లియర్ పాలసీ చేయాలి· ఇవ్వాళ పాలసీ చేసి జిల్లాల వారీగా ··· రైతులకు ఊరట కలిగించే విధంగా, వాళ్లకు సహాయం ఏ విధంగా కలుగజేస్తున్నారు ఈ ప్రభుత్వం? They are not at all serious about the subject. They are not serious.

(Interruptions)

ఎరువుల ధరపై సవరింపబడిన కేంద్ర విధానము.

శ్రీ మహ్మద్ జానీ:– అధ్యక్షా, ఈ సమస్య మీద వాళ్ళకంటే ఎక్కువ ఆందోళన మాకు ఉంది. అయితే ఈ సభలో నేనూ ఒక సభ్యుడినే. మీకు ఎలాంటి సంబంధం ఉందో నాకు అలాంటి సంబంధమే ఉంది. ఈ సమస్య మీద వాళ్ళకన్నా ఎక్కువ ఆందోళన మాకు ఉంది. గంట కాదు రెండు గంటలు చర్చ వచ్చినా మాకు ఇష్టమే. అయితే ఒక ప్రిసిడెంట్ అన్నది ఈ హౌసులో ఉంది. నేను 8వ సంవత్సరం ఈ సభలో ఉన్నాను. ప్రభుత్వం ఒక ప్రకటన ఇస్తే దాని మీద చర్చ అన్నది నేను మొదటిసారిగా చూస్తున్నాను. నేను అడుగుతున్నాను. పర్మిట్ చేస్తామంటే తెలుసుకుని కూర్చుంటాను.

ఛైర్మన్:– వివరాలు లేటెస్టుగా కావాలంటే మినిష్టరుగారికి ఆదేశం ఇచ్చి టేబిల్ మీద పెట్టిస్తాను. చర్చ కావాలంటే నోటీసు ఇస్తే చర్చకు ఎలా చేస్తాను అంటున్నాను.

శ్రీ జె.కె. రెడ్డి:– అందరికీ అవకాశం ఇస్తున్నారు. క్లారిఫికేషన్స్ కావాలి. నాకు కూడా అవకాశం ఇవ్వాలి.

ఛైర్మన్:– రెడ్డిగారూ కోఆపరేట్ చేయండి.

శ్రీ జె.కె. రెడ్డి:– అందరికీ అవకాశం ఇచ్చారు. ఇది పద్ధతి కాదు. నాకు కూడా అవకాశం ఇవ్వండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, నేను 304 నిబంధన క్రింద నోటీసు ఇచ్చాను.

(అంతరాయం)

డాక్టర్ ఎం.పి. మ్నెసూరారెడ్డి:– సర్ నేను ఒక స్టేట్‌మెంట్ ఇస్తున్నాను.

(అపోజిషన్ మెంబర్సందరూ లేచి నిలబడి నో నో అని అభ్యంతరం తెలియజేసారు)

ఛైర్మన్:– మీకందరికీ రూల్సు తెలిసి కూడా ఇలా చేస్తుంటే నష్టపోయేది మనమే. దీసీజ్ నాట్ ది వే.

(అంతరాయం)

శ్రీ జె.కె. రెడ్డి:– ఇదెక్కడి న్యాయం? అందరికీ అవకాశం ఇచ్చారు. నాకు కూడా ఇవ్వాలి.

శ్రీ బి. జనార్ధన్ (చెన్నూరు):– చాలా ముఖ్యమయిన విషయం అండి.

ఛైర్మన్:– జనార్ధన్‌గారూ కూర్చోండి దయచేసి.

శ్రీ జె.కె. రెడ్డి:– అధ్యక్షా, తమరు అందరికీ అవకాశం ఇచ్చారు. ఈ స్టేట్‌మెంట్ పైన నాకు రెండు క్లారిఫికేషన్స్ కావాలి. వారి అభిప్రాయం వారు చెప్పారు. నా అభిప్రాయం

చెప్పాలి కదా· కాంప్లెక్సు ఎరువుల రేట్లు 100 శాతం పెంచారు· అవి రైతులకు దొరకవు· 100 శాతం పెంచి రైతులకు దొరకకుండా బ్లాక్‌మార్కెట్‌లోకి పోయే అవకాశం కలిగించారు· నైట్రోజన్ ఎరువులు తగ్గించిన రేట్లకు అమ్మమని 25·8·92 నాటికి ఉన్న రేటు కూడా కాకుండా గవర్నమెంటు ఏదయితే 10 శాతం తగ్గించారో ఆ రేటుకి మాత్రం యూరియా అమ్మమని ఈ ఆర్డరులో ఉంది· దీని వల్ల ఏ వ్యాపారస్థుడు కూడా తగ్గించి అమ్మేదానికి సిద్ధంగా లేరు· అందుకని అవి కూడా లోపలకు వెళ్లిపోయాయి· రైతుకు యూరియా దొరకని పరిస్థితి· ఏ రకమయిన ఎరువులూ దొరకకుండా చేసే ఈ ప్రభుత్వం అందోళన పరిస్థితులు కలిగించారు· పోయిన సంవత్సరం కూడా కేంద్ర ప్రభుత్వం రేట్లు పెంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దెబ్బ తీసింది· పోయిన సంవత్సరం కూడా సాగుబడి సమయంలోనే చేసింది· ఈ సంవత్సరం కూడా సాగుబడి టైం లోనే 100 శాతం రేట్లు పెంచి ఇక్కడ డీ కంట్రోల్ చేసి ఈ రాష్ట్రంలో ఉన్న రైతులను సర్వనాశనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదీ· మన రాష్ట్ర ప్రభుత్వం కూడా తల ఒగ్గి ఈ స్టేట్‌మెంటు ఇస్తూ 1·9·92 నాటికి అన్ని రకాల ఎరువులూ అమ్మాలని కలక్టర్లకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చినట్లుగా మంత్రిగారి స్టేట్‌మెంట్ ఉంది· ఈ ఎరువులు 1·9·92 నాటికి ఎంత స్టాక్ అమ్మారు? డీల్లాలలో ఎంత బ్యాలెన్స్ ఉంది? డిస్ట్రిబూషన్ ఏమి చేసారు? ఈ రకంగా రైతులందరికీ అన్యాయం జరుగుతోంటే ఊరికే చూస్తూ కూర్చోవడం కాదు· ప్రభుత్వం స్పందించి ఈ ఎరువుల ధరలు నిర్ణయించి సరిగా అందేలా చేయాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను· దీని మీద వెంటనే చర్చ తీసుకోవాలని కూడా సవినయంగా మనవిచేస్తున్నాను·

శ్రీ బీ· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, దీని మీద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాను· 304 నిబంధన క్రింద కూడా ఇచ్చాను· మేము కోరింది ప్రభుత్వం తన బాధ్యతగా దీనికి రాజకీయాల ప్రసక్తి లేదు· కేంద్ర ప్రభుత్వ విధానం· రాష్ట్ర ప్రభుత్వం విధించింది కాదు· దీని వల్ల ఈ రాష్ట్ర రైతాంగానికి నష్టం జరుగుతున్నది· ఈ రాష్ట్రానికే కాదు, దేశం మొత్తంలో కూడా నష్టం జరుగుతుంది· పెంచిన ఎరువుల ధరలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కేంద్రప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ మన రాష్ట్ర ప్రభుత్వ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేయాలన్నదే మేము ఇచ్చిన సారాంశం· ఇందులో ఏమి ప్రిస్టేజీ అడ్డు వచ్చింది? నాకు అర్థం కాలేదు· స్టేట్‌మెంట్ చేస్తామన్నారు· కలక్టర్లకు ఆదేశించారు· స్టేట్‌మెంట్ మాకు ఎందుకు? మేము పత్రికలలో చదివాము· మా అవేదన గుర్తించి దయచేసి ప్రభుత్వం వైపు నుంచే తీర్మానం చేసినా మాకు అభ్యంతరం లేదు· మొత్తం మీద తీర్మానం పెట్టాలి· కనీసం రెండు గంటల చర్చ దీని మీద ఈ శాసనసభలో తీసుకోవాలని మా రిక్వెస్టు· మీరు దయచేసి మా హక్కులను కాపాడండి· ప్రభుత్వానికి సంబంధించి కాంట్రవర్సీ లేదు పెంచిన ఎరువులను తగ్గించమని చెప్పడం తప్ప·

ఛైర్మన్:– మినిస్టర్‌గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ పైన ఓన్లీ క్లెషన్స్· డిస్కషన్ లేదు·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– క్లియర్‌గా స్టేట్‌మెంట్ ఇచ్చారు· ఈ స్టేట్‌మెంట్ ఇన్‌కంప్లీట్‌గా ఉంది· యూరియా 10 పర్సెంట్ తగ్గించామన్నారు· ఆ 10 పర్సెంట్ ఎవరు బేర్ చేస్తారు? మీరు బేర్ చేస్తారా? సెంట్రల్ గవర్నమెంట్ బేర్ చేస్తుందా?

యూరియా ఎక్కడా ఇచ్చే పరిస్థితి లేదు. ఏ విధంగా డీలర్స్ అమ్ముతారు? పెంచిన రేట్ల ప్రకారంకన్నా ముందు రేట్లు ఓల్డ్ రేట్స్ అన్నారు. కానీ ఇక్కడ కూడా ఇంతవరకూ ఒక్క కేజీ కూడా అమ్మిన విషయం లేదు. దీనిపైన ఏమీ చర్య తీసుకోవడం లేదు. రాష్ట్రంలో రైతుల ఆందోళన చాలా సీరియస్‌గా ఉంది. ఇంతకన్నా ఎక్కువ ముఖ్యమయిన విషయం ఉందా? మనలను కూడా అపార్థం చేసుకునే ప్రమాదం ఉంది. రైతులను పట్టించుకోలేదనుకుంటారు. మేము అసెంబ్లీ సమావేశాలు మొదలయినప్పటినుంచీ అడుగుతున్నాము. మూడు రోజుల క్రింద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. 304 నిబంధన క్రింద ఇచ్చాము. గవర్నమెంటును రిక్వెస్టు చేసాము. మీరు తీర్మానం ప్రవేశపెట్టండి. అందరమూ కలసి యునానిమస్‌గా పెడతామని మా మెంబర్లు చెప్పారు. నార్త్ ఇండియన్ మెంబర్లు ఉండి మనకు అన్యాయం వచ్చేవిధంగా చేసారు. ఏవయితే ఎరువుల ధరలు పెంచడం జరిగిందో దానిపైన ఎక్కడా మెన్షన్ చేయలేదు. రేట్లు కూడా అమ్మోనియా పాస్ఫేట్ కూడా 50 కిలోల బస్తాధర రు. 230 లు ఉంటే ఈరోజు రు. 460 లు అయింది. అదేవిధంగా 17:17:17 రు. 180 ఉంటే రు. 350 లు అయింది. 20:20:20 రు. 180 ఉంటే రు. 350 లు అయింది. అదే మాదిరిగా 28:28:0 అయితే రు. 250 నుంచీ రు. 500 లు పెరిగింది. ఈ అన్ని విషయాల గురించి ఒక్కమాట కూడా మంత్రిగారు చెప్పలేదు. ఏదో స్టేట్‌మెంట్ చేసామని చెబుతున్నారు కాని జాయింట్ కలక్టర్లకు క్లియర్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ వెళ్ళాయి. డీలర్లు గవర్నమెంట్ ఆర్డర్లకోసం వెయిట్ చేస్తున్నారు. దీనికంటే మించిన బిజినెస్ లేదు. మేము సిద్ధంగా ఉన్నాము. చర్చకు తీసుకోండి. తీసుకుని ఈ విషయాలు చర్చించడానికి అనుమతి ఇవ్వాలని కోరుతున్నాము.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– స్పీకర్ సర్ సభ్యులు వెలిబుచ్చిన ప్రశ్నలకు సమాధానాలు నా దగ్గర ఉన్నాయి. ఇప్పుడు చెప్పమంటే చెబుతాను. లేదంటే 304 క్రింద తీసుకోండి. తమరు ఏ పద్ధతిలో తీసుకున్నా ఫర్వాలేదు.

ఛైర్మన్:– సభ్యులు చాలా వివరాలు మాట్లాడాలి అనుకుంటున్నారు. రేపు 304 నిబంధనలో మొదటిగా తీసుకుని చర్చించవచ్చు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– 2 గంటలు చర్చ పెట్టండి.

ఛైర్మన్:– మీరు ఏది కావాలంటే అదే. ఐ యామ్ ఎలవింగ్ 2 అవర్స్ డిస్కషన్. డిటెయిల్డ్‌గా అందరూ మాట్లాడవచ్చు.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– చిన్న క్లారిఫికేషన్:- కో ఆపరేటివ్ సొసైటీలు మార్క్‌ఫెడ్ కేంద్రప్రభుత్వం ఎరువుల ధరలు పెంచకముందు కొంత డబ్బు కట్టారు. కో ఆపరేటివ్ సొసైటీల నుంచి పాత ధరలకు ఎరువులు సప్లయి చేస్తారా? మార్క్‌ఫెడ్ నుంచి కాని ఆగ్రో యిండస్ట్రీస్ నుంచీ సప్లయి చేస్తారా? మంత్రిగారిని తెలియచేయమని కోరుతున్నాను.

ఛైర్మన్:– పి విల్ గివ్ ఇన్‌ఫర్మేషన్.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) మధునగర్, నిజాం చక్కెర కర్మాగారం బోనులో ఐదు మండలాలను చేర్చు విషయం

హోంశాఖామంత్రి ప్రకటన:
ధర్మవరంలో శ్రీ వెంకటేసు మృతి, తరువాత సంఘటనలు.

Dr. M.V. Mysoora Reddy:- Sir, yesterday, some of the Hon'ble Members of this August House expressed concerned over the unfortunate development which took place in Dharmavaram Town on 31st August 1992, wherein three persons, including a women and two youths were killed and another person insured in police firing which was resorted to, while dispursing an unruly mob of 2000 people attacking the Police Station, following the alleged custodial death of Mandi Venkatesu in the local Government Hospital.

The Hon'ble Speaker of this House has also kindly agreed to allow the issue for discussion under Rule 304 at a later day. However, taking into consideration of the gravity of the situation and keeping in view the form of resolve of this Government, the Government have expressed several times on the floor of this House as well as outside not to spare any person from the legal action. I propose to make the annouueee ment suo-moto with the permission of the Chair:-

"Though the Medical Officer who conducted the postmortem on the deceased Mandi Venkatesu observed that there is no external and internal injuries were found on the body and that he has died due to shock due to fits, the Government wanted to order a Judicial probe into the death - as well as police firing on that day.

The Government also propose to take immediate disciplinary action against the police personnel concerned soon after the Report of the D.I.G. Anantapur is received. The quantum of compensation to the victim in the police firing will be decided immediately after the receipt of the Report from the Collector, Anantapur. Adequate steps will be taken by the Government to look after the two minor children of the deceased Goureddi Veeramma."

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు):

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) మధునగర్, నిజాం చక్కెర కర్మాగారం బోనులో ఐదు మండలాలను చేర్చు విషయం:

11.30 6. శ్రీ పి. నరసింహారెడ్డి (జహీరాబాద్):- మధునగర్ షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించిన విషయంలో మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ చాలా క్లియర్‌గా వున్నది. వారిని నేను అభినందిస్తున్నాను. వారు తీసుకున్న చర్యలవలన మాకు అడ్వాన్టేజ్‌గా వున్న రైతులు కూడా లాభపడతారు. దీనితోబాటు నేను ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. మంత్రి జానేగారు గత సంవత్సరం షుగర్ కేన్ ఇష్యూ చర్చకు వచ్చినప్పుడు గవర్నమెంట్

* అనుబంధము - 1 చూడుడు.

పాలసీ విషయం చెప్పారు. ముఖ్యంగా రైతుల సంక్షేమం కొరకు ప్రథమంగా నేను వారిని కోరేది ఏమిటంటే కొద్ది రోజులలోనే ఫ్యాక్టరీ ప్రారంభం కాబోతున్నది. కావున షుగర్ కేన్ టన్నుకు రు. 600 లు రేటు నిర్ణయించాలని, ఆ రేటు కూడా ముందే డిక్లేర్ చేయడానికి చర్యలు తీసుకోవాలి. దానితోబాటు ఏ ఫ్యాక్టరీలు లాభాలతో నడుస్తున్నాయో – ముఖ్యంగా మధునగర్ షుగర్ ఫ్యాక్టరీ గత సంవత్సరం మొత్తం ప్రొడక్షన్ ఎక్స్‌పోర్ట్ క్వాలిటీలో వున్నది. మొత్తం షుగర్ అంతా ఫారిన్‌కు ఎక్స్‌పోర్ట్ చేశారు. దానితో ఆ యూనిట్‌కు మంచి లాభాలు వచ్చాయి. కావుల ఈ యూనిట్ క్రింద వున్న రైతులకు బోనస్ యివ్వాలని అది పాలసీ డెసిషన్‌గా తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా ఆ షుగర్ ఫ్యాక్టరీ ఎక్స్‌పాన్షన్ కొరకు కార్యక్రమాలు తీసుకున్న వారిని ఈ సమయంలో అభినందిస్తున్నాను. ఎక్స్‌పాన్షన్ ప్రోగ్రామ్ అక్టోబర్ వరకు పూర్తి అయ్యేటట్లు చూడాలని కోరుతున్నాను. అక్కడ పని సంతృప్తికరంగా లేదు. డిసెంబర్‌లో చేస్తామని వాళ్లు అంటున్నారు. డిసెంబర్‌లో ఫ్యాక్టరీలు మొదలయితే ఆ తరువాత మూడునెలలే గడువు వుంటుంది. అంతలో మొత్తం చెరకు క్రష్ చేయలేరు. ఎక్స్‌పాన్షన్ పూర్తి అయితే 2,500 టన్నుల కెపాసిటీ పెరుగుతుంది. దానికి సరిపోయినంత చెరకు వున్నది. జోన్ ఏరియాతో బాటు అడ్జసెంట్ ఏరియాలు నారాయణఖేడ్ మండలం, మన్నూర్ మండలం, మర్పల్లి మండలం వీటన్నిటిలో అగ్రిమెంట్ చేసుకున్నారు. ఆ అగ్రిమెంట్ చేసుకున్న జోన్ ఏరియాలో ఉన్న కల్టివేటర్స్ చెరకు క్రష్ అయిన తరువాత ఆ ఫ్యాక్టరీ ఏరియాలోని మిగత అగ్రిమెంట్ చేసిన వాళ్లతో చెరకు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. గత సంవత్సరం మంత్రిగారు ఇచ్చిన హామీ ట్రాన్స్‌పోర్ట్ అండ్ హార్వెస్ట్, ట్రాన్స్‌పోర్ట్ గత సంవత్సరం చాలా బ్రహ్మాండంగా నడిచింది. దానికి నేను మేనేజ్‌మెంట్‌ను, మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఈ సంవత్సరం వారు తీసుకోబోతున్న హార్వెస్ట్ కూడా సంతృప్తికరంగా నడిపించాలి. ఆ ప్రాంతాలలో వున్న రెండు ఫ్యాక్టరీలను హార్వెస్ట్ అండ్ ట్రాన్స్‌పోర్టును మేనేజ్‌మెంట్ టేకప్ చేసి విజయవంతంగా నడిపించే ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను. మధునగర్ ఏరియాకు స్పెషల్ రేటు డిక్లేర్ చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే ఎలక్ట్రిక్ మోటార్స్‌తో ఎంతో బాధతో, ఎంతో ఖర్చుతో ఇనుమడింప బడిన షుగర్ కేన్ ప్రొడక్షన్ కాబట్టి రేటు ఎక్కువ చేయాలని కోరుతున్నాను. కెనాల్ నుంచి చెరకు పండించే దానికన్నా ఇది ఎక్కువ ఖర్చు కాబట్టి ఎక్కువ బోనస్ డిక్లేర్ చేయాలి. జహీరాబాద్‌లోని మధునగర్ షుగర్ ఫ్యాక్టరీ లాభాలతో నడుస్తున్నది కాబట్టి ఎక్కువ బోనస్ డిక్లేర్ చేయాలి. తరువాత స్పెషల్ రేటు, స్పెషల్ ఇన్‌సెంటివ్ ఇవ్వాలి. గత సంవత్సరం టన్ను చెరకుకు రు. 10లు ఇస్తామని ప్రభుత్వం ఒప్పుకున్నది. మేనేజ్‌మెంట్ డైరెక్షన కూడా ఇచ్చింది. కానీ ఆ రు.15 లు ఇంతవరకు ఇవ్వలేదు. దయచేసి ఈ సీజన్ మొదలు అయ్యేలోపల టన్నుకు రు. 15 లు రైతులకు అందేటట్లు చేస్తారని మంత్రి జానీగారిని ప్రార్థిస్తూ ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. కిష్టారెడ్డి (నారాయణఖేడ్):– అధ్యక్షా, 304 నిబంధనకు సమాధానంగా మంత్రిగారు రిప్లయ్ పత్రం అందించారు. దానిలో నిజాం షుగర్ ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్ వారు నా నియోజకవర్గంలో వున్న మన్నూర్, నారాయణఖేడ్ మండలాలు తీసుకోడానికి సమ్మతి తెలిపి కమీషనర్, షుగర్‌కేన్‌కు పంపడానికి ఒప్పుకున్నట్లు తెలిపారు. మధునగర్ షుగర్ ఫ్యాక్టరీ నారాయణఖేడ్ నియోజకవర్గానికి ఒక ఫర్లాంగ్ దూరంలో ఉన్నది.

నారాయణఖేడ్ నియోజకవర్గం ఎక్కడ ఎండ్ అవుతుందో అక్కడ ఈ ఫ్యాక్టరీ మొదలు అవుతుంది. ఇప్పటికి 48 గ్రామాలు నా నియోజకవర్గంలో వున్నాయి. నెలకల్ మండలంలో, రాయకోడ్ మండలంలో వున్న గ్రామాలలోని చెరకును ఫ్యాక్టరీ మొదలయినప్పటినుంచి తీసుకున్నారు. యావరేజ్‌గా చూస్తే నెలకల్, రాయకోడ్ మండలంలో చెరకు రైతులు నా నియోజవర్గంలోని ఫ్యాక్టరీకి సప్లయ్ చేస్తున్నారు. మిగిలిన మండలాల్లో కన్నా నా నియోజకవర్గం నుంచే 33 శాతం చెరకు సప్లయ్ అవుతున్నది. ఎందుకంటే మిత్రులు ఇప్పుడే చెప్పారు. వారికి ఏమి అభ్యంతరం లేదని. మేనేజ్‌మెంట్ కూడా చెరకును తీసుకునే దానికి సిద్ధంగా ఉన్నది. ఇప్పుడు ఎక్స్‌పాన్షన్ జరుగుతున్నది. ఈ సంవత్సరం 2,500 టన్నుల చెరకును క్రష్ చేసే కెపాసిటీ మధునగర్ షుగర్ ఫ్యాక్టరీకి వున్నది. ఖచ్చితంగా తీసుకుంటానని ఈసారి అగ్రిమెంట్ చేసుకున్నారు. కానీ ప్రభుత్వం ఖచ్చితంగా ఒక మాట చెప్పాలి. జోన్ ఏరియాలో తీసుకుంటే రైతులకు కూడా రుణాలు ఇవ్వాలి. ఈ సంవత్సరం వీ అగ్రిమెంట్ చేశారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్ వారు చెప్పిన కండిషన్స్‌కు ఈ సంవత్సరం మొత్తం చెరకును నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సప్లయ్ చేస్తామని రైతులు అగ్రిమెంట్ కూడా చేశారు. వచ్చే సంవత్సరం కూడా మేనేజ్‌మెంట్ వారు చెప్పిన ఇంప్రూవ్ వెరైటీని చెరకును నాటుతామని రైతులు చెప్పారు. కానీ ఇంతవరకు కమీషనర్‌గారి నుంచి ఈ జోన్‌లో చెరకు వున్నట్లు ఆదేశాలు రాలేదు. నేను ప్రభుత్వానికి, కమీషనర్‌కు మనవిచేసేది ఏమిటంటే వెంటనే ఈ మన్నూర్, నారాయణఖేడ్ మండలాల్లోని చెరకు తీసుకునేట్లు ఆదేశాలు జారీ చేయాలి. మధునగర్ షుగర్ ఫ్యాక్టరీకి సరిపోయినంత మేరకు ఈ జోన్ ఏరియాలో లేదని చెబుతున్నాను. స్టాటిస్టిక్స్ చూస్తేకూడా ఆ జోన్‌లో సరిపోయినంత చెరకు లేదు. కారణం ఏమిటంటే జహీరాబాద్ జోన్ ఏరియాలో ఈ చెరకు పంట మొత్తం ఇరిగేషన్ బావులమీదనే ఆధారపడి ఉన్నది. వంద అడుగుల లోతు పోయినా కూడా నీరులేని పరిస్థితి ఆ ప్రాంతాలలో వున్నది. ఈ మండలాల్లో వున్న చెరకు తీసుకోకపోతే ఫ్యాక్టరీ మూతపడే పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి ప్రభుత్వం దీనిని దృష్టిలో వుంచుకుని జోన్ ఏరియాలతో కలుపుకుని పక్క మండలాల్లో వున్న చెరకును తీసుకుని ఫ్యాక్టరీ సక్రమంగా అన్నివిధాల లాభదాయకంగా నడుపుకునేందుకు ప్రయత్నం చేయడానికి మేనేజ్‌మెంట్ ఒప్పుకోవాలి. అదేవిధంగా నా నియోజకవర్గంలో వున్న కల్హేరు మండలంలో కూడా 20 వేల టన్నుల వరకు చెరకు వున్నది. మెదక్ ఫ్యాక్టరీ ముంబోజ్‌పల్లికి చాలా దగ్గరగా వున్నది. ఈ వీ అగ్రిమెంట్ ప్రతి సంవత్సరం అవసరం వున్నప్పుడు మేనేజ్‌మెంట్
·2 వారు వచ్చి బ్రతిమలాడి తీసుకుంటున్నారు. ఈ సంవత్సరం ఎలాగయినా వద్దు అన్నా వారు తీసుకుంటారు. మెదక్, ముంబోజ్‌పల్లి జోన్ ఏరియాలో చెరకు అవసరం వున్నంత దొరకదు కాబట్టి చర్యలు తీసుకోవాలని చెబితే, మా సర్వేప్రకారం చెల్లించమని ఎం.డి.గారు అన్నారు. ఇది నాకు బాగా గుర్తు. పోయిన సంవత్సరం చెరకు తక్కువ అయింది. అధికారులు వచ్చి నా ప్రాంతం నుంచి చెరకు తీసుకుపోవడం జరిగింది. ఇలాంటి పరిస్థితులు రాకుండా చూడాలంటే కల్హేరు మండలంలో ముంబోజ్‌పల్లి ఫ్యాక్టరీ జోన్ ఏరియాలోను కలపడానికి చర్యలు తీసుకోవాలని, వారికి ఆదేశాలు యివ్వాలని కోరుతున్నాను.
1·40 అదేవిధంగా అధ్యక్షా ఇంకొక విషయం ఏమిటంటే జహీరాబాద్ ప్రాంతంలో బావులు 100 అడుగుల వరకు పోతున్నాయి. దానికి ఏదైనా ఇప్పుడు మేనేజిమెంట్ వారు శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వుంది. లేకపోతే కొన్ని రోజులలోపల ఫ్యాక్టరీ మూతపడే అవకాశం

ఉంది· దానికి చాల రైతులకు సహాయం చేస్తూ, బావులకు అంటే బోర్‌వెల్‌లు మంజూరు చేయాలని నేను కోరుతున్నాను· ప్రత్యామ్నాయంగా ప్రతి రైతుకు ఎక్కడయితే ఓపెన్ బావులు లేవో, అక్కడ బోర్‌వెల్స్, గ్రౌండ్‌వాటర్ ఎక్స్‌పోట్ మేనేజిమెంట్ వారు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను· అదేవిధంగా జహీరాబాద్‌మధునగర్ ఫ్యాక్టరీ మొత్తం యావత్తు మేనేజ్‌మెంట్‌లో ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ షుగర్ తయారు చేసింది· ఆ షుగర్‌ను బయటకు పంపడం జరిగింది· దానివల్ల ఎన్నో లాభాలు వస్తున్నాయి· కాని నిజాం షుగర ఫ్యాక్టరీ ఒక్కటే ప్రభుత్వ ఫ్యాక్టరీ కాబట్టి దానికింద ఉన్న ఫ్యాక్టరీలు నష్టాలతో ఉన్నప్పటికీకూడ, ఎక్కడ అయితే లాభాలతో నడుస్తున్న ఫ్యాక్టరీలతో భర్తీచేసి నడుపుతున్నారో, అట్లా జరగకుండా అధ్యక్ష, ఏ యూనిట్ పనిచేస్తున్నదో, లాభాలు గడిస్తుందో అటువంటి లాభాలను ఆ ప్రాంతాల అభివృద్ధికోసం ఉపయోగించాలని మీద్వారా నేను మనవి చేస్తున్నాను· నా నియోజవర్గంలో ఈ కల్కేరు మండలం కూడ మొంబాడీపల్లి షుగర్ ఫ్యాక్టరీని తీసుకోవాలని, అదేవిధంగా షుగర్‌కేన్ డెవలెక్కరు వెంటనే యం·డి· ఇచ్చిన డెవలెక్షన్స్‌ను జీ·వో· రూపంలో ఇస్తే, రైతులు కూడ సిద్ధంగా ఉన్నారు· అగ్రిమెంట్‌లు కూడ అయ్యాయి· కాబట్టి వచ్చే సంవత్సరం వారికి అప్పులు ఇచ్చేందుకు వారు ఉత్తర్వులు ఇవ్వాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను అధ్యక్ష· ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు కూడ ధన్యవాదాలు తెలుపుతున్నాను·

శ్రీ యం· వెంకటేశ్వరరావు (డిచ్‌పల్లి):– అధ్యక్ష, నిజాం షుగర్ ఫ్యాక్టరీ పేర ఇచ్చాము· అదేమో మెదక్ సంస్థ మధురానగర్ దాంట్లో కలిపారు కాబట్టి, మీద్వారా మంత్రిగార్ని కోరేదేమిటంటే మొంబాడీపల్లి దగ్గర కూడ ఈ సంవత్సరం కేన్ తక్కువ వస్తున్నది· దాని చుట్టుపక్కల ప్రాంతాలైన నిజామాబాద్ జిల్లాలోని నాగిరెడ్డిపేట, టిక్‌నూర్ ప్రాంతాలలో చెరుకు ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నారు· అక్కడ ఇంతకుముందు ఉన్న ఖండసారి ఫ్యాక్టరీ నడపడం లేదు· గతంలో ఫ్యాక్టరీ పెడతారని బాగారెడ్డిగారు ఇచ్చిన హామీతో చాలమంది రైతులు చెరుకు పండించారు· ఇప్పటికైనా, చెరుకులేని సందర్భాలలో ఈ ప్రాంతాన్ని జోన్‌క్రింద తీసుకొంటే మంచిదని, దానినిమంత్రిగారు డిక్లేర్ చేస్తారని మీద్వారా అశిస్తున్నాను·

పంచదార, వాణిజ్యం, ఎగుమతుల ప్రోత్సాహం శాఖామంత్రి (శ్రీ మహ్మద్ జానీ):– అధ్యక్ష, ప్రజా ప్రతినిధులు జహీరాబాద్ యూనిట్‌కు చెరుకు తెచ్చే రైతుల విన్నపాలు పరిశీలించడం జరిగింది· మెదక్ జిల్లాలో నారాయణ్‌ఖేడ్, మానూరు, రాగోడు మండలాలను జహీరాబాద్ వద్ద ఫ్యాక్టరీ జోన్‌లో తెచ్చే ప్రతిపాదనను చక్కెర కమీషనరు/డెవలెక్కరుకు పంపాలనే కంపెనీ నిర్ణయించడం జరిగింది· ఈ మండలాల్లో చెరుకు రైతులు కొన్ని షరతులు నెరవేర్చాలని, దానికి లోబడి గానుగఆడే సామర్థ్యాన్ని 2550 టి·సి·ల డిగ్రీలకు విస్తరించడం జరిగింది· ఆ షరతులు ఏమిటంటే, ఫ్యాక్టరీలో తగువిధంగా 1992–93 గానుగ ఆడే కాలంలో జహీరాబాద్ వద్ద గానుగ ఆడేందుకు చెరకు రైతులందరూ తమ కమతాలలో పండించిన మొత్తం చెరుకును సరఫరా చేయాలి· రెండవది సదరు మండలాల్లోని గ్రామాలకు చెందిన రైతులు సాంప్రదాయక చెరుకు రకాల స్థానే ఎక్కువ తేపి చెరుకు రకాలను నాటాలి· మూడవది చక్కెర ఫ్యాక్టరీలో గానుగ ఆడే అవసరం ప్రకారం చెరుకు కంట్రాక్టు జరుగుతుంది· మానేపల్లి, కల్కేరు మండలాలకు సంబంధించి వాటిని

 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) మధునగర్, నిజాం వక్కెర కర్మాగారం జోనులో ఐదు మండలాలను చేర్చు విషయం.

చేర్చుకోవాలనే విన్నపాలు ఇంతవరకు అందలేదు. ఆ రెండు మండలాలనుండి విన్నపాలు అందినట్లయితే, యూనిట్‌లో చెరుకు అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ విషయాన్ని పరిశీలించడం జరుగుతుంది. నిజాం షుగర్ ఫ్యాక్టరీనుండి ప్రతిపాదనలు అందగానే, 1993-94 గానుగ ఆడే కాలంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీ జహీరాబాద్ యూనిట్ వక్కెర ఫ్యాక్టరీ జోన్‌లో సదరు మండలాన్ని చేర్చుకొనడానికి చెరుకు కమీషనరు అవసరమయిన చర్య తీసుకొంటారు. సభ్యులు ఈ స్టేట్‌మెంట్‌తోబాటు కొన్ని ప్రశ్నలు అడిగారు కాబట్టి వాటికి సమాధానం చెబుతున్నాను. వెంకటేశ్వరరావుగారు మెదక్ గురించి చెప్పారు. దానికి సంబంధం లేకపోయినా సరే. మానేపల్లి తదితర ప్రాంతాల్లో మెదక్ యూనిట్ చెరుకు అవసరం అవుతుందని, రైతుల మధ్య ఆ చెరుకు ఉందని చెప్పారు. నేను విజ్ఞప్తి చేసే దేమిటంటే ఈవేళ మెదక్‌లోఉన్న పరిస్థితులు చూసి, అవసరం వస్తే, రెండు వారాలు ఎక్కువగా ఆడవలసిన పరిస్థితి వచ్చినా సరే, రైతుల దగ్గర ఉన్న మొత్తం చెరుకును ఆడించడానికి చర్యలు తీసుకొంటాము అని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను అధ్యక్షా, నర్సింహారెడ్డిగారు, కిష్టారెడ్డిగారు ఇద్దరూ జహీరాబాద్ ప్రాంతంనుండి వచ్చిన వారు. వారు చెప్పిన దానిని బట్టి, నాలుగైదు సంవత్సరాలు గనుక చూసినట్లయితే, మధునగర్ యూనిట్‌లో 1987-88లో 2,28,000 టన్నులు ఆడింది. 1988-89లో 2 లక్షల పై చిలుకు ఆడింది. 89-90లో 2,79,000 టన్నులు 1990-91 లో 3,49,000 టన్నులు, 91-92లో 2,63,000 టన్నులు ఈ యూనిట్‌లో చెరుకు క్రష్‌చేయడం జరిగింది. ఒక విషయము తమరిద్వారా వారికి చెప్పేదేమిటంటే మధునగర్ యూనిట్ 2,500 టి.సి. డిగ్రీలకు పెంచితే తప్ప, ఆ చుట్టుప్రక్కల ప్రాంతాల రైతులు పండించే చెరుకు మొత్తం క్రష్‌చేయడానికి వీలుండదు. అందుకోసమే ప్రభుత్వం దాదాపు 12 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. మరి వారు ఇంకొకమాట కూడ చెప్పారు. ఇది లాభాలతో నడుస్తున్న సంస్థ అని. ఆ యూనిట్‌లో వున్న లాభాన్ని ఇంకొకచోటికి తీసుకొని వెళ్తున్నారని వారు చెప్పడం జరిగింది. అది వాస్తవం కాదు. ఆ దృష్ట్యా 12 కోట్ల రూపాయలు అక్కడ ఖర్చు పెట్టి మరి ఈ సంవత్సరాంతానికి డిసెంబరు మాసానికి కూడ, ఎక్స్‌పాన్షన్ కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం వర్య తీసుకొంటున్న విషయము గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. డిసెంబరు మాసానికి ఇది పూర్తి అవుతుంది. రాబోయే సీజనులో తప్పకుండా ఇది పూర్తి కెపాసిటీతో ఆడి అందరి రైతులను ఆదుకోవడానికి ప్రయత్నం చేస్తున్నామని ఈ సందర్భంగా మనవిచేయడం జరుగుతున్నది. ఇంకొకమాట కూడ స్పెషల్ ఇన్‌సెంటివ్ గురించి వారు చెప్పారు. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఇంతకుముందే ప్రభుత్వం ఆ యా ఫ్యాక్టరీలకు ఆ పేమెంట్ను ఇవ్వమని ఆదేశించడం జరిగింది. అది గాక, ప్రభుత్వం కూడ దీన్ని గురించి ఇంకొక ఆలోచన చేయడం జరుగుతున్నది. ఇంకొక ఆలోచన అంటే ఇంకొక అనుమానం రావడానికి వీలుంటుంది. ప్రభుత్వమే భరించేటట్లుగా ఈ కార్యక్రమం చేయాలనే ఉంది. అది కూడ పరిశీలనలో ఉందని తమరిద్వారా వారికి తెలియచేస్తున్నాను.

శ్రీ పి. నర్సింహారెడ్డి:- అధ్యక్షా, గౌ. మంత్రిగారు ఇన్‌సెంటివ్ విషయం చెప్పారు. టన్నుకు ఆ 15. రూ. లు. ఇన్‌సెంటివ్ సీజన్ ప్రారంభంకాక ముందు ఇస్తారా

శ్రీ మహమ్మద్ జానీ:- అధ్యక్షా నేను చెప్పాను· మళ్లీ ఆయన అదే ప్రశ్న వేశాడు· ప్రభుత్వం క్లియర్‌గా అర్థరూప్ ఇవ్వడం జరిగింది·

శ్రీ పి· కిష్టారెడ్డి:- అధ్యక్షా, ఒక క్లారిఫికేషన్· ఈ సంవత్సరము కల్లేపల్లి మండలం చెరుకు మొంబాజీపల్లి ఫ్యాక్టరీలో తీసుకొంటారా?

శ్రీ మహమ్మద్ జానీ:- అధ్యక్షా, ఈ కల్లేరు మండలం గురించి ఇంతవరకు ఎవరూ చెప్పలేదు· ఇప్పుడే ఈ సభలో మా దృష్టికి తేసుకొనిరావడం జరిగింది· పరిస్థితి ఆలోచన చేసి, ఉన్న కెపాసిటీని దృష్టిలో పెట్టుకొని కార్యక్రమం తీసుకొంటాము· ఇందులో ఖచ్చితంగా చెప్పవలసి వస్తుంది అధ్యక్షా· 2500 ల కెపాసిటీకి ఫ్యాక్టరీని పెంచకపోతే, ఈ మండలాలను కలిపి, రైతులదగ్గర చెరుకు తేసుకొంటామని వాళ్లకు అగ్రిమెంట్ ఇచ్చి, తరువాత ఆడించకపోతే తీవ్రమైన నష్టం రైతులకు జరుగుతుందని సభ దృష్టికి తేసుకొని రాదలిచాను·

శ్రీ పి· కిష్టారెడ్డి:- అధ్యక్షా, నేను అడిగింది మధునగర్ గురించి కాదు· మొంబాజీపల్లి గురించి, ఇప్పుడు మెదక్‌లో చెరుకు లేదు· వారి లెక్కల ప్రకారమే గత సంవత్సరం ఎంత ఆడిందో అందులో సగం కూడ లేదు· ఇది దాని ప్రక్క మండలం· అంబేనా నియోజకవర్గం అయినప్పటికీ మెదక్ నియోజకవర్గం ప్రక్క మండలం అధ్యక్షా· నేను మొంబాజీపల్లి చెరుకు తేసుకొంటారా అని అడుగుతున్నాను·

శ్రీ మహమ్మద్ జానీ:- మెదక్ ఫ్యాక్టరీని తేసుకోమని అడిగారు· 304 నిబంధనలో మా దృష్టికి తేసుకొనివచ్చింది ఏమిటంటే ఈ మండలాలలో ఉన్న చెరుకును జహీరాబాద్ యూనిట్‌కు తేసుకోవాలని·

శ్రీ యం· వెంకటేశ్వరరావు:- ప్రశ్న అయితే సూటిగా మధునగర్ అని ఉంది అధ్యక్షా· దాని పేర ఇదే సందర్భంలో ఎప్పటినుంచో విజ్ఞప్తులు ఉన్నాయి కాబట్టి మెదక్ చుట్టుప్రక్కల ఉన్న మండలాలను కూడ జోన్ క్రింద తేసుకొంటే, అది శాశ్వతంగా రైతులు చెరుకు పండించుకోవడానికి వీలు కల్పిస్తుంది· రైతులందరూ కూడ ఉత్సాహంగా ఉన్నారు· జోన్ ఏరియాలో కలుపడానికి మీరు చర్యలు తేసుకొంటున్నారా? తేసుకోవలసిందిగా కూడ కోరుతున్నాను·

శ్రీ మహమ్మద్ జానీ:- నాగిరెడ్డిపేట కలపడం జరిగింది· మెదక్ జోన్‌లో, మిగతావి పరిశీలన చేస్తాము

(2) విజయనగరం జిల్లా నెల్లిమర్ల జనపనార మిల్లు లాకౌట్ విషయం·

శ్రీ సి· వితల్‌రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, విజయనగరం జిల్లా నెల్లిమర్లలో 11.50
జూట్‌మిల్లు మేనేజ్‌మెంట్ 1-6-92న చట్టవిరుద్ధంగా ప్రభుత్వ ఆదేశాలు లేకుండా లే ఆఫ్ ఉ·
ప్రకటించారు· 6వేల కార్మికులు పనిచేస్తున్న ఈ జూట్‌మిల్‌లో అలా లే ఆఫ్ ప్రకటించడానికి వారికి అధికారం లేదు· ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి· ప్రభుత్వ అనుమతి తీసుకోకుండా

యిలా చేసిన మేనేజిమెంటు యొక్క మొండివైఖరి ఏ విధంగా వుందో అర్థం చేసుకోవాలి. 8-6-92 నాడు, 15-6-92 నాడు విశాఖపట్నం కార్మికశాఖ డెప్యూటీ కమీషనరుగారిని పిలిస్తే ఆ సమావేశానికి అయన నిరాకరించారు. అంతేకాకుండా కార్మికమంత్రిగారు తమ పరిధిలో సమావేశం జరిపితే కూడ మొండివైఖరి అనుసరించి మీటింగుకు రాలేదు. 22-7-92న మంత్రిగారు మరోసారి మీటింగు వాయిదా వేసినా దానికి కూడ రాలేదు. చివరకు ఆయనకు షోకాజ్ నోటీసు జారీచేశారు ప్రాసిక్యూషన్ చేసేందుకు. ఆ నోటీసుకు కూడ సమాధానం యివ్వం, సంజాయిషీ యివ్వం, ప్రాసిక్యూషన్ సిద్ధంగా వున్నాం అని రాసి యిచ్చినప్పటికీ ఈ ప్రభుత్వం వాళ్లపైన ఎందుకు చర్య తీసుకోవడానికి వెనుకాడుతోందో అర్థం కావడంలేదు. ఇంత దౌర్భాగ్యపరిస్థితి మనరాష్ట్రంలో కార్మిక మంత్రిగారు ఉన్నప్పుడు జరగడం దురదృష్టకరమైన విషయం. చివరకు కార్మికులు పోరాడి పర్యవసానంగా మొన్న అంగీకారానికి వచ్చి లే ఆఫ్ ఎత్తేశారు అధ్యక్షా. నా మనవి ఏమిటంటే, యిలా లే ఆఫ్ చేసేటప్పుడు, మూసేటప్పుడు 6 వేల కార్మికులున్న ఫ్యాక్టరీలో ప్రభుత్వ అనుమతి లేకుండా ఎట్లా లే ఆఫ్ చేశారు? మేనేజిమెంటుకు వ్యతిరేకంగా ఎందుకు చర్య తీసుకోవడం లేదో మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి అధ్యక్షా ఇప్పటికైనా ఓపెన్ చేసినా వారికి వ్యతిరేకంగా చర్య తీసుకోవలసినన అవసరం ఉంది. ఓపెన్ చేశారు కదా యిక చర్య ఎందుకని కూర్చుంటే వేరే పరిశ్రమలు కూడ అదేవిధంగా చేయడం జరుగుతుంది. మన రాష్ట్రంలో ఉత్పత్తి పడిపోతుంది. ఆదాయం పడిపోతుంది. దీనిని అస్కారం చేసుకుని ఎన్నో మేనేజిమెంట్లు ప్రభుత్వ అనుమతి లేకుండా మూసివేయడం జరుగుతుంది. పబ్లిక్ రంగంలోనూ, ప్రైవేటు రంగంలోనూ పరిశ్రమలు మూతపడుతున్నాయి. చట్టం ఎవరు ఉల్లంఘించినా కఠినమైన చర్యలు తీసుకునేందుకు మంత్రిగారు హామీ ఇవ్వాలి. ధిక్కారనేరం కింద వారిపై చర్యలు తీసుకోవాలి అని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. రామయ్య:- రెండు విషయాలు ప్రభుత్వ దృష్టికి తేదల్చుకున్నాను అధ్యక్షా. నెల్లిమర్ల జూట్‌మిల్లులో 6 వేల మంది వివిధ రకాల కార్మికులున్నారు. ఫ్యాక్టరీ అన్నాక యాజమాన్యం కార్మికుల మధ్య కొన్ని సమస్యలుంటాయి. సంఘటితంగా వాటిని పరిష్కరించకోండని కోరడం, నిరశన తెలుపడం, అనుమతి తెలుపడం, ఆందోళన చేయడం ఇవన్నీ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు. ఎక్కడైతే ఇలా కార్మికులు సంఘటితమై సమస్యలు పరిష్కరించమని అడిగారో అక్కడ మేనేజిమెంటు వాళ్లపైన అనేకమైన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇది చట్ట వ్యతిరేకం. ఇక్కడ కూడ అదే పరిస్థితి ఉంది. మేనేజిమెంటు 1-6-92న లాక్ అవుట్ ప్రకటించింది. ప్రభుత్వం అనుమతి తీసుకుందా? అనుమతి తీసుకోకుండా లాకవుట్ ప్రకటించి 6 వేల కార్మికులను బజారున పెట్టవేతపట్టుకునే పరిస్థితిని సృష్టించింది మేనేజిమెంటు. ప్రభుత్వం ఏం చేస్తోంది. మేనేజిమెంటు సంప్రదింపులకు రాకుండా ప్రభుత్వం అంటే లెక్కలేనట్లు ఉన్న పరిస్థితులలో ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటోంది? చట్టవ్యతిరేకంగా చేసిన ఈ పనికి ప్రభుత్వం ఆ మేనేజిమెంటు మీద ఏమి చర్యలు తీసుకున్నదో తెలియ జేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):- అధ్యక్షా, వీధివీధిపరకు కార్మికశాఖ మంత్రిగారు, రవాణాశాఖ మంత్రిగారు పొరపడి తీసుకుని లేబర్ ఆఫీసర్లయొక్క సహకారంతో సమస్యను పరిష్కరించారు. లాకౌట్ ఎత్తివేశారు. కార్మికులకు పని యిచ్చారు. ఈ సందర్భంలో కొన్ని ముఖ్యమైన విషయాలు తమద్వారా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. లాకవుట్ ఎత్తేశారు. ఒడంబడిక, అవగాహన కుదిరాయి. ఆ వివరాలు ఏమిటి? చూపగలరు. రెండవది, ఫండమెంటల్ పాయింట్, జూట్ ఇండస్ట్రీ చాలా సంక్షోభంలో ఉంది. ఆ సంక్షోభానికి కారణాలు ఏమిటి? ఆ పరిస్థితులలో మేనేజ్‌మెంటు, కార్మికులు ఏ విధంగా వ్యవహరించుకోవాలో ప్రభుత్వం ఒక రౌండుటేబుల్ కాన్ఫరెన్సు లాగా జరిపి ఒక ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవలసిన అవసరం వుంది. జూట్ ఇండస్ట్రీస్‌ని ఆ కార్మికులను, వారి ప్రయోజనాలను కాపాడుకోవలసిన అవసరం వుంది. ముక్కుకు సూటిగా పోయే వ్యవహారం కాదిది. మన భారతదేశంలోనే జూట్‌పరిశ్రమ చాలా తీవ్రమైన యిబ్బందులలో వుంది. కారణాలు ఏమిటి? మెషినరీదా, మేనేజ్‌మెంటుదా తెలుసుకుని దానికి ఒక పోలసీ ఎడాప్ట్ చేయాల్సిన అవసరం ఉంది. జూట్ పరిశ్రమకు యిదివరకటి డిమాండు లేదు. రెండు రూపాయల కిలోబియ్యం తగ్గింది. పాలితీన్ సంచులు వస్తున్నాయి. ఇవన్నీ దృష్టిలో వుంచుకుని ఏదయినా కాంపెన్సేషన్ ప్లాను అవసరం వుంది. తరువాత, మేనేజ్‌మెంటుకి లేబర్ డిపార్ట్‌మెంట్ అంటే, లేబర్ మినిస్టర్ అంటే లెక్క వుందా? ఇదివరకు ఇంద్రారెడ్డిగారు కార్మికశాఖామంత్రిగా ఒక బిల్లును ప్రవేశపెట్టాం. ఇలాంటి లేబర్ డిపార్ట్‌మెంటు గాని, లేబరు కమీషనరుగాని ధిక్కరిస్తే చర్య తీసుకోవాలని, జరుగుతున్న దేమిటి? వాళ్లమీద చర్య లేదా? యాక్టు సవరించి డిసిప్లినరీ ఇంపోజ్ చేయలేకపోతున్నాం. లేబర్ ఆఫీసరు నిరాకరించారు. కమీషనరు నిరాకరించారు. డిసిప్లినరీ ఇంపోజ్ చేయాలి ప్రభుత్వం దీనికి ఖచ్చితంగా పూనుకోవాలి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, వితల్‌రెడ్డిగారన్నట్టు అది లే ఆఫ్ కాదు. లే ఆఫ్ అయితే ప్రభుత్వ పర్మిషను తీసుకోవాలి. అక్కడ లాకవుట్ జరిగింది. యూనియన్‌కి, యాజమాన్యానికి 13-6-88న 4-1-90న ఒక అగ్రిమెంటు జరిగింది. హౌడక్ష్మను విషయంలో మేనేజ్‌మెంటు అడగడం, అంత చేయలేమని కార్మికులు నిరాకరించి, ప్రదర్శనలు, ఘెరావులు, స్లోడౌన్‌లు చేస్తే దానివల్ల హౌడక్ష్మనుకు దెబ్బతగులుతుందని మేనేజ్‌మెంటు 1-6-92నాడు ఫ్యాక్టరీ లాకవుట్ చేయడం జరిగింది. 1-6-92నాడు ఫ్యాక్టరీ లాకవుట్ అయితే 3-6-92నాడు అసిస్టెంటు కమీషనర్ ఆఫ్ లేబరును మీటింగుకు పిలిపించడం జరిగింది. అయితే అక్కడ ఆ సమావేశానికి మేనేజ్‌మెంటు హాజరు కాలేదు. ఈ జూట్ ఇండస్ట్రీ విషయంలో పెద్దలు ఓంకార్‌గారు చెప్పినట్టు ఇండస్ట్రీ పరిస్థితి దేశంలోనే బాగాలేదు. మరి దీని విషయంలో, ఏవిధంగా ఇండస్ట్రీని నడిచేటట్టు చూడాలి అనే ఉద్దేశ్యంతో ఇక్కడ యాజమాన్యం యూనియన్‌తో చర్చలు జరపడానికి సిద్ధంగా లేరు. అందువలన ఒక 12.00
పద్ధతిగా నడవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తరఫునుండి డెప్యూటీ కమీషనర్‌గారు రెండు మ. సార్లు మీటింగుకు వారిని పిలిచారు. ఒకసారి మేనేజ్‌మెంట్ రిప్రజెంటేటివ్ వచ్చారు. ఒకసారి రాలేదు. దాని తరువాత నేను కూడా రెండుసార్లు మీటింగుకు పిలిస్తే మేనేజ్‌మెంట్ రాలేదు. లేకపోతే, చట్టప్రకారం లాకౌట్ ప్రొహిబిషన్ చేద్దామని ప్రభుత్వానికి ఉన్నప్పటికీ,

రెండుసార్లు లేబర్ కమీషనర్‌తో మీటింగ్ అయిన తరువాత, నా అధికారులు మీటింగ్ పెట్టినా రాకపోవడం వలన మేము 23.7.1992 నాడు ఒక జి.వో. యిస్యూ చేయడం జరిగింది. లాకౌట్ లిఫ్ట్ చేయాలని, లాకౌట్ ప్రొహిబిట్ చేయమని చెప్పడం జరిగింది. ఆ తరువాత వారు ఫ్యాక్టరీ లాకౌట్ లిఫ్ట్ చేయాలి. వారికి చట్టప్రకారం షోకాజ్ నోటీసు ఇవ్వడం జరిగింది. జి.వో. ఆర్.టి.నం. 1575, తేదీ 23.7.92 నాడు షోకాజ్ నోటీసు యివ్వడం జరిగింది. పెంటనే అసిస్టెంట్ కమీషనర్‌గారు కూడా వారికి షోకాజ్ లెటర్ సర్వ్ చేశారు. వారు 4.8.1992 నాడు మాకు టెలిగ్రాం పంపారు. మేము ఫ్యాక్టరీ తెరవడానికి సిద్ధంగా ఉన్నామని, అందులో మరల ఫ్యాక్టరీ తెరుస్తున్నందున ఇండస్ట్రియల్ పీస్ ఉండాలని మేనేజ్‌మెంట్ కోరితే 18-8-92 నాడు ప్రభుత్వ అధికారులు, యాజమాన్యం, యూనియన్‌ను పిలిచి వారితో చర్చించి ఒక ఒప్పందానికి రావడం జరిగింది. ఆ ఒప్పందం ప్రకారం మేనేజ్‌మెంట్ 24-8-92నుండి మెంటినెన్స్ డిపార్ట్‌మెంట్ తగు కార్యక్రమాలు ప్రారంభించింది. 31-8-92నాడు ఫ్యాక్టరీ ఓపెన్ చేస్తామని చెప్పినారు. అయితే ఆ రోజు పండుగ ఉంది కాబట్టి 1.9.92 నుండి ఇండస్ట్రి పని మొదలయింది. ఇప్పుడు ప్యాక్టరీలో కూడా 1, 2, 3 షిప్టులలో పనిచేస్తున్నారు. తమద్వారా గౌరవసభ్యులకు నేనుమనవి చేసేది ఏమిటంటే, ఏ యాజమాన్యం అయినా ప్రభుత్వాన్ని ధిక్కరిస్తే వారిమీద తప్పకుండా కఠిన మయిన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. ఈ యాజమాన్యం కూడా ముందు, వెనుక ముందాడినా, వారికి మేము షోకాజ్ నోటీసు యిచ్చి పరిష్కారం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రయత్నించినందువలన వారు దారికివచ్చి ఫ్యాక్టరీ తెరవడానికి సిద్ధంగా ఉన్నారు. ఇందులో శ్రీ పి. రామచంద్రరాజుగారు ట్రాన్స్‌పోర్టు మినిస్టర్ కూడా తమ సహకారాన్ని అందిచడం జరిగింది. తప్పకుండా, యాజమాన్యం ప్రభుత్వాన్ని ధిక్కరిస్తే ఏవిధంగా చర్య తీసుకోవాలో ఆవిధంగా తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- ఒక క్లారిఫికేషన్, ఏమిటంటే గౌరవనీయు లైన మంత్రిగారు అంటున్నారు, లే ఆఫ్‌కు పర్మిషన్ తీసుకోవాలి గాని లాకౌట్‌కు అవసరం లేదు అని చట్టంలో ఎక్కడా లేదు. లే ఆఫ్ గానీ, లాకౌట్ గానీ, చట్టంలో 100 మందికన్నా ఎక్కువ కార్మికులు ఎక్కడ పని చేస్తున్నారో, ఆ పరిశ్రమ మూయించడానికి వీలులేదు. లే లే ఆఫ్ చేసినా అది చట్ట విరుద్ధమే ఇది ఒకటి. రెండవది అనుమతి లేకుండా 1.6.92 నుండి బంద్ చేశారు. మరి మంత్రిగారు అంటున్నారు. ఏమయినా, ఈ డేట్‌లో ప్రారం భించారు అంటున్నారు. రెండు నెలల జీతాలు కార్మికులకు యిప్పిస్తారా? లేదా? ఇప్పించాలని కోరుతున్నాను. కాబట్టి చట్టవిరుద్ధంగా మూసివేశారు కాబట్టి ఈ విషయంలో గట్టి చర్యలు తీసుకోవాలి. ఇతర పరిశ్రమాధిపతులకు కూడా దీనిని ఆధారం చేసుకొని ఇటువంటి చర్యలకు పాల్పడకుండా, ఇతరులకు ఇది ఉదాహరణగా ఉండే విధంగా చేస్తే యాజయాన్యం కూడా జాగ్రత్తగా ఉండి తమ కార్యక్రమాలు నిర్వహిస్తారు కాబట్టి మంత్రిగారు కార్మికరంగంలో పనిచేసినవారు, మరి వారు కార్మికులను మర్చిపోతున్నారు. కాబట్టి చట్టప్రకారం వారిమీద చర్యలు తీసుకుంటారా?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- నేను వారితో మనవి చేసేది ఏమిటంటే లే ఆఫ్‌లోనే లాకౌట్ అయింది. ఈ లాకౌట్ విషయంలో యాజమాన్యం లాకౌట్ చేస్తే దానిని కోర్టుకు రిఫర్ చేస్తాము. ఇక ప్రొడక్షన్ విషయం. స్లోడౌన్ అయింది అన్నారు. దానిమీద కోర్టుకు రిఫర్ చేసినారు. యూనియన్, మేనేజ్‌మెంట్ కలిసి ఒక ఎగ్రిమెంట్‌కు రావడం జరిగింది.

ఇప్పుడు మేనేజ్‌మెంట్‌కు, యూనియన్‌కు మధ్య ఏదయితే ఒప్పందం జరిగిందో, ఆ తరువాత మరల ఇప్పుడు 2 నెలల జీతాలు కావాలంటే అది ఒప్పందానికి విరుద్ధం కాబట్టి అది ఇప్పుడు కొత్తగా క్రెడ్ చేస్తే బాగుండదని నా అభిప్రాయం. యూనియన్ వాళ్ళు ఒప్పుకున్న తరువాత ఈ విషయంలో వేలుండదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. రామయ్య:- ఇప్పుడు 2 నెలల జీతాలు యివ్వడానికి అవకాశం లేదని చెబుతున్నారు. ఇక్కడ తెలుసుకోవలసిన విషయం ఏమిటంటే, మన కన్నరన్ మినిస్టరుగారు గౌరవనీయ లేబర్ మినిస్టరుగారు, రవాణా మంత్రిగారు ఈ ఇద్దరూ ఈ సమస్యను పరిష్కరించామని చెబుతున్నారు. మీరు ఎటువంటి అవగాహనకు వచ్చారో ఆ ఒప్పందంలో కొన్ని విషయాలు మాకు చెబుతారా, షరతులు గానీ, అందులో కొన్ని అంశాలు గానీ ఏవయినా కొన్ని చెప్పండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- నేను వారికి తెలియజేస్తాను. పితల్‌రెడ్డిగారు చెప్పారు. నేను కార్మికరంగం నుంచి వచ్చానని. ఈ ప్రభుత్వంలో కార్మికులకు అన్యాయం జరగదని నేను ఎస్యూరెన్స్ యిస్తున్నాను. కార్మికుల గురించి, కార్మికుల సంక్షేమంకోసం ఎన్నో కార్యక్రమాలు తీసుకున్నాను. ఎప్పుడయితే లేబర్ డిమాండ్స్ వస్తాయో అప్పుడు తెలియచేస్తాను.

శ్రీ పి. రామయ్య:- నేను అడిగిన షరతుల అంశం గురించి ఎప్పుడు తెలియచేస్తున్నారు. ఇప్పుడా? ఎప్పుడు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వ్రాతపూర్వకంగా కమ్యూనికేట్ చేస్తామని అంటున్నారు.

ప్రకటన

Mr. Deputy Speaker:- The papers placed on the ayenda are deemed to have been laid on the Table of the House.

సభాపటలముపై ఉంచిన పత్రములు

A copy of the 35th Annual Report of Andhra Pradesh State Financial Corporation for the year 1990-91, in compliance with Section 619(A)(3) of the Companies Act, 1956.

తీర్మానము:
ఎలక్ట్రిసిటీ బోర్డు రుణ పరిమితి గురించి.

Mr. Deputy Speaker:- I request the Hon'ble Chief Minister to move the Government motion.

Sri D.K. Samarasimha Reddy:- On behalf of the Chief Minister I beg to move the motion. On 13th March, 1989 the borrowing limit of the Andhra Pradesh State Electricity Board was fixed to one thousand six hundred crores of rupees. Later keeping in view the expanded activities of the A.P. State Electricity Board and to take up more programmes towards the

improvement of the power generation as well as transmission lines and various other aspects it has been decided under Section 65(3) of the Electricity (Supply) Act, 1948 (Central Act 54 of 1948) to have the borrowing limit enhanced to two thousand six hundred crores of rupees. I beg to move this motion under Rule 53 of Chapter VIII.

Mr. Deputy Speaker:- The Motion is before the House. The question is whether the motion may be adopted.

(Pause)

The motion was adopted.

ప్రభుత్వ బిల్లులు:

1992, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విజ్ఞాన విశ్వవిద్యాలయము (సవరణ) బిల్లు·

Minister for Technical Education(Sri G. Gurunadha Rao):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Jawaharlal Nehru Technological University (Amendment) Bill, 1992."

Mr. Deputy Speaker:- Motion moved.

The question is:

"That leave be granted to introduce the Jawaharlal Nehru Technological University (Amendment) Bill, 1992."

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

1992-93 సం·నకు బడ్జెటు గ్రాంట్లకొరకు అభ్యర్థన:

అభ్యర్థన నెం· XXV గిరిజన సంక్షేమం
అభ్యర్థన నెం· XXVI గిరిజన ఉప ప్రణాళిక
అభ్యర్థన నెం· XXVII మహిళ, శిశు సంక్షేమం
అభ్యర్థన నెం· XXIV సాంఘిక సంక్షేమం

Minister for Tribal Welfare (Sri K. Bheem Rao):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 125,56,20,000/- under Demand No. XXV-Tribal Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.30,36,92,000/- under Demand No. XXVI - Tribal Sub-Plan."

Mr. Deputy Speaker:- Demands moved.

Minister for Women and Child Welfare(Smt.G.Kuthuhalamma):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.65,32,40,000 under Demand No. XXVII - Women and Child Welfare."

Mr. Deputy Speaker:- Demands moved.

Minister for Social Welfare (smt. M. Lakshmi Devi):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.462,90,93,000/- under Demand No. XXIV-Social Welfare."

Mr. Deputy Speaker:- Demands moved.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, ఇపుడు మనం జనరల్ డిస్కషన్‌పైన స్టాట్యుటరీ పీరియడ్ ఆరు రోజులు డిస్కషన్ కావాలి. దానికి బదులు ఒక్కరోజు విద్యాధరరావు మాట్లాడారు. మేము ఎవ్వరం మాట్లాడలేదు. మేం ఎవ్వరం మాట్లాడకుండానే మీరు దాన్ని కాదంటే ఏలా? ఆ జనరల్ డిస్కషన్ అయిన తరువాత ఈ డిస్కషన్ తీసుకోవాలి. కానీ దానిని పక్కకుపెట్టి దానిని పూర్తిచేయకుండానే ఈ డిమాండ్ మీద మనము డిస్కస్ చేస్తే ఎలా? మన రూల్స్‌లో ఉంది. ఆరు రోజులన్ని(టోటల్ సిక్స్ డేస్)క్వశ్చన్ ఆఫ్ అలాట్‌మెంట్ కాదు. క్వశ్చన్ ఆఫ్ డిస్కషన్ 6 రోజులు కావాలి. డిసకషన్ కాలేదు. అది కాలేక ఉండిపోయింది. మరి దీనిపైన డిస్కషన్ లేకుండానే, చర్చ లేకుండానే మరి పోదాం అంటే, మనకున్న చట్టాన్ని కూడా తప్పించినట్లుగా, కాదన్నట్లుగా ఉంటుంది. ఇదీ పాస్ చేసినా కూడా దీనికి చట్టపరమయినటువంటి విలువ ఉండదు. కాబట్టి మీరు ఆ జనరల్ డిస్కషన్ చేపట్టి ఒక ఆరు రోజుల్లో పూర్తి చేయండి. ఒక్కరోజు పూర్తి అయిపోయింది. ఇంకా ఐదు రోజులు డిస్కస్ చేయండి. ఆ తరువాత డిమాండ్స్ తీసుకోండి. తమరు ఆలోచించాలని దానిపైన డిస్కషన్ చేపట్టాలని తమరితో సవినయంగా మా ప్రార్థన. 12 మ.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రూల్స్ ప్రకారం ఎలోకేట్ చేయవలసిన అరురోజులు ఎలోకేట్ చేయడం జరిగింది. 6 రోజులు సభ సమావేశం చేయడం జరిగింది. కొద్దో, గొప్పో సమయం దానికి ఉపయోగించుకున్నారు తప్ప పూర్తి సమయం వినియోగించుకోలేకపోయారు. అది ఎవరి కొరకు అనేది, దాని తోలికి పోవడం లేదు. ఆ డిస్కషన్ లేకపోవడం దురదృష్టకరం. కానీ రూల్స్ హావ్‌టీన్ కంప్లయిడ్ విత్.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మరి మీరు పర్మిషన్ ఇస్తే అన్ని పార్టీలు కేవలం ప్రతిపక్షాలే కాదు. ప్రధాన పక్షంవారుకూడా మాట్లాడే అవకాశం కలుగుతుంది. కాబట్టి వీరందరూ మాట్లాడించే అవకాశం కల్పించేది మీ బాధ్యత. తరువాత మాట్లాడే అవకాశం కల్పించాల్సిన బాధ్యత మీది. వారందరినీ మాట్లాడే అవకాశం కల్పించడం మీ బాధ్యత. ఎవర్రో డిస్టర్బ్ చేశారని మమ్మల్నంటే ఎలా సార్? ఎవరో ఏదో చేశారని మా గొంతు కోస్తే ఎలా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సభ్యులందరి బాధ్యత ఉంది. నా బాధ్యతా ఉంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఇందులో లేదు కానీ, మీరు మళ్ళీ పర్మిట్ చేయవచ్చు. ఇది ఫుల్ డిస్కషన్ తరువాత అప్రాప్రియేషన్ వరకు మనం చేద్దాం. వుయ్ కెన్ అడ్జస్ట్ ది టైమ్. అప్రాప్రియేషన్ బిల్ యీజ్ హోల్ ఇంపార్టెంట్. బడ్జెట్ ఏమీ కాలేదు. మాకు వోట్ ఆన్ ఎక్కౌంట్ బడ్జట్ ఏమో కాలేదు. అపుడు ప్లీనరీ సమావేశం అడ్డం అయ్యిందీ అని ముఖ్యమంత్రిగారు చెప్పారు. నేను బడ్జెట్ ఉందని డిస్కస్ చేద్దామంటే అబ్జర్వర్స్ వచ్చారు అదీ అన్నారు. తెలుగుదేశం వారు కూడా ప్రధాన ప్రతిపక్షంపార్టీ కేవలం ఒక అంశం మీద వాళ్ళు కూడా డిస్టర్బ్ చేసారు. దీనివల్ల మా వాక్కులను మీరు ఏవిధంగా పరిరక్షిస్తున్నారని మేము అడుగుతున్నాము. మా పార్టీ ప్రకారం మాకు అవకాశం కల్పించండి. దీనిలో చర్చ చేస్తాము. డిమాండ్స్ పాస్ చేద్దాము. అప్రాప్రియేషన్ బిల్‌వరకు అవన్నీ అడ్జస్ట్ చేయవచ్చు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అలా రెపిటేషన్ చేయడానికి వీలు లేదు. ప్రొవిజన్ లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మీరు స్టార్ట్ చేయకపోతే రెపిటేషన్ ఎలా సార్. మేము మాట్లాడనే లేదు. టెక్నికల్ ప్రాబ్లెము లేదు. మీరు ఒకరూలింగ్ ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దానిమీద అర్థం అయ్యింది. ఇకనయినా డిమాండ్ మీద సక్రమంగా చర్చ జరుపుకుంటే లాస్ అయిన సమయాన్ని కొంతవరకూ మనము కవర్‌అప్ చేయవచ్చు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మూడురోజులూ అధ్యక్షా, అధ్యక్షా అనడంతోనే పోయింది. అధ్యక్షా తప్ప రెండవమాట మాట్లాడలేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఎన్నో మంచి సలహాలు చెప్పవలసిన అవసరం ఉంది. ప్రజల అభిప్రాయాలు ఇక్కడ వెల్లడించాల్సిన అవసరం ఉంది. అవన్నీ కారణంటే గవర్నమెంటే నష్టపోయేది. మా విద్యుక్తధర్మాన్ని నిర్వర్తించలేకపోతామనేది బాధ ఉవేశ తగాదాలు జరిగితే అసెంబ్లీ ఆపుచేయడానికి ఎట్లా మనకు రెండు అసెంబ్లీలు ఉన్నాయి. ఒకటి తగాదా అసెంబ్లీ ఆ ప్రక్క పాత అసెంబ్లీలో పెట్టండి. రెండవది చర్చించడానికి ఇక్కడ. రెండు అసెంబ్లీలు పెట్టండి. చర్చించుకోవాలన్నవారు ఇక్కడ. తగాదాపడినవారు అక్కడ. ఒక స్పీకర్ ఉన్నారు. డెప్యూటీ స్పీకర్ ఉన్నారు. డెప్యూటీ స్పీకర్ ఇక్కడ. స్పీకర్ అక్కడ. రెండూ పెడితే సరిపోతుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీ గవర్నమెంట్ వచ్చినపుడు చేద్దాములెండి. ఇపుడు ఉన్న పద్ధతి ప్రకారం ఇదీ వీలు లేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:– రెండు ఉద్దేశ్యాలు పూర్తి అవుతాయి. చర్చలు చేసేవారు చర్చిస్తారు. అల్లరి చేసేవారు అక్కడ అల్లరి చేస్తారు. మన పని సవ్యంగా సాగే పద్ధతి లేకపోతే మాకు చర్చకు అవకాశం కల్పించండి. పోయింది షేమ్ లేదు. ఇప్పుడు అల్లరి పెట్టేవారు కనబడరు కదా? ఇపుడు అంతా కామ్ అయ్యింది. ఇపుడయినా కూడా నాలుగు రోజులు చర్చిస్తే పోయిందేముంది మీరు ఆలోచించండి. ఒక మంచి సలహా చెబుతున్నాను. తమరు ఆలోచించి నిర్ణయం తీసుకొని చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- డిమాండ్‌లో 18 రోజులు సమయం ఉంది· ఈ సమయాన్ని వ్యర్థం చేసుకోకుండా మనము రియల్లొకేషన్ ప్రకారం హొనీడ్ అవుతే అది కవర్‌అప్ చేసుకోవచ్చు· దయచేసి అందరూ ఆ రియల్లొకేషన్‌తో కోఆపరేషన్ ఇస్తే ఈ సమయంలో మనము ఆ లోటు భర్తీ చేసుకోవచ్చు·

శ్రీ జె·కె· రెడ్డి:- ఇక్కడ మేము అంతా బొమ్మల మాదిరిగా కూర్చోవాలి· బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం మాకు దొరకలేదు· ఇపుడయినా డిమాండ్స్‌మీద ఎవరయితే మాట్లాడుతారో వాళ్లకు అవకాశం ఇవ్వండి· ప్రధాన ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వాలి· జరిగేదేమో ఆలోచించండి· బడ్జెట్‌మీద చర్చ జరిగినపుడు ప్రధాన ప్రతిపక్షం ఒక్కటే మాట్లాడి ఆ తరువాత సభ సాఫీగా జరగలేదు· మేము తరువాత అవకాశం కోల్పోయాం· మరి అవకాశం ఎప్పుడు వస్తుంది అన్నటువంటి నమ్మకం లేదు· మరి వారికే చర్చ పరిమిత మయితే మేమంతా ఏమి చేయాలి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- : ఐ హోప్ యువోంట్ లూజ్ యువర్ అపర్చునిటీ·

శ్రీ జి· అప్పలసూర్యనారాయణ:- ఈవేళ సోషల్ వెల్‌ఫేర్ మినిస్టర్‌గారు, అదే విధంగా బి·సి·వెల్‌ఫేర్ మినిస్టర్‌గారు, వుమన్ వెల్‌ఫేర్ మినిస్టర్ అదేవిధంగా ట్రైబల్ వెల్‌ఫేర్ మినిస్టర్‌గారు ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్‌ను చూసిన తరువాత ఎటువంటి నూతన విషయాలు ప్రస్తావన చేయకపోవడం మా తెలుగుదేశం తరపున నిరసన తెలియచేసుకుంటున్నాము· ముఖ్యంగా వీకర్ సెక్షన్స్‌కు సంబంధించినటువంటి అబ్లిగేషన్స్ రాజ్యాంగపరంగా మాకుంది· మన రాజ్యాంగంలో ఫండమెంటల్ రూల్స్, డైరెక్టివ్ ప్రిన్సిపల్స్ రెండూ వుండే టప్పుడు ఈ డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్, స్టేట్ అబ్లిగేషన్స్ అన్నటువంటి మన రాజ్యాంగంలో ప్రవేశపెట్టడం జరిగింది· అబ్లిగేషన్స్ డిస్‌ఛార్జ్ చేయుటకు హరిజన, గిరిజనులకు అదే విధంగా, బి·సి·లకు అనేక ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుందని మనది కూడా వెల్‌ఫేర్ స్టేట్ అని, మీద్వారా సభకు నేను తెలియచేసుకుంటున్నాను· ఈరోజు సోషల్ వెల్‌ఫేర్ బడ్జెట్ చూసినా, బి·సి·వెల్‌ఫేర్ బడ్జెట్ చూసినా, లేకపోతే యస్·టి·వెల్‌ఫేర్ అదేవిధంగా, అనేక బడ్జెట్స్‌లో పాత కార్యక్రమాలే తప్పిస్తే, కొత్త కార్యక్రమాలు ఏ మాత్రం లేదు· బడ్జెట్‌లో అంశాలు కాలిక్యులేషన్స్ ఎక్కువగా ఉన్నాయంటే కేవలం అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్ కాస్త పెరగడంవల్లనే అని మీద్వారా నేను తెలియచేసుకుంటున్నాను· శాలరీస్‌కి సంబంధించినంతవరకూ, 1990-91లో 26 కోట్లు వుంటే ఇపుడు 39 కోట్లు అయ్యింది· అలాగే వేజెస్ చూస్తే 61 లక్షలు వుంటే ఇపుడు 92 లక్షలు అయింది· ఇలా శాలరీస, వేజెస్, ట్రావెలింగ్ ఎక్స్‌పెండిచర్, ఇదే విధంగా ఎడ్మిని స్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్ ఇందులో పెరిగింది తప్పిస్తే డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌కి ఎటువంటి చర్యలూ తీసుకోలేదని మీద్వారా తెలియచేసుకుంటున్నాను· ముఖ్యంగా సోషల్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించినంతవరకూ నా అవగాహన ఏమిటంటే, ముఖ్యంగా హరిజనులకు, అదేవిధంగా వెనుకబడిన వర్గాల ప్రయోజనం కోసం చదువుకోడానికి చర్యలు తీసుకోవాలి· అదేవిధంగా సోషల్ సెక్యూరిటీస్ స్కీమ్స్ తీసుకోవాలి· అదేవిధంగా ఫైనాన్షియల్ ఎయిడ్ ఇవ్వవలసి ఉంటుందని చెప్పి ఈ సందర్భంగా తెలియచేసుకుంటున్నాను· హాస్టల్స్ చాలా ముఖ్యమయినవి· ఈవేళ నేను ముఖ్యంగా 1992-93 బడ్జెట్‌లో చూసినపుడు బి·సి·లకు గానీ అదేవిధంగా యస్·టి·లకు ఏమాత్రం కూడా హాస్టల్స్ పెంచలేదని నేను తెలియచేసు కుంటున్నాను· ముఖ్యంగా ఈ హాస్టల్స్ బి·సి·లకు సంబంధించి అడుగుతున్నారు· మాకు

సీట్స్ కావాలనిచెప్పి· అయినప్పటికీ బి·సి·లకు సంబంధించి యస్·టి·లకు సంబంధించి యింకా హాస్టల్‌ఫెసిలిటీస్ కలిగించలేకపోతున్నారు· కాబట్టి ఈ హాస్టల్స్‌ని 1992-93లో కూడా పెంచవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా మనవి చేసుకుంటున్నాను·

12·20 ము· ముఖ్యముగా ఈ హాస్టళ్ల రిజల్టును మనము చూసినప్పుడు హాస్టళ్లు చాలా చక్కగా పనిచేయడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందనే అభిప్రాయము నాకు కల్గుతోంది· ముఖ్యముగా హాస్టళ్లలో రిజల్టును 36 పర్సంటు ఉందని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను· ఈ హాస్టళ్ల తాలూకా పని బాగా చేయడానికి కన్సల్‌టేటివ్ కమిటీలు గతములో తీసుకోవడం జరిగింది· తెలుగుదేశం ప్రభుత్వంలో వుండే ఈ కన్సల్‌టేటివ్ కమిటీలు ఇప్పుడు పనిచేయడం లేదు· హాస్టళ్ల స్థితిగతులు బాగుచేయడానికి ఈ కన్సల్‌టేటివ్ కమిటీలను ఏర్పాటుచేయాలని అనుకొంటున్నాను· మళ్లీ ఏర్పాటుచేస్తే ఈ కమిటీలద్వారా హాస్టళ్లు అభివృద్ధిచెందుతాయని, చెందవలసిన అవసరం ఉందని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను· అందుకోసం ముఖ్యముగా ఈ హాస్టళ్లు బి·సి·లకు సంబంధించినవని చెపుతున్నాను· ఈ హాస్టళ్లు పెంచకపోతే చాలా ప్రమాదం ఉంది· కాబట్టి రాష్ట్రప్రభుత్వము హాస్టళ్లను పెంచవలసిన అవసరం ఉందని చెప్తూ వాటి స్థితిగతులను బాగోగులను మాడవలసి ఉందని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను· ముఖ్యముగా ఈ హాస్టళ్ల రిజల్ట్‌ను కేవలం 36 శాతంగా చెపుతున్నాను· ముఖ్యముగా ఆరోజు మా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చక్కన్నైన ఎడ్యుకేషన్ ఇవ్వాలని రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రవేశపెట్టడం జరిగింది· ఈ స్కూల్స్ యొక్క ప్రయోజనాలు చాలా ఎక్కువగా ఉన్నాయి· దీనిద్వారా 100 శాతం రిజల్టును వస్తున్నాయి· అంతేకాకుండా ఈ స్కూల్స్ యస్·సి·, యస్·టి·, బి·సి·లకు ఫిజికల్లీ హాండికేప్డ్ వారికీ చాలా సత్ఫలితాలు వస్తున్నాయి· చక్కన్నైన ఎడ్యుకేషన్, ఈ రెసిడెన్షియల్ స్కూల్స్‌ద్వారా ఇవ్వడం జరుగుతున్నది· అందుచేత ఈ స్కూల్స్‌కి ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉందని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను· అదేవిధముగా జూనియర్ కాలేజీ లెవెల్‌లో ప్రవేశపెట్టవలసిన అవసరం ఉంది· బడ్జెట్‌లో కూడా ప్రవేశ పెట్టడం మూశాను· కాబట్టి ఈ రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది· అదేవిధముగా టెన్త్‌క్లాస్ యొక్క స్పెషల్ కోచింగ్ గురించి, దాని ఒక్కదానికే స్పెషల్ కోచింగ్ ఇవ్వబడుతోంది· ఇది కేవలం డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌లోనే ఈ కోచింగ్ ఇవ్వడం జరుగుతోంది· కేవలం కొన్ని ఏరియాలలోనే కాకుండా రిమోట్ ఏరియాస్‌లో కూడా ఇవ్వాలి· రూరల్ ఏరియాస్‌లో ఉండే వాళ్ల తల్లిదండ్రులకు పెద్దగా ఎడ్యుకేషన్ ఉండదు కాబట్టి కోచింగ్ ఇవ్వాలనుకొనేటప్పుడు ఎక్కువ అర్బన్ ఏరియాస్‌లోనే కాకుండా రూరల్ ఏరియాస్‌లో కూడా ఈ కోచింగ్ ఫెసిలిటీస్ కల్గిస్తూ వుంటే మంచి రిజల్ట్‌ను వస్తాయని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను· ఈ స్పెషల్ కోచింగ్ 4 సెంటర్స్‌లో ప్రవేశపెట్టిన తరువాత రెండుశాతం ఎన్‌హాన్స్ అయిందని తెలుస్తున్నది కాబట్టి స్పెషల్ కోచింగ్ హాస్టళ్లు ప్రవేశపెట్టాలని నేను మనవి చేసుకొంటున్నాను· ఇకపోతే గత ప్రభుత్వము సోషల్ సెక్యూరిటీస్ స్కీమ్ గురించి, ఇండ్ల·పట్టాల గురించి పెద్ద చర్యలు తీసుకోలేదు· మేము వచ్చి ఈ బ్యాన్ లిఫ్ట్ చేశామని చెప్పుకోవడం జరుగుతున్నది· ముఖ్యముగా హౌస్ సైట్స్ ఇవ్వడం లేదు· ఇక స్పెషల్ హౌస్ సెట్స్ ఇస్తున్నామని చెప్పి ఈ వీకర్ సెక్షన్‌ని ఈ ప్రభుత్వం తెలియచెప్పిన తరువాత కూడా హౌస్‌సైట్స్ ఇవ్వడం లేదని మనవి చేసుకొంటున్నాను· అదేవిధముగా వీకర్ సెక్షన్స్ ఇండ్లు కట్టినప్పుడు ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్‌గా కొన్ని ఫెసిలిటీస్ క్రియేట్ చేయడానికి ఇదివరకు బడ్జెట్‌లో కేటాయింపు ఉండేది·

ఇప్పుడు ఆ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ హరిజనులకు లేకపోవడం వల్ల అనేకమైనటువంటి ఇండ్లుకట్టబడుతున్నప్పుడు కూడా క్రియేట్ చేయలేకపోతున్నారు॥ కాబట్టి ముఖ్యముగా ఈ హౌస్ కట్టిన తరువాత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడం యస్॥టి॥, యస్॥సి॥, బి॥సి॥లకు అదేవిధంగా అన్నివర్గాల వారికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్‌కోసం అధికమైనటువంటి వర్కులు తీసుకోవలసిన అవసరం ఉందని ఈ సందర్భముగా నేను మనవి చేస్తున్నాను॥ అదేవిధముగా సోషల్ సెక్యూరిటీస్ స్కీమ్ గురించి, గతములో మీకు తెలుసు ఓల్డ్ ఏజ్ పెన్షన్, విడో పెన్షన్ విధానం అదేవిధంగా అగ్రికల్చర్ లేబర్‌కి పెన్షన్ పథకం ప్రవేశపెట్టమని తెలుగుదేశం ప్రభుత్వం చేసింది॥ ఐతే ఈ బడ్జెట్ అలకేషన్ చూసిన తరువాత మేము చేసిన విడో పెన్షన్ కాని, అగ్రికల్చర్ పెన్షన్ కాని, ఏమాత్రం కూడా ఇంప్లిమెంట్ చేయడం లేదు॥ ముఖ్యంగా ఎక్కువగా అడిషనల్‌గా ఇవ్వడంలేదు॥ ఈ పెన్షన్ అడిషనల్‌గా ఇవ్వడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది॥ ఎందుకంటే యం॥యల్॥ఏస్ మాకు చాలామంది ఈ ఓల్డ్ ఏజ్ పెన్షన్ స్కీమ్ మంచి స్కీమ్ అని, అగ్రికల్చర్ స్కీమ్‌కూడా అందుకని ఈ ఫెసిలిటీస్ కల్పించాలని, కల్పిస్తే బాగుంటుందని తెలియచెప్పారు॥ మేము కలెక్టర్‌గారిని కాని, ఆర్॥డి॥ఓ॥ గారిని గాని, యమ్॥ఆర్॥ఓ॥ గారిని అడిగితే వేకెన్సీ లేక మేము ఈ యొక్క పెన్షన్ పథకము ఇవ్వలేకపోతున్నాము అంటున్నారు॥ దీనిగురించి ముఖ్యముగా అడిషనల్ అలాట్‌మెంటు ఇవ్వాలని కోరుతున్నాను॥ రిక్వాలిఫికేషన్ బట్టలు ఇచ్చే కార్యక్రమం మరియు గ్రూప్ ఇన్సూరెన్సు కార్యక్రమం ఎక్కువగా ప్రాపగండా చేయవలసిన అవసరం ఉంది॥ దీనితాలుకు బడ్జెటులో ఎన్‌హాన్స్ చేయవలసి వుంది॥ ఈ గ్రూప్ ఇన్సూరెన్స్‌కు ప్రత్యేక మైన శ్రద్ధవహించి అందజేయాల్సివుంది॥ అదేవిధంగా మీకు తెలుసు ఈ స్కాలర్‌షిప్ విధానంలో కాని స్కూల్ స్టూడెంట్సుకు ఇచ్చే విధానములో కాని చాలావరకు అవకతవకలు ఉన్నాయి॥ కాబట్టి ఈ స్కాలర్‌షిప్ ఇచ్చే విధానాన్ని కంప్యూటరైజ్డ్ చేసి యస్॥సి॥, యస్॥టి, బి॥సి॥లకు సరైన టైములో అందేట్లు చేయాలి॥ దీనితో బోగస్ స్కాలర్‌షిప్పులకు అవకాశం ఉండదు॥ కాబట్టి ఈ కంప్యూటరైజేషన్ చాలా అవసరమని నేను మనవి చేసుకొంటున్నాను॥ అదేవిధముగా ఈ యస్॥సి॥, యస్॥టి॥ బి॥సి॥లకు బట్టలు ఇచ్చే కార్యక్రమం, స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు అందజేయడం, సోషల్ వెల్ఫేర్ స్కీమ్‌ద్వారా సాధ్యమైనంత త్వరలోనే విద్యార్థులకు అందజేయాలని మనవి చేస్తున్నాను॥ ముఖ్యముగా ఈ ఇండ్లు ఇచ్చే కార్యక్రమంలో ఇండ్లపట్టాల గురించి అక్విజీషన్ జరపడం లేదు అంటున్నారు॥ ఇటువంటి పరిస్థితులలో ఇండ్లుకట్టే కార్యక్రమం ముమ్మరం చేసి పట్టాలు ఇప్పించాలని నేను మనవి చేస్తున్నాను॥ కాబట్టి ఈయొక్క ఎక్విజీషన్ కార్యక్రమాలు 12॥30
గురించి ప్రభుత్వం సరైన శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను॥ అదేవిధంగా, మీకు తెలుసు, ఎ॥పి॥స్టడీ సర్కిలు ఉంది॥ చాలామందికి ట్రెయినింగ్ అవసరం ఉంది॥ ఎందుకంటే హరిజనులకు, బి॥సి॥లకు, ఎస్॥టి॥లకు బాక్ గ్రౌండు చాలా తక్కువగా ఉంటుంది॥ అటువంటి పరిస్థితిలో కాంపిటేటివ్ ఎక్జామినేషన్సులో పాస్ అవ్వాలన్నా, సెలక్షన్ పొందాలన్నా ఎ॥పి॥ స్టడీ సర్కిల్ అవసరం ఉంది॥ అదే విధంగా రిక్రూట్‌మెంటు ట్రెయినింగ్‌కోసం బ్యాంకర్సు ట్రెయినింగు యిస్తున్నాము॥ బాగానే ఉంది॥ ఈ యొక్క స్కీమ్సు మనం ఎక్స్‌టెండు చేసే ప్రయత్నం ప్రతి ఒక్కరు చేయాలి॥ ఎందుకంటే బాక్‌వర్డు జిల్లాలు ఉన్నాయి॥ అక్కడ ఎ॥పి॥ స్టడీ సర్కిలు కాని లేక రిక్రూట్‌మెంటు కోసం బ్యాంకర్సుకోసం ఇతరత్రా రిక్రూట్‌మెంటుకే తగినటువంటి సదుపాయాలు లేవు కనుక బాక్‌వర్డు ఏరియాలకు ఎక్స్‌టెండు చేసి అక్కడ బి॥సి॥లకు ఎస్॥సి॥లకు ఎస్॥టి॥లకు ట్రెయినింగు ఇవ్వాలి॥ బాక్‌లాగ్ ఉంది మీకు తెలుసు॥ ఇవ్వాళ టీవర్సులో చాలావరకు

బాక్‌లాగ్ ఉంది· అదేవిధంగా ఎ·పి· పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లో చాలావరకు బాక్‌లాగ్ ఉంది· అటువంటి పరిస్థితిలో చాలామంది హరిజనులు, బి·సి·లు ఉద్యోగాలలో రావాలి అనుకొన్నప్పుడు ఈ బ్యాంకింగ్ రిక్రూట్‌మెంటు· అదేవిధంగా ఐ·ఎ·ఎస్· ఐ·పి·ఎస్· ట్రైనింగు యిచ్చి చాలావరకు ఎగ్జామినేషన్సులో వాళ్ళు కృతకృత్యులు కావాలని ఎ·పి· స్పడీ సర్కిల్ బాగా ఇంప్రూవ్ చేయాలని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను· అదేవిధంగా అన్‌క్లైన్ ఆక్యుపేషన్స్ చాలామంది ఉన్నారు· ప్రత్యేకమైన శ్రద్ధ వహించి మరొక వృత్తిని పొంద డానికి మనం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది· ఈవేళ నాగరికత చాలావరకు వచ్చింది అటువంటి పరిస్థితిలో కార్యక్రమ విధానాలు అవలంభించి రీఆక్యుపేషన్సు ప్రత్యేకమైన చర్యలు కాకుండా వాళ్ళ పిల్లలకు అనేక హాస్టల్సు ఉన్నాయి కాని యింకా హాస్టల్సు ఫెసిలిటీస్ పెంచి వాళ్ళకు సరైన న్యాయం చేకూర్చవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది· ముఖ్యంగా ఈ పెన్షన్సులో కూడా చాలావరకు మనం చర్యలు తీసుకోవాలి· ఈవేళ ఎగ్రికల్చర్ పెన్షన్ యివ్వలేకపోతున్నాము· అంతేకాకుండా చాలామందికి రావడం లేదు· సోషల్‌వెల్‌ఫేర్ మినిస్ట్రీ చాలా చర్యలు తీసుకొని అందరికి అందేటట్లు చేయాలని నేను మనవి చేస్తున్నాను·

ఉమెన్ వెల్‌ఫేర్ మీకు తెలుసు· ఈ యొక్క బాలమహిళా ప్రాంగణాలు కట్టడం దాని వల్ల చాలావరకు ఉపయోగపడటం జరిగింది· ఇప్పుడు పేరు మార్చినప్పటికి కూడా అవే ప్రాంగణాలు ఈ గవర్నమెంటు రన్‌చేస్తున్నది చా [illegible]తోషం· ఉమెన్‌వెల్‌ఫేర్‌లో వరల్డ్ బ్యాంకు స్కీమ్స్ను తప్పిస్తే ఏమీ కనబడడంలేదు· వరల్డ్‌బ్యాంకు స్కీమ్సుకు గత ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోవడం జరిగింది· ముఖ్యంగా ఎస్·సి· కార్పొరేషన్, బి·సి· కార్పొరేషన్ అదేవిధంగా ఉమెన్‌వెల్‌ఫేర్ కార్పొరేషన్ కాని అదేవిధంగా అనేకరకాలైన కార్పొరేషనుల నుంచి లోను తీసుకొని చాలావరకు మార్జిన్ ఎమౌంట్సు మనం యిస్తున్నాము· అదే విధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ ప్రొవైడ్‌చేయడానికి అని చెప్పి సెంట్రల్ అసిస్టెన్సు మనం యివ్వడం జరుగుతున్నది· కాని ఈ స్కీమ్స్ సరైన విధంగా జరిగేటట్లు మనం ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది· ఎందుకంటే ఈ కార్పొరేషన్సు చూస్తే చాలా లక్షల కొలది మనం లోన్సు యిచ్చాము· కాని వాళ్ళు ప్రాపర్టీ లైన్సు దాటి ఎంతమంది అభివృద్ధి చెందారనేది గమనించడం అవసరం· సరైన విధంగా మనం ఉపయోగించలేకపోతున్నామని అభిప్రాయం కల్గుతున్నది· అందుకోసం మనం 20 శాతం మార్జిన్ ఎమౌంట్ యిచ్చినా బ్యాంకర్సు ముందుకు రావడంలేదు· సరైన విధంగా లోన్సు మనం హరిజనులకు గిరిజనులకు యివ్వలేకపోవడం వల్ల చాలా వరకు స్కీమ్సు మనం పెట్టలేకపోతున్నాము· పెట్టినా కూడా రన్నింగ్ కాపిటల్ మార్కెటు లేకపోవడం వల్ల చాలా వరకు దెబ్బతింటుంది· కాబట్టి ముఖ్యంగా కార్పొరేషన్ తాలుకా పని బాగా జరగడానికి శ్రద్ధ తీసుకొంటే పర్మనెంటుగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడానికి ఈ స్కీమ్సు ఉపయోగించవలసిన అవసరం ఉంది· ముఖ్యంగా ఎగ్రికల్చర్ఎస్·ని·లలో చాలావరకు ల్యాండ్సు ఉన్నాయి కాబట్టి వాళ్ళను ఎగ్రికల్చర్ మీద మనం కాన్‌సెంట్రేషన్ చేస్తే చాలా వరకు ప్రయోజనం పొందడానికి అవకాశం ఉంటుంది· ఏదైనాసరే మనం తీసుకొన్నప్పుడు ఎస్·సి· కాని బి·సి· కాని ఎస్·టి· కాని పర్మనెంటు అసెట్సు క్రియేట్‌చేయడానికి మనం ప్రయత్నించేస్తే చాలా బాగుంటుంది· లేకపోయినప్పుడు అనేక స్కీమ్స్ చేపట్టినప్పుడు సరైన ఉపయోగాన్ని మనం ప్రజానీకానికి కల్గించ లేకపోతున్నాము· అందుకోసం ఇవ్వాళ కార్పొరేషన్‌లో ఎన్నో లక్షల మందికి లోన్సు యిచ్చాము· ఈ పావర్టీ లైన్సు యిచ్చాము· ఈ పావర్టీ లైన్సు నుంచి

ఎంతోమంది ఎస్.సి.లకు ఎంతమంది బి.సి.లకు ఎంతమంది ఎస్.టి.లకు ఈ అభివృద్ధిని సాధించారో అన్న విషయాన్ని గమనించినప్పుడు ఎటువంటి న్యాయాన్ని చేకూర్చలేక పోతున్నాము. కాబట్టి ఎస్.సి.లకు మార్జినల్ ఎమౌంట్ను యిచ్చినప్పుడు ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్సునుంచి బ్యాంకర్స్నుంచి యిచ్చేటట్టు అదేవిధంగా సహకరించినట్లైతే యంత్రాంగం పనిచేయవలసినటువంటి అవసరం ఉంది. ఎందుకంటే సెంట్రల్ అసిస్టెన్సు కూడా ఉంది కాబట్టి సర్వేన విధానాలు ఎవరు బెనిఫిషర్సు వాళ్లకు సర్వేనటువంటి ట్రైనింగు యివ్వాలి. ట్రైనింగ్ యిస్తే కాకుండా వాళ్లతో యూనిట్ పెట్టాలి. యూనిట్కు తగినటువంటి మార్కెట్టు మనం క్రియేట్ చేయాలి. యూనిట్ కం రన్నింగ్ కాపిటల్ కావాలి అనేటటువంటి విషయాలలోకి ప్రత్యేకమైనటువంటి శ్రద్ధను మనం ఉపయోగించినప్పుడే ఈ కార్పొరేషన్లోను సర్వేనవిధంగా బడుగువర్గాల అభివృద్ధికోసం ఉపయోగించే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఇందులో ఎస్.సి కార్పొరేషన్, బి.సి. కార్పొరేషన్ ఫిజికల్లీ హ్యాండీకాప్డ్ వారి కార్పొరేషన్ అయినప్పుడు కూడా వాళ్లు ప్రత్యేకమైన శ్రద్ధను తీసుకొని ఐడింటిఫికేషన్ బెనిఫిషర్సు విధానంలో కూడా సర్వేన శ్రద్ధ తీసుకోనందున ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ వచ్చినప్పుడు కూడా సర్వేన శ్రద్ధ తీసుకొని అదే విధంగా వాళ్ల రన్నింగ్ కాపిటల్ గురించి మార్కెట్టు గురించి ప్రత్యేకమైన శ్రద్ధను తీసుకోవడం ఈ కార్పొరేషన్వల్ల ఉపయోగ పడుతుంది. కాని లేకపోతే దీనివల్ల ప్రివర్టీ ఎలిమినేషన్ పెద్దగా జరగడం లేదని మీద్వారా తెలియచేస్తున్నాను. వాళ్లకు తగినటువంటి ఇన్ఫ్రాస్ట్రక్చర్ రన్నింగ్ కాపిటల్ మార్కెటు ఫెసిలిటీస్ ప్రొవైడు చేసినప్పుడు ఈ పావర్టీ ఎలివేషన్ ప్రోగ్రామ్ చాలావరకు ప్రజానీకానికి జరగడానికి అవకాశం ఉంటుంది. కన్సల్టేటివ్ కమిటీస్ ప్రతి దగ్గర ఉండాలి. లేకపోతే సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు హాస్టళ్లలో వీళ్ల అవినీతి మీకు తెలియంది కాదు. అదేవిధంగా కార్పొరేషన్ ఎక్కడ చూసినా సరే సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటులో బి.సి. వెల్ఫేర్ డిపార్టుమెంటులో ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంటులో ఏవిధంగా వీళ్లను ప్రజానీకం అనుకొంటున్నారో మన అందరికి తెలిసిందే. ప్రతి లెవల్లో కన్సల్టేటివ్ కమిటీస్ పెట్టడమే కాకుండా మంచి రిజల్టు వచ్చేటట్టు మనం ప్రయత్నం చేయాలి. ఎస్.సి.లకు, బి.సి.లకు ఎస్.టి.ల అభివృద్ధికోసం మనం పనిచేసే విధానాన్ని అవలంబించామనే విషయాన్ని ప్రజలకు కూడా నమ్మకం కలుగచేయాలని చెప్పి ముఖ్యంగా రెసిడెన్షియల్ స్కూల్సుకోసం ప్రత్యేక మైనటువంటి శ్రద్ధ అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా సోషల్ వెల్ఫేర్లో ఉన్నటువంటి ఈ విధానాలను సర్వేనవిధంగా ప్రజానీకానికి వెళ్లడానికి ప్రతిఒక్కరు కృతనిశ్చయంతో పని చేయాలని చెప్పి ఈ సందర్భంగా నేను మనవిచేసుకుంటూ మీకు నా ధన్యవాదాలు అర్పించు కొంటూ సెలవు తీసుకొంటున్నాను.

హోంశాఖామంత్రి ప్రకటన:
బుర్గంపహాడ్ అంగనవాడి కార్యకర్తపై దౌర్జన్యం గురించి.

Dr. M.V. Mysoora Reddy:- Sir, Smt. B. Krishnakumari, Project Officer, incharge of ICDS Burgampahad sent a Memo on 14.8.1992 to Smt. Venkataramana, wife of Shri Kumja Bikshyam, (Burgampahad), M.L.A., who is an Anganwadi Teacher of Vepulagadda, asking her to remain at her headquarter for

organising a center of the Akshara Deepam. When the Attender went to serve the memo on her, she refused to acknowledge it. One Mr. Punamchand, who is a close follower of the M.L.A., Shri Kumja Biksham of Burgampahad, earlier he was an activist of CPI(M) (Adilakshmi faction) and accused in Crime No 2/90/384 and 506 of IPC, Molakalapalli Police Station, threatened the attender not to serve the memo and thereafter he went to Smt. B. Krishna Kumari, Project Officer and threatened her-saying that he would kidnap her and harass her if she did not behave properly and insisted on Smt. Venkataramana staying at Vepulagadda.

Smt. B. Krishna Kumari complained to the S.I. Burgampahad on 25.8.1992 about the threat of Mr. Punamchand. The Sub-Inspector of Police, Burgampahad called him and warned him to be careful. Not satisfied with the action of the Sub-Inspector, she approached the D.S.P., Kothagudem in writing on 31.8.1992 requesting him to take action against Punamchand, who threatend her with dire consequences. In pursuance of the instructions of the D.S.P., Kothagudem, when Punamchand was seen at the Burgampahad centre on 1.9.1992 by the Sub-Inspector, he was warned by him once again to behave properly. He was not called to the Police Station. It is not a fact that Punamchand was threatened by the Sub-Inspector or any police personnel of Burgampahad Police Station that he would be eliminated in an encounter.

శ్రీ పి· నాగేశ్వరరావు:— అధ్యక్షా, ఇది శాసనసభ్యునికి సంబంధించింది· తన భార్యమీద దౌర్జన్యం జరిగిందని చెప్పారు· మీరు మీ ఇండిపెండెంటు, కాంగ్రెసు సభ్యులతో ఒక సభాసంఘాన్ని వేయండి· వేసి ఎంక్వయిరీ చేయించండి: మేము ఏమ్మెనా అంటే మళ్ళీ మంత్రిగారికి బాధ కలుగుతుంది· మంత్రిగారు పోలీసు వెర్షను చదివారు· సి·పి·ఐ·ఎమ్·ఎల్ అంటున్నారు కదా· చాలాకాలం క్రితం అందరం ఎమ్·ఎల్·లం· చాలామంది మన ఇళ్ళలో ఉన్నవారే వెనుకటికి· ఇప్పుడు ఆయన ఏదో సి·పి·ఐ·ఎమ్·ఎల్ అంటున్నారు· 3,4 సంవత్సరాలనుంచి, ఇప్పుడు కావాలని ఆయన వెనుకటి క్యారెక్టర్ గురించి చెప్పడం జరుగుతున్నది· మమ్మల్నందరినీ తప్పుదారి పట్టించడం ప్రయత్నం చేస్తున్నారు· ఎమ్·ఎల్·ఏ·గారు ఇంటికివచ్చి భార్యను తెట్టన్ చేసారని ఎమ్·ఎల్·ఏ· స్టేట్‌మెంటు ఇచ్చారు· ఇప్పుడు వారు అంటున్నారు – పోలీసు వెర్షను మీద ఆధారపడి అటువంటిది ఏమీ జరగలేదు· మెమో సెర్వు చేయడానికి పోతే వారు ఏదో అన్నారని· అందుకని ఒక సభా సంఘాన్ని వేయండి· మేము ఇంపార్షియల్‌గా కోరుతున్నాము· లేకపోతే నిజం తెలియదు· లేకపోతే పై నుంచి ఎంక్వయిరీ కమిటీ అయినా వేయండి· లేకపోతే అన్యాయం జరుగుతుంది· The Hon.Member has gone on record that his wife has been threatened. మీరు ప్రొటెక్షను ఇవ్వాలి· మేము కూడా అడుగుతున్నాము· వారి అభిప్రాయం కూడా తెలుసుకోండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— అఫీషియల్ వెర్షను వచ్చింది· అది మినిస్టరుగారు చెప్పారు·

శ్రీ కుంజా భిక్షం:— అధ్యక్షా, ఆ నోటీసు రాత్రి 9 గంటలకు వచ్చి పడుకున్న వారిని లేపి అటెండరు ఇస్తూఉంటే, నీకు ఆఫీసు టైము లేదా, నా సెంటరు ఆపిల్‌గడ్డ కదా,

అక్కడికి వచ్చి ఇవ్వు· ఆఫీసు టైములో ఇవ్వు· అర్ధరాత్రి వచ్చి నోటీసు ఇవ్వడం ఏమిటి, ఇంత అర్జంటు ఏమి ఉందని నా భార్య అన్నది· అది జరిగినటువంటిది· పోలీసులను కాని, ఆమెను కాని ఎప్పుడూ నా భార్య త్రెటన్ చేయలేదు· 50 రూపాయలు కట్‌చేస్తే ఎందుకు కట్ చేసారని అడిగినందుకు ఆమె వెంటబడి మూడు సెంటర్లు మార్చారు· మార్చి అడవిలో వేసినా కూడా వెళుతున్నది· అక్కడ అక్షరదీసం సెంటరు ఉంది· నీవు అక్కడ చెప్పాలి· నీవు ఇక్కడ నుంచి ఖాళీ చేసి వెళ్ళాలి అని వెంటబడి వేధిస్తూ ఉన్నా కూడా ఉదయం ఇంత సద్ది కట్టుకొనిపోయి అక్కడ రాత్రి 9 గంటలవరకు ఉండి ఇంటికి చేరుతున్నది· ఆ విధంగా చేస్తూ ఉంటే ఆమె కావాలని ఈ లేనిపోనివన్నీ సృష్టించి పోలీసులకు కల్లబొల్లి మాటలు చెప్పి హూనంచంద్‌గారితో ఎన్‌కౌంటరు చేస్తే నీకు లక్ష రూపాయలు ఇస్తాను అని చెబితే అది ఎస్·ఐ·గారు నిన్ను చంపితే నాకు లక్ష రూపాయలు వస్తాయని బూర్గంపాడు సర్పంచిగారి ముందు చెబుతూ 3 రోజుల క్రితం కొట్టారు· కొట్టి రాత్రి ఈ విధంగా అరెస్టు చేయడానికి వెళ్ళి ఇట్లాగ చేస్తున్నారు· ఇది న్యాయం కాదు· కట్టె పుల్లలకు పైసలు ఇవ్వరు· కిరాయిలకు పైసలు ఇవ్వరు· ఈవిధంగా అనేక విధాలుగా చేస్తే ఎవరో ఇట్లాగ చేస్తున్నారని పేపరుకు ఇచ్చారట· నీవు పేపరుకు ఇస్తావా, పేపరుకు ఇచ్చేంత పెద్ద దానివి అయ్యావా, శాసనసభ్యుడి భార్య అని నీకు ఇంత గర్వమా అని వెంటబడి మూడు సెంటర్లు మారిస్తే చేస్తూనే ఉంది· అవసరమైతే నన్ను రివర్టు చేసేయండి· లేకపోతే తీసి వేయండని చెప్పినా కూడా తీసివేయడం లేదు· నాకు పిల్లలు లేరు, నీవు పిల్ల ఉన్నదానివి, నీవు ఎట్లాగ బాగు పడతావు అని ఛాలెంజి చేసి ఆమె వెంటబడి రాజకీయ నాయకులతో కుమ్మక్కయి ఈవిధంగా చేస్తున్నది· నేను ఈ రోజువరకు ఇట్లాగ చేసావని కూడా అడగలేదు· మీరు విచారణ చేయండి· సభాసంఘాన్ని వేయండి· ఈ రోజువరకు నా భార్యను ఎందుకు వేధిస్తున్నారని నేను ఆ ఆఫీసరును ఎమ్·ఎల్·ఏ· అయి ఉండి కూడా అడగ లేదు· ఎందుకని? మీరు ఎంక్వయిరీ చేయించండి· లేకపోతే హౌసు కమిటీ వేయించండి· హౌసు కమిటీ వేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను·

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఆ సభ్యుడు సభాసంఘాన్ని వేయండని అడుగు తున్నారు· సభాసంఘాన్ని వేయండి· మినిస్టరుగారు ఇందాకా కోపానికి వచ్చారు·

డాక్టర్ ఎమ్·వి· మైసూరారెడ్డి:– అధ్యక్షా, అంగనవాడి సెంటరుకు సంబంధించిన సమస్య గురించి సభ్యుడు చెబుతున్నారు·

శ్రీ పి· నాగేశ్వరరావు:– కాదు, అంగనవాడితోబాటు పోలీసు వెళ్ళి వారి ఇంటిదగ్గర బెదిరించిన సంగతి చెబుతున్నారు·

డాక్టర్ ఎమ్·వి·మైసూరారెడ్డి:– ఇప్పుడు ఆ అంగనవాడి విషయం గురించి వారు ఇచ్చిన కంప్లెయింటుమీద ఆ హూనంచంద్ ఏదో త్రెటన్ చేసారని, హూనంచంద్‌గారిని ఎస్·ఐ·గారు ఎంక్వయిరీ చేసారని రిపోర్టు వచ్చింది· ఇప్పుడు మీరు కూడా విన్నారు ఆ ఎమ్·ఎల్·ఏ·గారు చెప్పింది· వారు అంగనవాడి గురించి చెప్పారు· అది కన్‌సర్న్‌డ్ మినిస్టరుగారితో ఎంక్వయిరీ చేయించుకోమనండి· నాకు ఏమీ అభ్యంతరం లేదు· ఆ ఐ·సి·డి·ఎస్ ప్రోజక్టు ఆఫీసరు గురించి· హూనంచంద్ గారిని పిలిపించి అడిగారని అంటున్నారు ఆన్ ది కంప్లయింటు ఆఫ్ ప్రోజక్టు ఆఫీసరు· నేను ఎస్·పి·ని పంపించి పర్సనల్‌గా ఎంక్వయిరీ చేయమని చెబుతాను·

శ్రీమతి జి· కుతూహలమ్మ:– అది కాదు· నాకు సంబంధించింది· నేను ఇందాకనే చెప్పాను· కన్‌సర్న్‌డ్ సి·డి·ఎస్· వారిని విచారించి తగు చర్య తీసుకుంటామని ఇందాకా చెప్పాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– హయర్ ఆఫీసరును వేసి విచారించండి·

శ్రీమతి జి· కుతూహలమ్మ:– తప్పకుండా·

Sri P. Nageshwar Rao:– It is a fact that the police has gone to the house of the legislator in the night of 1.9.1992 or not? అపార్థాలకు దారి తీయవద్దు· ఇప్పుడు వారు ఏదో అంటున్నారు, చాలా మంచిది ఇందాకా చాలా సోమోటోగా శ్రీమతి కుతూహలమ్మగారు స్టేట్‌మెంటు ఇచ్చారు· వారంటే నాకు చాలా గౌరవం ఉంది· ఆ పోలీసువారు ఎమ్·ఎల్·ఏ· గారి ఇంటిరి రాత్రివెళ్లి బెదిరించారా, లేదా అనేది తెలుస్తుంది కదా· ఎమ్·ఎల్·ఏ·గారి భార్య అంగనవాడి టీచరుఅని అగౌరవం లేదు· ఆయన ఇదివరకు మామూలు కార్యకర్త· తరువాత శాసనసభ్యుడిగా గెలిచాడు, తప్పు ఏమీ లేదు· ఆయనకు బూర్గంపాడులో ఇల్లు ఉంది· ఒకటవ తేదీ రాత్రి 9 గంటలకు పోలీసులు వెళ్లిబెదిరించారు·అనేది పాయింటు· ఆయన భార్యను 20 సెంటర్సుకు మార్చినా ఆయన రికమెండేషన్సుకు పోడు, మేము అసలు పోము· ఏ ప్రాంతానికి అయినా పోయి పని చేస్తాము, మాకేమీ అగౌరవం లేదు· పోలీసుపోయి 1–9–1992 రాత్రి ఆయన భార్యను, ఆ కార్యకర్తను బెదిరించారు· అది అవునా, కాదా అని ఎంక్వయిరీ చేయించడానికి హౌసు కమిటీ వేయించండి· అధ్యక్షా, రక్షణ ఇవ్వండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎస్·పితో విచారణ చేయించండి మంత్రిగారూ·

శ్రీ పి· నాగేశ్వరరావు:– ఈ రిపోర్టు ఎక్కడినుండి వచ్చినట్లో మాకు తెలియదా? ఇక్కడినుంచి వైర్‌లెస్ మెసేజి పంపిస్తే వారి నుంచి వచ్చిన రిపోర్టే కదా· సేమ్ పోలీసు ఆఫీసర్సు ఎందుకు? అధ్యక్షా, మేము మీ అధీనంలో ఉన్నాము·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– లోకల్‌గా దీనిలో ఎవర్నైతే ఇన్‌వాల్వు అయి ఉన్నారో వారు పంపే ఇన్ఫర్మేషను ఇక్కడకు వస్తుంది·

శ్రీ పి· నాగేశ్వరరావు:– అందుకనే మేము కోరుతున్నాము· మేము మీ అధీనంలో ఉన్నాము· అధ్యక్షా, మా రక్షణ చూడవలసిన బాధ్యత, మా కుటుంబాల రక్షణ చూడవలసిన బాధ్యత చైర్ మీద ఉంది· ఈవేళ ఆమెను త్రెటెన్ చేసారు· మేము మిమ్ములను కోరేది ఏమిటంటే–దయచేసి మీ ఇష్టం వచ్చినవారితో ఒక కమిటీ వేయించండి· వేసి అది ఫ్యాక్టు అవునో కాదో తెలుసుకోండి· అది ఫ్యాక్టు కాకపోతే మేము క్షమాపణ చెబుతాము· ఫ్యాక్టు అయితే వారిని క్షమాపణ చెప్పమనండి· ఎంక్వయిరీ ఏమీ లేకుండా వట్టిగా వచ్చిన రిపోర్టును చదవడం వల్ల ప్రయోజనం ఏమిటి? ఒక ఎమ్ఎల్ఏ ఎందుకు చెప్పుకుంటాడు? ఆయన భార్యను ఇక్కడ బెట్ట పెట్టుకుంటాడా? ఇదేమిటి సార్· న్యాయాన్యాయాలు విచారించాలి కదా· నేను లేనప్పుడు ఇంటి దగ్గర నా భార్యను వాళ్లు బెదిరించారని చెప్పవలసిన అవసరం ఏమిటి? మాకు అంత ఖర్మ ఏమీ పట్టలేదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- హౌసు కమిటీ వేసేకంటే కొంచెము హౌసెస్ ఆఫీసరుతో విచారణ చేయిస్తే సరిపోతుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అది వదిలిన తరువాత ఏదో జరిగింది, పోనీ మేము ఎంక్వయిరీ చేస్తాము అని కూడా లేదు. అంతా నెగేషన్. ఏమీ జరగలేదు. ఇప్పుడు మంత్రిగారు అంటున్నారు. ఇది అంగనవాడికి సంబంధించింది, గూకేమీ సంబంధం లేదని అంటున్నారు. It is connected with the police. మేము ఈవేళ సీరో అవర్లో రెయిజ్ చేసిన కారణం ఏమిటంటే - అంగనవాడి అయితే అంగనవాడితో తేల్చుకునేవారం. మాకు మాట్లాడగలిగిన శక్తి ఉంది. అలాగే పోరాడ గలిగిన శక్తి కూడా ఉంది. వేరే మార్గాల ద్వారా, మీ నోటీసులు ద్వారా అయినా తీసుకొని వస్తాము. ఎందుకంటే ఇది సీరియస్ మాటర్. ఒక రాత్రి పూట ఎమ్ఎల్ఏగారి ఇంటిమీద పోలీసు దౌర్జన్యం చేసి ఆయన భార్యను లేపి అగౌరవం చేసి అక్కడున్నటువంటి కార్యకర్తను ఎన్కౌంటరు చేస్తామని చెప్పారు. దీనికి సంబంధం ఉంది. ఇవ్వే జీతాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదు. ఎమ్ఎల్ఏగారి భార్య కూడా జీతం తీసుకొంటున్నది. 40, 50 రూపాయలు తక్కువ ఇస్తున్నారేమిటని అంటే ఆమె పోయి ఎస్.ఐని ఇన్ఫ్లూయన్సు చేసి బెదిరించారు. అది ఫ్యాక్టు కాదని అంటున్నారు. అందువల్ల ఎంక్వయిరీ వేయించండి. మీ తరఫున ఎవరిన్నైనా ఫరవాలేదు. ఆఫీసర్సు వద్దు. మా ప్రొటెక్షనుకు మీరు కనీసం ఇట్లాగ్నైనా రాకపోతే ఎలాగ? అయనకు ఏమి రక్షణ లేదు. తరువాత ఎవరికీ ఉండదు. మాకు కూడా ఉండదు. వారికి ఉండవచ్చు, వారికి పోలీసు అంతా - ఫెసిలిటీస్ ఉంటాయి. దురదృష్టవశాత్తు మాకు అంత బందోబస్తులు లేవు.

శ్రీమతి ఈ. సీతారామమ్మ (కూచినపూడి):- యిందాక తమరు రాజకుమారిగారికి 12.50
అవకాశం యిచ్చారు. మాకు కూడా అవకాశం యివ్వాలి. శాసనసభ్యురాలుగా మాట్లాడడం మా లేదు. మహిళగా మాట్లాడుతున్నాను. అర్ధరాత్రి పూట ఒక ఆడబిడ్డ యింటికి పోలీసు వెళ్లిన సంఘటన మీద మాట్లాడదలచుకున్నాను....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ మద్దతు తెలియచేశారు .... మీరు స్పీచ్ లాగ మాట్లాడితే ఎట్లాగు?

శ్రీమతి ఈ. సీతారామమ్మ:- .... మీరు నాకు అవకాశం యివ్వడం లేదు.... దీని మీద ఈ సంఘటన మీద వెంటనే విచారణ జరిపించవలసిందిగా హోం మినిష్టరుగారిని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- యిక చాలండి. మీ మద్దతు తెలియచేశారు. వారు మాట్లాడి, - మీరు మాట్లాడి దీని మీద డెస్కషన్ ఎలా చేయమంటే ఎట్లాగు? డిస్కషన్ చేయవద్దు. హోం మినిష్టరుగారు రిప్లయి యిచ్చిన తరువాత దాని మీద డిస్కషన్ ఎలా చేయడానికి లేదు. చర్చ లేదు. ఓపెన్ డిస్కషన్ లేదు. యిక కొనసాగితే - క్వింటటి రోజు లాగ అవుతుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:– రాత్రిపూట చేశామంటున్నారు. రాత్రిపూట ఎందుకు వెళ్ళారు?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– యస్పీగారు యిచ్చినటువంటి రిపోర్టు మంత్రిగారు యిక్కడ చదివి వినిపించారు. మహిళా ఐపియస్ అధికారిని అక్కడకు పంపించండి. పంపించి వారి చేత ఎంక్వైరీ చేయించండి.

Mr. Deputy Speaker:- Just to find out the facts and take necessary action.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:– వారు పంపినది నేను చదివాను. అగమేఘాల మీద తెప్పించమన్నారు. తెప్పించినది నేను యిక్కడ చదివాను. This is the report received from the district authorities మీకు అంతగా కావలసి ఉంటే – ఖమ్మం జిల్లా కలెక్టరుగారిని వెరిఫై చేయమంటాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– పంపించి తెప్పించండి. పంపించండి. నోటీసు సర్వ్ చేసినది ప్యాజెక్టు ఆఫీసరు ఎటెండరు – రాత్రి పూట ఎందుకు పోయారు. పోలీసు పోయారు ... ఆ విషయం అవునా? కాదా చెప్పండి.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:– కలెక్టరుగారిని రిపోర్టు పంపించమని కోరుతాను.

Mr. Deputy Speaker:- I think it will solve the problem.

శ్రీ పి. నాగేశ్వరరావు:– హరిజన, గిరిజన సెల్ ఉంది యిక్కడ. ఆ సెల్ తరఫున నుంచి లేడీ ఆఫీసరును పంపించండి.

Mr. Deputy Speaker:- Though he has got magisterial powers he has got all the responsibility.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:– లేడీ ఐపియస్ ఆఫీసరును పంపుతాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– వారు పంపినది మీరు యిక్కడ చదివారు. అవినీతి ఆఫీసర్లను తీసి వేయండి.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా, వారు ఆ విధంగా కామెంట్స్ చేయవద్దు. పోలీసు ఆఫీసర్లు ఎవరైనా తప్పు చేస్తే చర్యలు తీసుకుంటాము. ఎవరు చేసిన వదిలేది లేదు. దయచేసి అటువంటి కామెంట్స్ చేయవద్దు. రిపోర్టు వచ్చినది. ఆ రిపోర్టు వచ్చిన తరువాత చదివితే – దాని మీద కామెంట్స్ ఏమిటి అధ్యక్షా: చూసి చదవకపోతే కంఠస్థం వేయమంటారా? కామెంట్స్ చేయకండి.

Mr. Deputy Speaker:- That is the correct thing which you have done. Your offer is also magnanimous.

1992-93 సంవత్సరమునకు బడ్జెటు గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. XXV - గిరిజన సంక్షేమం.

అభ్యర్థన నెం. XXVI - గిరిజన ఉప ప్రణాళిక

అభ్యర్థన నెం. XXVII - మహిళ శిశు సంక్షేమం.

అభ్యర్థన నెం. XXIV - సాంఘిక సంక్షేమం.

శ్రీ యం.టి. చౌహాన్:- అధ్యక్షా, గిరిజన బడ్జెట్ మీద, ఉప ప్రణాళిక బడ్జెట్ మీద, శిశు సంక్షేమ బడ్జెట్ మీద, సాంఘిక సంక్షేమానికి సంబంధించి యస్సీ వెల్ఫేర్ బడ్జెట్ మీద మొత్తం ఈ మూడు డిమాండ్లు మీద నాకు మాట్లాడేందుకు తమరు అవకాశం యిచ్చారు. చాలా సంతోషం. వీటితో పాటుగా బిసి వెల్ఫేరుకు సంబంధించిన డిమాండు పుస్తకాలు కూడా యిచ్చినారు. ఈ అంశము ఈ రోజు ఎజెండాలో లేదు. కాబట్టి నేను దాని మీద మాట్లాడడం లేదు. మాకు యిచ్చినటువంటి డిమాండు బుక్సు వ్రాసినది చూసినట్లయితే ఎట్లాగు ఉందంటే - యస్సీ, యస్టీ, వెనుకబడిన తరగతుల నిరక్షరాస్యత దౌర్భాగ్య పరిస్థితి నుంచి వారిని ఏమాత్రం బాగుచేసేది లేకపోగా - వారి గురించి బాగు చేయాలని ప్రభుత్వ ఉద్దేశ్యమని బ్రహ్మాండంగా వ్రాసారు. చాలా చక్కగా చెప్పారు. యింద ఎంత నిజమో గౌరవసభ్యులకు తెలుసు. ఒక అసత్యాన్ని 100 సార్లు చెబితే అదే నిజమవు తుందన్నట్లుగా - అబద్దపు గోబల్ ప్రచారంలాగ చేస్తున్నారు. యస్సీలు, యస్టీలు ఎట్లాగు ఉంటారు అంటే - కుడుము చేతికే పెడితే వారు పండుగగా భావించే మనస్తత్వముతో ఉంటారు వారు. వారికి బావి, ఎద్దు, బర్రె యిస్తామని చెబితే వారు ఎంతో ఉప్పొంగి పోతారు. వారిని ఎంతో ఉన్నత స్థితికి తీసుకుని పోతామని ఈ బుక్కులలో చెప్పారు. వాటిని నమ్మడానికి మా పార్టీ తరపున నుంచి సిద్ధంగా లేను. గృహ నిర్మాణానికి కావలసినటువంటి యిండ్ల స్థలాలు గురించి 1991 సంవత్సరములో 31 కోట్ల రూపాయలు యిచ్చామన్నారు. ఈ సంవత్సరము 21,46,16,000 రూపాయలు యిచ్చామన్నారు. యిది చాలా బ్రహ్మాండమని చెప్పుకున్నారు వారు మనకు సబ్మిట్ చేసిన బుక్స్‌లో. తమరికి తెలిసే ఉంటుంది ఆర్డిఓ ఆఫీసు, యంఆర్ఓ ఆఫీసులు గురించి. మీసిస్టీరియల్ సర్వీసు వారిది. భూస్వాములు భూములు యిండ్ల స్థలాలు గురించి తీసుకుంటే ఆ భూములకు రేటు యివ్వకుండా ఉంటే భూస్వాములు కోర్టుకు పోతే ఈ ఆఫీసులను వేలము పాట వేయమని కోర్టు ఆదేశాలిచ్చింది. యింతకన్నా సిగ్గుచేటు ఆయన పని యింకొకటి ఉందా? యిటువంటి ఘటనలు ఎన్నో ఉన్నాయి. యస్సీలు, యస్టీలు, బీసిలు, ఆర్థికంగా వెనుక బడిన తరగతులు వారికి యిండ్ల స్థలాలు ఎక్కడైనా యిస్తున్నారా? యిదివరలో యిండ్ల స్థలాలు గురించి తీసుకున్న బాపతు పాత బాకీ తీరలేదు. గత తెలుగుదేశం ప్రభుత్వం యిండ్ల స్థలాలు యివ్వడంపై బ్యాన్ పెట్టింది. మీ ప్రభుత్వం వచ్చి ఆ బ్యాన్ ఎత్తివేసింది. మీరు మాత్రము ఏమీ చేశారు? మోచేతి దాకా బెల్లము నాకించారు. మీరు

కేటాయించిన డబ్బు పాత బాకీలు తీర్చడానికి సరిపోదు· వ్యవసాయ భూములకు సంబంధించి గతములో విన్నాము· 1992-93 లో హరిజనులకు, గిరిజనులకు భూములు పంచామన్నారు· ఏ భూములు పంచారు· పోరంబోకు భూములు, చౌడు భూములు పంపిణీ చేశారు· ఎందుకు పనికిరాని భూములు, వ్యవసాయయోగ్యము కాని భూములు పంచారు· యిదివరలో ఉన్న ప్రభుత్వానికి తెలుసు· యిప్పటి మీ ప్రభుత్వానికి తెలుసు· భూస్వాముల దగ్గర ఉన్న నీగులు భూములు మీరు పంచారా? మీకు పంచడానికి దమ్ములు లేవు· ప్రభుత్వము రేటు ప్రకారం పట్టేదారు భూములు అమ్ముతానని చెబితే వారిని తీసుకుని పోతే యం·ఆర్·ఓ యిప్పటికి ఆ భూమి తీసుకుని యస్సీలకు యివ్వడం లేదు· వృద్ధాప్యపు పెన్షను 30 రూపాయలు యిస్తే ఏ మూలకు సరిపోతుంది· ఫోటోలకు, వారు ఆఫీసుల చుట్టూ తిరిగేందుకు, పోస్టాఫీసులు చుట్టూ, యస్·టి·ఓ·ల చుట్టూ తిరిగేందుకు ఈ 30 రూపాయలు సరిపోదు· యిచ్చే సొమ్ము కూడా మూడు నెలల దాకా యివ్వరు····· ··

1·00 ఇంతా చెప్పి, ఇంత అధ్వాన్నమా? బీచ్చమెత్తుకున్నట్టుగా నెలకు రు· 30 లా?
మ· ప్రభుత్వము ఇప్పటికయినా, సోషల్ వెల్ఫేర్ మినిస్టరు మేడమ్‌గారు వున్నారు· వారికే చెబుతున్నాను· ఈ వృద్ధాప్య పెన్షన్ రు· 30 ల నుండి రు· 100 లకు చేయండి· వృద్ధాప్య పెన్షన్ 92-93 సంవత్సరానికి 2·75 కోట్లు కేటాయించారు· ఇది రాష్ట్రం మొత్తానికి ఏ మాత్రం సరిపోదు·

వితంతు పెన్షన్ రు· 50 లు మాత్రమే ఇస్తున్నారు· దాన్ని వంద రూపాయలు పెంచాలని కోరుతున్నాను·

భూమిలేని వ్యవసాయ కార్మికులు వర్షానికి తడిసి ఎండకు ఎండి, వారి రక్తాన్ని ధారపోసి చెమటోర్చి పండించిన పంటను ఈవాళ మనము కమ్మగా తిని బ్రతుకుతున్నాము· వారికిచ్చేది రు· 30 లు మాత్రమే· వారి ప్రాణాలు నీటిమీది బుడగలాంటిది· ఏ రాత్రినో ఏ పామో కాటువేసినా వారికి దిక్కు లేదు· వారికి నష్టపరిహారం చెల్లించే విధానము లేదు· కార్మిక చట్టాన్ని తీసుకొని రావలెనని ఎన్నిసారులు చెప్పినా చెవిటి వాని ముందు శంఖమూదినట్లుగా వుంది· అతనికిచ్చే రు· 30లను వంద రూపాయలకు చేయాలని ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను·

నిరుద్యోగ భృతి క్రింద 1992-93లో 40 లక్షలు కేటాయించామని అన్నారు· కాస్త ఆలోచన చేస్తే, సోషల్ వెల్ఫేర్ మంత్రివర్యులు, డిపార్టుమెంటు అధికారులు ఆలోచన చేస్తే, చదువుకొన్న ఎస్·సి; ఎస్·టి·, బి·సిలు ఈవాళ ఇండ్లకు పోతే లేబరు పనిచేయ లేదు· ఉద్యోగము దొరకదు· ఇంటికి పోతే భుక్తి గడవదు· అక్కడక్కడా అడవులలో అన్న గ్యాంగులున్నాయి కదా· చస్తే చస్తాను, ఫర్వాలేదు, వున్నంతకాలం అయినా హాయిగా వుండవచ్చుకదాయని అన్నల గ్రూపులలో చేరుతున్నారు· దోపిడీలు చేస్తున్నారు కొందరు· దీనిని తొలగించాలంటే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని తప్పకుండా పెద్ద మొత్తంలో కేటాయించుటకుగాను, ఒక బిల్లును తీసుకొని రావలెనని నేను ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను·

ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల సంగతి చూస్తే, మాకు వాటి విషయంలో అనేక కంప్లయింట్స్ వచ్చాయి· స్కాలర్‌షిప్పులు ముట్టడం లేదని అంటున్నారు· అప్లయి చేసినా,

చదువుతున్నా, ఎస్.సి; ఎస్.టి; బి.సి లకు వాళ్ళు దరఖాస్తులు పెట్టినవో తప్పనిసరిగా స్కాలర్‌షిప్పులు ఇచ్చే పద్ధతిని ప్రభుత్వము ఆచరణలో పెట్టాలని కోరుతున్నాను. హాస్టల్సులో వున్న ప్రతియొక్కరికి అడ్మిషన్ ఇవ్వాలి.

ఇంటర్‌క్యాస్ట్ మారేజి విషయానికి వస్తే ఎవార్డ్ వెయ్యి రూపాయలది 3 వేలు చేశారు. కొన్నిచోట్ల అమలు కావడం లేదు. తెలియని వ్యక్తులు కూడా చాలా మంది వున్నారు. మంచి పబ్లిసిటీ ఇవ్వవలసి వుంది. అమలుచేసేట్లు చూడవలసి వుంది.

గృహ నిర్మాణానికి సంబంధించి, ఎస్.సి., ఎస్.టి., బి.సిలు ఇటిసిలు ఎవరయినా సరే, ఇండ్లు కూలిపోయినా, కాలిపోయినా ఎం.ఆర్.ఓ. దగ్గరకు పోతే అయన ఏ రు. 250 లో వారి చేతిలో పెడతారు. కొన్ని చోట్ల రు. 150 లే ఇస్తున్నారు. ఆ డబ్బు రాత్రి ఖర్చుకే సరిపోతుంది. అట్లాకాకుండా, ప్రతిఒక్కరికి పక్కా గృహాలు కట్టి అమలు చేసేలా చూడాలి. మంత్రిగారేమో అక్కడ కట్టాము, ఇక్కడ కట్టామని మాత్రం అంటారు. కట్టని ప్రదేశాలు నా దగ్గర చాలా ఉదాహరణలున్నాయి.

ట్రయిబల్ వెల్‌ఫేర్ గురించి పెద్ద స్కీము పెట్టారు. బెస్త వారికి సంబంధించిన హౌసింగ్ స్కీము వివరణ సరిగ్గా ఇవ్వలేదు. ఎస్.టి. పిల్లలకు కళాశాలల్లో, పాఠశాలల్లో చదువుకొనే పిల్లలకు ఎంత బిల్లు అయితే అంతా ఇవ్వాలి. అంతా ఇవ్వకుండా రు.250లు మాత్రమే ఇస్తున్నారు. ఎంత ఖర్చు అయితే అంత ఇమ్మని అడుగుతున్నాను. మీరు మొత్తం రాష్ట్రము మీద ఇచ్చింది 230 మందికి ఇచ్చారు. ఈ రకంగా ఇది వుంది. ఈ డిమాండులో గతములో అనేక సంవత్సరాల నుండి ఇస్తున్న 4,316 విద్యార్థులను కొన సాగిస్తూనే 230 మంది అని అన్నారు. 8-9 తరగతుల మధ్యలో వున్నవారిని తొలగిస్తారా?

ఫెయిల్ అయిన 10వ తరగతి హరిజన, గిరిజన విద్యార్థులకు స్పెషల్ కోర్సు ఇస్తున్నామని అన్నారు. మీరు, ఏ సబ్జెక్టులో ఫెయిల్ అయితే అతనికే స్పెషల్‌కోర్సు ఇస్తున్నామని అన్నారు. నా దేవరకొండ నియోజకవర్గములో, నల్గొండ నియోజక వర్గములో ఇస్తున్నట్లు నేను ఎక్కడా వినలేదు. డిల్లాలవారీగా ఎక్కడెక్కడ ఈ కోర్సులను పెట్టారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

హాస్టళ్ళను రెసిడెన్షియల్ సర్కూల్స్‌గా మార్చమని, ఈ విషయంలో నాతోపాటు అనేక మంది సభ్యులు ఏకీభవిస్తున్నారని మనవిచేస్తున్నాను. ఈ విధంగా ఖర్చిన స్కూళ్ళను జూన్ 13న కొన్నిటిని, జూల్లైలో కొన్నిటిని ఆగష్టులో కొన్నిటిని తెరిచారు. అయితే వాటిల్లో ఒక టీచరునే వేశారు. యింకో టీచరు అవసరము ఎంతయినా వుంది. ఒకటి నుండి 10వ తరగతి వరకు ఇద్దరు లేక ముగ్గురు టీచర్సును వేస్తే అన్ని సబ్జెక్టులను వాళ్ళు ఎట్లా చెబుతారు? రెసిడెన్షియల్ స్కూళ్ళలో ఫలితాలు ఎలా వుంటాయో అందరికి తెలుసు. వాటిని ఎస్.సి.ఎస్.టి.ల కోసము పెట్టారు. భద్రాచలంలో, శ్రీశైలంలోని పాఠశాలలయొక్క ఫలితాలు మీకు తెలుసు. నేను నా నియోజకవర్గములోని స్కూళ్ళను చూసాను. అక్కడ 10వ తరగతిలో ఇద్దరు టీచర్లు మాత్రమే వున్నారు.

బిల్డింగు అనలే లేదు· మీరు బుక్కులో చూపిన నిధులు ఏ మాత్రం సరిపడవు· పిల్లలను బజారుపాలు చేయవద్దు దీనికోసము ఆలోచించమని గిరిజన శాఖామాత్యుల వారిని ప్రార్థిస్తున్నాను· నేను డిమాండు చేస్తున్నాను అధ్యక్షా· ఇక అక్షరాస్యత తక్కువగా ఉన్నటువంటి గిరిజన ప్రాంతాలలో విద్యార్థులను నమోదు చేసే కార్యక్రమము చేపట్టాము అని డిమాండులో చెప్పారు· దానిని చూసి నేను నవ్వాలో ఏడవాలో అనిపించింది· అనేక గిరిజన ప్రాంతాలలో పెద్ద పెద్ద తండాలు పెద్ద పెద్ద గ్రామాలు ఉన్న చోటు ఒక సింగిల్ టీచరు స్కూలు అయినా ఇవ్వండి ఒక ఆశ్రమ పాఠశాల ఇవ్వండి అనే నేను ఐదేళ్ల నుంచి లెటర్లు పెట్టి పెట్టి నాకు విసుగు వచ్చి నేను మానుకున్నాను· చెపితే వాడి ముందు ఏమీ ఊడినా లేదు· దున్నపోతు మీద జడివాన కురిసినట్టే·····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ మీద సూర్యనారాయణగారికి కూడ దయ కలగలేదు ఆ రోజులలో·

శ్రీ ఎం·టి· చౌహాన్:- నేను వారు ఉన్నప్పుడు కూడ ఇదే మాట్లాడాను· ఏమీ జరగలేదు· ఇప్పటికైనా కనీస జనాభా ఉన్నచోట అయినా ఆశ్రమ పాఠశాలలు ఇవ్వండి· ఈ రెసిడెన్షియల్ పాఠశాల ఇస్తే ఇచ్చారు గాని మీరు ఆశ్రమ పాఠశాలలకు సింగిల్ టీచర్ డబుల్ టీచర్సు అయినా ఇవ్వండి· ఇక ఐ·టి·డి·ఎ·, మాడ ద్వారా ఆ ప్రాంతాలలో మేము జి·సి·సి· వారందరికి మేము బ్రహ్మాండంగా ప్రభుత్వం, కేంద్రం, రాష్ట్రం ఈ రెండు ప్రభుత్వాలు కల్పించే వాటిని అన్నిటిని ఆర్థిక వనరులు మిన్నగా కల్పించామని బుక్‌లెట్‌లో చెప్పారు· నాకు అయితే సిగ్గు అనిపిస్తూ ఉంది· శాసనసభలో ఉన్న దానిని ఉన్నట్టుగా చెప్పుకుంటే ఏమి అవుతుంది· మాడా వారు ఏమి చేస్తున్నారు· ఈ మాడా వారు గిరిజనులకు మాడలు కొరికి వేస్తున్నారు· ఐ·టి·డి·ఏ ఆఫీసర్లు రాజాలు· ఈ ఐ·టి·డి·ఏ· ఏరియా ఫండ్సు పాపము అధికారులకు అక్కడ ఉన్న డైరెక్టర్లకు మంచి ఆలోచనే ఉంది పాపము· వారు రోడ్లు ఇస్తున్నారు, పెర్క్యులేషన్ టాంక్సు ఇస్తున్నారు, మైనర్ ఇరిగేషన్ చెరువులు గుంటలు ఇస్తున్నారు· అవి ఎవరికి ఉంటున్నాయండి· జీల్లా మంత్రివర్యుల యొక్క కంట్రాక్టర్లు వాటిని తీసుకుంటారు· మొరం జల్లి రోడ్డు పూర్తి అయినాయి అంటారు· చెక్ డామ్సులు, పెర్క్యులేషన్ టాంకులు, రోడ్లు వర్షం వచ్చినట్లయితే కొట్టుకుపోతాయి· మాడా నిధులు ఎక్కడ కూడ బ్యాంకులు హానర్ చేయడం లేదు· ఎంత గమ్మత్తుగా ఉంది అంటే మన ప్రభుత్వం వారు డి·ఆర్·డి·ఏ· వారు, ఎస్·సి· కార్పొరేషన్ వారు ఈ సబ్సిడీ, మారిజిన్ మనీ అది ఏదో వారి జాగీరు అయినట్టు, వారి అబ్బ సొమ్ము అయినట్టు ఆ బ్యాంకులు అయన బిజినెస్ నడుపుకుంటాడు ఎస్·టి·లకు ఇవ్వరు· వాళ్లు త్రవ్వించిన ఎక్కడో నూటికి ఒక బావి ఉంటే దానికి కరెంటుకి ఇవ్వరు· ఎస్·టి·లు బాగుపడడం లేదు· డిమాండులో చెపుతున్నవి అసత్యాలండి· మీరు కేటాయించినది ఏదో ముష్టిలాగ పడేశారు· ఆ పడేసిన దానిని అయినా సక్రమంగా ఎస్·సి·లకు ఎస్·టి·లకు అందేట్లు చూడాలని ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను· ఇక దారిద్ర్య నిర్మూలన కోసం అని 1500 లక్షలు కేటాయించాము అని చెప్పారు· అంటే దానితో దారిద్ర్య నిర్మూలన అవుతుందా· ఒక్క సెంటెన్సు వ్రాసేశారనుకోండి· దారిద్ర్య నిర్మూలనకి మీరు ఏమి చేస్తారు? మీరు వ్యవసాయ భూములు ఇస్తున్నారా? వారికి లోన్సు

ఇస్తున్నారా? వారికి కుటీర పరిశ్రమలు ఇస్తారా? ఈ పద్దుల క్రింద అన్నిటికి సూన్యం పెట్టి ఈ మొత్తానికి ఒకటే సెంటెన్సులో చెప్పారు· అసలు మీరు ఇచ్చేదే ముష్టి అంటే బోగస్ ఎస్·సి·లు ఎస్·టి·లు ఈ వచ్చినది దిగమ్రింగే వారు రెడ్డి పోయి కొండ రెడ్డి అంటాడు, కాపు పోయి కొండ కాపు అంటాడు· 1985 నుంచి దీనిమీద ఎంత చెప్పినా లాభం లేకపోయింది· కాంగ్రెస్ గౌరవ సభ్యులు కూడా ఉన్నారు· మేమంటే అప్రోపిషన్ వారము· మీ పాలక పక్షం వారు చెప్పినా మీరు గుర్తించరా? పోయిన సంవత్సరం రెడ్యానాయక్‌గారు కూడ చెప్పారు· ఈ ఎస్·సి·ఎస్·టి· బోగస్ సర్టిఫికెట్లు కాన్సిల్ చేయడమే కాకుండా వారు ఎందులో ఉద్యోగము సంపాదించుకున్నా వారిని సస్పెండు చేసేటటువంటి ఒక బిల్లును అసెంబ్లీలో పెడతాము అన్నారు· ప్రామిస్ చేశారు· దొంగ సర్టిఫికెట్లు సంపాదించుకున్న వారిమీద ఎందుకు మీకు ప్రేమ· ఈ అసెంబ్లీ ముగించే లోపల ఆ బిల్లును తీసుకువచ్చి పెట్టాలని కోరుతున్నాను· మీ జవాబులో చెప్పాలని కోరుతున్నాను· ఇకపోతే ట్రయిబల్ వెల్ఫేరును సోషల్ వెల్ఫేరును బ్రేఫర్‌కేట్ చేస్తామన్నారు· మా ట్రయిబల్ వెల్ఫేర్ మినిష్టరుగారు బ్రేఫర్‌కేషన్ అయిపోయిందనే అన్నారు· కాని ఇంతవరకు ఫైలు సెక్రటేరియట్‌లో సి·ఎం·గారి పేషీలోనే ఉంది· ఏమిటి? శ్రీకాకుళం చివరలో సి·ఎం·గారు ఉన్నారా, మహారాష్ట్ర చివరలో సోషల్ వెల్ఫేర్ సెక్రటరీ ఉన్నారా? ఎంత దూరము? ఆ ఇద్దరి మధ్య తిరుగుతున్నదట ఫైలు· మీరు ఏదో గతములో అంటే సబ్-ప్లాను నాలుగు ప్లేసులు ఇచ్చారు· అది కేంద్రం ఇచ్చింది· మీరు ఇచ్చింది కాదు· రెగ్యులర్ ట్రయిబల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు, వారికి సబ్ ప్లాను వర్కు లోడు కాబట్టి వారికి ప్రతి పోలసీ మేటరు ఫైలు రావాలి· సోషల్ వెల్ఫేర్ సెక్రటరీగారికి వెళ్ళి రావాలి· ట్రయిబల్ వెల్ఫేర్ డైరెక్టరేటువారు ఏమి చేస్తారు? సోషల్ వెల్ఫేర్ సెక్రటరీ గారు ఎస్·సి·, బి·సి·, వెల్ఫేర్ ఉంచుకుని ట్రయిబల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు సబ్ ప్లానుకి సెపరేట్ సెక్రటేరియట్ లెవెల్‌లో సెక్రటరీని డైరెక్టరేటులో కమీషనర్‌ని పెట్టారో ఎక్స్ అఫిషియో సెక్రటరీ ఇచ్చారో లేదో ఇవ్వకపోతే ఇవ్వండి· డిపార్టుమెంటును బ్రేఫర్‌కేట్ చేయండి· ఇప్పుడు డిమాండులో అనత్యాలు మీరు చెప్పి ఈ రాష్ట్రంలో ఉన్న హరిజన, గిరిజన ప్రజానీకాన్ని మోసగించవలరెమో గాని మమ్ములను మోసము చేయలేదు· వేను చెప్పిన ప్రధానమైన సూచనలకు ముగింపులో మీరు జవాబు చెప్పాలని కోరుతున్నాను· గిరిజన శాఖ మాత్యులు, మంత్రిగారు కూడ రిజర్వేషను కోటాలో వచ్చినవారే మనం అంతా ఆ వర్గాల రిజర్వేషన్ నుంచి సభలో అడుగు పెట్టాము కాబట్టి గుండె మీద చేయి వేసుకుని అత్మ విమర్శ చేసుకుని న్యాయమైన ఈ సూచనలను అంగీకరిస్తారని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షా, మీకు ధన్యవాదాలు తెల్పుకుంటూ ముగిస్తున్నాను·

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:- సమావేశము సాయంకాలము 4-30 గంటలకు వాయిదా వేస్తున్నాను·

(సభ సాయంత్రము 4-35 గంటలకు తిరిగి సమావేశమైంది)

(మిష్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానములో ఉన్నారు)

సోషల్ వెల్ఫేర్ డిమాండు మీద చర్చ

శ్రీ వి· రామయ్య:- అధ్యక్షా, ఈ సాంఘిక సంక్షేమం పట్ల అందరం శ్రద్ధ వహించవలసిన అవసరం ఉంది· కేటాయింపులు చూపినట్లయితే ఇప్పుడు ఉన్నటువంటి ద్రవ్యోల్బణము కానివ్వండి· లేకుంటే పెరిగిపోతున్న ధరలు కానివ్వండి· అట్లాగే రూపాయి విలువ 11 పైసలు పడిపోయింది· ఈ అంశాలను కూడా దృష్టిలో పెట్టుకొని ఈ కేటాయింపులను మనము చేసినట్లయితే ఈ కేటాయింపుల వల్ల వచ్చేటటువంటి ఫలితాలు ఎట్లా ఉంటాయో కూడా మనము ఊహించుకోవచ్చు· రూ· 462,90,93,000 కేటాయింపులు చేశారు· వీటిలో రూ· 50 కోట్ల లేదా రు· 60 కోట్ల ఎస్టాబ్లిష్‌మెంట్ ఖర్చుల క్రిందనే పోతాయి· ఆ మిగతా వాటితో వివిధ రకాల సంక్షేమాన్ని చూడవలసిన అవసరం ఉంది· ఇక అది ఎంత సక్రమంగా అమలుజరుగుతామో, మనము ఊహించిన ఫలితాలు ఉంటాయో లేదో కూడా ఊహించుకోవలసిన అవసరం ఉంది· ఉదాహరణకు చూడండి విద్య ప్రధాన కంపోనెంట్‌గా ఇందులో ఉన్నది· ఇప్పుడు ప్రిమెట్రిక్ విద్యార్థులకు హాస్టల్స్‌లో రూ· 150 స్కాలర్‌షిప్ ఇస్తున్నారు· అంటే రోజుకి రూ· 5 అన్న మాట· పూటకి రూ· 1-65 పైసలు· రెండు ఇడ్లీ ఖరీదు రూ· 3-00· ఇంతకంటే తక్కువ లేదని నా ఉద్దేశం· అంటే పూటకు ఒక ఇడ్లీ తిని చదవుకోవలసిన పరిస్థితి ఉన్నది· అందువల్ల దీనిని ప్రభుత్వం వారు పరిశీలించాలని చెప్పి నేను కోరుతున్నాను·

(ఇంటరప్షన్స్)

వారు విన్నా వినకపోయినా ఇది ప్రభుత్వ బాధ్యత అదివారు చూసుకోవాలి· చెప్పవలసిన బాధ్యత మాది, అందువల్ల చెపుతున్నాము· వారు వింటారో వినరో వినకపోతే అది వారు తెలుసుకోవలసి ఉంది· తరువాత స్టూడెంట్స్ మేనెజ్‌మెంట్ హాస్టల్సు ఉన్నాయి· ఒక ముగ్గురు కాలేజీ స్టూడెంట్స్ కలిసి ఒక రూములో చేరి - ఈ ముగ్గురు స్టూడెంట్స్ మేనేజ్‌మెంట్ హాస్టల్స్‌లో ఉంటే ఈ విద్యార్థులకు కనీసం రూమ్ కావాలి· ఈ విధముగా ఒక రూములో ఆ ముగ్గురు ఉంటే గాని వారు లెక్క చూసి ఇవ్వరు· ఆ ముగ్గురూ ఉంటే 3 50 ··· 150 అద్దె ఇవ్వవలసి ఉంటుంది· ఆ రూ· 150 తక్కువకు ఏ రూము రాదు· ఇంకా ఉంటే ఎక్కువే ఉంటుంది· ఆ రూ· 50 పోగా రూ· 250లో, వారికి ఇచ్చేటటువంటి రూ· 150 లలో బోర్డింగు, ఇతరత్రా ఛార్జీలకు మిగులుతుంది· బాగా వయస్సు వచ్చిన కాలేజీ స్టూడెంట్స్ కూడా రూ· 1-65 పైసలు పూటకి గడువుకోవలసి పరిస్థితి ఉంది· ఇది వాటికి సంబంధించిన విషయం· అలాగే హాస్టల్స్ విషయములో వారికి ఇచ్చేటటువంటి రూ· 10/- తలనూనెకు గాని, సభ్యులకు గాని ఇస్తే అందులో కూడా కోతలు పెట్టి నాసి వస్తువులు వారికి సరఫరా చేస్తూ ఉన్నారు· అది కాదు· ఆ రేటును పెంచవలసిన అవసరం ఉంది· స్కాలర్‌షిప్ రేట్స్ కూడా నేటి ధరలకు అనుగుణ్యంగా పెంచవలసిన అవసరం ఉంది·

ఇక్కడ చాలామందికి ఇవన్నీ అడుగుతూ ఉంటే ఈ తిండి కోసమే హాస్టల్స్‌కి వచ్చినట్లుగా కొంతమంది అనుకోవచ్చు· మా పిల్లలు ఎప్పుడూ కూడా తిండి కోసమే హాస్టల్స్‌ఇ రావడం లేదు· చదువుకోసం వస్తున్నారు· రిజల్ట్స్ కావాలి· ఈ రిజల్ట్స్ ఎక్కువ చేసే దానికోసం ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు అన్నీ తీసుకుంటున్నారా, ఆ

విధంగా తీసుకోవాలి. ఈ మధ్య – గత సంవత్సరం, ఈ సంవత్సరం కొంత స్పెషల్ కేర్ కూడా తీసుకుంటూ ఉన్నారు. ఈ స్పెషల్ కేర్ హాస్టల్స్‌కి, హాస్టల్స్‌లో ఉంది. 9, 10 తరగతులు చదివేటటువంటి స్టూడెంట్స్‌ను అందరికి చేర్చి ఒక ప్రత్యేకమైన శిక్షణ వారికి ఇవ్వడం ద్వారా రిజల్ట్స్ కూడా పెరుగుతూ ఉన్నాయి. అట్లాగే రెసిడెన్షియల్ స్కూల్స్‌లో కూడా రిజల్ట్స్ ఎస్.టి., ఎస్.సీల లోనే రేంక్స్ కూడా వచ్చినటువంటివి ఉన్నాయి. అందువల్ల అన్ని సదుపాయాలు, వసతులు కల్పించినట్లయితే యి రిజల్ట్స్ బాగానే వస్తాయి. బాగా ర్యాంక్సు తెచ్చుకోగలరని రుజువు అవుతోంది. కాబట్టి, ప్రభుత్వం ఆ ఏర్పాట్లను చేయవలసి వున్నది. తరువాత, మృదాప్యపు పెన్షన్లు వున్నాయి. వున్నది కాని, ప్రభుత్వ కాలంలో పూర్తి చేశారా? 30 రూపాయలు ఇస్తున్నామన్నారు ఎగ్రికల్చరు లేబర్‌కు, 60 ఏళ్ళు వచ్చి వారికి, వితంతువులకు ఇస్తున్నారు. సమాజంలో వారు 40-50 ఏళ్ళు చమటను, రక్తాన్ని అంతా కూడా పంచి సమాజానికి జాతీయోత్పత్తి పెంపొందించడానికి వారి కృషి వున్నది. అటువంటి వారు మృద్ధాప్యం వచ్చిన తరువాత ఏ దిక్కూ లేని పరిస్థితి సమాజంలో వుండకూడదు. వారు తమకు ఏ దిక్కు లేకుండా పోయిందనుకోకుండా గంజీనీరు త్రాగడానికి అవకాశం కల్పించడం సమాజం యొక్క బాధ్యత. సమాజానికి బాధ్యత వహించే ప్రభుత్వం బాధ్యత; యీ బాధ్యతను గుర్తించి 30 రూపాయలు యిస్తున్నారు. ఇందాక లెక్కల ప్రకారం మాస్తే గంజినీరు కూడా త్రాగడానికి రాదు. ఈ మృద్ధాప్య పెంఛన్లను పెంచవలసిన అవసరం వున్నది. మృద్ధులకు అందరికి యివ్వవలసి వున్నది. 30 రూపాయలు గంజీనీరు త్రాగడానికి సరిపోను కనుక నేరుగా 100 రూపాయలు యివ్వవలసిన అవసరం వున్నది. ఈ పెన్షన్లు కూడా సక్రమంగా అమలు జరగడంలేదు. చాలామందికి మూడు నెలలు, నాలుగు నెలల నుంచి రాకుండా వున్నాయి. అది ఏమిటంటే, నీవు చనిపోయావు అంటున్నారు. బ్రతికే వున్నారు; పంపినటువంటి రశీదు మీరు తీసుకోలేదు కాబట్టి మాకు తిరిగి రాలేదు కాబట్టి, చచ్చిపోయావు అనుకుంటున్నాము అంటున్నారు. ఆ విధంగా కొన్ని జిల్లాలో లక్షలాది రూపాయలు గత సంవత్సరం మృద్ధాప్యపు పెన్షన్లకు కేటాయించిన డబ్బు మురిగిపోయాయి. అన్ని గమనంలో వుంచుకుని పూర్తిగా చెప్పమనండి? అందుకని, యీ మృద్ధాప్యపు పెన్షన్లు అమలు జరపడంలో కూడా ప్రభుత్వం కావాలని, ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నదా? లేక అధికారుల యొక్క అలసత్వంవల్ల జరుగుతున్నదా? కేటాయింపులను సక్రమంగా అమలు జరపకపోవడంవల్ల లక్షలాది రూపాయలు మురిగిపోయి, ఖర్చు కాకుండా వున్నాయి. అది చాలా అన్యాయం. సవరించవలసి వుంది; సవరించండి? అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాం. ఇప్పుడు, గ్రామసీమలకు, గిరిజన ప్రాంతాలలో, ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనుల సంక్షేమం కోసం గిరిజన కార్పొరేషన్‌లు పెట్టారు. మంచిదే – అక్కడ భూస్వాముల నుంచి దోపిడీ చేసే పెద్ద పెద్ద వ్యాపారస్తుల నుంచి వారికి రక్షణ కల్పించాలనే ఉద్దేశ్యంతో పెట్టిన మాట వాస్తవమే. కాని జరుగుతున్నది ఏమిటంటే, చింతపండు, చీపుర్లు, జీగురు, విప్పపువ్వు యిటువంటి వస్తువులన్ని వున్నాయి. అవన్ని వారు, కొండల్లో కానల్లో, అడవుల్లో వెళ్ళి కష్టపడి సేకరించుకుని రావాలి. అవి తెచ్చిన తరువాత, బయట ధరలకంటె కారు చౌకగా గిరిజన కార్పొరేషన్ గిరిజనుల దగ్గర కొంటున్నది. గిరిజనులను రక్షించాల్సిన కార్పొరేషన్ గిరిజనులను భక్షించే వర్య తీసుకుంటున్నది. చింతపండు ఉదాహరణకు చెప్పుతాను. చింతపండు కె.జి. రెండు రూపాయలకు తక్కువగా కొంటున్నది. వ్యాపారస్తులు వినిమయదారులకు ఎంతకు అమ్ముతున్నారంటి రు. 15-20 లకు

తక్కువగా అమ్మడంలేదు· ఇంకొకటి వారు ఎక్కడ అయితే గిట్టుబాటు ధర వుంటుందో అక్కడ అమ్ముకోవడానికి అనుమతించడంలేదు· బెట ఎక్కడికైనా పోయి అమ్మకూడదు· అమ్ముకున్నా 2·00 రూపాయలు; రు· 1·50 పైసలకు అమ్ముకోవాలనీ అంటున్నది; యిది రక్షించే పనా అని అడుగుతున్నాను· ఒరిస్సా, మధ్యప్రదేశ్ బార్డర్స్‌లో చింతపండు 90–80 పైసలకే అమ్ముతున్నారు· చింతపండు ఇక్కడి వ్యాపారస్థులు అందరు అక్కడికి వెళ్ళి, కొనుకొచ్చుకొని వారు అమ్ముకుంటున్నారని అధికారులు అంటున్నారు· మమ్మల్ని ఏమి చేయమంటారు అని వారంటున్నారు· ఇక్కడ చారికి పట్టిక, ప్రభుత్వానికి పట్టిక ఏమిచేయాలి అని అడుగుతున్నాను· అందుకనీ, ఆ గిరిజన కార్పొరేషన్ రు· 4; రు· 5లకు కొని సివిల్ సప్లయిస్ ద్వారా అమ్మించినట్టయితే వినియోగదారులకు సరసమైన దరలకు యివ్వవచ్చు· మరియు గిరిజనులకు గిట్టుబాటు ధర దొరుకుతుంది· అందువల్ల యీ నర్య ఏమైనా తీసుకుంటారా? అది తీసుకోకపోతే, మధ్యప్రదేశ్, ఒరిస్సా ప్రభుత్వాలతో మాట్లాడి ఆ విధంగా కారుచౌకగా అమ్మే పరిస్థితి లేకుండా చూడాలి· యీ రెండు కాకుంటె, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి అక్కడ సంబంధం వుండె రాష్ట్రాలతో మాట్లాడి, గిరిజనులకు న్యాయం జరిగే ఒక నేషనల్ పాలసీని ఏర్పాటు చేయాలి· యిది ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని కోరుతున్నాను· ఇప్పటికే కులాంతర వివాహాలు చేసుకుంటె ప్రభుత్వం ప్రోత్సాహకాలు యిస్తున్నామంటున్నారు· నిజమే మూడు వేల రూపాయలు యిస్తున్నది· కులాంతర వివాహాల వల్ల సమాజంలో తరతమభేధం లేకుండా పోయేందుకు ఉపయోగపడుతుంది· నేను చెప్పేది ఏమిటంటే, కులాంతర వివాహం చేసుకున్నవారికి జీవితానికి ఒక గ్యారంటీ కావాలి; అందువల్ల, ఆ ఇద్దరిలో ఒకరికీ ప్రభుత్వ ఉద్యోగం యివ్వడం అవసరం· మూడు వేల రూపాయలతో పని కాదు· ప్రభుత్వపరంగా ఉద్యోగం కల్పించినట్టయితే జీవితానికి గ్యారంటీ వుంటుంది; కలసి మెలిసి నమ్మకంతో జీవించడానికి వీలుంటుంది· ఎక్కువ నమ్మకంతో వుండడానికి వీలు వుంటుంది· ఇటువంటి చర్య తీసుకోండి? సంఘంలో మార్పులు రావడానికి వీలుంటుంది· మహిళలకు అనేక పథకాలు చెప్పారు· కాని అవి ఎక్కడా వున్నట్లు మనకు కనిపించదు· వాటికి సంబంధించిన ప్రచారం లేదు· ఫలానా అవకాశం మాకు వున్నదని వారికి తెలియదు· అటువంటి ప్రచారం శాఖ ద్వారా గానీ, ప్రభుత్వపరంగా గాని జరగడంలేదు· అందువల్ల కేటాయించిన డబ్బులు ఎక్కడ పోతున్నాయో తెలియదు· అందువల్ల ప్రత్యేకమైన పర్యవేక్షణ అవసరం· గర్భవతులకు 900 రూపాయలు యిస్తున్నామని అన్నారు ఈ పథకం మాయం అయిపోయిందో గంగలో కలిసిందో తెలియదు· ఎంతమందికి యిచ్చారో చెప్పండి? అప్లికేషన్స్ ఎన్ని వచ్చాయి మీకు? ఎవరికి యిచ్చారో చెప్పండి? ఏమీ లేదు· పథకం పేరు చెప్పి, పేద స్త్రీలకు పెద్ద ఆశలు కల్పించారు· ఆ పథకం ఎక్కడ పోయింది? అంతకు లేకుండా పోయింది· వెయ్యిమందిలో 30, 40 మందికి యిచ్చారు· ప్రజలకు యిచ్చిన మాట ప్రకారం దీన్ని అమలుపర్చడానికి కేటాయింపులు ఎక్కువ చేయవలసిన అవసరం వున్నది· బలహీనవర్గాలు, వెనుకబడిన తరగతులు వున్నాయి; రజకులున్నారు; వారు సక్రమంగా వృత్తి చేసుకొనడానికి సరైన వసతి లేకుండా వుంది· అటువంటి సందర్భంలో వారికి ఏమి రక్షణ కల్పిస్తున్నదో చెప్పండి· దోబీఖానాలు ఒక్క మేజర్ పంచాయతీలలోనే ఏర్పాటు చేస్తున్నారు· మిగతా గ్రామాలలో వుండె వారికి అటువంటి అవకాశం లేకుండా వున్నది· ఆ వృత్తి భద్రత ఎట్లా కల్పిస్తున్నారని అడుగుతున్నాను· వారికి ఎక్కువగా

కేటాయింపులు చేయాలని మిమ్మల్ని కోరుతున్నాను. రిజర్వేషన్స్ ఉన్నాయి - వీరు గమనించాలి. ఎక్కడా అనుకున్న ప్రకారంగా అనేక డిపార్ట్‌మెంట్స్‌లో రిజర్వేషన్ ఎందుకు అమలు జరపడంలేదు. గత సంవత్సరమే, 234 జీవోను ప్రభుత్వం జారీ చేసింది. ఇప్పటికే ఎక్కడ్నైనా బాక్‌లాగ్ వుంటి, వెంటనే నింపండి? కాని అమలుపండి జీవో వున్నట్టుగా, వచ్చినట్టుగా చాలా చోట్ల జిల్లా అధికారులకు కానివ్వండి, శాఖాధిపతులకు కానివ్వండి తెలియనే 4.50 తెలియదు. అసలు స్పందనే లేదు. ఈ విధంగా రిజర్వేషన్స్ కూడా అమలుజరుగకుండా పో. వున్నాయి. రిజర్వేషన్స్‌ను అమలుచేయకుండా వున్న అధికారులను శిక్షించడానికి ఎలులేకుండా ఉంది. అవిధంగా వారిని ఫనిష్‌చేయకుండా వుంటే ఈవిధానం యిలాగే కొనసాగుతూ వుంటుంది. రిజర్వేషన్స్ ఎక్కడయితే అమలుజరుగనేదో, ఎవర్నైతే ఉదాసీనంగా వ్యవహరించారో వారందరి పైన చర్యలు తీసుకోవలసిన అవసరం వున్నది. అప్పుడే రిజర్వేషన్ విధానం సక్రమంగా అమలుజరగడానికి అవకాశం వుంది అని ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

(బెల్)

వారు ఈ విషయాన్ని గమనంలోకి తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, సంచార న్యాయస్థానాల విషయం తమకు కూడా తెలుసు. అవి ఏమి చేస్తున్నాయి? ఆ శాఖకు ఎంత కేటాయించాము? ఈ సంచార న్యాయ స్థానాలు ఎన్ని కేసులను పరిష్కరించాయో చెప్పమనండి. రోజూ ఎన్ని దాడులు, అత్యాచారాలు, దొపిడీలు, మానభంగాలు జరుగుతున్నాయి? ఎక్కడ విచారించారో ఎంతమందికి శిక్షవేశారో చెప్పమనండి? ఇప్పటికే గ్రామసీమలలో, అక్కడి హోటల్స్‌లో అగ్రకులాల వారికి, హరిజనులకు వేరుగా గ్లాసులు వుంటున్నాయి. అస్పృశ్యత పోయినట్లా, వున్నట్లా? సాంఘికసంక్షేమ శాఖ ఏమి చేస్తోంది? వారు తలవంచుకోవలసిన పరిస్థితి వుంది. సంచార న్యాయస్థానాలు ఏమి చేస్తున్నాయి? ఇవి సంచారం చేయడం తప్ప న్యాయం మాత్రం చేయలేకపోతున్నాయి. కాబట్టి ప్రభుత్వం వీటన్నింటిని దృష్టిలో వుంచుకోవలసిన అవసరం ఎంతయినా వుంది. అధ్యక్షా, చాలా ముఖ్యమైన పాయింట్ మరొకటి మనవి చేస్తాను.

ఇళ్ల స్థలాల సంగతి తమకు కూడా తెలుసు. ముఖ్యంగా కొస్తా జిల్లాలలో ఈ సమస్య ఎక్కువగా వుంది. మిగతా చోట్ల కూడా ఈ సమస్య వుంది. కానీ గత రెండేళ్లలో ఎక్కడ్నైనా ఒక్క ప్లాట్ అయినా అక్వయిర్ చేసి ఈ ప్రభుత్వంవారు క్రొత్తగా యిచ్చారా అని అడుగుతున్నాను. లెక్కలు చెబుతారా? ఎంత సర్‌ప్లస్ ల్యాండ్ ప్రభుత్వం పంచిపెట్టింది? మీరు అక్వయిర్ చేసి యిచ్చింది ఎంత? ఏమీ లేదు. ఈ సంవత్సరం రూ. 24 కోట్లు అందులో పెట్టారు. ఇది పాత బాకీలకే పోయే అవకాశం వుంది. మీరు క్రొత్తగా యిచ్చింది ఏమీ లేదు. ఈ సమస్య పరిష్కారానికి మీరు చాలినంత డబ్బు కేటాయించవలసిన అవసరం వుంది. ఇందులో ఒక సమస్య యిమిడి వుంది. ల్యాండ్ అక్వయిర్ చేసి పేదలకు కేటాయించినప్పుడు కోర్టులకు పెడుతున్నారు. ఈ కోర్టు కేసులు తేలడానికి రెండు, మూడు నుండి పది సంవత్సరాల దాకా నానుతున్న సంఘటనలు వున్నాయి. ల్యాండ్ అక్విజిషన్ కేసులు కోర్టు పరిధిలోనికి రాకుండా వేసినప్పుడే యిది సాధ్యమౌతుంది అనేది ఆచరణలో తేలిన సత్యం.

గృహనిర్మాణం విషయంలో ఒక్కొక్క గృహానికి రూ· 8,000 కేటాయిస్తున్నారు అధ్యక్షా· ఆదాయపరిమితి రూ· 4,200 వున్న పేదలు ఇళ్లు కట్టుకోలేని పరిస్థితి ఏర్పడింది· పేదవారికొరకు వుద్దేశింపబడిన ఈ యొక్క గృహనిర్మాణపథకం సరిగా అమలు జరగడం లేదు· అన్ని ధరలూ పెరిగాయి· సిమెంట్, స్టీల్, ఇటుక, ఇసుక, కలప అన్ని ధరలు విపరీతంగా పెరిగాయి· అటువంటప్పుడు రూ· 8,000 కేటాయిస్తే ఈ పథకం సక్రమంగా అమలుజరుగుతుందా? యూనిట్‌కాస్ట్ కనీసం రూ· 15,000కు అయినా పెంచకపోతే, అసలుసిసలైన, అట్టడుగున్న వున్న పేదలకు ఉపయోగకరంగా వుండదు· ప్రభుత్వం యూనిట్‌కాస్ట్‌ను రూ· 15,000 కు పెంచవలసిందిగా కోరుతున్నాను· ఇన్ని లక్షల ఇళ్లు కట్టిస్తున్నాము అంటూ చెబుతున్నారు· మంచిదే· 1992-93 సంవత్సరానికి ఎన్ని లక్షల ఇళ్లు మీరు కేటాయించారు? ఎన్ని కట్టబోతున్నారు? చెప్పమనండి·

వేనుకబడిన తరగతుల వారిలో మత్స్యకారులు కూడా వున్నారు· తమ జిల్లాలో కూడా చాలామంది మత్స్యకారులు వున్నారు· వారికి పడవలు యిచ్చారా? నెట్స్ యిచ్చారా? ఏమి యిచ్చారు? సంక్షేమం అంటూ పేర్లు మాత్రం పెడతారు· వెనుకబడిన తరగతుల సంక్షేమం, బిసి సంక్షేమం, యస్‌సి సంక్షేమం, యస్‌టి సంక్షేమం, ఇలా అనేక పేర్లున్నాయి· 1990లో తుఫాను వచ్చినప్పుడు పడవలు, వలలు కొట్టుకుపోయాయి· ఇప్పటికి ఒక్క పడవ అయినా పునరుద్ధరించారా, యిచ్చారా అని అడుగుతున్నాను· ఒక్క వల అయినా యిచ్చారా అని అడుగుతున్నాను· పథకాల పేరుకు మాత్రం ఎన్నో వున్నాయి· పథకాలను గురించిన సారస్వతం టన్నుల కొద్దీ వుంది· వెనుకబడిన తరగతుల వారి దారిద్ర్యాన్ని ఈ పథకాల ద్వారా వీసమెత్తు కూడా తగ్గించలేకపోతున్నారు· లోపం ఎక్కడ వుందో ఆలోచించండి·

(బెల్)

అధ్యక్షా, పథకాలకు కొదవ లేదు· రాజీవ్‌గాంధీగారు ప్రధానమంత్రిగా వున్న చివరి రోజుల్లో ఒక మాట చెప్పారు· మీ అందరికి కూడా గుర్తు వుండే వుంటుంది· మనం పథకాలకు యిచ్చే డబ్బులో రూపాయికి 15 పైసలు కూడా అసలు చెందవలసిన వారికి చెందడం లేదని స్వర్గీయ రాజీవ్ గాంధీ చెప్పారు· మిగతా డబ్బు ఎవరికి పోతోందో అయనే చెప్పారు· మధ్యదళారీలకు, స్వార్థపరులకు, వారిని రక్షించే అధికార యంత్రాంగానికి పోతున్నది· ఆ విధంగా భుజించడానికి అవకాశం యిస్తే కోట్లాది రూపాయలు దండగ కాకుండా మరేమవుతుంది? అందువలన ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో చేయవలసిన అవసరం వుంది· కేవలం కేటాయించినంత మాత్రాన సరిపోదు·

ఛైర్మన్:– ఇప్పటికే చాలా టైమ్ అయింది·

శ్రీ పి· రామయ్య:– అధ్యక్షా, చివరిగా ఒకమాట చెబుతాను· సోషల్‌వెల్ఫేర్‌లోనే పేదలకు భూమిని కొని యిచ్చే పథకం ఒకటి వుంది· పథకం మంచిదే· కాదనడంలేదు· దమ్మిడీ ఖర్చు కాకుండా పేదలకు భూమిని పంచిపెట్టే మార్గం మేము చెబుతాము· చాలామంది భూస్వాములు ప్రభుత్వ భూములను వందల, వేల ఎకరాల భూములను

ఆక్రమించుకొని వున్నారు. ఆ విషయం మీకు పట్టదా? ఆ విషయం ఎప్పుడయినా ఆలోచించారా? వారి చేతుల్లో నుండి ఆ భూములను బయటకు లాగి పేదలకు పంచండి. అదీ సంక్షేమం. మీరు దాని టోలీకి పోరు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి భూములను కొని యిస్తాము, రండి అని చెబుతున్నారు. అది సాధ్యమా. అమలుజరుగుతుందా? ఆ విధంగా యిప్పటికి ఎంత యిచ్చారో చెప్పమనండి? మిగులు భూముల విషయంలో సక్రమమైన చర్యలను తీసుకొని అమలు చేయండి. చట్టాలకు ఎన్ని లొసుగులు వుండాలో అన్ని లొసుగులు వున్నాయి. వాటిని సవరించి చట్టాలను సక్రమంగా అమలు చేయండి. కాస్త భూమి వస్తుంది. ఆ విధంగా సంక్షేమ కార్యక్రమాలలో ఒక భాగంగా అమలు చేస్తే, డబ్బు ఖర్చు కాకుండా ఉంటుంది. ఈ విధానం ప్రభుత్వం చేపట్టదు. ఎందుకు చేపట్టదు?

అట్లాగే వేతనాలు ఉన్నాయి. ఈ రోజు టేబుల్ మీద పెట్టారు. గ్రామసీమలలో వ్యవసాయ కార్మికులకు, చేనేత కార్మికులకు వేతనాలు ఉన్నాయి. వీటిని అమలు చెయ్యడానికి ఎంత ఖర్చవుతుంది చెప్పమనండి. అమలు చెయ్యరు. ప్రభుత్వ భూములు పేదలకు ఇవ్వండి. వేతనాలు ఇవ్వండి. ఈ విధంగా చర్య తీసుకుంటే, ఇంతకంటే సంక్షేమం ఏం కావాలి? డబ్బు ఖర్చు కాకుండా చేసేవి వదలి పెట్టి, ఎన్నో వందల కోట్ల రూపాయలు కేటాయించినా ఫలితం ఏముంది? ఇన్ని సంవత్సరాలుగా కేటాయిస్తున్నారే, ఇదంతా ఎక్కడకు పోయింది? దరిద్రం అట్లాగే ఉంది. ఎన్ని పథకాలు వేసినా దరిద్రం నుంచి బయట పడేయలేకపోతున్నాము. ఇది గమనించాలి. ఆ పని చెయ్యరా? ఈ రోజు కాకున్నా రేపయినా ఆ కష్టజీవులు అమలు జరిపించుకుని తీరుతారు. వారు ముందుకు రావలసి ఉంటుందని హెచ్చరిస్తూ. నాకే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలతో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. జయపాల్:– అధ్యక్షా, 1992-93 బడ్జెటులో ఈ రాష్ట్రంలోని ఎస్.సిలకు 5.00 రు. 2.4 కోట్ల ప్లాన్ క్రింద కేటాయించారు. దాదాపుగా ఎస్సాబ్లీష్‌మెంట్ ఛార్జెస్‌కు సా. రు. 17.23 కోట్ల ఖర్చవుతుంది. సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీము క్రింద దాదాపు రు. 17 కోట్ల కేటాయించారు. ప్లాన్ క్రింద ఎస్.సి., బి.సి., ఎస్.టి.లకు దాదాపు రు. 85 కోట్లు కేటాయించారు. ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రసంగంలో ఎ.పి. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో విద్యార్థుల పెర్‌ఫామెన్స్ గురించి చెబుతూ 10వ తరగతిలో స్టేట్ ఏవరేజ్ 46 శాతం అయితే రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 80 శాతం పాసయినారనీ, స్టేట్ లెవెల్‌లో మొదటి 100 ర్యాంకులలో వీరికి ర్యాంక్స్ వచ్చాయని తెలిపారు. అంతే తప్ప 1992-93లో ఎస్.సి., బి.సి., ఎస్.టి.లకు ఎటువంటి క్రొత్త స్కీములు ప్రకటించలేదు. బడ్జెటులో కూడా ఎటువంటి ప్రొవిజన్ పెట్టలేదు. ఈ సంవత్సరం డాక్టర్ అంబేద్కర్ సెంటినరీ ఇయర్ సందర్భంగా హరిజనుల అభివృద్ధి కోసం క్రొత్త స్కీములు పెడతారని ఆశించాము. కానీ ఆశ నిరాశ చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఎస్.సి., ఎస్.టి., బి.సి. హాస్టల్స్ పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. దాదాపు 989 హాస్టల్స్‌కు పక్కా భవనాలు లేవు. వీటికి ప్రొవిజన్ కూడా బడ్జెటులో లేదు. హాస్టల్స్ ప్రయివేట్ కొంపలలో ఉన్నాయి. వీటికి కరెంటు, లెట్రిన్ వంటి కనీస అవసరాలు కూడా లేవు. చాలా సోషల్ వెల్‌ఫేర్ హాస్టల్స్‌లో వార్డెన్స్ లేరు. ఇన్‌ఛార్జి వార్డెన్స్ ఉంటున్నారు. రెండు, మూడు హాస్టల్స్‌కు కలిపి ఒకరు ఉంటారు. ఈ మధ్య నేను నా నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంగా

జుక్కల్ అనే గ్రామంలో గవర్నమెంట్ గర్ల్స్ హాస్టల్‌ను మూడడం జరిగింది· సాయంత్రం 5 గంటలకు వెడితే అక్కడ మేట్రిన్ లేరు· ఇద్దరు వంట వాళ్లు, పది మంది బాలికలు మాత్రమే ఉన్నారు· మిగతా వారు ఎక్కడున్నారని అడిగితే, వారు ఆ ఊరి వారేనని, వస్తే వస్తారు, లేకపోతే లేదు అని చెప్పారు· సుమారు ఒకటిన్నర సంవత్సరం నుంచీ మేట్రిన్ లేరు· ఇన్‌ఛార్జ్ ఉన్నారు· చిట్యాల విలేజ్ ఉంది· అక్కడ మేట్రిన్ ఇక్కడ ఇన్‌ఛార్జిగా ఉన్నారు· నేను డి·డి· సోషల్ వెల్‌ఫేర్‌కు లెటర్ వ్రాశాను· రిప్లయ్ లేదు· సోషల్ వెల్‌ఫేర్ హాస్టల్స్‌లో పుస్తకాలు, నోట్‌బుక్స్ విషయంలో 7 నోట్ బుక్స్ మాత్రమే ఇస్తున్నారు· బాలికలను అడిగితే ఇంతవరకు బుక్స్ ఇవ్వలేదని అన్నారు· టెక్స్ బుక్స్ ఎకడమిక్ ఇయర్ ప్రారంభంలోనే ఇస్తున్నట్లుగా చెబుతున్నారు కానీ వాస్తవంగా అది అమలు కావడం లేదు· ఈ రెసిడెన్షియల్ స్కూల్సులో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను అడ్‌హాక్ బేసిస్ మీద నియమిస్తున్నారు· దీని వల్ల వారికి మంచి అవకాశం వస్తే వెళ్లిపోతున్నారు· కనుక పర్మనెంట్ స్టాఫ్‌ను పోస్ట్ చేసి సక్రమంగా స్కూల్స్‌ను నడిపించాలని కోరుతున్నాను· ప్రిన్సిపాల్, ఎ·పి· రెసిడెన్షియల్ స్కూల్స్ సెక్రెటరీ కూడా పర్మనెంట్ వారు కాదు· పర్మనెంట్‌గా నియమించవలసిన అవసరం ఉంది· స్టడీ సర్కిల్స్ ఉన్నాయి· మన రాష్ట్రంలో విశాఖపట్నంలో, హైదరాబాదులోనే ఉన్నాయి· వరంగల్‌లో కూడా ఒక స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలి· వరంగల్ తెలంగాణాలో హైదరాబాదు తరువాత విద్యావిషయకంగా కానీ మరొక విధంగా కానీ చాలా పెద్ద పట్టణము· కాకతీయ యూనివర్సిటీ, మెడికల్ అండ్ ఇంజనీరింగ్ కళాశాలలు, పాలిటెక్నిక్ ఉన్నాయి· ఎక్కువగా విద్యార్థులున్నారు· ఇక్కడ కూడా ఒక స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేస్తే ఎస్·సి·, ఎస్·టి·, బి·సి· విద్యార్థులు ఐ·ఎ·ఎస్·, ఐ·పి·ఎస్· కోచింగ్‌కు ప్రిపేర్ అవుతారు· హరిజన సేవా సహకార సంస్థల ద్వారా భూములను సిరుపేదలకు ఇస్తామనే స్కీము ఉంది· మా జిల్లాలో ఇది అమలు కావడం లేదు· మహబూబ్ నగర్ జిల్లాలో చాలా అవకతవకలు జరిగాయి అని వేరే జిల్లాలలో కూడా ఆపేశారు· ఇది భావ్యం కాదు· అప్లికేషన్స్ తీసుకుని కూడా ఇంత వరకూ ప్రాసెస్ చెయ్యడం లేదు· నేను జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎస్·సి· ఫైనాన్స్ కార్పొరేషన్‌ను అడిగితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి డబ్బు లేదని అన్నారు· ఎం·డిని అడిగితే ప్రపంచ బ్యాంకు నుంచి డబ్బు రాలేదని, వచ్చిన తరువాత ఇస్తామంటారు· ఈ విషయంలో అనవసరంగా వారిలో ఆశలు కల్పించినట్లు అవుతోంది· హాస్టల్స్‌లో ఉండే విద్యార్థిని, విద్యార్థులకు ట్రంకు పెట్టెలు, పుస్తకాలు, గ్లాసులు, బెడ్డింగ్ మెటీరియల్ ఇస్తారు· అవి నాసి రకమైనవి· ఈ స్కీము 1985-86 నుంచి అమలులో ఉంది· ప్రతి సంవత్సరము రు· 6 నుంచీ రు· 7 కోట్ల వరకూ ఖర్చు చేస్తున్నారు· కానీ బట్టల విషయంలో నాణ్యత లేదు· ఈ విషయంలో ఈ స్కీము ప్రారంభం నుంచీ ఇప్పటి వరకూ రు· 50, 60 కోట్ల వరకూ ఖర్చు చేసి ఉంటాము·

5·1C సా· ఆ విధంగా ప్రైవేటుగా కొనడం కంటే మనమే ఒక పరిశ్రమ స్థాపిస్తే ఆ పరిశ్రమలో నాణ్యత మనకు దక్కుతుంది· నిరుద్యోగులయిన ఎస్·సి·, ఎస్·టి· వాళ్లలో టెక్నికల్‌గా క్వాలిఫై అయిన వారికి ఉద్యోగం లభించడమే కాక మనకు అసెట్స్ కూడా మిగులుతాయి· రాష్ట్ర లెవల్లో టెక్నికల్ అధికారి ఉన్నారు· వారి పని బట్టలు పర్చేజ్ చేసి కుట్టడం దగ్గర నుంచీ సూపర్‌వైజ్ చేయాలి· కానీ వారు జిల్లాలో మాత్రం కనపడరు·

హెడ్ క్వార్టర్స్‌లో రాష్ట్ర రాజధానిలో ఉండడంవల్ల గ్రామాలలో నాసిరకం వస్తువులు ఇస్తున్నారు. దానిని ప్రివెంట్ చేయాలని కోరుతున్నాను.

జీవనధార బావులు మంజూరు అవుతున్నాయి. వాటికి ప్రభుత్వం వెంటనే కరెంటు కనెక్షన్ ఇస్తున్నది. మండల్‌వారీగా కోటా చూస్తే బావి పూర్తియిన సంవత్సరం వరకూ కరెంటు రావడంలేదు. రూ. 15 వేల లోపు ఉంటే జీవనధార ప్రాజెక్టుకు కరెంటు కనెక్షన్ ఇవ్వవలసి ఉంది. నా నియోజక వర్గంలో చాలా బావులున్నాయి. ఒక్కో బావి 15 వేలు 20 వేలు దాటుతోంది. ఎక్జిక్యూటివ్ డైరెక్టర్, ఎస్. సి. ఫైనాన్స్ కార్పొరేషన్ వారిని కలిస్తే వారు గవర్నమెంటుకి వ్రాసారు. కానీ ఎలాంటి సమాధానం రాలేదు.

ఉద్యోగాల విషయానికి వస్తే రూలాఫ్ రిజర్వేషన్ సరిగా అమలు జరగడంలేదు. కమీటి ఆన్ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ ఎ లెజిస్లేచర్ కమీటి వారు ప్రతి సంవత్సరం అనేక డిపార్టుమెంట్సులో ప్రభుత్వ, ప్రవేటు రంగ సంస్థలను ఇన్‌స్పెక్షన్ చేసినప్పుడు దేనిలోనూ రూలాఫ్ రిజర్వేషన్ అమలు చేయడంలేదని. చైర్మన్. ఎస్.సి. కమీటి వారు ప్రతి సంవత్సరం రిపోర్ట్స్ సబ్మిట్ చేస్తున్నారు. వీటికి ఫాలో అఫ్ యాక్షన్‌లేదు. ఈ రాష్ట్రంలో వివిధ డిపార్టుమెంట్సులో ఎన్ని ఖాళీలు హరిజనులకున్నాయో ఒక శ్వేత పత్రం ద్వారా తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

బి.సి.ల విషయానికి వస్తే ఎస్.సి.లకు ఏ విధంగా జీవనధార బావులు శాంక్షన్ చేస్తున్నారో అదే రకంగా వీరికి కూడా ఇవ్వాలని కోరుతున్నాను. ఇందులో కూడా చాలా మంది నాయి బ్రాహ్మన్స్, వాషర్‌మన్, ఫిషర్‌మన్, వడ్డర కూలాల వారున్నారు. వారికి కూడా ఎస్.సిలకు ఇచ్చినట్లు హౌసింగ్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఎం.ఎల్.ఏలకు ఇచ్చిన కోటాలో మాత్రం 30 శాతం బి.సిలకు ఇవ్వవలసిన అవసరం ఉంది. ఫిషర్‌మన్‌కు సపరేట్‌గా బి.సి వెల్ఫేర్ ద్వారా ఇస్తే బాగుంటుంది. వాషర్‌మన్ విషయంలో వరంగల్ జిల్లాలకు గత రెండు సంవత్సరాల క్రితం శాంక్షన్ అయిన దోబీఘాట్స్ ఇంతవరకూ పూర్తి కాలేదు. అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణం. ట్రైబల్స్ విషయానికి వస్తేదానిలో ట్రైబల్స్ సమస్యలు, వుమన్ సమస్యలు, ఎస్.సి వారి సమస్యలు దాదాపు ఒక మాదిరిగానే ఉంటాయి. కాబట్టి ఈ సమస్యలు సాల్వ్ చేయడానికి ముగ్గురు మంత్రులూ శాయశక్తులా కృషి చేస్తారని ఆశిస్తూ, నాకు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలుపుతూ కూర్చుంటున్నాను.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:- అధ్యక్షా, వుమన్ వెల్ఫేర్ సాంఘిక సంక్షేమ శాఖ ఈ డిమాండ్సు మీద నాకు అవకాశం ఇచ్చినందుకు మొదటిగా నీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మహిళా సంక్షేమం గురించేమయినా ఈ బడ్జెటులో ఉందా?

శ్రీమతి జి. కుతూహలమ్మ:- సభ్యురాలు ఉదయం హౌసులో లేనట్లున్నారు. ఉదయమే దీని గురించి చెప్పడం జరిగింది.

శ్రీమతి ఇ· సీతారావమ్మ:– ఆ సమయంలో నేను లేనులెండి· సరే ఈ బడ్జెటులో మాత్రం మాహిళా సంక్షేమం గురించి ఎక్కడా లేదు· ఈ రాష్ట్రంలో మహిళలు పురుషుల కన్నా ఎక్కువగా ఉన్నారనీ మనందరికి తెలుసు· సగభాగంగా ఉన్న మహిళలకు సంక్షేమ కార్యక్రమాల గురించి ఈ ప్రభుత్వం ఎంతవరకూ కేటాయించిందో మా ద్వారా మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను· ముఖ్యంగా ఈ రాష్ట్రం సక్రమంగా పరిపాలన చేయాలంటే మహిళా సంక్షేమం, సక్రమంగా సవ్యంగా జరిగితేనే సాధ్యం· పొద్దున నేను చెప్పాను· మహిళలకు ముందు అన్యాయం జరుగుతోంది· ఎలాంటి అన్యాయం అనేది చెప్పడం లేదు· ప్రతి ఒక్క విషయంలో చిన్నది కానీ, పెద్దది కానీ మాస్తుంటే అన్యాయంతో తల వంచుకోవలసిన పరిస్థితి ఉంది· ఈనాడు ఈ రాష్ట్రంలో జరుగుతోందని సభా ముఖంగా తెలియజేస్తున్నాను· మంత్రివర్యులు ఇక్కడే ఉన్నారు· మీ ఇచ్చామని చెబుతున్నారు· దీనిని బట్టి మాస్తే ఎక్కడా కేటాయించినట్లు లేదు· వృద్ధాప్య పెన్షన్స్ కానీ, విడో పెన్షన్స్, అగ్రికల్చర్ పెన్షన్స్ గురించి ఏమీ మెన్షన్ చేయలేదు· దానిని బట్టి మాహిళా సంక్షేమం ఎక్కడ జరుగుతోంది·?

చైర్మన్:– అగ్రికల్చర్‌లో మహిళలు ఎక్కడున్నారు?

శ్రీమతి ఇ· సీతారావమ్మ:– అగ్రికల్చర్‌లో మహిళలు కూడా ఉన్నారు· గ్రామాలలో మాహిలలు పని చేయకుండా అగ్రికల్చర్‌లో ఏ పని జరగదు· సోషల్ వల్ఫేర్, వుమన్ ఈ ఇద్దరు మంత్రులనూ అడుగుతున్నాను· సగానికి సగం పని చేసే వాళ్ళలో స్త్రీలున్నారు·

ల్యాండ్ సీలింగు విషయానికి వస్తే ఇంతకుముందు సోదరులందరూ చెప్పారు· భూములు ఎప్పుడు పంచిపెడతారు? అది ఎవరి చేతులలో ఉంది· ఇంతవరకూ నా నియోజక వర్గంలో సూరేపల్లి గ్రామంలో 6 సంవత్సరాల క్రితం ల్యాండ్ సీలింగులో·····

చైర్మన్:– ల్యాండ్ విషయం రెవిన్యూ డిమాండ్స్‌లో మాట్లాడితే బాగుంటుంది·

శ్రీమతి ఇ· సీతారావమ్మ:– పేదలకు ఇవ్వలేకపోయాము· మేము ఇవ్వలేక పోయాము· మీరయినా ఇస్తారా అని అడుగుతున్నాను· ల్యాండ్ సీలింగు విషయంలో ఎవరయితే శ్రీమంతులున్నారో వాళ్ళ చేతులలోను ఈ భూమి ఉంది· 10, 20 ఎకరాలు ల్యాండ్ సీలింగులో పోయిందని చెప్పుకుంటున్నా అది వారి చేతులలోనే ఉంది· నా నియోజక వర్గంలో మారేపల్లి, మేమవరం గ్రామాలలో వారి నౌకర్ల పేరు మీద, బావమరుదులు, మరదళ్ళు బంధువులందరి పేరు మీద 2, 3 ఎకరాలు వ్రాసుకుని వాళ్ళే చేసుకుంటున్నారు, బీదలకు ఏమి పంచి పెట్టలేదు· మాపార్టీ ప్రభుతంలో ఉన్నప్పుడు మేము చేస్తాము· మీరు చేయలేదని నేను చెప్పడం లేదు· మేము స్టే వెకేట్ చేయించాము· మీళ్ళీ మీరు వచ్చిన తరువాత మసిపూసి మారేడుకాయ చేసారు· ఎం·ఆర్·ఓ వెళ్ళి బీదలందరిని పిలిపించి గుర్తులు కూడా పాతిన భూమిలోకి వెళ్ళి మళ్ళీ స్టే తెచ్చుకున్న సందర్భాలు ఈ ప్రభుత్వంలో జరిగాయి· హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతులలో ఆడవారి పేరుతో ఉన్న వాటిని కూడా తీసుకున్నారు, ఇదా మహిళా సంక్షేమం?

ఛైర్మన్:– రెవిన్యూ డిమాండ్స్‌లో అడిగితే సమాధానం కరక్టుగా వస్తుంది.

శ్రీమతి జి. కుతూహలమ్మ:– మాహిళా సంక్షేమం గురించి అన్నారు. మధ్యాహ్నపు పెన్షన్స్‌లోకి వెళ్ళారు అక్కడి నుంచీ ల్యాండ్ సీలింగులోకి వెళ్ళారు కనుక ఒక్కో దానికి సంబంధించిన సూచనలు ఇస్తే బాగుంటుంది.

శ్రీమతి ఇ. సీతారావమ్మ:– మాహిళా సంక్షేమం, సాంఘీక సంక్షేమం మీద చెబుతున్నాను. రెండిటి మీద మాట్లాడతానని నేను ముందుగానే చెప్పాను. అమ్మా ఏ సంక్షేమమయినా మాహిళా సంక్షేమ మీదే ఆధారపడి ఉంది. మీరేదయినా అనుకోండి నేను మాహిళా సంక్షేమం మీదే మాట్లాడుతున్నాను. ఇంచార్జ మా సోదరులు మెన్షన్ చేసారు. ఇళ్ళ విషయానికి వస్తే ప్రతి జిల్లాలోనూ ఫ్లెర్ యాక్సిడెంట్స్ అవుతాయి. ఎవరి ఇళ్ళయితే కాలిపోయాయో వారికి ఇళ్ళు కేటాయించే ప్రపోజల్స్ గవర్నమెంటుకి ఉన్నాయి. నేను అడుగుతున్నాను. పూరి గుడిసెలు కాలిపోయాయి. కాలిపోయినప్పుడు అందులో ఎవరు ఉండేది? ఆడవాళ్ళు కాదా? ఎస్.సి., ఎస్.టి., బి.సిలకు ఇస్తామంటారు. ఎస్.సి., ఎస్.టీలకు అయితేనే ఇస్తాము, ఒ.సిలకు బి.సీలకు యివ్వమని అంటారు. పూరి 5.20
గుడిశెలలో వుండే వారు ఎవరని అడుగుతున్నాను. 'అలో లక్ష్మణా' అని ఇళ్ళు కాలి సా-
పోయి వాళ్ళు ఏడుస్తూ వుంటే వాళ్ళకు ఇళ్ళు ఇవ్వము అని అంటారు ఏమిటి? అందుకనే నేను సూచన ఇస్తాను. ఫ్లెర్ ఆక్సిడెంట్‌లో ఎవరి ఇళ్ళు అయితే కాలి పోతాయో వాళ్ళకు గవర్నమెంట్ తప్పకుండా ఇళ్ళు కట్టించే అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను.

ఛైర్మన్:– మీరు సోషల్ వెల్‌ఫేర్ బడ్జెట్ నుంచి, ఉమెన్స్ వెల్‌ఫేర్ బడ్జెట్ నుంచి ఎక్కడికో వెళ్ళిపోతున్నారు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– అధ్యక్షా, జనరల్ బడ్జెట్ మీద మాట్లాడడానికి అవకాశం లేకుండా అబ్రిప్టుగా అడ్వర్న్ చేసుకుని వెళ్ళిపోయారు కాబట్టి సీతారావమ్మ గారు సాంఘీక సంక్షేమంతో బాటు బడ్జెట్‌లో మీస్ అయినవి మాట్లాడుతున్నారు కాబట్టి ఏ మంత్రికి వర్తిస్తుందో వారు అన్వయించుకొని చెప్పాలి.

ఛైర్మన్:– వారు మాట్లాడే దానికి అభ్యంతరం లేదు కానీ సమాధానం చెప్పే వారు లేదు. అందుచేత మాట్లాడి ప్రయోజనం ఏమిటి?

శ్రీమతి ఇ. సీతారావమ్మ:– మా గోడు మేము చెబుతాము. పినాలీ. అంతే. ఇళ్ళు కాలిపోయిన మహిళలు మొన్న నా దగ్గరకు వచ్చి వాళ్ళ గోడు వినిపించారు. అందుకని ఈ మాట కూడా చెబుతున్నాను. ఇప్పుడు బి.సిలకు ఏమి చేశారనే దాని మీద నాయి బ్రాహ్మణులకు కానీ, గీత కార్మికులకు కానీ, దోబీలకు కానీ, ఫిషర్‌మెన్‌లకు కానీ, ఎంత వరకు సంక్షేమ కార్యక్రమాలు చేశారనేది బడ్జెట్‌లో ఎక్కడ మెన్షన్ చేయలేదు. బి.సి సంక్షేమం గురించి బడ్జెట్‌లో ఏమయినా వున్నదా అంటే మృత్తిపరంగా బి.సిలకు ఏమీలేదు. మృత్తిపరంగా ఒక ఇల్లు కూడా ఇవ్వలేదు. ఒక్క సంక్షేమ కార్యక్రమం కూడా చేయలేదు.

ముఖ్యంగా మంత్రివర్యులకు మనవిచేసేది ఏమిటంటే బి.సిలకు మరచిపోయారా అని అడుగుతున్నాను. బి.సి సంక్షేమ గురించి ఏమి మెన్షన్ చేయలేదు.

హాస్టల్స్ విషయంలో కూడా హాస్టల్ పిల్లలకు బుక్స్, బట్టలు ఇస్తున్నామని చెబుతున్నాము. ఆ బుక్స్ ఏ సమయంలో ఇస్తున్నాం అంటే జూన్, జులై నెలల్లో స్కూల్స్ తెరిస్తే ఆగస్ట్, సెప్టెంబర్ నెలల్లో ఇస్తున్నాం. దాని వలన విద్యార్థులకు విద్య ఎంత వరకు వస్తుందీ? బట్టలు ఇస్తున్నాం కానీ అవి మూడు రోజుల కంటే ఎక్కువ వుండడం లేదు. సర్నైనా క్వాలిటీ యివ్వడం లేదు. సూట్‌కేసులు ఇస్తున్నాం. నేను ఎస్.సి. హాస్టల్‌కు వెళ్ళి చూసాను. సూట్‌కేసులు రెండు, మూడు నెలలకే మాయం అయిపోయాయి. బెడ్‌షీట్స్ లేవు. హాస్టల్స్‌కు వెళ్ళి చూస్తే ఈగలు, దోమలు వున్నాయి. హాస్టల్స్‌లో ఫ్యానులు లేవు. ఫ్యానులు ఇప్పించవలసిందిగా కోరుతున్నాను. హాస్టల్స్‌ను తీసి వేస్తామన్నారు. ఇంకా హాస్టల్స్ పెట్టాలని మేము అంటు వుంటే తీసి వేస్తాము అంటారు. హాస్టల్స్ తీసి వేస్తామని అనడంతో నా నియోజక వర్గంలోని ప్రజలు నా దగ్గరకు వచ్చి గొడవ చేశారు. 1వ తరగతి నుంచి 10వ తరగతి చదువుకునే పిల్లలు కూడా ఈ హాస్టల్స్‌లో చదువుకుంటూ వున్నారు. 4, 5 హాస్టల్స్ కలిపి రెసిడెన్షియల్ స్కూల్‌గా చేస్తామని చెబుతున్నారు. ఇది చేయడం న్యాయం కాదు. తీసి వేసే హాస్టల్స్ కొన్ని వున్నాయి. అవి తీసివేయాలి కానీ, 1వ, 2వ తరగతి చదువుకునే పిల్లలకు మటుకు హాస్టల్స్ తీసి వేయవద్దు అని మనవిచేస్తున్నాను. ఆ పిల్లల తల్లిదండ్రులు చదువు నిమిత్తం ఎక్కడో దూరం నుంచి బిడ్డలను పంపిస్తున్నారు.

సాంఘీక సంక్షేమం శాఖ మంత్రి (శ్రీమతి ఎం. లక్ష్మీదేవి):- అధ్యక్షా, సభ్యులు సమయం లేక డిమాండ్ చదవినట్లులేదు. హాస్టల్స్‌ను తీసి వేయడం లేదు. రెసిడెన్షియల్ స్కూల్స్‌గా పెడుతున్నాం. బట్టల విషయంలో పొలీయష్టర్ క్లాత్ పిల్లలకు ఇస్తున్నాం. అది రెండు మూడు రోజులకే ఎక్కడయినా పోతుందా?

శ్రీమతి ఇ. సీతారావమ్మ:- మా నియోజకవర్గంలో 3, 4 హాస్టల్స్ కలిపి ఒక రెసిడెన్షియల్ స్కూల్ చేస్తున్నారు. చిన్న పిల్లలు చదువుకుంటున్నారు. ఈ సంవత్సరం అయినా హాస్టల్స్ వుండే అవకాశం కల్పించాలని కోరుతున్నాను. డిమాండు చదివాను. జనరల్‌గా మాహిళా సంక్షేమం మీద మా సోదరులు మాట్లాడుతుంటే మాట్లాడుతున్నాను. ఫెన్షన్ విషయంలో రూ. 30 లు ఇస్తున్నా దానిని, వీడో ఫెన్షన్ రూ. 50 లు ఇస్తున్న దానిని ఇంకా కాంచెము పెంచాలని మనవిచేస్తున్నాను. గ్రాడ్యుయేట్స్ అయిన మహిళలు ఉద్యోగాలు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. అలాంటి వారికి ఇంతకు ముందు ఎస్.ఎఫ్.సి. వాళ్ళు లోన్స్ ఇచ్చే వారు. అది ఇప్పుడు ఆపి వేసారు. కాబట్టి దానిని మరల పునరుద్ధరించి గ్రాడ్యుమేట్స్‌కు కానీ, నాన్ గ్రాడ్యుయేట్స్‌కు కానీ లోన్స్ ఇచ్చే అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను. మహిళా సంక్షేమం కోసం ఇంకా ఎక్కువ నిధులు యివ్వవలసిందిగా కోరుతూ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

2 సెప్టెంబరు, 1992.

ముఖ్యమంత్రి తరఫున, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ప్రకటన: 1992-93 వ సం. నకు ఎక్సయిజు తలూకు ప్రభుత్వ పాలసీ

వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి (శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, మొన్న గౌరవనీయులైన సభ్యులు 1992-93వ సంవత్సరం ఎక్సైజ్ తాలూకు ప్రభుత్వ పాలసీ తెలియ పరచాలని కోరారు. తమరి అనుమతితో ఆ పాలసీ స్టేట్‌మెంట్‌ను గౌరవ సభ్యులకు అందజేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మంత్రిగారు ప్రామిస్ చేసిన విధంగా స్టేట్‌మెంట్ సభ ముందు పెట్టినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అక్కడ ఎక్సైజ్ వేలం జరుగుతున్నాది. కావున మా సలహాలు ఇచ్చే దానికి అవకాశం కల్పిస్తారని అనుకుంటున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అలాంటి నూతన సాంప్రదాయం వద్దు. డిమాండ్స్ మీద వర్పుకు వచ్చినప్పుడు వారి సలహాలు ఏమయినా వుంటే భవిష్యత్తులో అనుసరించడానికి వీలుగా సూచనలు యివ్వండి.

శ్రీ కె. విద్యాధరరావు:- సూచనలు అన్నారు. అక్కడ వేలం పాటలు జరుగుతూ వున్నాయి. డిమాండ్స్ అయ్యేవరకు మంత్రిగారు పాటలు అవుతారా? డిమాండ్స్ అప్పుడు సూచనలు యివ్వమన్నారు. ఎందుకు? అంతా అయిపోయిన తరువాత 'బుట్టలో కుందేలు పారిపోయాక కుందేలు గురించి చెప్పమంటే' ఏమీ చెప్పాలి?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, గౌరవనీయులైన విద్యాధరరావుగారు నా మాటను పూర్తిగా వినలేదు. నేను చాలా జాగ్రత్తగా చెప్పాను. డిమాండ్ మీద మాట్లాడేప్పుడు భవిష్యత్తులో అనుసరించడానికి వీలుగా సూచనలు యివ్వమని చెప్పాను.

శ్రీ కె. విద్యాధరరావు:- మంత్రిగారు ఈ స్టేట్‌మెంట్ ఎందుకు ఇచ్చారు? మీరాయి పొట్టము కట్టుకోడానికి ఇచ్చారా?

శ్రీ కె. రోశయ్య:- దానిని చదువుకుని వినియోగించుకోవాలి. భవిష్యత్తులో ఒకరికి ఒక్కొరకంగా వుంటుంది. ఒకరు అర్థం చేసుకునే వాటిలో మెరుగులు దిద్దడానికి ప్రయత్నం చేస్తారు. ఒక వేళ మా మీటింగ్‌కి మిఠాయి ఎక్కువ తినే అలవాటు వుంటే పొట్టము కట్టుకోడానికి నేను అభ్యంతరంపెట్టను. అది గౌరవం కాదు.

శ్రీ కె. విద్యాధరరావు:- వారు అలవాటు ప్రకారం ఇచ్చారు. వారికి ఏమి అలవాటో ఇక్కడ వున్న అందరికి తెలుసు.

1992-93 సం.నకు బడ్జెటు గ్రాంట్లకొరకు అభ్యర్థన:

అభ్యర్థన నెం. XXV — గిరిజన సంక్షేమం
అభ్యర్థన నెం. XXVI — గిరిజన ఉపప్రణాళిక
అభ్యర్థన నెం. XXVII — మహిళా శిశుసంక్షేమం
అభ్యర్థన నెం. XXIV — సాంఘిక సంక్షేమం

శ్రీ బి. వేదవ్యాస్:- అధ్యక్షా, సాంఘిక సంక్షేమానికి, శిశు సంక్షేమానికి వెనుకబడిన తరగతుల సంక్షేమానికి మునుపు ఎన్నడు లేనంతగా ఈ బడ్జెట్‌లో కేటాయింపులు చేసినందులకు ముఖ్యమంత్రిగారికి, సంబంధిత మంత్రులకు
5.30 ధన్యవాదాలు తెలుపుతూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ముఖ్యంగా హరిజన
సా. వాడలకు సరైన దారులులేవు. ఆ దారులకు బడ్జెట్‌లో కొంత మొత్తం కేటాయించవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా హరిజనులకు హౌస్ సైట్స్ లెవలింగ్ చాలా చోట్ల లేదు. లెవలింగ్ చేయవలసిన అవసరం వున్నది. నా నియోజకవర్గంలో కొన్ని హరిజన వాడలకు సరైన శ్మశానవాటికలు లేవు. శ్మశాన వాటికలు, షెల్టర్స్‌దారులు ఇవన్నీ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నది. హౌస్ సైట్స్ విషయంలో తెలుగుదేశం ప్రభుత్వంలో బ్యాన్ విధించారు. మన ప్రభుత్వం ఆ బ్యాన్‌ను ఎత్తివేసి డబ్బు కేటాయించి, ఇంకా ఎక్కువ హౌస్ సైట్స్ హరిజనులకు యివ్వవలసిన అవసరం ఈ రోజున రాష్ట్రంలో ఏర్పడింది. దానిని దృష్టిలో పెట్టుకుని వాటికి ఎక్కువ నిధులు కేటాయించవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా అధ్యక్షా, మరి గతంలో ఎన్.టి.రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నికలముందు నా నియోజకవర్గం వచ్చినప్పుడు రాత్రిపూట ఆయన వ్యాన్‌లో వస్తూ ఉంటే ఒక గ్రామంలో రోడ్డుకు అటు ఇటు ఉన్న స్త్రీలను చూచి, వారు తనకు స్వాగతం చెప్పడానికి వచ్చారనుకోగా, అక్కడ వాళ్ళు స్వాగతం చెప్పడానికి కాదండి, నేచరల్ కాల్ తీర్చుకోవడంకోసం వచ్చారని చెప్పడం జరిగింది. అప్పుడు ఆయన బాధపడి, 'తెలుగు మహిళా బహిర్భూమి ప్రాంగణము' అని సామూహిక లెట్రీన్స్ కట్టడం జరిగింది. వాటివల్ల ఉపయోగం లేకపోగా, అనేకమైన ఇబ్బందులు ఏర్పాడ్డాయి. ఆ కట్టినచోట చుట్టు ప్రక్కల ఉన్నవారు ఆ దుర్గంధము భరించలేక, ఖాళీచేసి వెళ్ళిపోయినటువంటి పరిస్థితులు ఏర్పాడ్డాయి. ఆ ధనం అంతా కూడ దుర్వినియోగం అయింది అధ్యక్షా, అట్లాకాకుండా వ్యక్తిగత లెట్రీన్స్ ఈ రోజు గ్రామాలలో స్త్రీలకు చాల అవసరం. నాగరికత పెరుగుతున్నది కాబట్టి వ్యక్తిగత లెట్రీన్స్ కట్టించవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వానికి మరి అన్నిటికీ డబ్బు సరిపోదు కనుక, ఏమైనా ఇబ్బందులు ఉంటే, శాసన సభ్యులకు కేటాయించిన 50 లక్షల దాంట్లో వ్యక్తిగత లెట్రీన్స్ కట్టడానికి కూడ ఏదైనా అనుమతి ఇవ్వవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా మరీ బలహీనవర్గాల హౌజింగ్ ఈ రోజున చాల చక్కగా రాష్ట్రం అంతటా జరుగుతున్నది. ఇది శాశ్వతంగా ఉండేటటువంటి గృహ నిర్మాణం అధ్యక్షా. కోస్తా జిల్లాల్లో ఈ యొక్క ఇండ్లు చాల అవసరం. ఎందుకంటే ప్రతి సంవత్సరం తుఫాను తాకిడికి పూరిపాకలు నేలమట్టం అవడం జరుగుతున్నది. పోయిన 1990వ సం.లో ఎంతో భీభత్సం జరిగింది. అది మీరు కూడ మాసారు అధ్యక్షా. ఈ గృహనిర్మాణాలను ఇంకా స్ట్రీమ్‌లైన్ చేయవలసి ఉంది. ఈ పక్కా ఇండ్లు కట్టుకొని అందులో ఉండే వారికి తుఫాను వచ్చినా ధైర్యంగా ఉండి, తన జీవితం ఫరవాలేదు అనే ఆలోచన కలగాలి కాబట్టి ఇప్పుడు ఇచ్చే 8 వేల రూ.లు, ప్రస్తుతం రేట్లు పెరిగినందువల్ల, సరిపోవు కాబట్టి కనీసం 15 వేల రూ.లకు పెంచవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా ఇండ్ల కోటాను ఎక్కువశాతం చేయవలసి ఉంది ఎందుకంటే ప్రతివారు ఇండ్లు కట్టుకోవాలనే అవేర్‌నెస్ చాల

పెరిగింది. ఈ అవేర్‌నెస్‌ను, అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇండ్ల కోటాను పెంచవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మరి 8 వేల రూపాయిలవలన కొంతమంది నిజమైన పేదవారు ముందుకు రాలేకపోతున్నారు. కాబట్టి 15 వేల రూపాయిలు చేయ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా మరి ఈ ఇండ్ల కట్టుకోవడానికి అర్హత క్రింద రూ. 4200/-గా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ రోజున రేట్లు పెరిగాయి, దాని ప్రకారం అయినా పెంచాలి. అదే విధంగా సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ఈ రోజున ఎంతో ఉపయోగంగా ఉన్నాయి. వాటిని కూడ ఎక్కువ చేయవలసిన పరిస్థితి ఎంతైనా ఉంది. మరి రెసిడెన్షియల్ స్కూల్స్ పెడతాము అంటున్నారు. ఈ సంవత్సరంలో నియోజకవర్గానికి ఒక్క రెసిడెన్షియల్ స్కూల్ అయినా కట్టించవలసిందిగా ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను. రెసిడెన్షియల్ స్కూల్స్ ఫలితాలు చాల బాగుంటున్నాయని మనం వింటున్నాము. అదేవిధంగా మరి మధ్యాహ్నపు భోజన్ని, విడో భోజన్ని కూడ ఎక్కువ చేయవలసిన అవసరం ఉంది. ఇప్పుడు ఇచ్చే 30 రూ॥లు చాలదు కనుక దానిని కూడ ప్రభుత్వంవారు పరిశీలించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా కుటుంబ నియంత్రణ విషయంలో ఆపరేషన్ చేయించుకొనే ఉద్యోగులకు 2,3 ఇంక్రిమెంట్లు ఇస్తున్నాం. దానివలన ఆ ఉద్యోగులకు జీవితకాలంలో 50, 60 వేల రూపాయిలు సమకూరుతుంది. అదే ఒక పేదవాడు, బలహీనవర్గానికి చెందినవాడు ఆపరేషన్ చేయించుకొంటే 100, 150 రూ॥లులోపే ఇచ్చి సరిపెడుతున్నారు అధ్యక్షా. ఇది చాల అన్యాయం, చదువుకొని, ఉద్యోగం చేసే బాధ్యతగల ఉద్యోగి తన విద్యుక్త ధర్మంగా ఆపరేషన్ చేయించుకోవాలి. అటువంటి వానినీ ఎక్కువగా ప్రోత్సహించి, పేదవాడిని చిన్న చూపు చూడటం చాల అన్యాయం. ఈ విషయంలో ఆపరేషన్ చేయించుకొనేవారికి సెలకు కొంత డబ్బు ఇవ్వడమో లేక భూమి ఇచ్చి ప్రోత్సహించడమో చేయడం చాల మంచిది. ఆ రోజే ఈ బలహీనవర్గాలవారు కుటుంబ నియంత్రణపట్ల ఆసక్తి చూపి అమలు చేయడానికి అవకాశం ఉంటుంది అని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. ఈ విధంగా సంక్షేమ కార్యక్రమానికి కేటాయించిన నిధులు ఇంకా ఎక్కువగా ఉపయోగపడాలి. మరి గ్రామీణ అభివృద్ధి, సాంఘిక సంక్షేమ కార్యక్రమాలవల్లనే అభివృద్ధి చెందుతుందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. మాట్లాడేందుకు నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ యస్. వెంకటేశ్వరరావు (ఎల్లవరం):- అధ్యక్షా, ఈ బడ్జెట్ సమావేశంలో గిరిజన సంక్షేమం సాంఘిక సంక్షేమం గురించి మాట్లాడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు నా హృదయపూర్వకమైన నమస్కారాలు తెలియచేసుకొంటున్నాను. ముందుగా, గిరిజనుల కోసం రాష్ట్రంలో అధిక ప్రాధాన్యం ఇస్తామని బడ్జెట్‌లో చెప్పారు. కాని అధిక ప్రాధాన్యం ఇస్తామని చెప్పి, 5 ఆశ్రమ పాఠశాలలు మాత్రమే మంజూరు చేసామని చెప్పారు. కాని గిరిజన ప్రాంతాలలో 9 ఐ.టి.డి.ఏ.లు ఉన్నాయి. అటువంటప్పుడు కనీసం ఐ.టి.డి.ఏ.కి ఒక ఆశ్రమ పాఠశాల ఇచ్చి ఉండవలసింది. కనుక ఈ 5 ఆశ్రమ పాఠశాలలు చాలవు. కనీసం ఐ.టి.డి.ఏ. పరిధిలో అయినా సరే ఆశ్రమ పాఠశాలలు పెంపొందించే చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాము. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం రాకముందు అయితే 3 గురుకుల పాఠశాలలు ఉండేవి. కాని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత గురుకుల పాఠశాలలు చాల ఎక్కువగా ప్రారంభించడం జరిగింది. వా నియోజకవర్గంలో 4 గురుకుల

పాఠశాలలు, ఒక జూనియర్ కాలేజి స్థాపించబడ్డాయి. కాని బాలికలకు ప్రత్యేకించి 10వ తరగతివరకు మాత్రమే మరి గురుకుల పాఠశాలలు ఉన్నాయి. కాని రాష్ట్రంలో ఎక్కడ బాలికలకోసం జూనియర్ కాలేజీ అంటూ లేదు కనుక దయచేసి ఈ బడ్జెట్‌లో కేటాయింపులు చేయవలసిందిగా కోరుతున్నాను. గతంలో నేను విద్యాశాఖ మంత్రిగారికి లేఖ ద్వారా తెలియపరిచాను. బాలికలకోసం జూనియర్ కాలేజీని స్థాపించడానికి నిధులులేవని సమాధానం వచ్చింది. ఇది సరైన సమాధానం కాదు. గిరిజనుల పిల్లలకోసం తప్పనిసరిగా గిరిజన గురుకుల కాలేజీ ఏర్పాటు చేయవలసిందని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. అంతే కాకుండా అధ్యక్షా, రాను రాను పాఠశాలల్లో చదివే విద్యార్థినీ, విద్యార్థులకు పెట్టే ఖర్చు పెరుగుతున్నది. కాని వారికి 150 రూ॥లు మాత్రమే ఇస్తున్నారు వాళ్లు ఫీడింగ్‌కోసం. ఇది ఏ మాత్రం చాలదు. కనుక 150 నుండి 200 రూ॥లవరకు ప్రతి విద్యార్థికోసం పెంపుదల చేయవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. అంతేకాకుండా అనేక ప్రాంతాలలో ఎక్కువగా కొండ ప్రాంతాలలో ఉన్న పాఠశాలలలో చెట్లకింద విద్యబోధన చేస్తున్నారు. అది మంచి పద్ధతికాదు. రాబోయే రోజులలో అయినా సరే ఈ బడ్జెటులో కేటాయింపులు చేసి గిరిజన విద్యా వికాస కేంద్రాలలో ఏకోపాధ్యాయ పాఠశాలల్లోవారికి భవనాలు ఏర్పాటు ఐ॥టి॥డి॥ఏ॥ ద్వారా చేయాలని కోరుతున్నాను. అంతేకాకుండా ఆశ్రమ పాఠశాలలో కొన్నిచోట్ల తాటాకు పాకలలో విద్యా బోధన జరుగుతోంది. గిరిజనుల అభివృద్ధి కోసం, వారి విద్యకోసం పాటుపడుతున్నామనే ఈ ప్రభుత్వం గిరిజన పిల్లలు చెట్లకింద చదువుకునే విధానం నుంచి తొలగించి పాఠశాల ఉన్న ప్రతిచోట భవనాలు నిర్మించేలా చూడాలని మనవి చేస్తున్నాను. తరువాత, ఐ॥టి॥డి॥ఏ॥ పరిధిలో జిల్లా ప్రజాపరిషత్తు పాఠశాలలు, హైస్కూళ్లు, మండల్ ప్రజాపరిషత్తు హైస్కూళ్లు ఉండటం జరుగుతోంది. దీనికోసం తూర్పుగోదావరి జిల్లాలో ఐ॥టి॥డి॥ఏ॥లో కలిపి అయినా సరే, ఈ జిల్లా ప్రజా పరిషత్తు హైస్కూళ్లలో అన్ని సబ్జెక్టులకు సరిపోయిన ఉపాధ్యాయులను నియమించాలని డిమాండు చేయడం జరిగింది. గిరిజన ప్రాంతాలలో గిరిజనులేకాక, వెనుకబడిన తరగతుల వారు, షెడ్యూల్డ్ కులాలవారు అనేకమంది బలహీనవర్గాలవారు ఉన్నారు. వారికి ఐ॥టి॥డి॥ఏ॥ పరిధిలో ఏ రకమైన సౌకర్యం ఈ రాష్ట్ర ప్రభుత్వం కల్పించడంలేదు. కనుక వారికి వారి కార్పొరేషన్ల ద్వారా ఆర్థిక సహాయం అందచేయాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. విద్యావకాశాలకోసం కూడ వారి పిల్లలకు బి॥సి॥ హాస్టళ్లను, ఎస్॥సి॥ హాస్టళ్లను కొత్తగా మంజూరు చేయాల్సిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా అధ్యక్షా, రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తున్నాం, ఉద్యోగాలు యిస్తున్నాం అని చెబుతున్నారు కాని రూల్ ఆఫ్ రిజర్వేషను సరిగా పాటించడంలేదు. రంపచోడవరం ఐ॥టి॥డి॥ఏ॥లో 600 మరి నిరుద్యోగ గిరిజనులు ఉన్నారు; షెడ్యూల్డ్ కులాలవారు కాకుండా. వాళ్లకేకాకుండా గిరిజనులకు, హరిజనులకు వాళ్ల అర్హతలనుబట్టి రూల్ ఆఫ్ రిజర్వేషను పాటించి ఉద్యోగ అవకాశాలు కల్పించి, వాళ్ల జీవనోపాధి మెరుగుపడటానికి ప్రభుత్వం పూనుకోవాలని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, సీతంపేట, పార్వతీపురం, పాడేరు ఐ॥టి॥డి॥ఏ॥లు ప్రపంచ బ్యాంకు నిధులతో కార్యక్రమాలు చేపట్టడానికి 575 లక్షల రూపాయలు కేటాయింపు జరిగింది. ఈ నిధులతో ఆ కార్యక్రమాలు చేపట్టడానికి డబ్బులు చాలవు. ఈ గ్రామాలేకాకుండా మారుమూల ప్రాంతాలలో కరెంటు లైట్లుకూడా మాడని గిరిజనులున్నారు అధ్యక్షా. వారిని దృష్టిలో పెట్టుకుని మీరు కేటాయింపులు చేయవలసిన అవసరం ఏంతైనా వుంది. ముఖ్యంగా తూర్పుగోదావరి జిల్లా ఏజన్సీప్రాంతంలో

10 మండలాలతో రాష్ట్రంలో పెద్ద నియోజకవర్గానికి దానికి జిల్లా పరిధిలో మూడో 21 నియోజకవర్గాలలో 20 నియోజకవర్గాలు 3 వంతుల భాగం అందులో 1/4 వంతు భాగం నా నియోజకవర్గం ఆ చివర నుంచి ఈ చివరికి 250 కిలోమీటర్లు ఉంది॥ ఈ జిల్లాలో ఏజన్సీకి మాత్రం నిధుల కేటాయింపు చాలా తక్కువగా వుంటోంది॥ కనుక వాటికి నిధులు ఎక్కువ కేటాయింపు చేయాలని కోరుతున్నాను॥ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ అంటే కేవలం గిరిజనులకోసం పాటుపడేది కాబట్టి వైద్య సదుపాయాలు, రవాణా సదుపాయాలు, మంచినీటి సదుపాయాలు కల్పించవలసిన అవసరం వుంది॥ మా ఏజన్సీలో 23 డాక్టరు పోస్టులుండగా ఈవేళ సుమారు 10 మంది మాత్రమే పనిచేస్తున్నారు॥ మిగతా పోస్టులు ఖాళీగా వున్నాయి॥ ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఒక పోస్టుకూడ భర్తీ చేయలేదు॥ మంత్రిగారికి మనవి చేసేదేమంటే డాక్టర్ల రిక్రూట్‌మెంటు జరిగిన తర్వాత ఖచ్చితంగా 5 సంవత్సరాలు గిరిజన ప్రాంతాలలో పని చేయాలని నిబంధన చేయండి॥ గతంలో ఉత్తర్వులుంటే అమలు చేయండి॥ డాక్టర్ల పోస్టులు ఖాళీ, ఇంజనీర్ల పోస్టులు ఖాళీ, ఎం॥డి॥ఓ॥ల పోస్టులు ఖాళీ, ఎం॥ఆర్॥ఓ॥ల పోస్టులు ఖాళీ॥ మరి ఎక్కడ నుంచి అభివృద్ధి సాధిస్తారు అధ్యక్షా॥ పూర్తిస్థాయిలో ప్రభుత్వోద్యోగులను నింప వలసిందిగా మనవి॥ సంచార వైద్యశాలలు, సంచార న్యాయస్థానాలు అని గ్రామీణులకోసం పెట్టడం జరిగింది॥ వారికి వాహనాలు అందుబాటులో వుండటంలేదు॥ ఆ న్యాయస్థానానికి మేజిస్ట్రేటును ఫిలప్ చేయలేని పరిస్థితి వుంది॥ 6 నెలలుగా అది ఫిలప్ చేయలేదు॥ తిరిగి నేను లేఖద్వారా ప్రభుత్వదృష్టికి తెచ్చినా అక్కడ ఆర్॥డి॥ఓ॥గారికి ఇన్‌చార్జి యిచ్చారు॥ ఒక ఆర్॥డి॥ఓ॥గారు ఒక స్పెషల్‌గ్రేడు డెప్యూటీ కలెక్టరుగా, ఒక సంచార న్యాయాధిపతిగా, ఒక రెవెన్యూ అధికారిగా 3 బాధ్యతలు నిర్వహించడంఅంటే ఎలాగో ఆలోచించండి॥ ఏ శాఖకు ఆ శాఖ ఉద్యోగులను నియమించవలసిందిగా కోరుతున్నాను॥ అంతేకాకుండా గృహ నిర్మాణాలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయని అన్నారు॥ శాసనసభ్యుడిగా మూడు నెలల్లో నాకు 3 సంవత్సరాలు కావస్తోంది॥ కాని ఎక్కడా నా నియోజకవర్గంలో గృహ నిర్మాణం పూర్తికాలేదు॥ ఎక్కడా శాశ్వత గృహ నిర్మాణ పథకాలు చేపట్టడంలేదు॥ ఒక్క ఆర్॥ఎల్॥జి॥పి॥ గ్రాంట్లు ఉన్నప్పుడే శాశ్వత గృహ నిర్మాణాలు చేపట్టడం జరిగింది॥ 4 వేల రూపాయల యిళ్ళు చేపట్టడం జరిగింది॥ ఈ 4 వేల రూపాయలుతో కట్టే యిళ్ళు ఉపయోగకరంగా లేవు॥ కనుక శాశ్వత గృహనిర్మాణ పథకం రాష్ట్రంలోవున్న ఐ॥టి॥డి॥ఏ॥లకు వర్తింప చేయాలని మనవి చేస్తున్నాను॥ గిరిజనులే కదా ఒక తాటాకుపాక వేసుకుని వుంటారు అనే భావం మంచిదికాదు॥ సిమెంటు, స్టీలు రేట్లు పెరిగిన దృష్ట్యా 8 వేల రూపాయలనుంచి 15 వేల రూపాయలకు పెంచవలసిందిగా డిమాండు చేస్తున్నాను॥ అంతే కాకుండా అధ్యక్షా, వృద్ధాప్య పింఛనులు, వ్యవసాయకూలీల పెన్షన్లు, మరే పిన్షన్లు అయినా ఈ వందేమాతరం ఒక్క పేదవర్గాలకు మాత్రమే అని ప్రభుత్వం గుర్తించాలి॥ గుర్తించలేదని మనవి చేస్తున్నాను॥ గుర్తించినవారైతే – వాకు పెన్షన్ ఆగిపోయింది అని అంటే అమ్మా నువ్వు చచ్చిపోయినట్లు రికార్డు వచ్చింది నీకు పెన్షనులేదు అనే సంఘటనలు వున్నాయి; పేదవర్గాలు, ముసలివాళ్ళు, వ్యవసాయ కూలీలు బాధపడుతున్నారు॥ వాళ్లకోసం అయినా గతంలో మంజూరు చేసిన పెన్షన్లను మరియు యిప్పుడు ఎవరైనా నమోదుకాకపోయినా వారికి, బ్రతికుండగానే చనిపోయినట్లున్న వారిపేర్లు లిస్టులో వుంది వ్యవసాయ కూలీలకు, వృద్ధులకు 30 రూపాయలుకాకుండా 100 రూపాయలవరకు పెంచాలని, వారి జీవనోపాధికి తోడ్పడాలని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను॥ తరువాత,

మండల, జిల్లా ప్రజాపరిషత్తు బోర్డులలో... తెలుగులో 495 పేజీలో 1986లో చట్టాన్ని తేసుకురావడం జరిగింది. అందులో 5 లక్షల రూపాయలగ్రాంటు ... ఆ గ్రాంటు కూడ సక్రమంగా విడుదల చేయడంలేదు. జి.ఓ.ఎంఎస్. 211, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ తేదీ 18-3-87 ప్రకారం 4వ ఐటములో మండలాలకు అధికంగా గ్రాంటులు విడుదల చేయాలని వుంది. ఈ రోజువరకు ఆ గ్రాంటు విడుదల చేయలేదు. వెంటనే వర్య తేసుకోవలసిందిగా డిమాండు చేస్తున్నాను. అటవీ భూములలో సాగుచేసుకునే రైతులపైన ఫారెస్టు డిపార్టుమెంటువారు అన్యాయంగా 400 కేసులు పెట్టడం జరిగింది. ఈ కేసులలో గిరిజనులు రెండు సంవత్సరాలనుంచి కోర్టుల వెంట తిరుగుతున్నారు. వీటిని పరిష్కరించ వలసిందిగా గతంలో కలెక్టర్‌గారికి లేఖలు వ్రాసినా ఈరోజువరకు అవి పరిష్కారంకాలేదు. అంతేకాకుండా గిరిజనులు నక్సల్స్‌టర్ల సానుభూతిపరులనే పేరుమీద సుమారు 300 మందిని టాడా కింద అరెస్టుచేసి జైళ్లలో మగ్గపెడుతున్నారు. వారు స్వచ్ఛందంగా లొంగిపోతే పునరావాసం కల్పిస్తున్నారు. సానుభూతిపరులున్నవారికి టాడాకేసు పెట్టి బెయిల్సు కూడ లేకుండా జైళ్లలో మగ్గపెడుతున్నారు. ఇది మంచిదికాదు. ఈ టాడాను విత్‌డ్రా చేసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను. ఏది ఏమయినా హరిజన గిరిజనులకు సరైన అవగాహనలేకుండా ఈ బడ్జెటును రూపొందించారని, దానిని వ్యతిరేకిస్తూ ఈ అవకాశం కల్పించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసు కుంటున్నాను.

శ్రీ పి. కిష్టారెడ్డి:- సోషల్ వెల్ఫేర్ మినిష్టరుగారు, స్త్రీ, శిశు సంక్షేమ మంత్రిగారు, గిరిజన సంక్షేమ మంత్రిగారు ప్రతిపాదించిన ఈ బడ్జెటును నేను సమర్థిస్తూ ప్రభుత్వానికి కొన్ని సూచనలు యివ్వాలని అనుకుంటున్నాను. అధ్యక్షా, బడ్జెట్‌లో చాలా విషయాలు ప్రభుత్వం ఎస్.టి., ఎస్.సి.ల గురించి చెప్పింది. కానీ ప్రభుత్వానికి కొన్ని సజెషన్స్ యివ్వక తప్పదు అని నేను భావిస్తున్నాను. గత సంవత్సరం బడ్జెట్‌కూడా ఎస్.సి.లకు హౌస్‌సైట్స్ గురించి ఎస్.టి.లకు బ్యాక్‌వర్డ్‌వారి గురించి హౌస్ సైట్స్, పట్టాలగురించి 38 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో పెడితే ఏ గ్రామంలో కూడా, ఒక్క గ్రామంలో కూడా యివ్వలేని పరిస్థితి ఈరోజు ఉంది. కాబట్టి తమరిద్వారా నేను ప్రభుత్వానికి మనవిచేసేది ఏమిటంటే, ఈ స్కీమ్‌ను నిర్లక్ష్యం చేయవద్దని. అధ్యక్షా, కర్నాటకస్టేట్‌లో అశ్రమ స్కీమ్ అనేపేరుతో ఒక ఎం.ఎల్.ఏ. మరియు డెప్యూటీ తహసీల్దారు, ఏగ్రామంలో హౌస్‌సైట్స్ అవసరం అయితే, ఆ గ్రామానికి పోయి అదే రోజు ప్రైవేటు నెగోషియేషన్‌మీద స్పాట్‌చూసి, అదేరోజు చెక్కు యిచ్చి రిజిస్ట్రేషన్ చేసుకున్న ఇన్‌స్టెన్సెస్ ఉన్నాయి. ఈ సంవత్సరం మొత్తం కర్నాటక ప్రభుత్వం ఆ స్టేట్‌లో 9 లక్షలు కట్టారు ప్రైవేటు నెగోషియేషన్ క్రింద ల్యాండ్ తీసుకొని ఇవ్వడం జరిగింది. నేను తమరిద్వారా ప్రభుత్వానికి మనవి చేసేది ఏమిటంటే వెనుకబడిన తరగతుల వారికి, హరిజనుల సంక్షేమం గురించి, ఎస్.టి.ల సంక్షేమం గురించి ఎక్కడయితే ఎన్నో సంవత్సరాలనుండి వారి తాతముత్తాతల నుండి ఇండ్లులేకుండా, భూములులేకుండా గుడిసెలలో ఉండి చాలా క్రింది స్థాయిలో ఉన్న పరిస్థితి ఉందో దానిని ఎదుర్కోడానికి ప్రభుత్వం ఎంతయినా ఈ పట్టాలు యివ్వడం చాలా అవసరం అని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం దీనిపై స్పందించి గత సంవత్సరం 35 కోట్లు పెట్టిందో ఈ సంవత్సరం దీనిమీద ఎక్కువ డబ్బుపెట్టి కనీసం ఇంకా 5 కోట్లయినా పెంచించి ఎస్.టి.లకు గానీ,

ఎస్॥సి॥లకుగానే బ్యాక్‌వర్డ్‌వారికి పట్టాలు యిప్పించేదానికి ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను.

అదేవిధంగా చాలామంది మిత్రులు మాట్లాడారు హౌసింగ్ స్కీమ్‌గురించి అయితే మన ప్రభుత్వం వెనుకబడిన తరగతులకు, ఎస్॥సి॥; ఎస్॥టి॥లకు 84-85 సంవత్సరం నుండి 8 వేల రూపాయలు ఈ స్కీమ్ క్రింద యిస్తున్నాము. ఈరోజు మాస్టర్ బేజర్ కాస్ట్ పెరిగింది. మెటీరియల్ కాస్ట్ పెరిగింది. ప్రతిదాంట్లోను కాస్ట్ ఆఫ్ కనస్ట్రక్షన్ పెరిగింది. ఏదయితే ప్రభుత్వంవారికి యిస్తున్నారో ఆ డబ్బుతో వారు ఇండ్లు కట్టుకోలేని పరిస్థితిలో వున్నారు. ఇండ్లు ప్రభుత్వం మంజూరుచేసిన గ్రాంటులకు పెళ్లిచూస్తే, డబ్బు తక్కువ పెట్టినందువలన వాటిని అదే స్కీజిలో ఆపివేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం, ఇది సంక్షేమ కార్యక్రమం కాబట్టి, హరిజన, గిరజన, వెనుకబడినవారి గురించి దీనిని ఇంప్లిమెంట్ చేస్తున్నారు గాబట్టి 8 వేల రూపాయలను ఎన్‌హ్యాన్స్ చేయాలి. ఇప్పుడు వున్న రేట్స్‌ను దృష్టిలో పెట్టుకొని ఇండ్లకు 12 వేల రూపాయలు యివ్వాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అదేవిధంగా ఎస్॥సి॥లకు, బి॥సి॥లకు, ఎస్॥టి॥లకు ప్రభుత్వం లోన్ యిస్తుంది. దీనికి టెక్నో ఎరేండ్‌మెంట్ పెడుతున్నారు. అందువలన ఈ స్కీమ్ సక్సమంగా గ్రౌండ్ కావడంలేదు. ఒక హరిజనుడు పోయి బ్యాంకులో అధికారులను లోన్ అడిగితే చెప్పులు అరిగిపోయే విధంగా వారిని తిప్పుతున్నారు. బ్యాంకువారు ముందుకు రావడంలేదు. బ్యాంకువారు ఈ హరిజనుల స్కీమ్ అంటే చాలా చెడ్డమనసుతో మాడడంవలన స్కీమ్ గ్రౌండ్ చేయడంలేదు. ఎస్॥టి॥లకు కూడా టెక్నో అరేండ్‌మెంట్‌వలన వారు కూడా తిరిగి తిరిగి ఈ స్కీమ్ గ్రౌండ్‌కాని పరిస్థితి వచ్చి, దీనివలన ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి తమద్వారా ప్రభుత్వానికి చెప్పేది ఏమిటంటే ఎవరయితే ఇంటరెస్ట్‌గా వున్నారో, ఎవరయితే తాము డెవలప్‌కావాలని కోరుకుంటున్నారో వారికి డైరెక్ట్ లోన్ యిచ్చి ఆదుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. అదేవిధంగా ఏదయితే ప్రభుత్వం ఎ॥పి॥ రెసిడెన్షియల్ స్కూల్స్ అంటే హాస్టల్ తీసివేసి ఎ॥పి॥ రెసిడెన్షియల్ స్కూల్ పెట్టిందో అది చాలా హర్షదాయకమయిన విషయం. అదృష్టవశాత్తు ఇటువంటి స్కూలును నా కానిస్టిట్యుయెన్సీలో కూడా యివ్వడం జరిగింది. అందుకు నేను ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గత నెలలోనే కమీషనర్‌గారు వచ్చి ప్రారంభోత్సవం చేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం, హాస్టల్స్ సరిగా ఫంక్షన్ చేయడంలేదు. విద్యార్థుల స్టాండర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ పెరగాలనే ఆలోచన ప్రభుత్వానికి వచ్చి ఇటువంటి నిర్ణయం తీసుకున్నారు. ఇది చాలా మంచి నిర్ణయం. ఇటువంటి నిర్ణయాలు ఇంకా తీసుకొని ఒక్కొక్క కానిస్టిట్యుయెన్సీకి ఒక రెసిడెన్షియల్ స్కూల్ పెట్టాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అదేవిధంగా ఇప్పుడు సి॥ఐ॥ వెల్స్ గురించి 23400వరకు యిస్తున్నారు. మా ప్రాంతంలో మాకు జహీరాబాద్, నారాయణఖేడ్ ప్రాంతాలలో ఓపెన్ వెల్స్ అవసరం ఉండడంవలన ప్రభుత్వం యిచ్చే లోన్ చాలని పరిస్థితి ఉంది. దాని గురించి మా జిల్లా ప్లానింగ్ బోర్డు ఇన్‌చార్జి మంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ ప్రాంతంలో ఎక్కువలోతు పోతేగానీ నీరు పడని పరిస్థితి ఉంది. అందుచేత ఈ లోన్‌ను ఎన్‌హ్యాన్స్ చేయవలసిన అవసరం ఉంది. ఈవిధంగా చేయకపోతే బెనిఫిషియరీ యిస్తున్న డబ్బు వృధాగా పోతుంది. డబ్బు ఉన్నంతవరకు ఖర్చుపెట్టి నీరులేకుండా బావిని పాడుబెట్టే పరిస్థితి వస్తున్నదని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఎక్కడయితే గట్టిగా ల్యాండ్ ఉండి, లోతులో నీరు వున్నదానికి ఎక్కువ

డబ్బులు ఎనహాన్స్ చేయవలసిన అవసరం ఉంది. ప్రత్యేకంగా నా కానిస్టిట్యుయెన్సీలోవున్న జహీరాబాద్, నారాయణఖేడ్ ప్రాంతాలకు ఇది చాలా అవసరం అని మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో హయ్యస్ట్ ఎస్.టి. పాప్యులేషన్‌వున్న జిల్లా మెదక్ జిల్లా. ఇందులో, నారాయణ ఖేడ్‌లో ఎస్.టి. హాస్టల్ ఉండేది. అయితే దానిని తీసివేసి రెసిడెన్షియల్ స్కూలు పెట్టడం జరిగింది. హయ్యస్ట్ ఎస్.టి. పాప్యులేషన్ మెదక్ డిస్ట్రిక్ట్‌లోనే ఉన్నందువలన, ఎక్స్‌క్లూజివ్‌లీ ఎస్.టి.లకోసం – నా కానిస్టిట్యుయేన్సీ మహారాష్ట్ర, కర్ణాటక బోర్డర్‌లో ఉంది. ఇక్కడ ఎస్.టి. పిల్లలు చాలామంది చదువుకోడానికి పాఠశాలలకు వస్తున్నారు. ఒకటే హాస్టల్ వున్నందువలన సరైన ఎకామడేషన్ యివ్వలేని పరిస్థితి ఉంది. కాబట్టి వారికి వీధ్యనందించడానికి, స్టాండర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ పెంచడానికి రాష్ట్రంలోనే చాలా వెనుకబడిన ప్రాంతం అయినటువంటి నారాయణఖేడ్‌లో ఎక్స్‌క్లూజివ్‌లీ ఒక ఎస్.టి. రెసిడెన్షియల్ ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలని తమద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

ఇప్పుడు ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు క్రింద వుమెన్ వెల్‌ఫేర్ మంత్రిగారు ప్రవేశ పెట్టారు. వుమెన్ అండ్ చైల్డ్ వెల్‌ఫేర్ ప్రాజెక్టు క్రింద మంత్రిగారు ప్రవేశపెట్టారు. ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతోనే దీనిమీద ఖర్చుపెడుతున్నారు. కానీ సరైన సూపర్‌విజన్ లేక రూట్ లెవెల్లో అంగన్‌వాడి సూపర్‌వైజర్లు గ్రామాలకు పోవడంలేదు, వాటిని పట్టించుకోవడం లేదు. ప్రభుత్వంవారి డబ్బంతా వేస్ట్ అయిపోతున్నది. ఎఫెక్టివ్ కంట్రోల్, ఎఫెక్టివ్ సూపర్‌విజన్ ఎంతయినా అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఎన్నో మీటింగులలో మేము రెవ్యూ చేస్తున్నాము. ఒక్క సూపర్‌వైజర్ కనీసం నెలకు ఒక్కసారైనా అంగన్‌వాడి సెంటర్‌కు పోయి తనిఖీచేసే పరిస్థితిలేదు. ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు ఆఫీసర్లు మూడు నాలుగువేలు జీతాలు తీసుకొని, జీపులు తీసుకొని ప్రభుత్వ వాహనాలమీద ఒక్క సెంటర్‌ను కూడా ఇన్‌స్పెక్ట్ చేయని పరిస్థితి ఉంది. ప్రభుత్వం ఏ ఉద్దేశ్యంతో ఈ స్కీమ్ పెడుతున్నారో ఆ స్కీమ్‌ను నీరు కొరుస్తున్నారు గానీ ఆఫీసర్స్ బాధ్యతాయుతంగా పనిచేయడంలేదు. తమ ద్వారా వుమెన్ అండ్ చైల్డ్ వెల్‌ఫేర్ మంత్రిగారికి మనవి చేసేది ఏమిటంటే ఎఫెక్టివ్ కంట్రోల్ ఎంతయినా అవసరం ఉంది. మేము అనుకుంటున్నాము, మంత్రిగారు ఒకసారి తనిఖీచేసి తెలుసుకోవాలి. ప్రజలు ఏవిధంగా స్పందిస్తున్నారో తెలుసుకోవాలని మనవి చేస్తున్నాను. మంత్రిగారు సభలోనే వున్నారు. కనీసం ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టులువారు ఇంతవరకు పోర్ట్‌ఫోలియో చేపట్టిన తరువాత ఒక్కసారయినా సందర్శించారా అని అడుగుతున్నాను. ఎందుకంటే మేము గ్రామాలలో ఉంటాము. వెనుకబడిన ప్రాంతాలనుండి మేము రావడంవల్ల ప్రజలు మాకు చెబుతున్నారు, కార్యకర్తలు చెబుతున్నారు ప్రభుత్వ ధనమంతా వేస్ట్ అవుతుందని, ఈ స్కీమ్ ఏ ఉద్దేశ్యంతో పెట్టినారో అది జరగడంలేదని చాలా బాధగా చెబుతున్నాను. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని మంత్రిగారు స్పందించి – చాలా మంచి ఉద్దేశ్యంతోనే వీటిని పెట్టినా సరైన ఇంప్లిమెంటేషన్, ఏ పద్ధతిలో పనిచేస్తే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుంది. అధికారులు చిత్తశుద్ధితో ఇంప్లిమెంట్ చేయడంలేదు. అలాంటి అధికారులపై సరైన సూపర్‌వీజన్‌పెట్టి ఇంప్లిమెంట్ చేయాలని తమద్వారా కోరుతూ నాకు ఈ అవకాశం యిచ్చిన తమకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, సంక్షేమ కార్యక్రమాలకు డబ్బులు చూస్తే, నిజంగా 6.00
పెద్ద మొత్తాల్లోనే కేటాయించినట్లుగా కనబడుతుంది. ఇది సాంప్రదాయరీతిగా జరుగుతుంది. అయితే ఈ డబ్బు ఎంతవరకు ఉపయోగపడతుంది అనేది చాలా ముఖ్యమయిన సమస్య. ఈ రోజు వెనకబడిన తరగతులుగానీ, యస్.సీ.లుగాని, యస్.టి.లుగానీ, బలహీనవర్గాలుగానీ ఎవరయినా ఈ కార్యక్రమాలకు, ఈ డబ్బు ఏదయితే కేటాయించబడుతుందో దీనిద్వారా ఎంతవరకు లాభం పొందారు అనేమాట చాలా ముఖ్యమయినటువంటి మాట. ఇదే విషయం ప్రతిపక్షాలు ఎప్పుడూ చెబుతూ వుంటారు. ఎప్పుడూ విమర్శిస్తూ ఉంటారు. మామూలు అనుకుంటారు కానీ ఈ రోజు కాంగ్రెస్‌వాళ్ల వాదన వీన్న తరువాత కూడా ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందిగా వాళ్లు కూడా సెలవిచ్చారు; అంటే వాస్తవంగా ప్రభుత్వం చాలా ఆలోచించాలన్నటువంటి విషయమని భావించాలని నేను తపతో మనవిచేస్తూ ఉన్నాను. ఈ రోజు వెనుకబడిన తరగతులకుగానీ, లేక యస్.సీ.లకుగానీ, యస్.టి.ల బాలురకు ఈరోజు మనము హాస్టల్స్ ఏర్పాటుచేసి వాళ్లను విద్యావంతులుగా చేసి సమాజంలోవారికి కూడా అందరితో సమానంగా నడచుకునేటటువంటి అవకాశం కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఈరోజు హాస్టళ్లను ఎన్నింటినో ఏర్పాటు చేయడం జరిగింది; మనందరికీ తెలుసు. అయితే ఈ హాస్టల్స్ ఎంతవరకూ సక్రమంగా పని చేస్తున్నాయి, ఎంతమంది విద్యార్థులు ఈ హాస్టళ్లద్వారా బాగుపడుతున్నారు, చదువుకుంటున్నారు మరి వాళ్ల తల్లిదండ్రులు సంతోషంగా ఉన్నారు, ఆర్థికంగా బాగుపడినారు అన్నటువంటి విషయం కొంచెం చూసినట్లయితే, మనము ఈ రోజు ఉన్నటువంటి హాస్టల్స్‌లో పదవ తరగతిలో మనము ఫలితాలను చూసినట్లయితే, 'జీరో' రిజల్ట్ ఉన్న హాస్టల్స్ ఎన్నో ఉన్నాయి. మరి ఇప్పుడిప్పుడే కొద్దిగా ఆలోచించి మరి ఈ హాస్టల్స్ ఏ విధంగా మెరుగు పరచాలన్న ప్రయత్నం జరుగుతూ ఉంది? మరి దానిలో ఎంతవరకూ సఫలీకృతులు అవుతారు? ఇదివరకు దానిలో మీరు విజయాలను సాధిస్తారో మనము వేచి చూడాల్సిన అవసరం ఎంతయినా ఉంది. మరి ఇప్పుడిప్పుడే మరి జిల్లాకు ఒక రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఒక విధంగా మంచి సాంప్రదాయం, మంచి మాటే. జిల్లాకు ఒకటి ఉంటే సరిపోదు. కనీసం తాలూకాకు ఒకటి అయినా దీనిని పెంచే అవకాశం ఎదయినా ఉందా. అప్పుడుగానీ ఈ బాలురు ఎవరయితే వెనకబడినవారు ఉన్నారో మరి చాలా బీద స్థితిలో ఉండి తల్లిదండ్రులకు కూడా విద్య అనేది ఏమో అన్నటువంటి అనుభవం లేనటువంటి వారు ఉన్నారో వారి పిల్లలను బాగుపరచి వారికి అభివృద్ధి కల్పించి వారి వెల్‌ఫేర్‌కోసం ప్రయత్నం చేయాలంటే మరి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ఈ రోజు జిల్లాకు ఒకటి కాకుండా తాలుకాకు ఒకటికి ఈ రెసిడెన్షియల్ స్కూల్స్ వాళ్లకి ఏర్పాటుచేసే ప్రయత్నం చేస్తే చాలా బాగుంటుంది. యిదే సమయంలో ఒకమాట ప్రభుత్వం దృష్టిలో వుంచుకోవలసిన అవసరం ఉంది. అది ఏమంటే, ఈ రెసిడెన్షియల్ స్కూల్స్ ఈ రోజు మంచిపేరు సంపాదించి బాగా పనిచేస్తున్నాయి. అక్కడ ఉండే ఫలితాలు చాలా బాగా ఉన్నాయి. చదువులు పిల్లలకు బాగా అబ్బుతున్నాయి. ఈ రోజు ఇంకా మరి ఈ పాఠశాలలు మనకు జిల్లాకు ఒకటిగానే తాలుకాకు ఒకటిగానే పెంచినట్లయితే, రెసిడెన్షియల్ స్కూల్స్‌యొక్క స్థాయిని తగ్గించి ఈ హాస్టళ్లకి ఏ గతి పట్టిందో, ఆ రెసిడెన్షియల్ స్కూల్స్‌కి కూడా ఆ గతి పట్టకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉందన్న విషయాన్ని మీరు గమనించాలి అని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నా. మరి దానికి తోడుగా ఇప్పుడు మీకు తెలుసు.

హరిజనులకుగానీ, వెనుకబడిన తరగతులకుగానీ ఇళ్ల స్థలాలు ఇవ్వడం దాదాపు ఒక నాలుగు, ఐదు సంవత్సరాల నుంచి పూర్తిగా ఆపివేశారు· మేము ఏ గ్రామానికి వెళ్లినా, ఎక్కడికి వెళ్లినా మరి బీదవారు, వెనకబడిన వారికీ హరిజనులకు ఇళ్ల స్థలాలు లేక ఎంతో ఇబ్బంది పడుతూంటే, వాళ్లు మమ్మలను ఆ గ్రామాలకు వెళ్లినపుడు, కనీసం మాకు ఇచ్చే స్థలం ఇప్పించరా? కనీసం మరి మేము ఇళ్లు కట్టుకోవడానికి నోముకోకపోతే కనీసం స్థలమయినా ఉంటే ఒక గుడిసో, ఒక పాక ఏదో ఒక దానిని వేసుకొనే అవకాశం కలుగుతుంది గదా, మరి ఆ పని అయినా చేయరా అని అడిగితే ఈ రోజు మేము వారికి ఏమి చెప్పాలనే స్థితిలో ఉన్నాము· మీకు కూడా తెలుసు· మీరు కూడా బహుశా మీ నియోజక వర్గంలోని గ్రామాలకు వెళ్లినప్పుడు మరి ఆ గ్రామాలలో ఉండేటటువంటి సాధారణ జనము నిరసనవాళ్లు అడిగే మొదటి ప్రశ్న అయ్యా, మాకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తారా? లేదా? మరి ఈ ప్రభుత్వం చూస్తేనేమో, ఈ విషయంలో ఎందుకో వెనకంజ వేసింది· ముందుకు రావడంలేదు అని అడుగుతారు ఎంతయితే కేటాయిస్తున్నామో ఎన్నో విధాలుగా ఈ డబ్బు దోమకుంటున్నారు, వృధా పోతుంది, నేను వాటిని విశదీకరించి చెప్పాల్సిన అవసరం లేదు, కానీ ఖచ్చితంగా ఒక పనికి ఉపయోగ పడేవిధంగా ఈ ఇళ్ల స్థలాలు అయినా ఇచ్చినట్లయితే, కనీసం అది చిరస్థాయిగా ఉండిపోతుంది· మరి వాళ్లకు తలదాచుకునేందుకు మరి ఇళ్లు కట్టుకునే అవకాశం కల్పించినవారమవుతాము· ఎందుకు ఈ కార్యక్రమానికి ఈ ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వడం లేదనేది తోచడంలేదని మనవి చేస్తున్నాను· హాస్టల్స్ కూడా మనము చూసినట్లయితే ఎన్నో రెంటెడ్ హవుజ్‌లో ఉన్నాయి· కిరాయి ఇళ్లలో ఉన్నాయి· వసతులు సక్రమంగాలేవు· అక్కడ స్నానాలకుగానీ, మరి ఇతరత్రాగానీ మరి సరిపోయేవిధంగా ఆ భవనాలు లేకపోవడంకూడా విద్యార్థులకు అనేక ఇబ్బంది· ఈరోజు ఎదుర్కోవలసిన అవసరం ఏర్పడుతున్నది· చదువుకోవడానికి కూడా సరి అయిన అవకాశం ఆ హాస్టల్స్‌లో లేకపోవడం మరి అనేక ఇబ్బందులకు గురిఅవుతున్నారు· దీనివల్ల ఫలితాలు దెబ్బతినే అవకాశం ఈ రోజు ఉంది· మరి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి ఈ హాస్టల్ బిల్డింగ్స్ తప్పకుండా నిర్మాణం చేస్తేతప్ప ఆ విద్యార్థులకు తగిన వసతి కల్పిస్తే తప్ప వాళ్లకు చదువుకొనే అవకాశం ఏర్పడుతుంది· లేకపోతే కలగదు అన్న విషయాన్ని గమనించాలని మనవి చేస్తున్నాను· దీనికితోడు నేను చెప్పాలన్నది, ఈ బాక్‌వర్డ్‌క్లాస్ మంత్రిగారు మరి ముఖ్యమంత్రిగారు ఎన్నోసార్లు చెప్పినారు ఈ బాక్‌వర్డ్‌క్లాస్ కాన్‌ఫరెన్స్ మనము ఈ రాష్ట్రంలో ఏర్పాటు చేస్తాము· మరి ఈ కాన్‌ఫరెన్స్ ద్వారా వచ్చినటువంటి సలహాలు తీసికొని మరి బి·సి·లకు ఏవిధంగా అభివృద్ధి పరచాలా? మరి డబ్బుని ఎంత కేటాయించాలా అనేటటువంటి అనేక విషయాలపైన చర్చించి ఒక నిర్ణయం తీసుకొని వారికి తగినవిధంగా సహాయాన్ని అందిస్తామని చెప్పడం మాత్రమే జరిగింది· కాంగ్రెస్‌వారికి ఎప్పుడూ మాటలు చెప్పే అలవాటు, ఆచరణలో పెట్టే అలవాటు ఏమీ లేదు, మీరు కోప్పడకూడదు· మీరు కూడా బహుశా కాంగ్రెసువారు అయి ఉంటారు· ఆ స్థానంలో ఉన్నంత మాత్రాన ఎదో అంటున్నానని దయచేసి మీరు కోపడ్డకూడదు· నేను వాస్తవం చెబుతున్నాను· మరి కనీసం మీరు మాటలు చెప్పడం మానివేసి మరి మీరు చెప్పినటువంటి మాటలకు ఆచరణయోగ్యంగా ఉండే విధంగా చెప్పి ఆచరణ యోగ్యంగా తీసుకొన్నట్లయితే కొంతో, గొప్పో లాభం కలుగుతుంది· బాగుపడడానికి అవకాశం ఉంటుంది· దానికోసం ప్రయత్నించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను· కేవలం మనకు వాగ్దానాలు చేయడం మాత్రమే

అలవాటుపడితే, మరి చేసే బొగ్గులేకపోతే ఏవిధంగా మనము తలపెట్టిన కార్యక్రమాలద్వారా వాళ్లు లాభం పొందుతారు అనే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలి అని నేను మనవి చేస్తున్నాను॥ రిజర్వేషన్ అంశము వాస్తవమే॥ మీకు తెలుసు॥ మా పార్టీ ముఖ్యమయిన కార్యక్రమాలను మండల్ కమీషన్‌యొక్క రిపోర్ట్‌ను అమలులోపెట్టి ఈ దేశంలో రిజర్వేషన్ కల్పించి వెనుకబడిన వాళ్లందరికీ ముందుకువెళ్లే అవకాశం కల్పించాలనే ప్రయత్నంలో ప్రభుత్వాన్ని కోల్పోయిన విషయం మీకందరికీ తెలుసు॥ అయినా ఫరవాలేదు॥ ఒక మంచి పని చేయడానికి ఎన్నో త్యాగాలు చేయాల్సిన అవసరం ఉంది॥ ఆ త్యాగాలకోసం మేము ముందుకు వచ్చి మరి ఆ కార్యక్రమాన్ని చేపడితే, ఈ రోజు ఆ కార్యక్రమాన్ని కూడా ఈ కాంగ్రెస్‌వారు వెనకేసి దానిని ముందుకు రాకుండా ఏదో సాకులు చెప్పి మాటలు అయ్యి, ఈ వెనుకబడినవారిని మాత్రమే అదే విధంగా ఉండాలి వారు ముందుకు రాకూడదు, వారు అభివృద్ధిని అందుకోకూడదు అన్నటువంటి భావం వాళ్లలో ఈరోజున అమలు పెట్టలేక పోవడంవల్ల కనపడుతోందనే విషయాన్ని నేను తమరిద్వారా మనవి చేస్తున్నాను॥ అందుకని ఈ రోజు ఏ విధంగా అయితే సెంట్రల్ గవర్నమెంట్ వి॥పి॥సింగ్ అధికారంలో ఉన్నపుడు ఆ మండల్ కమీషన్‌యొక్క రిపోర్ట్‌ను అమలులోపెట్టి మరి ఈ వెనకబడిన తరగతులవారు అయితే ఏమి, ఈ అడుగంటిన కులాలవారు అయితేనేమి అందరికీ కూడా మనము 'సాయం చేసి వారిని ముందుకు కొనసాగించాలి, అభివృద్ధి చెందించాలనే ఉద్దేశ్యంతో దానిని అమలుపెట్టినారు॥ దానిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపెట్టేందుకు కనీసం సిద్ధంగా ఉందా? లేదా? సిద్ధంగా ఉన్నట్లయితే, ఈ రాష్ట్రంవారు ఈ మండల్ కమీషన్ రిపోర్ట్‌లు ఏదయితే అమలుపెట్టాలని నిర్ణయం తీసుకుందో దానిని తొందరగా అమలు పెట్టాలని ఈ సభలో తీర్మానాన్ని పెట్టిమరీ ఆ తీర్మానాన్ని అంగీకరింపజేసి సెంట్రల్ గవర్నమెంట్‌కి పంపుతారని ఒకవేళ దానికి కనక మీరు సిద్ధంగాలేకపోతే దానియొక్క భావం ఉద్దేశ్యం ఏమిటంటే మీరు బి॥సి॥లకు అనుకూలంగాలేరు మీరు వ్యతిరేకంగా ఉన్నారు అనేమాట మాత్రమే వస్తుంది॥ అధికారంగానే కాదనే విషయాన్ని నేను ఖచ్చితంగా ఈ బి॥సి॥ మంత్రిగారిని అడుగుతూ ఉన్నాను॥ మీరు ఆ కార్యక్రమాన్ని తీసుకుంటారా తొందరగా సెంట్రల్ గవర్నమెంట్‌వారు ఆ మండల్ కమీషన్‌యొక్క రిపోర్ట్ ఏదయితే ఆమోదింపబడి ఉందో దానిని అమలు పెడతారా మరి దానిని అమలుపెట్టడానికి సిద్ధంగా వుంటే తీర్మానం చేసి పంపిస్తారా అని అడుగుతూ ఉన్నాను॥ ఏది ఏమయినప్పటికీ చిత్తశుద్ధి అన్నది చాలా ముఖ్యమయిన విషయం॥ మరి ప్రభుత్వమయినా ఎంతవరకూ చిత్తశుద్ధితో ఉంటుందో మరి దానితోబాటు మంత్రులకు, ముఖ్యమంత్రులకు చిత్తశుద్ధి ఉన్నపుడే అధికారులకు కూడా చిత్తశుద్ధి వస్తుంది॥ పరిపాలకుడికి చిత్తశుద్ధి లేనట్లయితే పరిపాలకుడే కార్యక్రమాలు అమలులో పెట్టాలి, పూర్తి విశ్వాసం కార్యక్రమంలో లేనట్లయితే అధికారులు కూడా ఎప్పుడూ ఇంకుతూ ఉంటారు॥ వెనుకంజ వేయరు॥ కార్యక్రమానికి ఊపు అందించడానికి ప్రయత్నం చేయరు॥

ఏది ఏమి ఐనప్పటికీ చిత్తశుద్ధి అనేది చాలా ముఖ్యమైన విషయము॥ అభ్యక్షా కాని 6·1C
ప్రభుత్వములో చిత్తసుద్ధి ఉండదో దానితో మరి మంత్రులకు ముఖ్యమంత్రులకు సా॥
ఉండదు॥ వీరిని బట్టి అధికారులకు చిత్తశుద్ధి వస్తుంది॥ పరిపాలకుడు చిత్తశుద్ధి లేనివాడైతే కార్యక్రమాలు సరిగా నిర్వహించుటకు ఇంకుతారు॥

శ్రీమతి యం· లక్ష్మీదేవి:– కాంగ్రెస్ ప్రభుత్వంలో చిత్తశుద్ధి ఉంది కాబట్టే 5 ఏండ్లు పరిపాలిస్తోంది అధ్యక్షా రెండున్నర సంవత్సరాలకే కోల్పోలేదు·

శ్రీ సి· నర్సిరెడ్డి:– అధ్యక్షా అధికారము వచ్చినంతమాత్రాన కాంగ్రెస్‌వాళ్లు ఏదో మేలుచేసి గొప్ప చేశారు అనుకొంటే ఇది చాలా దురదృష్టకరమైన విషయం అధ్యక్షా ప్రజలకు జ్ఞాపకశక్తి తక్కువ అని అనుకొంటే పొరపాటు· ఈ రోజు ప్రజలను నమ్మించి అధికారం నిలుపుకోవడంకోసం ప్రయత్నం చేయాలి అధ్యక్షా ఈ రోజు మీరు ప్రజలలోనికి వొమ్మకొని ఏ శక్తి కోల్పోయారు అన్న విషయం గమనించాలి అని తమరి ద్వారా మనవి చేస్తున్నాను·

శ్రీ జె· చిత్తరంజన్‌దాస్:– అందుకనే ప్రజలు వారి ఒక్కరినే గెలిపించారు·

శ్రీ సి· నర్సిరెడ్డి:– అధ్యక్షా ప్రపంచములో ఎప్పుడూ మంచి అనేది చాలా తక్కువగా ఉంటుంది చెడే ఎక్కువగా ఉంటుంది అధ్యక్షా దానికి చేయగల్గింది ఏమీలేదు·

శ్రీ టి· సీతారాం (అమదాలవలస):– ఇప్పుడు మంత్రిగారు మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలకే సరిపోయింది అన్నారు బహుశా వారికి తెలియదు సామాజిక న్యాయంకోసం ఎప్పుడైనా చర్య ప్రారంభించబడింది అంటే అది వి·పి·సింగ్ గవర్నమెంటులో జరిగింది అధ్యక్షా· బహుశా అందరికి తెలుసు ఈవేళ మండల కమీషను రిపోర్టు మీరు ఈ సభలో ప్రవేశపెట్టగలరా, ఫర్ సోషల్ జస్టిస్ అని అడుగుతున్నాను అధ్యక్షా·

శ్రీ సి· నర్సిరెడ్డి:– అధ్యక్షా ఇప్పుడు మనము గొప్పగా తగాదాలు పడవలసిన అవసరంలేదు మండల్ కమీషన్ రిపోర్టు సెంట్రల్ గవర్నమెంటు ఆమోదించింది అధ్యక్షా ఈ ప్రభుత్వము మండల్ కమీషను రిపోర్టు అమలుపరుస్తామని చెప్పమనండి· ఏదిఏమి అయినప్పటికీ మరి ప్రజాసంక్షేమ కార్యక్రమాలను దినదినము తగ్గిస్తున్నారు· ప్రజల సంక్షేమము ఆలోచించడంలేదు· ప్రజల సంక్షేమంకాని అభివృద్ధికాని దృష్టిలో లేనేలేదని చెపుతూ నేను సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ ముత్యము రెడ్డి (ధూమ్మాట):– అధ్యక్షా నేను ఎక్కువ టైము తీసుకోను ఎందుకంటే తొటి శాసనసభ్యులు అన్ని విషయాలు చెప్పారు· మంత్రిగారు 5 సంవత్సరాలు మరి పరిపాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఓకటే చేశామని చెప్పడం జరిగింది· 45 సంవత్సరాల పరిపాలనచేసి కేంద్రంలో, రాష్ట్రంలో 37 సంవత్సరాలు నుండి హరిజనులను దారిద్ర్య రేఖనుండి కాపాడుతామని గరీబీ హటావో నినాదముపై హరిజనులకు ఇప్పటివరకు చేసిన మేలు ఏమిటని చెప్పాలని కోరుతున్నాను· మన రాష్ట్రములో మరి ఉద్యోగాలు ఇచ్చే అవకాశము లేవప్పుడు నూటికి 85 శాతము హరిజన గిరిజన, వెనుకబడిన వారికొరకు జె·ఆర్·వై· నుండి సి·ఐ·డబ్ల్యు· ఇవ్వడానికి దానిపై ఇచ్చే మూడు సంవత్సరాలు ఐన మూడు సంవత్సరాలనుండి 23,400 పెట్టి ఒక బావికి కనెక్షన్ ఇవ్వాలి· 80 శాతమువరకు హరిజనులకు గిరిజనవర్గాలకు కరెంటు ఇవ్వలేని ఈ ప్రభుత్వం ఏలా కాపాడుతుంది· మరి కావలసిన ఎలక్ట్రిసిటీ కనెక్షన్స్ ఏ విధముగా ఎలక్ట్రిసిటీ మోటర్స్‌కి అందజేస్తారు· కనెక్షన్స్‌కు డబ్బులు గుంజుతున్నారు· గత తెలుగుదేశ ప్రభుత్వము ప్రవేశపెట్టిన

గ్రాంట్సుకొరకు అభ్యర్థన:

తెలుగు గ్రామీణక్రాంతి పథకంలో వెల్సు ఇవ్వడానికి బి॰సి॰ ఫైనాన్స్ కార్పొరేషన్ 20 పర్సెంటు మార్జిన్ మనీ బి॰సి॰ కార్పొరేషన్ మంత్రిగారు ఇవ్వలేదు, పైగా చలోక్తులు విసిరారు॰ బి॰సి॰ కార్పొరేషన్ నుండి ఫండ్స్‌ద్వారా రైతులకు ఇచ్చి కాపాడవలసినదిగా మనవిచేసుకొంటున్నాను॰ హాస్టలు వార్డెన్ పిల్లల చదువు పట్టించుకొవడంలేదు॰ వారికి కనీస సౌకర్యాలు కూడా కల్పించడంలేదు॰ వారియొక్క అటెండెన్సు మాపించి డబ్బులు డ్రా చేసుకొంటున్నారు॰ వీకర్ సెక్షన్స్ గురించి గత ప్రభుత్వములో బ్యాన్‌పెడితే మేము దానిని తీసివేయించాము॰ హౌసింగ్ కాలనీల క్రింద డబ్బు ఖర్చుపెట్టామని చెపుతున్నారు కాని మా జిల్లాలో ఒక హౌస్ కూడా నిర్మించలేదని పర్సేజ్ చేయలేదని మనవి చేస్తున్నాను॰ ఒక్క యస్॰సి॰కి వేల్ కూడా ఇవ్వలేదు॰ అన్ని స్కీమ్స్ గురించి ఇంత చెపుతున్నముకాని పట్టించుకొని చేసింది ఏమీలేదు॰ అంతేకాక ప్రతీ స్కీమ్‌లో చెప్పడం మాత్రమే తప్ప చేసినది ఏమీ లేదు॰ ఇప్పటికి ఐనా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంటే హరిజనులు వెనుకబడిన వారి సంక్షేమ పథకాలద్వారా ధారిద్ర్యరేఖనుండి కాపాడాలని కోరుకొంటూ సెలవు తీసుకొంటున్నాను॰

శ్రీ పి॰ పురుషోత్తమరావు (సిరిపూర్):– అధ్యక్షా, హరిజన వెనుకబడిన వర్గాల సంక్షేమంకొరకు ఏదిఐతే ప్రభుత్వం డిమాండు పెట్టిందో ఈ రోజు మనము ఎంత డబ్బు మంజూరు చేస్తున్నామనేది కాకుండా ఇచ్చిన డబ్బు సద్వినియోగము అవుతోందా లేదా అది హరిజన గిరిజనులకు అందుతోందా లేదా అని మనమందరము ఆత్మపరిశీలన చేసుకోవాలి అధ్యక్షా॰ ముఖ్యముగా మూడు రకాల గిరిజనులు మన రాష్ట్రములో నివసిస్తున్నారు॰ ఏజన్సీ ప్రాంతములో సబ్ ప్లాను ఏరియాలలో మరియూ నోటిఫైడ్ ఏరియాస్‌లో మరి ఏజన్సీ ప్రాంతంలో రాజ్యాంగపరమైన హక్కులు కల్పించాయి అధ్యక్షా॰ ఆ రోజు గుర్తించిన గ్రామాల్లో ఈ రోజు చూస్తే అప్పటికి ఇప్పటికి ఎంతో వ్యత్యాసము ఉంది॰ కారణము ఏమంటే ఆరోజు సర్వే చేసినప్పుడు మన ప్రభుత్వము కేంద్రప్రభుత్వము నోటిఫైడ్ ఏరియాస్ గుర్తించినపుడు ఆ రోజు పాపులేషన్ ఈరోజు పాపులేషన్ వ్యత్యాసము ఎంతో ఉంది అధ్యక్షా॰ ఈ రోజు నోటిఫైడ్ విలేజీలో ఉన్నాము గత 100 శాతము ఉన్న గ్రామాలు సబ్‌ప్లాన్‌గాను నోటిఫైడ్ గ్రామాలుగాను ఉన్నాయి॰ రెండు గిరిజనగ్రామాలు నోటిఫైడ్ ఏరియాలో ఉన్నాయి అధ్యక్షా॰ ముఖ్యంగా 100 శాతం గిరిజనులు ఉన్న 6·20
గ్రామాలు ఉన్నాయి॰ గుర్తించబడలేదు॰ దానికి మరి ఎలాంటి కార్యక్రమాలులేవు॰ సా॰
ఐ॰టి॰డి॰ఎ॰ ఫండ్సు కానియండి ముఖ్యమంత్రిగారు ప్రకటించిన ఐ॰ఆర్॰డి॰పి॰ మరి ఎటువంటి పథకం వర్తింపచేయలేదు॰ దానితో ఎన్నోవేల గిరిజన కుటుంబాలకు ఎలాంటి సౌకర్యాలు అందించలేకపోతున్నాము॰ కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని నూటికి 50 శాతం ఎక్కువ గిరిజనులు ఉన్న గ్రామాలు కూడా ఉన్న సబ్ ప్లాన్ ఎరియాలకు నోటిఫైడ్ ఎరియాలను కూడా గుర్తించి కేంద్రప్రభుత్వానికి సిఫార్సు చేయాలని మీద్వారా వారిని కోరుతున్నాను॰ అప్పుడే గిరిజనులకు సహకారం చేశాము అన్న ఆశ మనకు కల్గుతుంది॰ అదివాసులు కానియండి అన్ని గిరిజన తెగలకు వ్యవసాయం ప్రధానమత్తి॰ మరి అనాడు శ్రీ ఎన్॰టి॰ రామారావు ఉన్నప్పుడు కానీయండి అప్పుడు పోడు కల్టివేషన్ 1980 ముందు ఫారెష్టు ఏరియా భూములు ఏ గిరిజనులు సాగుచేసుకొంటున్నారో వాళ్లకు పట్టాలు యిస్తాము ఐడింటిటి కార్డును యిస్తామని ప్రకటించినారు॰ కాని గిరిజనులకు ఐడింటిటి కార్డు కానియండీ పట్టా సర్టిఫికేటు కానియండి యివ్వకపోతే బ్యాంకర్సు

లోన్సు యివ్వడంలేదు· ఏవిధమైన అభివృద్ధి కార్యక్రమాలు చేయడంలేదు· 1980 ముందు గిరిజనుల భూములకు మనం పట్టాలు యిస్తే ఆ యొక్క భూమి అభివృద్ధి చేసేందుకు కానియండి హక్కులు దొరికేందుకు వారికి అవకాశం ఉంటుందని మీ ద్వారా మనవిచేస్తున్నాను· అదే విధంగా మరి సెంట్రల్ అసిస్టెంట్స్ ప్రోగ్రాము క్రింద కానీయండి గిరిజన ప్రాంతాల్లో వీళ్లకు డెవలప్‌మెంటు కార్యక్రమాలు చేస్తున్నాము· కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వాటా పోగా కూడా ఎన్·ఆర్·ఇ·పి·, ఆర్·ఎల్·ఇ·పి· మరి ఈ కార్యక్రమాలు ప్రకారంగా రహదారులు కానియండి, స్కూలు బిల్డింగ్సు కానియండి ఈ స్కీమ్సులు మనం తీసుకొనేది ఉంది· మన దగ్గర ఐ·టి·డి·ఏ·, ఎన్·ఆర్·ఇ·పి·, ఆర్·ఎల్·ఇ·పి· లోపల లక్షలాది రూపాయలు వస్తాయి· శ్రీ రాజీవ్‌గాంధీగారు గ్రామ పంచాయితీలకు 80 శాతం ఎప్పుడు అయితే యిచ్చారో మరీ ఐ·టి·డి·ఎ· నిర్వీర్యం అయినాయి· ఏది అయితే ఎన్·ఆర్·ఇ·పి·, ఆర్·ఎల్·ఇ·పి· డెవలప్‌మెంటు కార్యక్రమాలు చేస్తున్నాము స్కూలు బిల్డింగ్సు ఇవి అన్ని కుంటుపడినాయి· ఎన్·ఆర్·ఇ·పి·, ఆర్·ఎల్·ఇ·పి· క్రింద ఒక కార్యక్రమం తీసుకోబడలేదు· దానిని మనం గ్రామ పంచాయితీల వాళ్లకు యిస్తే గ్రామాలవరకే అది ఎస్·సి· వాడకో ఎస్·టి·వాడకో ఖర్చుపెడుతున్నారు· అదే విధంగా పెద్ద పెద్ద కార్యక్రమాలు మనం చేయలేము· కాబట్టి అదనంగా నిధులు కేటాయించవలసిన అవసరం ఎంతైనా ఉంది· ఎన్·ఆర్·ఇ·పి·, ఆర్·ఎల్·ఇ·సి· పోయిన తరువాత దానికి తగ్గట్టుగా మనం బడ్జెట్టు కేటాయించడం కేంద్ర ప్రభుత్వం కానియండి· రాష్ట్ర ప్రభుత్వం కానీయండి బడ్జెట్టు కేటాయింపు చేయడంలేదు· ఎక్కువ చేయవలసిన అవసరం ఉన్నది· అదే విధంగా మా దగ్గర పి·డి·జి·, బి·డి·జి· కానియండి డిష్టర్బు ఏరియాలకు ఎందుకంటే గిరిజనులు వలసపోతారు· అక్కడ పది కుటుంబాలు బ్రతుకుతారు· కోలాసం, తోటివాళ్లు కానియండి వీరి అందరకు సర్వెన విధంగా సర్వేలేదు· మా దగ్గర ఎంతోమంది గిరిజనులను యిప్పటికీ గిరిజనుల క్రింద జనాభా రేషియో ప్రకారం సెంట్రల్ గవర్నమెంటు గుర్తించడంలేదు· పంపితే వారు డబ్బు యిచ్చే అవకాశం పోతుంది· పి·టి·జి·, డి·టి·జి· డిష్టర్బుడ్ ఏరియాలకు ప్రివెంటీవ్ ట్రైబల్ గ్రూపు వీళ్ల అందరికి కూడా పూర్తి సబ్సిడీ యిస్తాము· వారిని పి·టి·జి· గుర్తించి 100 శాతం సబ్సిడీ యిచ్చే అవకాశం ఉంటుంది· అట్లాకాకుండా దానికి 50 శాతం 70 శాతం యిప్పుడు మనం ఇవ్వబడుతుంది· దాని ప్రకారంగా బ్యాంకర్సు దగ్గరకుపోతే ఈ గిరిజనులు కట్టరు అని చెప్పి అనుమానంతో బ్యాంకర్సు ఎలాంటి ఆర్థిక సహాయం చేయడంలేదు· ప్రివెంట్వ్ ట్రైబల్ గ్రూపు ఏది అయితే మన రాష్ట్రప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం గుర్తించిదో వారి పాపులేషన్ మనం కేంద్రానికి పంపి ఆ ప్రకారంగా నిధులు తెప్పించే అవసరం ఉన్నదని మీ ద్వారా కోరుతున్నాను· ఐ·టి·డి·ఎ· అధికారి కానియండే జిల్లా కలెక్టరు కానియండి యిప్పుడు ఎక్స్‌పరిమెంటు చేస్తున్నాడు· నేను చూస్తున్నాను 20 సంవత్సరాలనుంచి ఒక కలెక్టరు వస్తాడు ట్రైనింగ్‌లో ఎక్కడోచూసి చెక్‌డామ్‌లు కట్టితే బాగా యూటిఫుల్ అని చెబుతాడు· ఆయన ఒక చెక్‌డామ్ కట్టిపోతాడు ఆయన పిరియడ్‌లో, యింకో ఆయన వచ్చి చెక్‌డామ్ యూజలెస్‌గా ఉన్నాయి సరిగా వాటర్ ఫ్లోలేదు· పని చేయడంలేదు అని మనం లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టాలని ఒక కలెక్టరు చెబుతారు· ఈ విధంగా ప్రోగ్రాము ఫెయిల్యూర్ అయిన తరువాత అది ఎందుకు ఫెయిల్యూర్ అయినది· దానిని బాగా చేసే అవకాశం ఉన్నదా లేదా చూడకుండానే ఆ ప్రోగ్రామ్ విడిచిపెట్టడం బావులు త్రవ్విస్తే మరి సి·ఐ· పెట్టు కమ్యూనిటీ పెట్టు త్రవ్వించడం జీవనధార కానియండి నూటికి 80 శాతం బావుల్లో నీరులేదు·

నా నియోజకవర్గంలో దాదాపు 500 బావులకు 400 బావుల్లో ఒక 3 హెచ్॥పి॥ మోటారు పెడితే ఒక 15, 20 నిముషములు నీరుపారే అవకాశంలేని బావులు ఉన్నాయి॥ బావులు త్రవ్వించి చెక్‌డామ్‌లు కట్టి అవి లిఫ్ట్ ఇరిగేషన్ అది పీడపెట్టడం ఈ విధమ్మైన కార్యక్రమంతోనే మైనర్ ఇరిగేషన్ పూర్తిగా గిరిజనులు మాత్రమే వెనుకబడ్డారు॥ నేను ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే చేసిన కార్యక్రమాన్ని ఫుల్‌ఫిల్ చేయాలి॥ బావులు త్రవ్వితే అందులో నీరు లేకపోతే ఇన్‌వెల్ బోర్స్ వేయడం కరెంటు సౌకర్యం కల్పించడం మోటారు యిచ్చి కానియండి॥ కార్యక్రమాన్ని పూర్తిగా మన డబ్బు దుర్వినియోగంకాకుండా చేసే కార్యక్రమాలు చేయాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను॥ ముఖ్యంగా ఆర్॥ఐ॥డి॥పి॥లో మనం ఈ రోజు ఎన్నో గుంటలు చెరువులు సబ్‌ప్లాన్ ఎరియా నోటిఫైడ్ ఎరియా ప్రాంతానికి పరిమితమ్మైనది॥ కాని యిందులోకూడా గోల్‌మాల్॥ ఏది అయితే ఐ॥టి॥డి॥ఏ॥ 65 కోట్ల రూపాయలు సెంట్రల్ అసిస్టెన్సు పోగ్రామ్ ప్రకారంగా మన ముఖ్యమంత్రిగారు చెప్పినట్టు ఈ ఎరియాలకు ఖర్చు పెట్టాలని అన్నారు॥ అంతకుముందు అదిలాబాదు ప్రాంతంలో మన ఐ॥టి॥డి॥ఎ॥ ఉన్న ప్రాంతాల్లో ఖర్చుపెట్టారు॥ ఆ డబ్బు రిమోట్ ఎరియాలకు అని చెప్పి వేరే ప్రాంతానికి 30 కోట్లు ఇంకా రిలీజ్ అయి ఉన్నది॥ రెండు సంవత్సరాల పోగ్రామ్ 30 కోట్ల రూపాయలు వేరే జిల్లాలకు డైవర్షన్ చేసినప్పుడు మా ప్రాంతం పనులు అన్ని కూడా ముఖ్యంగా గిరిజన ప్రాంతాలు అన్ని కూడా పనులు అన్ని కూడా స్పిల్ ఓవర్ కూడా ఇన్‌కంప్లీట్ చేసినవి పూర్తిచేసే అవసరం ఉన్నది॥ మరి రహదారులు కానియండి ఈ డబ్బును మొదట శ్రీ చెన్నారెడ్డిగారు ఉన్నప్పుడు శ్రీ ఎన్॥ జనార్థనరెడ్డిగారు ఈ పోగ్రామ్ చేశారని చెప్పి మా ప్రాంతాలకు 30 కోట్ల రూపాయలు డైవర్షన్ వేరే జిల్లాలకు మారుమూల ప్రాంతానికి యిచ్చారో దానిని మా ప్రాంతానికి తప్పకుండా యివ్వవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను॥ అదే విధంగా హౌసింగ్ పోగ్రామ్ మనం 4 వేల రూపాయలు చొప్పున గిరిజనులకు ఇళ్లు యిస్తున్నాము॥ ఈ స్కీమ్ పెట్టినప్పుడు వెయ్యి రూపాయలు భూమి ఉండేది తతిమా 3 వేల రూపాయలకు కర్ర తీసుకొని వచ్చేవాడు॥ మరి ఈనాటి పరిస్థితుల్లో 2,500 నుంచి 3 వేల రూపాయలదాకా బెల్సుకు పోతుంది॥ ఫారెష్టు వాళ్లకు 600, 700 రూపాయలు పోతుంది॥ మరి 4 వేల రూపాయలు వట్టిగానే పోతుంది॥ గిరిజనునికి మరి కట్టుకొనడం కష్టం అవుతుంది॥ కనీసం 6 వేల రూపాయలవరకు సెమీ పర్మినెంటు రూరల్ హౌసింగ్ పోగ్రామ్ క్రింద 4 వేల రూపాయల ఉన్న దానిని 6 వేల రూపాయలవరకు పెంచవలసిన అవసరం ఉన్నది॥ అదేవిధంగా ల్యాండ్ పర్చేజ్ స్కీమ్ మనం సెంట్రల్ అసిస్టెన్సు కానియండి ఎస్॥సి॥, ఎస్॥టి॥లకు మనం చెప్పి ఈనాడు వేల హెక్టార్ల భూమి కొనియిస్తామని చెప్పి ప్రచారం చేయడం జరిగింది॥ ప్రచారం అయిన తరువాత కొన్ని కొన్ని గ్రామాల్లో కొన్నా 4 వేలు టార్పెట్టు పెట్టిన దగ్గర 100, 200 హెక్టార్ల భూమికొని తరువాత నాబార్డు వాళ్లు సెంట్రల్ గవర్నమెంటు డబ్బు యివ్వడంలేదని చెప్పి ఆ పోగ్రామ్ నీరు కార్చడము॥ మా జిల్లాలో 2 వేల హెక్టార్లు భూమి తీసుకొనట్టు మేము పెద్ద ప్రచారం చేశాము॥ ప్రతి హరిజనునికి మేము కొని యిస్తామని చెప్పాము॥ భూమి 10 వేల రూపాయలు మించిన కొని యిస్తామని చెప్పాము॥ మేము 2 వేల హెక్టార్లు అని చెబితే 200 హెక్టార్ల భూమి మా జిల్లాలో కొని యివ్వలేదు॥ ముందు భూములు మాశారు అధికారులు డి॥డి॥, డి॥ఆర్॥డి॥ఎ॥ కలెక్టరు మేము అంతా పోయి వోనరుతో మాట్లాడి మేము ఇంతరేటు ఫిక్స్ ఆప్‌చేసి అక్కడ హరిజనులను గిరిజనులను మెబిల్మెట్‌చేసి మేము కొంత భూమి

